భాషాపరిశోధకమండలి

ప్రచురణము 6.

C903 V130
C

చాటువిద్యమణిమంజరి

ద్వితీయభాగము

ప్రథమసంపుటము

364 TD

894.8271
P89

శ్రీ వేటూరి - ప్రభాకరశాస్త్రి

Blank Page

A

శ్రీ ప్రభాకరపరిశోధకమండలి

ప్రచురణము 6.

ఆం3 ర 1

చాటువైద్యమణిమంజరి

ద్వితీయభాగము

ప్రథమసంపుటము

శ్రీ వేటూరి - ప్రభాకరశాస్త్రిగారిచే

సంపాదితము

ప్రకాశకులు

మేనేజరు - మణిమంజరి

ముక్త్యాల (కృష్ణా)

1952]

81

[న్యాలుగ్గు యోపాయలు

Revised & Enlarged
Third Edition

విజ్ఞప్తి

ఆంధ్రవాఙ్మయమున మఱుగున పడియున్న చాటుపద్యములను, చారిత్రక విశేషములను సేకరించి 'చాటుపద్యమణిమంజరి' యను పేర నొక గ్రంథమును శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మొట్టమొదటగా 1914 సం. లో ప్రకటించి యుండిరి. ప్రకటించిన వెంటనే ప్రతు లన్నియు నమ్ముడు పోయినవి. పునర్ముద్రణమునకై యీగ్రంథభాగమున నెన్నో క్రొత్త పద్యములను జేర్చి కాపీరైటుతో సహా 1917 సం. లో వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండు సన్నువారి కిచ్చివేసిరి. ప్రథమభాగముగా వెలసినయీగ్రంథము కొన్ని ముద్రణము లయి యిప్పటికిని వావిళ్లవారివద్ద లభించుచున్నది.

ఆప్రథమభాగమును కూర్చినప్రకారమునసే చాటుపద్యమణిమంజరి ద్వితీయ భాగమును కూడ సమకూర్చి శాస్త్రిగారే 1922 లో మఱొకగ్రంథమున ప్రకటించి యుండిరి. అదియు వెంటనే అమ్ముడు పోవుటచేత సర్వాంధ్రదేశ వ్యాప్తమయి యున్న యీగ్రంథమున మఱి యెన్నో క్రొత్త పద్యములను, విశేషాంశములను జేర్చి, పునర్ముద్రణమునకయి గ్రంథమును సిద్ధముఁ జేసి త్వరలో ప్రకటింపవలె నని శ్రీ ప్రభాకరశాస్త్రిగారు కుతూహలపడుచుండిరి.

శ్రీ శాస్త్రిగారు ఆంధ్రదేశ మెల్ల ప్రాచీనగ్రంథసంపాదనార్థమై సంచరించు సందర్భమున దొరకిన ప్రాచీన తాళపత్ర సంపుటము నెల్ల కన్నుకు చిల్లి పొడుచుకొని కలయ వెదకియు, కనబడినవారి నెల్ల నడిగియు, వారి నిరంతరపరిశోధన కందిన యనేకవిషయముల నెల్ల సమకూర్చి కథాసందర్భముల యానుపూర్వితో నిందు పొందుపఱిచి యాంధ్రదేశమునకు సమర్పించియున్నారు.

గవర్నమెంటు ఓరియంటల్ లైబ్రరీలోగాని, తంజావూరు సరస్వతీమహాలు లైబ్రరీలోగాని వీరి యెఱుక కందని ప్రాచీనగ్రంథము లేదని చెప్పిన నతిశయోక్తి కాదు. ఇంచుమించు ఇరువది వాల్యూములు గల డిస్క్రిప్టివు కేటలాగు వీరిచేతి మీఁదుగా తయారయినది.

మఱుగున పడియున్న చాటుపద్యములను, చరిత్రాంశములను సేకరించుట యొక యెత్తు. కథాసందర్భములను, కవుల కాలమును, చరిత్రాంశములను నెటిఁగి యాను

పూర్వితో గ్రంథమును సమగ్రపూర్ణ యొక తెత్తు. కలము, కౌగితము చేబూని కల్పనతో కవిత్వము వ్రాయుటవంటిది గా దీపని !

ఇందు ప్రకటితము లయిన విషయములలో రంగనాథుని శివకవిత్వము—దామెరవారి వంశావళి, యీ రెండును మనకు రంగనాథరామాయణ కర్తృత్వవిషయమునను, చెన్నపట్టణమునకు నాంధ్రులకుఁ గలసంబంధవిషయమునను ననేక నూతన చరిత్రాంశముల దెలుపుచున్నవి.

శ్రీశాస్త్రిగారు సేకరించి ముద్రణమునకయి సిద్ధము జేసి యుంచినగ్రంథములో నిపుడు ప్రకటించినది ద్వితీయభాగములోని ప్రథమసంపుటము మాత్రమే ! ద్వితీయ సంపుటముగా ప్రకటింపవలసిన గ్రంథములోని విషయము లింకను చాల గలవు. వాని నెల్ల చాటుపద్యమణిమంజరి ద్వితీయభాగపు ద్వితీయసంపుటముగా ప్రకటింపఁ దలఁచి యున్నాము. ప్రకటింపవలసినభాగములో ప్రసిద్ధమహాపురుషస్తబకము, శృంగారస్తబకము, నీతిస్తబకము, సంకీర్ణస్తబకము, తూర్పునాళ్లు, గాలికబురు, సామెతలు, పలుకుబళ్లు ననువిభాగము లుండును.

iii

ఇప్పుడు ప్రకటించిన యీగ్రంథమును శ్రీశాస్త్రిగారు చిరకాలము క్రిందనే సిద్ధపఱిచి యుంచినప్పటికిని ననేకకారణములచేత 1950 వఱకు గ్రంథముద్రణము ప్రారంభింప వీలుపడలేదు. ఒకనాఁటి సాయంకాలము శ్రీవారి ప్రార్థన సమయమున ప్రసంగవశాత్తు ఈగ్రంథస్థితినిగూర్చి తెలిసికొనిన శ్రీ యం. ఆర్. రాజగోపాల నాయుడుగారు (రాయల కార్పొరేషన్, మదరాసు) శ్రీశాస్త్రిగారియందుఁ గల గౌరవ భావముతో నిర్వ్యాజముగా మదరాసులో ముద్రణాది సౌకర్యములను కలిగించి వెంటనే గ్రంథమును అచ్చు ప్రారంభింపఁ జేసిరి. ఈగ్రంథమున సగభాగమువఱకు శ్రీ యం. ఆర్. రాజగోపాల నాయుడుగారే ముద్రించి యిచ్చిరి. వారి యౌదార్య మునకు శ్రీప్రభాకరపరిశోధకమండలివా రెంతయు కృతజ్ఞులుగా నుండగలరు.

దురదృష్టవశాత్తు 1951 ఆగష్టు నెలలో శ్రీ ప్రభాకరశాస్త్రిగారు అకస్మాత్తుగా తనువు చాలించుటచేత గ్రంథముద్రణము తుదివఱకు ముగియకయే యప్పటికి నాగిపోవలసి వచ్చినది. మిగిలినగ్రంథము నచ్చు వేయించుటకయి ధనాభావము చేత మఱి కొంతకాలము ఆలస్యము జరుగకయు తప్పినది కాదు. ఏమయిననను నిప్పటికి ఈగ్రంథభాగము నిట్లు ముద్రించి ముగించి యాంధ్రలోకమునకు సమర్పింపఁ గలిగినందుకు మండలివా రెంతయు సంతోషించుచున్నారు.

మొదటనుండియు నీ గ్రంథమునకుఁ గావలసిన విషయాదికముల నెల్ల సమకూర్చుటలో సహకరించియు, గ్రంథముద్రణము ప్రారంభించినది మొదలు తుద మట్టువఱకు కార్యభారము నెల్ల తమ సొంతపనికంటె నెక్కువగా భావించి కృషి చేసియుఁ దోడ్పడిన త్యాగరాయ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్యగారి సహాయము నెంతయు సంభావించుచున్నాము. వీరు శ్రీ ప్రభాకరశాస్త్రిగారి ప్రియాంతేవాసులు. వీరి సహాయమును మే మిక్కడ సంభావింపకుండ నుండఁజాలము.

శ్రీ ప్రభాకర శాస్త్రిగారి పర్యవేక్షణమున ఆంధ్రప్రభ సహాయ సంపాదకులు శ్రీ టి. రామచంద్రాచార్యులుగారు గ్రంథస్థవిషయములను వివిధస్థలముల నుండి సేకరించి యెంతయు తోడ్పడి యుండిరి — వారి సహాయమున కెంతయు కృతజ్ఞులము. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమున నీగ్రంథమునకై వలయు కొన్నివిషయములను వ్రాసి యిచ్చి తోడ్పడిన శ్రీయస్. ఎ. ఖాదరుగారికి మాకృతజ్ఞత!

మేము కోరినదే తడవుగా శ్రీశాస్త్రిగారియెడ గల గౌరవభావముతో నీగ్రంథమునకు పీఠిక వ్రాసియిచ్చిన చరిత్రపరిశోధకాగ్రగణ్యులు శ్రీమల్లంపల్లి సోమశేఖర శర్మగారికి అనేకవందనముల నర్పించుచున్నాము.

శ్రీ శాస్త్రిగారి ప్రథమవర్ధంతిసభ తిరుపతిలో జరిగినపుడు అధ్యక్షులుగా దయ చేసియుండిన ఆంధ్రప్రభసంపాదకులు శ్రీనార్ల వెంకటేశ్వరరావుగారు ఈగ్రంథమును సభాసముఖమున నావిష్కరించినారు. వారికి మావందనములు.

శ్రీశాస్త్రిగారి గ్రంథములు అముద్రితములు ఇంకను ప్రకటించవలసినవి చాల కలవు—అమూల్యము లయిన వారి గ్రంథముల నెల్ల ప్రకటించుటకై యీపరిశోధక మండలివారు చేయుకృషికి ఆంధ్రమహాజనుల యాదరణమును అపేక్షించుచున్నాము.

ఆంధ్రలోకము యొక్క యాదరాభిమానములతో నీగ్రంథము యొక్క ద్వితీయ సంపుటముగూడ వెంటనే వెలువరింపగల మని యాశించుచున్నాము.

నందన
వైశాఖ పూర్ణిమ

ప్రకాశకులు.

Blank Page

పీఠిక

చాటుపద్యమణిమంజరి ద్వితీయభాగము నిప్పటికి ముప్పది సంవత్సరముల క్రిందట ననుకొందును పూజ్యులు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించినారు. ద్వితీయభాగమును మాత్రమే కాక యింకను మఱికొన్ని భాగములను బ్రకటింపవలె నని వారి యాశయము. మిగిలిన భాగములను బ్రకటించుట యెట్లున్నను ద్వితీయభాగ ప్రకటనానంతరము శ్రమ కోర్చి వారు సేకరించి యుంచినచాటుపద్య విషయకగ్రంథము నంతయు పొందుపఱిచి వారు ద్వితీయభాగమును మఱల ముద్రించుటకు పూనుకొని యేతత్కార్య నిర్వహణ భారమును వారి ప్రియశిష్యు లైన శ్రీతిమ్మావజ్ఝుల కోదండరామయ్యగారిపై బెట్టిరి. ఈ ద్వితీయభాగము ముద్రణము పూర్తి కాక పూర్వమే శ్రీప్రభాకరులవా రస్తమయము నొందుట విచారకర మైనవిషయము. శ్రీకోదండరామయ్యగా రేమరక శ్రద్ధ వహించి యీ ముద్రణకార్య మును పరిసమాప్తి నొందించి కృతకృత్యు లైరి.

ఈ చాటుపద్యమణిమంజరి ద్వితీయభాగమునకు పీఠిక వ్రాయ వలసిన దని శ్రీ ప్రభాకరశాస్త్రిగారి సోదరులు శ్రీ వేటూరి శంకర శాస్త్రిగారు నన్ను కోరిరి. నామీద గలయభిమానాదరములవలన వారు నన్నట్లు కోరినారు కాని యీ ప్రశస్తగ్రంథమునకు పీఠికే యవసరము లేదు. ఏలన పూజ్యులు శ్రీప్రభాకరశాస్త్రిగారు గొప్ప పండితులు, ఉదారమనస్కులు, కవులు, సాహిత్య విద్యాధరులు. తెలుఁగు పాఠకలోకమున వారి నెఱుఁగనివారు లేరు. తెలుఁగు దేశమునకు వారు చేసినసాహిత్యసేవ యపార మైనది. వారు తాళప త్రగ్రంథ ప్రతులను బరిశోధించి, ప్రాచీనాంధ్రకవికృత ప్రబంధములలో

గొన్నిటిని సాధుపాఠనిర్ణయము చేసి చక్కగ పరిష్కరించి ప్రకటించినారు. మఱికొన్ని ప్రబంధములలోని పద్యములకు రసవత్తమములైన పాఠముల నేర్చి చూపినారు. అర్థము తెలియని తెలుఁగు పదములకు సరస మైనయర్థనిర్ణయము కావించి మించినారు. శాసనములలో మాత్రమే కానవచ్చు తెలుఁగు పదములు కొన్నిటికి నితర ద్రావిడ భాషాపరిచయ పరిజ్ఞానమున నర్థములు సాధించినారు. ప్రాచీన తాళపత్ర భండారములను బరిశోధించి విస్మృతాంధ్రకవులను కావ్యములను గుఱించి ప్రాసి తెలుఁగుదేశమున కెఱుకపఱచినారు. ఉత్తమ గ్రంథముల కెన్నిటికో యమూల్యము లైనపీఠికలు రచించి తెలుగు వారి కనేకనూతనవిషయములను దెలియఁజేసినారు. స్వయముగ కవులై తెలుగులో రసవంతము లైన చక్కని ఖండకావ్యములు విరచించినారు. భగవదజ్జుకము, ప్రతిమానాటకము మొదలైన సంస్కృత నాటకములను రసవంతముగ నాంధ్రీకరించినారు. చెదరియున్న ఎఱ్ఱాప్రెగడ విరచిత రామాయణమునందలి పద్యముల నేర్చి కూర్చి ప్రకటించినారు. శతాబ్దులతరబడి మఱుగువడి మటుమాయ మైన శ్రీతాళ్ళపాక అన్నమాచార్యకృత సంకీర్తన గ్రంథజాలమును వెలికిదీసి పరిష్కరించి ప్రకటింపఁజేసి తన్మాధుర్యామృతముల నాంధ్రపాఠకలోకమునకు విందులు పెట్టినారు. శ్రీతాళ్ళపాక చినతిరువెంగళనాథ కృత మైన అన్నమాచార్య చరిత్రమునకు వారు రచియించిన పీఠిక వారి పరిశోధనా నిపుణతకు తారాణము. ఇంత యెందుకు? తెలుఁగు వాఙ్మయమునకు శ్రీప్రభాకరశాస్త్రిగారు చేసినసేన యపార మైనది; అనర్ఘ మైనది. అట్టి సాహిత్యసేవాధురంధరుని గ్రంథమునకు పీఠిక గ్రాయుట అనవసరము. జగ మెఱిఁగినబ్రాహ్మణుఁ డాయన! అయిసను పూజ్యులు శ్రీప్రభాకరశాస్త్రిగారిమీఁది భక్తితాత్పర్యములవలన ఆ సాహిత్యతపస్విని సంస్మరించి వారికి నా వినయాంజలి నర్పించుట కవ

కాశము కలిగిన దని శ్రీశంకరశాస్త్రిగారి కోరికను గాదనక దీనికి పీఠిక వ్రాయుట కంగీకరించితిని.

చాటుపద్యమణిమంజరి యీ ద్వితీయభాగము వెనుకటికంటె నెన్నియో రెట్లు పెద్ద దయినది. ఇందు దేవతాస్తుతిస్తబకము, కవి ప్రశంసాస్తబకము, రాజప్రశంసాస్తబకము అని మూఁడు విభాగము లున్నవి. ఇందలి ఒక్కొక్క విభాగమున ననేక నూతన విషయములు చేర్పఁబడి వెనుకటి కూర్పుకంటె నిది యనేకవిధముల ప్రశస్తముగను, సమూల్యముగను నున్నది. ఈ కూర్పులో బిల్హణుఁడు, పెద్దిభట్టు, బాణుఁడు, కపర్ది స్వామి, శాకల్యమల్లభట్టు, జగన్నాథపండితరాయలు మొదలైన సుప్రసిద్ధకవి పండితులు రచియించిన చాటు శ్లోకములును, వారికి సంబంధించిన కథలు గాథలును చేర్పఁబడినవి. ఇదివఱకు కూర్పులో లేనిచాటుపద్యము లాంధ్రకవి విరచితము లెన్నియో యీ కూర్పులో కలవు. రాజప్రశంసాస్తబకమున కాకతీయసైన్యాధిపతు లైన నాయకుల బిరుద జయప్రశస్తులను జేర్చుటవలన నేతద్గ్రంథ ప్రాముఖ్యము మఱింత యధిక మైనది. చరిత్ర పరిశోధన చేయువారి కీబిరుదావళి యత్యంతోపయోగకారి యని, యమూల్య మని వేఱె నుడువఁబని లేదు.

నూతనవిషయము లమూల్యము లైన విన్ని చేర్చుటవలన గ్రంథము క్రొనుసైజునుండి మార్చి డెమ్మీసైజున అచ్చు వేయించినను చాల పెరిగిపోయినది. ఇప్పటికే యీ గ్రంథము ముద్రణమున దాదాపుగ మూఁడువందల యేఁబది పుటలవఱకు పెరిగినది. అచ్చు కావలసినవిషయ మింకను చాల నిలిచిపోయినది. అందువలన నీ గ్రంథము ద్వితీయభాగము ప్రథమసంపుటముగాఁ బ్రకటిత మగు చున్నది.

శ్రీప్రభాకరశాస్త్రిగారు తెలుఁగువాఙ్మయముయొక్క విషయమున నెట్లో యట్లే తెలుఁగుభాషా చరిత్ర పరిశోధనలలోఁ గూడ గట్టి కృషి చేసినారు. అత్యంత ప్రాచీనలిపులు విడదీసి ప్రాచీనాంధ్రశాసనములను ప్రకటించినారు. చరిత్రపరిశోధనలో వారికిఁ గల ప్రజ్ఞాప్రభావమునఁ సమర్థతతో తెలుగుకవులు కొందఱి కాలనిర్ణయాదికములను గావించియున్నారు. నన్నయభట్టారకునికి పూర్వ ముండిన తెనుఁగు బాసకు సంబంధించిన విషయములను సప్రమాణముగఁ జర్చించి యమూల్యవ్యాసములను విరచించినారు. చరిత్రకు, భాషకు, వాఙ్మయమునకు సంబంధించి వారు ప్రాసిన వ్యాసములు ప్రామాణికములైనవి. శ్రీశాస్త్రిగారు వట్టి తెలుఁగు పండితులు మాత్రమే కారు. ప్రామాణికులైనచరిత్రపరిశోధకులు కూడను. ఈ కారణమున వారు సామాన్యపాఠకులు వినోదముగాను, రసగ్రహణపారీణులు కుతుకముతోను, భక్తిపరులాసక్తితోను పఠించుటకు మాత్రమే కాక ఈచాటు పద్యమణిమంజరి ద్వితీయభాగమును పరిశోధనానిరతులైనచారిత్రకులకుఁగూడ నుపకరించునట్లు సంతరించినారు. ఈ గ్రంథప్రకటనమును జూచుకొను భాగ్యము వారికి కలుగుటయే విచారకరమైనవిషయము.

ఈ గ్రంథము నింత సర్వాంగసుందరముగ ముద్రింపించి ఆంధ్రపాఠక లోకమున కందించినందుకు శ్రీప్రభాకరపరిశోధకమండలి వారి నభినందించుచున్నాను. ఆంధ్రపాఠకలోకము దీనికిఁ దగినయాదరము చూపునుగాక !

పూజ్యులు శ్రీప్రభాకరశాస్త్రిగారి యితర రచనలనుగూడ యథోచితరీతిని గ్రంథరూపమునఁ ప్రకటించి పుణ్యము కట్టుకొందురుగాక యని ఈ మండలివారిని కోరుచున్నాను. నాకీయవకాశ మిచ్చినందుకు శ్రీశంకరశాస్త్రిగారికి నా కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నాను.

5వ, శరవణ పెరుమాళ్ వీథి,
పురశవాకం, మద్రాసు-7.
నందన, చైత్రము.

మల్లంపల్లి - సోమశేఖరశర్మ.

1952



Blank Page

తొలిపలుకు

(ప్రథమభాగమున)

తీరుతీయములు గలభాషావాహినియందు సుకవుల కవితామృతము ప్రబంధరూపమునన కాక చాటురూపమునను జాలువాఱును. వీనులకు విందులై డెందమును దనుపార్చుచుఁ జాటురచనము లొకొక్కఁ డెడఁ బ్రబంధరచనముల సయితము మీఱుతీయుండు నని చెప్పుట భాషా వేదుల కనుభవపునరుక్త మగును. గ్రంథములుగా నేర్పడమిచేఁ దొల్లింటి యాంధ్రకవీశ్వరులు రచించినచాటుపద్యము లెన్నేని యునికి తప్పినవి. పరంపరాగతము లగుచుఁ గొన్ని పల్లెటూళ్లలో ముదుసల్లనోళ్లయందును మఱికొన్ని పురువులకు భుక్తులు పెట్టు ప్రాచీన తాళపత్ర సంపుటములందును జీర్ణించుచున్నవి. ఇంపారు నిట్టిపద్యములు సంపాదించి గ్రంథరూపమున వెల్వరింపఁ దలంపుగొని యెత్తిఁగిన వారి నెల్ల నడిగియు, దొరకినతాళపత్రసంపుట మెల్లఁ బరిశీలించియు నానాఁటఁ గొన్ని చాటువులఁ గూర్చితిని. హైందవసారస్వతమునకు గని యనఁదగు చెన్నపురపు లిఖితపుస్తక భాండాగారము పెక్కుపద్యరత్నముల నొసఁగినది. మఱికొన్ని ముద్రితగ్రంథములనుండియు సేకరించితిని. రాజులనుగూర్చి రాజమంత్రులనుగూర్చి కవీశ్వరులనుగూర్చి నీతి శృంగార హాస్యాదివిషయములం దింక ననేకవిషయములందుఁ బలుదెఱఁగుల సమకుఱినపద్యములలోఁ బెక్కింటి నేఁటికాలపు మర్యాద నతిక్రమింపకుండ సవరించియు వీడనాడియు రత్నము లనఁదగినవాని కథాసందర్భములఁ జేర్చి గ్రంథరూపమున సమకూర్చితిని. శృంగారవిషయము మిక్కిలి మెలఁకువతో నిర్దుష్టపఱిచితిని. కొన్ని

పద్యములు సందిగ్ధార్థము లయినను చరిత్రకారులకుఁ జిక్కు గల్గు నని మార్పు సేయకయు ముద్రించితిని, నేఁటికవులచాటువులఁ జేకొనలేదు. ప్రాచీనకృతులందలి పద్యము లేవేని యిందుఁ జేరినచో గుర్తింపలేని నాయపరిజ్ఞానమును క్షమింప వేఁడెదను. కొన్ని శతకములందలి పద్యము లిందుఁ జేర్చితిని. ప్రాచీనము లగునాశతకము లిప్పుడు కొన్ని దుర్లభములు. సహృదయుల కియ్యది యింపు నింపు ననియే నాతలంపు.

ద్వితీయభాగము

ప్రథమభాగమును గూర్చినప్రకారమునఁ నే యీ ద్వితీయభాగ మునుగూడఁ గూర్చి సహృదయులకు సమర్పించుకొన్నాఁడను. ఇట్లే మఱికొన్ని భాగములనుగూడఁ గూర్పఁగల్గుదునో!

చెన్నపురి.
దుందుభి జ్యేష్ఠము
1922

వేటూరి - ప్రభాకరశాస్త్రి.

విషయసూచిక

విషయము		పుట
దేవతాస్తుతిస్తబకము		
విఘ్నేశ్వరప్రార్థన	-	1
ఇతరదేవతలు	-	2
కృష్ణనవరత్నమాలిక	-	14
అష్టదిక్పాలకులు	-	18
మరిడీదేవత	-	22
వటమూలమందిరా!	-	,,
రామా! ఆర్తరక్షామణీ!	-	23
అంబికా!	-	24
కార్తవీర్యార్జునా!	-	28
బ్రహ్మలీలపంచరత్నములు	-	31
వట్పత్రశాయి	-	33
యోగపంచరత్నాలు	-	36
రామనవరత్నములు	-	40
దశకీసమలు	-	45
కంచి వరదరాజస్వామి	-	50
కావేటిరంగడు	-	,,
"కలగంటి నంతట మేలుకొంటి"	-	51
ఆర్తజనరక్షణోపాయ! అంజనేయ!	-	56
ధరణి	-	60
నయనగడ	-	,,

శివమంత్రవర్ణనము (నమశ్శివాయరగడ) - - 74
రంగనాథుని శివకవిత్వము - - 79

కవిప్రశంసాస్తబకము - సంస్కృతకవులు

బిల్హణుఁడు - - - - 88
పెద్దిభట్టు - - - 89
బాణుఁడు - - - - 94
కపర్దిస్వామి - - - ,,
శాకల్యమల్లభట్టు - - - ,,
లొల్లవారు - - - 95
జగన్నాథ పండితరాయలు - - - 96
సుసర్లబ్రహ్మన్నశాస్త్రి - - 98
నడిమింటి మంగళేశ్వరశాస్త్రులు - - ,,

తెలుఁగుకవులు

వేములవాడభీమకవి - - - 108
శ్రీనాథకవిసార్వభౌముఁడు - - - ,,
కందుకూరి రుద్రకవి - - - 111
అల్లసాని పెద్దన్న - - - 123
కంకంటి పాపరాజు - - - 124
తెనాలిరామలింగకవి - - - ,,
బెణకకవి - - - ,,
క్షేత్రయకవి - - - - 125
కూచిమంచి తిమ్మకవి - - ,,
వక్కలంక వీరభద్రకవి - - - 126
దిట్టకవి తిప్పన - - - 127
పుష్పగిరి తిమ్మకవి - - - ,,

అడిదము సూరకవి - - - 128

కొట్ట భాలభాస్కరకవి - - - 133

కృష్టిపాటి వేంకటసుబ్బకవి - - ,,

అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి - - 134

బుక్కపట్నం తిరుమల తాతాచార్యులు - 135

తురగా వెంకమరాజుగారు - - - 136

మాడభూషి వేంకటాచార్యుడు - - 137

శిష్టు కృష్ణమూర్తికవి - - - 149

శిష్టు సర్వశాస్త్రి - - - 151

మంచెళ్ల వాసుదేవకవి - - - 165

ఉత్పల విజయనరసింహాచార్యుడు - - ,,

చంద్రశేఖరకవి - - - 166

కుప్పా ఆంజనేయశాస్త్రి - - 167

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి - - ,,

తుర్ల జోగయ్యకవి - - - 168

వడ్డిపర్తి మంగయ్యకవి - - - ,,

వజ్ఝుల బుచ్చన్నశాస్త్రి - - 169

వేదుల సూర్యనారాయణశాస్త్రి - - ,,

నరసింహ భారతీస్వాములవారు - - 170

వక్కా అప్పలనరసింహకవి - - - ,,

రామకవి - - - 172

మికిలి మల్లయ్యకవి - - - 173

రాజప్రశంసాస్తబకము

విక్రమార్కుడు - - - 174

ప్రతాపరుద్ర చక్రవర్తి - - - 177

మైలమభీమన - - - -	177
మాచయబ్రహ్మఁడు - - - -	181
హరిహరరాయలు - - -	182
ప్రౌఢరాయఁడు - - -	,,
పోతుగంటి మైలాసేఁడు - -	,,
గజరావు తిప్పరాయఁడు - - -	186
సాహిణిమారన - - -	,,
అనవేమారెడ్డి - - - -	187
పెదకోమటిరెడ్డి - - - -	191
పెదకోమటివేమారెడ్డి - - -	,,
కాటయవేమారెడ్డి - - -	193
అల్లయవేమారెడ్డి - - -	194
వీరభద్రారెడ్డి - - - -	196
సాగిబైచరాజు - - -	197
శ్రీకృష్ణదేవరాయలు - -	200
అళియరామరాయలు - - -	203
విజయరాఘవరాయలు - -	,,
బిరుదావళులు - - -	,,
గని తిమ్మానాయఁడు - -	257
వెలుగోటి కస్తూరి రంగప్పనాయఁడు - -	268
వెలుగోటి యాచమనాయఁడు - -	282
దామెరవారి వంశావళి - - -	315
దామెర వెంకటరాయభూపాలుఁడు - -	356
దామెర ముద్దువెంకటభూపాలుఁడు - -	357

శ్రీ గురుచరణం శరణమ్.

చాటుపద్యమణిమంజరి

(ద్వితీయ భాగము.)

దేవతాస్తుతిస్తబకము.

పిళ్ళారప్ప.

చం. తొలినె యవిఘ్నమస్తనుచు భూర్జటినందన నీకు మ్రొక్కెదన్
ఫలితముఁ జేయుమయ్య తలఁపంబడఁ, కార్యకలాప మెల్ల నా
వలపలిచేతిగంటమున వాక్కున నెప్పుడుఁ బాయకుండుమా
తెలివి ఘటింపుమా సతము దేవ వినాయక లోకనాయకా!

ఉ. మోదకహస్తునిఁ ధవళమూషకవాహను నేకదంతు లం
బోదరు నంబికాతనయు నూర్జితపుణ్యు గణేశు దేవతా
హ్లాదగరిష్ఠు దంతిముఖు నంచితభక్తవరప్రదాయకున్
మోదముతోడ హస్తములు మోడ్చి భజించెద నిష్టసిద్ధికిన్.

క. గజముఖుని నేకదంతుని
భజియింతును వాణి గౌరిఁ బంకజనిలయన్
నిజభక్తి బుద్ధి విద్యా
త్రిజగత్ఖ్యాత్యాయురుదయ తేజమ్ములకై.

క. శ్రీకరదంతరుచిజాతసు
ధాకర మృడపార్వతీముదాకర గుణర
త్నాకర వరధీకర పర
భీకర భాగ్యములకుప్ప పిళ్ళారప్ప!

క. మల్లెలు మొల్లలు జాజులు
గొల్లలుగాఁ గోసి తెచ్చి కొనియాడి నినుఁ
జల్లఁగఁ బూజింతుము కృప
వెల్లువగాఁ జూడుమప్ప పిళ్ళారప్ప.

క. ఓరీ బాలుఁడ నీ విటు
రారా యని నన్నుఁ బిలిచి రంజిలుదయనేఁ
గోరిక లొసగుము భువి నీ
పేరును బ్రకటించి చెప్పఁ బిళ్ళారప్ప.

క. భక్తింపుము గావలసిన
భక్తిణములు నీకు నిత్తు భక్తించియు నీ
కుక్తిఁ గలవిద్య మాకుఁ
భిక్షం బిడి కావుమప్ప పిళ్ళారప్ప.

ఇతర దేవతలు.

క. తిన్నని కస్తురినామము
సన్నపుఁదలపాగచుంగు చక్కఁదనంబుఁ
జెన్నలర మిమ్ముఁ గంటిమి
కన్నుల తెలి వెంత వింత కదిరి వసంతా!

గీ. ఉక్కుఁగంబంబు వెడలిన చక్కనయ్య
మున్ను ప్రహ్లాదుఁ గాచిన వన్నెలాఁడు
నన్ను నేలిన శృంగార నాయకుండు
హృదయమున నిల్చు మంగళాద్రీశ్వరుండు.

క. మడువుకుఁ జని కాళిందుని
పడగలపై భరతశాస్త్రపద్ధతి వెలయఁ
గడువేడుకతోఁ నాడెడు
నడుగులు నామదిఁ దలంతు నచ్యుత కృష్ణా!

క. నారాయణ నీనామము
నారాయణ వ్రాయవయ్య నానాలుకపై
నారాయణ నిను నమ్మితి
నారాయణ కావవయ్య నారదవరదా!

క. నిరుపమ బాలానందా
వరవనితాచిత్తచోర వరవసునందా!
గిరిధర శరణు ముకుందా
కరుణాకర నీవు నాకు గతి గోవిందా!

చం. మొదలిటి గద్దెయడుగురము మువ్వురువేల్పులలావు మేనిలో
మొదలివెలుంగు నెత్తి తుదిమోవఁగఁ జేయుట కేర్చుజంత్ర మ
భ్యుదిత తనూసరోజముల నూనినగాడ్పుల యూటపట్టు స
మ్మదమలరారఁగాఁ బ్రణవమంత్రము మాకుఁ బ్రసన్నమయ్యెడున్.

చం. సలిలవిహారు లిద్దఱును సంతతకాననచారు లిద్దఱున్
వెలయఁగ విప్రు లిద్దఱును వీరపరాక్రమశాలు లిద్దఱున్
బొలఁతులడాయువాఁ డొకఁడు భూమిని బుట్టెడువాఁడు నొక్కఁడుక్
జెలువుగ మీ కభీష్టఫలసిద్ధి ఘటింతు రనంతకాలమున్.

చం. అమరులు మేఘముల్ కుసుమ మాస్యము హోమము భాస్కరుండు మా
సము సురగంబు శంకరునిచాపము పంకము పాండవాగ్రజుం
డమృతకరుం డనం దగినత్యుదారసంజ్ఞల మధ్యవర్ణముల్
క్రమమున సాహ్వయంబొనరఁ గల్గినవేలుపు మిమ్మునుబ్రోవుతక్.

చం. చరణము లైదు మూఁడువిలసన్మణి నేత్రయుగంబు పుచ్ఛముఁ
బరువడి రెండువేలు నొకపంచకముఁ మఱి రెండునొప్పుచుఁ
గరములు రెండు రెండ్లు ఘనకాయచతుష్కము గల్గినట్టియా
సురుచిరమైనవేల్పు మిము సుస్థితిఁ బ్రోవుత మెల్లకాలముఁ.

సీ. ఆజాను దీర్ఘ బాహా చతుష్కమునందు
శంఖచక్ర గదాసిశార్ఙ్గ సమితి
ధరియించి నీలాంబుదముచెంత విలసిల్లు
సౌదామినీ లతాసన్నిభముగ
వామాంకమున రమావనితశోభిల్ల ర
త్నాంచల జాంబూన దాంబరంబు
దీధితుల్ దెసలందుఁ దేజరిల్లఁగ నక్ర
కుండలదీప్తులు గండయుగళిఁ

గీ. దాండవము సల్పు నవమణిస్థగితమకుట
చారు కేయూరహారమంజీరకౌస్తు
భోజ్జ్వలప్రభ లెసగ సరోత్తముండు
విష్ణుదేవుండు నామది వెలయుఁగాక.

సీ. పటువిక్షేపణ ప్రభవ ఝుంఝూమారు
తాలోల సకల కులాచలుండు
చారుజాంబూనద శైలాగ్రపూర్ణిమా
హరిణలాంఛన సన్నిభాననుండు
తారకాపథ నటత్సమయ రయభ్రామ్య
మాణ దివ్యవిమాన మండలుండు
అమృతాపహృతి నిమిత్తాహవరంగని
ర్గత బాహుశౌర్య దిక్పాలకుండు

గీ. అంబుజోదరవహన మహోక్షముండు
వజ్రమయకాయుఁ డాశితవత్సలుండు
భుజగభూషణుఁ డఖిలైక పూజితుండు
వైనతేయుం డొసంగు మదాన్వంచితములు.

సీ. మనము గారామునఁ బెనిచినయట్టిచ
కోరికాశిశువు లాకొనకయుండ
మన గొజ్జఁగలతోఁటమహి నిందుకాంతంపుఁ
బాదులలో నీళ్లు పాయకుండ
మనకేళికావన మధ్యదీర్ఘికలోని
తొగ లొకయప్పుడు మొగుడకుండ
మనసరోజినిలోన మరగిన జక్కవ
దోయి నీచనుదోయిఁ దొరయకుండ

గీ. నుండుఁగాని సదాశివుం డొడ్డినాఁడు
మొలకచందురు గెలువుమీ పలకననుచు
నగజచెలు లాడుమాటల కలరుశివుఁడు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత.

సీ. కాశ్యపగోత్రుఁడై ఘనత కెక్కినవాఁడు
ధర లక్షయోజనాంతరమువాఁడు
గ్రహరాజు వర్తులాకార మండలుఁడును
హేమదృష్టి కళింగభూమివిభుఁడు
మాణిక్యకుండల మకుటహారములతో
మేరుప్రదక్షిణ మెలఁగువాఁడు
సప్తాశ్వరథశంఖచక్రముల్ గలవాఁడు
రక్తవర్ణుఁడు సింహరాశివాఁడు

గీ. నంబుజాప్తుండు మఱియు ఛాయావిభుండు
శమనకర్ణులఁ గన్నట్టిజనకుఁ డనఁగ
రాజగురుఁడైన సూర్యనారాయణుండు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత.

సీ. పెనుఁబాపపేరు వేసినగట్టివా, కుంభి
దైత్యావరోధ వైధవ్యదాయి
కడవన్నె బంగారు గట్టువిల్తుఁడు భక్త
రక్షణ క్రీడాపరాయణుండు
చిగురుఁగైదువు జోదుపగతుండు పార్వతీ
వదనచకోర పార్వణవిధుండు
చేదు పానంబుచేసిన మొక్కలీఁడు ద
క్షాధ్వరధ్వంస దీక్షాధికారి

గీ. కలిమిగలబేరికూరిమిచెలిమికాఁడు
అంబునిధి వేష్టితోర్వీ మహారథుండు
బుడుతవెన్నెల పూమొగ్గముడుచు వేల్పు
చిర కృపాదృష్టి మనల రక్షించుఁగాత !

సీ. మొగమున నెలనవ్వు మొలకరేయెండలు
గాయువాఁ డావులఁ గాయువాఁడు
పశుపాలికలమోవి బంగారి చక్కెర
గ్రోలువాఁ డొకపిల్లఁ గ్రోలువాఁడు
తిరుమేన బంగారు జరబాబు దుప్పటి
గలుగువాఁడు తనంత గలుగువాఁడు
అఖిలపావనమైన యడుగుఁ దామరతేనె
జాలువాఁ డెలమి యీఁజాలువాఁడు

గీ. శ్రవణములు వ్రేలు కర్ణికారములవాఁడు
తీర్చినట్టున్న ముక్కుము త్తియమువాఁడు
కళుకు లీనెడునెద మానికంబువాఁడు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత !

సీ. మూఁడుకన్నులవేల్పు ముంజేతికడియంబు
పఱుపు పచ్చడమునై యొఱపుమిగుల
అక్కున విలసిల్లు చక్కనిపూఁబోణి
యాలును మనుమరా లైతసర్వ
బొడ్డుదామరఁ బుట్టి పొలుపారుబిడ్డఁడం
తటికిఁ దీర్వరియుఁ దాతయునుగాఁక
పులుఁగులగమికాడు పలుదెఱంగుల దాట
గుట్టింబు బంటునై కొమరు మిగుల

గీ. ప్రాఁతచదువులు వలకాలిపసిఁడియండె
యనుఁగుఁ గూర్చుండు పలకయునగుచు మీఱి
(నందముల కెల్లయైనన్ డెందమందుఁ)
డెల్లమిగఁ జేర్తుమోయన్న నల్లనన్న.

సీ. కందర్పకోటిసంకాశుండు నీపతి
భువనమోహన కళాపూర్ణ వీవు
వేదసాదులపాలి పెన్నిధి నీస్వామి
భూమివారల కన్నపూర్ణ వీవు
సర్వలోకములకు జనకుండు నీనాథుఁ
డెల్ల జీవులకునుఁ దల్లి వీవు
ప్రాణుల కెల్లను ప్రాణంబు నీభర్త
మగనికిఁ ప్రాణమౌ మగువ వీవు

గీ. ధరన్మలోక గృహాస్థులు దొరలుమీరు
మిమ్ము గొలిచినవారికి మేలు గలుగు
అంగయక్కాణి చొక్కనాయకునిరాణి
మధురమీనాక్షి వినుత పద్మాయతాక్షి.

సీ. పూయుగంధము లేదు భూతిపూతే కాని
యెక్కగుజ్జము లేదు యెద్దె కాని
భోగం గంచములేదు తలపుట్టియే కాని
మణులసొమ్ములు లేవు ఫణులె కాని
కొండమీఁదనెకాని యుండఁ జోటే లేదు
తలను బూవులు లేవు జడలెగాని
గజచర్మమేకాని కట్టవస్త్రము లేదు
జోగిరూపే కాని సొగసు లేదు

గీ. ఇట్టి నిరుపేదవౌట ని న్నెటిఁగి యెటిఁగి
భ్రాంతిపడి యెట్లు పెండ్లాడెఁ భార్వతమ్మ
యైన నీభాగ్య మేమని యనఁగవచ్చు
భక్తజనసంగ మగితేల ముక్తిలింగ.

సీ. బుడుతకల్వాలవిందుఁ బోలు నెన్నొసలిపై
చెలువంపురాపేక చిందులాడ
మొలఁ బట్టుదట్టిపై నలువందు గంటల
బంగారు మొలత్రాడు రంగు లీన
ఎదఁ గ్రొత్తపులిగోళ్లు పొదివిన పతకంబు
బలు ముత్తియపుసరంబులును బొదువ
చేతుల రతనంపుఁ జిల్లుటుంగరములు
మురువులు నెనలేని ముఱువుచూప

గీ. మెట్టిదంబున నంటియల్ బిట్టు మొరయ
దిట్టతనమునఁ జెలరేఁగి పట్టపగలె
నెట్టుకొని యెల్ల వేఁతల నట్టులందు
గుట్టు లరయుచు మెలఁగునప్పట్టి మెఱయు.

సీ. విశ్వంబు నీవయై విశ్వంబు చూచుచు
విశ్వంబు చేయుచు విశ్వమునకు
నినుఁడవై పంచభూతేంద్రి యాహంకార
ములకు మనఃప్రాణబుద్ధి చిత్త
ముల కెల్లనాత్మవై మొనసి గుణంబుల
కావృతమగు నిజాంశాంశ భూత
మగునాత్మచయమున ననుభూతి నేయుచు
మూఁడహంకృతులచే మునుఁగువడక

గీ. నెఱి ననంతుఁడవై దర్శనీయరుచివి
గాక సూత్మ్రుండవై నిర్వికారమహిమఁ
దనరి కూటస్థుఁడన సమస్తంబు నెఱుఁగు
నీకు మ్రొక్కెద నాలింపు నిర్మలాత్మ.

సీ. మిన్నేటి పెన్నేటి మిక్కుటం బగునిట్ట
పాఁప నెట్టెపుఁజుట్ట పైఁదెరల్ప
పొలుచుకెందామర పుప్పొడి తెట్టువ
జడలసం దొయ్యన సడలి తొరుగ
నలికంబుపైఁ గపాలావలి తూఁటుల
నొండొండ తెలినీరు నిండఁబడఁగ
తల లెత్తి నిక్కినవెలిదమ్మి మొగడలఁ
లోసఁ దేఁటులు తేనె లాని యులియ

గీ. మస్తకము వంచి సౌభాగ్యమహిమ మించి
గౌరిపదపల్లవంబులు గారవించి
తియ్యఁబలుకుల నలుకలుదీర్చు శివుఁడు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁ గాత.

(ఆయ్యనవోలి రామన

సీ. శ్రీపద్మవాసినీ పృథుతర కుచశాత
కుంభకుంభ విలిప్తఘుమఘుమాయ
మానచందన మృగమద సంకుమదకుంకు
మాగరుపంక సమన్వితోరు
బాహాంతరాళ విభ్రాజమానామూల్య
కౌస్తుభమణి ఘృణికలిత లలిత
మౌక్తికహార శుంభదుదర భరితలో
కనికరుండవు నీవు కనికరంబు

గీ. మీఱి భక్తజనాళి కమేయదివ్య
భాస్వదనపాయ సకలసంపద లొసంగి
సాకికొనుమయ్య నిరతంబు సరసముగను
మదనగోపాల ! గోపికాహృదయలోల !

క. శారదనీరదవర్ణా సారసభవ చక్రపాణి శంకరవినుతా
కీరమనోహరహస్తా భారతి ! నీపాదపద్మ భజన మొనర్తున్.

సీ. పాలించవే నన్నుఁ బద్మసంభవురాణి
బహుశాస్త్ర పుస్తకపాణి వాణి !
కరుణించవే నన్నుఁ గలహంస గామినీ
కోరి మ్రొక్కెద నీకుఁ గీరవాణి

రక్షించవే నన్ను రాజబింబాననా!
దయఁ గావవే సర్వాధవళవర్ణ!
మన్నించి నీవు నామదిలోన నుండవే
మాధవుకోడలా మదనువదినె

గీ. నిన్ను నెప్పుడు సేవింతు నీలవేణి
నన్నఁ గృపజూడు మెప్పుడు నళిననేత్రి
భారతీదేవి నాజిహ్వాఁ బాయకుండు
శరణు లోకైక వినుతాంబ శారదాంబ.

శా. వీణాపుస్తకపాణివై హరిశిలావేదీభవద్వేణివై
మాణిక్యోన్నత పుంజరంజితలసన్మంజు ప్రభాశ్రోణివై
స్థాణు బ్రహ్మహరీంద్ర ముఖ్యహృదయాంతర్వాణివై వాణి క
ళ్యాణీ నారసనాగ్రమందు నిలుమీ వ్యాఖ్యానకాలంబునన్.

సీ. కదిసి యొక్కొడుగిబ్బ బెదరించు పొడలపై
దుప్పటంబును మీఁదఁ గప్పుకొన్న
ఉడివోని కడివోని కడవోని వింతల
ముడువని వెలిపువ్వు ముడుచుకొన్న
నూఱు నిన్నూఱు మున్నూఱు ననూఱు నా
కెట్ట నాగులపేరు పెట్టుకొన్న
ఎడవంక(సుగతితోఁ) గడుబింకముగ జింక
పఱిచుదాఁటుల పిల్లఁ బట్టుకొన్న

గీ. వానిఁ దనుముట్టఁ గొలిచినవానివాని
మగువయును దాను నొక్కటై మన్నవాని
మహిత వృషరాజు నెక్కినమహిమవాని
మృగునిఁ గలఁగంటి నంతలో మేలుకొంటి

సీ. చుక్కలకడఁ బోవు నొక్కచెక్కెమువాని
యానంబు సుతుని మేనల్లునన్న
కోడుకు తమ్ముని మేనగోడలి పెదబావ
తండ్రితండ్రి తనూజధవుని మామ
మనమున నేడింట మలయు నాతనితల్లి
సవతి తమ్మునిరొమ్ము సఱచువాని
జనకుని యిల్లాలి తనయులతోఁ బెద్ద
మొదలు ప్రసిద్ధి పెంపొదవువాని

గీ. తలమొగంబున వయ్యాళి తరమువాని
స్థిరముగల దేవుఁడెపుడు సుస్థిరముగాను
సిరియు నాయువు సౌభాగ్య సిద్ధిజయము
పఱగఁజేయుత మీసభాపతికి నెపుడుఁ.

సీ. భానుండు తగ మీకు భవ్యతేజం బిచ్చు
కరుణఁ జంద్రుఁడు మీకుఁగాంతి యిచ్చు
అంగారకుఁడు మీకు మంగళంబుల నిచ్చు
బుధుఁడు నెమ్మది మీకు బుద్ధి నిచ్చు
నెఱి బృహస్పతి మీకు నిర్మలమతి యిచ్చు
నరయ శుక్రుఁడు మీకు హర్ష మిచ్చు
రాహు వెప్పుడు మీకు బాహాబలం బిచ్చు
కేతువు మీకు విఖ్యాతి నిచ్చు

గీ. ఘనత కెక్కిన యీనవగ్రహము లెపుడు
బలిమి నేకాదశస్థానఫలము లొసఁగఁ
బుత్ర పౌత్రాభివృద్ధిచే భూతలమున
మీరు వర్ధిల్లుఁ డాచంద్రతారకముగ.

సీ. ఫణిపుత్రుని పినతల్లి తమ్ముని సుతు
తాత యల్లుని రాణి తండ్రికొడుకు
కొడుకుతండ్రికి తండ్రి కోడలిసుతు బంటు
కరియైన వానబ్బ కగ్రసుతుని
తమ్ముని యేలిక తండ్రి వియ్యంకుని
కూతునేర్పునఁ జెర గొన్న వాని
తనయునిఁద్రుంచిన ఘనునౌషధము దెచ్చి
వానయ్య సుతుని తద్వారకుమారు

గీ. నవ్వ కోడలి కోడలి యన్నతండ్రి
భామయొద్దను కొలువున్న భామ జనకు
తనయుచేతను గూలిన ఘనుని తల్లి
ధరుఁడు మీ కిచ్చుఁబుత్ర పౌత్రాభివృద్ధి.

మ. నునుమైఁ గల్మిపడంతి డాకరమునందుఁ బూరుగొ మ్మొండుచే
తను వేయంచులవాలు మేలొసఁగనౌడాలుఁ బవల్ రే యైన
ర్పను జూపుఁ నెఱిచూపు లాసగొనుచూపట్టె జగాజట్టి బొ
ట్టనవ్రేలఁ వెలిబుగ్గ గన్నయొడయండా! నన్నుఁబాలింపుమా!

సీ. శృంగారరాయని చెలువుమీఱిన కొండ
ఫణిరాజు పేరిటి పసిఁడి కొండ
పుష్పజాతులనెల్ల భూషింపఁగల కొండ
కల్పవృక్షము లైదుఁ గల్గు కొండ
చిలుకలు కోవెలల్ చెలఁగి కూసెడి కొండ
మృగరాజకో ళ్లెల్ల మెలఁగు కొండ
ఘోరపాపము వాపు కోనేఱు గల కొండ
తలఁచిన మోక్షంబు దగులు కొండ

గీ. అమరవరులకు వైకుంఠ మైన కొండ
ఆళువారికిఁ బ్రత్యక్ష మైన కొండ
అర్థిఁ జూచిన బ్రహ్మాండ మైన కొండ
యేను గనుఁగొంటి శ్రీవేంకటేశుకొండ.

కృష్ణ నవరత్నములు.

సీ. నరకబాణాసుర మురజరాసంధాది
పాపులచేఁ జాల బాధలఁ బడి
భూదేవి విన్నపంబులు సేయ క్షీరాబ్ధి
శాయి దయాళుఁడై జగతిమోఁద
యాదవవంశంబునందుఁ దా వసుదేవు
సూనుఁడై జన్మించి సురలు మెచ్చ
ధరణిభారముఁ బాపి దనుజులఁ బరిమార్చి
ధర్మంబు నిలిపి యధర్మ మడఁచె

ఆ. నట్టిదేవదేవు నాదినారాయణుఁ
బుండరీకనయను భుజగశయనుఁ
గమలనాభుఁ గొలిచి కల్మషంబుల నెల్లఁ
దోలువాఁడ ముక్తి నేలువాఁడ.

సీ. పురుడు వెళ్లనినాఁడె పూతనఁ బరిమార్చె
శకటాసురునిఁ గొట్టఁ జరణహతిని
బడఁ ద్రొబ్బె మద్దులు బకునిఁ గీటడఁగించె
దావాగ్ని ద్రావి వత్సకునిఁ గూల్చె
గోవర్ధనం బెత్తి గోవుల రక్షించెఁ
గాళీయనాగంబు గర్వమడఁచె
ధేనుకాసురుఁ బట్టి తిత్తొల్చె మహిపుత్త్రిఁ
దునిమి రక్కసునిఁ దుత్తుమురు సేసె

గీ. వెలయు వనమెల్ల బెతికిపో వీచె లీల
వత్సవాతూలు నాతృణావర్తు గెడపె
సురుచిరాంగుండు గోపాల సుందరుండు
దనుజదమనుండు గేవలదైవ మెటు?

సీ. గోపాలకులగోడ గోవులఁ గాచె నా
కాళింది తటమునఁ గమలభవుఁడు
వత్సముల్ గొనిపోవ వానిగూపము దాల్చి
వనజేశునకుఁ దల వంగఁ జేసె
బాల్యంబునాఁడు గోపాలకులును దాను
వెన్నలు పాలును వెజ్జి యాడె
చేడెలతో జలక్రీడ లాడఁగఁ జొచ్చి
యందఱిచీరలు నపహరించె

ఆ. రహిఁ బదాఱువేల రాజకన్యకలను
నన్నిరూపులగుచు ననుభవించె
రాసకేళిఁ గూడె రామల నెల్లను
గృష్ణుమహిమ లెన్నఁగేవలంబె.

సీ. వెలయ నక్రూరుకు విశ్వరూపము సూపె
వలువకై చాఁకలివానిఁ జంపె
మఱి కుబ్జఁ జక్కనిమానిసిగాఁ జేసెఁ
బుష్పలావి కొసంగె భూరిమహిమ
కంసునిధేనువుల్ ఖండించి వైచెను
గువలయాపీడంబు పోవ రడంచె
చాణూరమల్లుల సమయించె భుజగర్వ
ధూషిని గంసుని రూప మణఁచె

గీ. కంసుతండ్రిని బట్టంబు గట్టి కాచె
దేవకీదేవి దైన్యంబు దెంచి వైచె
గేలిమై శిశుపాలునిఁ గీటడంచె
భక్తవత్సలు శ్రీకృష్ణుఁ బ్రస్తుతింతు.

సీ. అరయ నిర్వదియొక్క యక్షౌహిణులతోడ
నిర్వదియొక్కమా టేఁగుదెంచె
మధురపై విడిసినమత్తు జరాసంధు
దునిమించె భీముచే దురమునందుఁ
గాలయవనుఁడుగ్రగతి నెత్తిరా వాని
ముచికుందుచే మృతిఁ బొందఁజేసె
ఆశమంతకరత్న మరుదారఁగాఁ దెచ్చె
జాంబవంతుని గెల్చె జాంబవతిని

ఆ. వేడ్క బెండ్లియాడె వెడలించె నపనింద
జగతి కెల్ల మేలు సంఘటించె
తెగి సృగాలవాసు దేవునిఁ దెగటార్చెఁ
గృష్ణుఁ డితఁడు సర్వజిష్ణుఁ డితఁడు.

సీ. బదరికావనములోఁ బరగు ఘంటాకర్ణుఁ
డిచ్చఁ గొల్చినమోక్షు మిచ్చె నగ్రు
కైలాసగిరిమీఁదఁ గాలకంధరముఖ
విబుధ సంస్తుతులచే వెలయునంద్రు
గురువు తఁ వేఁడిన గురురక్షణార్థమై
చచ్చినసుతునిఁ దెచ్చిచ్చెనంద్రు
దుర్యోధనాదులు ద్రుపదనందనవల్వ
లొలువంగ నట్టియ మొసఁగెనంద్రు

ఆ. కామగమన మగుచుఁ గడునొప్ప సొంభకా
ఖ్యానపురము జలధిఁ గలపెనండ్రు
చరిత పుణ్యధనుఁడు భరితగోవర్ధన
కందరుండు లోక సుందరుండు.

సీ. సమరంబులో జరాసంధాదులను ద్రోలి
ప్రేమతో రుక్మిణిం బెండ్లియాడె
మురదానవునిఁ గూల్చి నరకునిఁ బరిమార్చి
దివ్యకుండలములు దెచ్చుకొనియె
విబుధకన్యలఁ బదార్వేలను విడిపించి
దయఁ జూచి మణిపర్వతంబు దెచ్చె
సురలోకమున కేఁగి సురపతి నోడించి
సురభూరుహము దెచ్చె సురలు మెచ్చఁ

ఆ. బొండ్ర వాసుదేవు బంధుయుక్తంబుగాఁ
ద్రుంచి కాశిరాజుత్రుళ్లడంచె
వాసుదేవు మహిమ వర్ణింప శక్యమే
ఫాలనేత్రుకయిన బ్రహ్మ కయిన.

సీ. పరగ బాణాసురుపై నేఁగి యాతని
శోణిత పురమెల్లఁ జూఱలాడె
ఆపురిఁ గాల్చి ప్రేతాగ్నులు చల్లార్చి
పుర పాశములు ద్రెంచి మురునిఁ గూల్చె
బాణాసురుని వేయు బాహులుఁ దెగనేసి
చండిక వేడినఁ జంపకునికి
శివుఁడు దాఁ గోపించి శీతజ్వరము వైవ
వైష్ణవజ్వరమును వైచె నతఁడు

గీ. జృంభకాస్త్రంబుచే సోలఁ జేసి శివునిఁ
బ్రేమతో ననిరుద్ధునిఁ బెండ్లిచేసెఁ
గరుణ బాణునిఁ బట్టంబు గట్టె నితఁడు
మూఁడుమూర్తుల కవ్వలిమూర్తి యితఁడు.

సీ. పాండు తనూజులపట్టమై నొగ లెక్కి
రెండు సేనలయందు నిండియున్న
బంధుజనంబుల బావల మఱఁదుల
నన్నదమ్ములఁ జూచి యనికిఁ దొడఁగి
అనుకంపఁ జేసిన యార్తుని బోధించి
పార్థుకు విశ్వరూపంబు సూపె
అచ్చటఁ బదునెన్మి దక్షౌహిణులతోడ
భీష్మాదియోధులపీఁచ మడఁచె

ఆ. ధరను మఱియుఁ బుట్టి దనుజులఁ బరిమార్చి
భూమిభార మెల్లఁ బుచ్చి వైచె
నాదిదేవుఁ డయిన యాకృష్ణుఁ బ్రార్థించు
నట్టివారు ముక్తు లయినవారు.

అష్ట దిక్పాలకులు.

ఇంద్రుఁడు.

సీ. ఐరావతో చ్చైశ్శ్రవోధిరూఢుఁడుఁ నీల
దివ్యదేహుఁడు పూర్వ దిగ్విభుండు
శతమహాధ్వరకర్త శతకోటి హస్తుండు
బహుమహా పర్వత పక్షహర్త
సౌందర్య లక్ష్మీనందిశచీప్రియుం
డనుపమనందన వనవిహారి
శతపత్రనిభదశశతదీర్ఘ నేత్రుండు
వారివాహ సమూహ వాహనుండు

గీ. యుక్తసన్మంత్రమఘఫలభోక్త నిత్య
మభినవసుధార సైక పానాభిరతుఁడు
విక్రమక్రమ దేవతా చక్రవర్తి
శ్రీలు మీఱంగ మిమ్ము రక్షించుఁగాత.

అగ్ని.

సీ. మేషవాహనుఁడు సుస్మితుఁడు చతుశ్శృంగ
ధరుఁడు విస్ఫురిత పటుద్వయుండు
సప్తసంఖ్యార్చిరం చదాభహు జిహ్వుండు
మహనీయ పాదపద్మత్రయుండు
స్వాహాస్వధాసతీ సహితపార్శ్వద్వయుం
డరుణ సువర్ణ భాస్వరతనుండు
లోహిత మహితవిలోచనుఁ డాజ్యపా
త్రసుక్స్రువాదికో ద్యతకరుండు

గీ. అఖిలపితృదేవతార్పితహవ్యకవ్య
ధరుఁడు సర్వతో ముఖుఁడు నిత్యశుచి యనలుఁ
డిహపరానందముల నిచ్చి యెల్లవేళ
నంచితోన్నతి మిమ్ము రక్షించుఁగాత.

యముఁడు.

సీ. మహిషవాహనుఁడు సమ్యగ్ధర్మపాలుండు
దారుణతర దీర్ఘ దండపాణి
దివ్యకాళిందీనదీ సోదరుఁడు నీల
వర్ణుండు కమలినీ వరసుతుండు
గతజన్మ కర్మసంచితఫలదుఁడు యుధి
ష్ఠిరగురుఁ డమృతనిషేచణుండ
గంధవతీ మనఃకాసార సంచార
సంగతానంద చక్రాంగవిభుఁడు

గీ. విష్ణురుద్రాది భక్తి వరిష్ణుహితుఁడు
దక్షిణేశుండు ధర్మవి చక్షణుండు
శమనుఁ డనుర క్తచిత్తుఁడై యమర మమ్మ
నాయురారోగ్య యుక్తులఁ జేయుఁగాత !

నిర్ఋతి.

సీ. నరవాహనుండు బంధురఖడ్గహస్తుండు
వరచర్మధరుఁడు కర్బురశరీరుఁ
డతులజగద్రక్షణాంచత్కృపానిధి
చటులోగ్రయామినీ సంచరుండు
సన్మార్గరోధిదుష్టనిశాచరవ్రాత
వారకుం డురుబలా ధారకుండు
నురుతరకుటిల నీలోన్నత కేశుండు
నికషావధూమణీ నిత్యరతుఁడు

గీ. మహితబలవై భవోద్దండమండితుండు
కింకిణీరవ భూషణాలంకృతుండు
మృదులవచనుండు నైర్ఋతి మీకు నొసఁగు
చిరతరారూఢ భోగ విశేషములను.

వరుణుఁడు.

సీ. మహనీయ సమదోగ్ర మకరవాహనుఁడు క
చ్ఛపమీనన క్రాది జంతువిభుఁడు
పద్మినీమానస పంజరకీరంబు
ఫణగణాంచిత నాగ పాశధరుఁడు
భీకరాకార గుంభితకనత్కల్లోల
వారిసంభృత వార్ధి వల్లభుండు
నూత్నతృణగ్రాహి రత్న విభూషితుం
డఖిల జగద్వర్ష హర్ష దాత

గీ. దుష్టనిగ్రహకారి యుత్కృష్ట మహిమఁ
డభయహస్తుఁడు కరుణార సార్ద్రహృదయుఁ
డమృతజీవన మొనగూర్చి యన్వహంబు
వరుణదేవుండు మిమ్ముఁ గాపాడుఁగాత.

వా యు వు.

సీ. సకలభూత వ్రాత సంజీవనఖ్యాత
ముఖ్య మహాప్రాణ మూర్తిధరుఁడు
కర్పూర కస్తూరి కాచందనాగరు
ధూపాది పరిమళ వ్యాపకుండు
ఆత్మానుకూల మహావేగ మృగవాహ
నారూఢుఁ డఖిల విశ్వాభియాయి
వైశ్వానరప్రభు శాశ్వతసహవాసి
భీమాంజనేయుల ప్రియజనకుఁడు

గీ. పశ్చిమోత్తరమధ్య దిగ్భాగ నిరత
పాలనోద్యోగి దేవతాప్రముఖుఁ డెపుడు
వాయుదేవుండు చిరముగా నాయు విచ్చి
మంచి యారోగ్యమున మమ్ము మంచుఁగాత.

కు బే రుఁ డు.

చ. ఉనికట వెండికొండఁ దనయుండట రంభకు యక్షరాజు నా
ధనపుఁ డనఁ బ్రసిద్ధుఁడట దానవిభుండట పుష్పకంబుపైఁ
జనునట పార్వతీపతికి సంగడికాఁడట యాత్మసంపదల్
పెనుపుగ నిచ్చి హెచ్చుగఁ గుబేరుఁడు మిమ్ము ననుగ్రహించుత.

ఈశానుఁడు.

సీ. హిమశైల శిఖరోన్నత మహా వృషభ వాహ
నాధిరోహణుఁడు విశ్వాధి నేత
నిరతార్ధగాత్ర సన్నిహిత పర్వతరాజ
పుత్రీద్వితీయాను భూతిరతుఁడు
కైలాస పర్వతాగ్రనివాస పరితోషి
వరవీరగణవార పరివృతుండు
సర్వభూతవ్రాత సర్వవిద్యాజాత
నిర్జేత మహిత దృక్కర్ణభూషుఁ

గీ. డిష్టసఖుఁడు కుబేరుని కిందుధరుఁడు
గగనకేశుఁ డతిస్వచ్ఛ కాంతితనుఁడు
ఈశ్వరుండు మహానటుం డెల్లవేళ
సర్వసౌఖ్యంబు లిడి మమ్ము సాఁకుఁగాక!

మరిడీదేవత.

మ. హరియైనా హరుఁడైన నింద్రుఁ డయినా అబ్జాసనుండైన ని
న్నెఱుఁగంజాలరు నీ మహామహిమ మా కెంచంగ శక్యంబటే
పరదేవీ విషజాతమారుతవల త్పాదద్వయా దూరమై
మరిడీదేవత! మమ్మఁబ్రోవఁగదవమ్మా! పొమ్మ! మాయమ్మవై.

వటమూల మందిరా.

ఉ. చూపులు రెండు ముక్కుతుదఁ జొన్నియుఁజూచినచూపు వెంటనే
లోపలఁ జూచి చండకరులో శశిఁగూర్చి చతుర్దళంబుపై
దీపము వెట్టి దానితుది తేజము దానయి విశ్వమంతయున్
వ్యాపకుఁడైనపుణ్యుఁడు మహాత్ముఁడగున్ వటమూలమందిరా!

ఉ. కన్నులు మూసి నాదుమది కన్నులతికోణమునందుఁ జొన్పి లో
సన్నపు దిడ్డి దూర్చి జలజంబులనిచ్చెన యెక్కి మింటిపై
వెన్నెలరాజుఁ జేరి సుఖవేళలయందును నీవు నేనయై
యున్ననుగాని నాహృదయ ముబ్బదయా వటమూలమందిరా !

ఉ. గట్టిగవేధలార్గురను ఖండనసేయక యేడుచింతల
గొట్టక మూడ్గురిండ్లు చెడఁగూల్పక (నీపద) మబ్బునాభువి
బొట్టునుబోనమ్ము దపము పోకులుబూడిదపూఁత లూరకే
పెట్టును గాని నీదుదయఁ బేర్వడునా వటమూలమందిరా !

ఉ. వాలినయింద్రియాలయకవాటము లన్నియు మూసి నెమ్మది
దాళము వెట్టి లోవెలుఁగు తత్త్వము గన్గొని తట్టి సుందరి
లాలిత నాగకన్య నుపలాలనచేసినవాఁడె యోగియా
మాలిన వేషముల్ జమునిమార్కొనునే వటమూలమందిరా !

ఉ. సాగినకోపవహ్ని నిజశాంతిజలంబునఁ జల్లనార్చి యా
శాగిరుల నివృత్తికులిశాహతి నుగ్గుగఁ జేసి యత్తమో
నాగవిభుఁ వివేకమృగనాయకుచే నణఁగించి లోన సం
యోగవియోగముల్ విడువ యోగియగున్ వటమూలమందిరా !

ఉ. వాలిన యింద్రియంపుఁ బెనువాతులకున్ మృదుగానమందవా
తూలవిలాసి నీకుసుమతోయగుణంబులు వచ్చి చొచ్చినన్
గ్రోలఁగనీక నెమ్మనము కుత్తుకవట్టి నినుం దలంచి యీఁ
జాలినఁగాక మాటలఁ బ్రసాదములే వటమూలమందిరా.

రామా ! ఆర్తరక్షామణీ.

మ. శరణన్నఁ గరుణింతు వన్నబిరుదుల్ జాలంబులే చాలునో
శరణోహో యన రా వదేమి వినవో సంసారతాపత్రయం

బెరుగన్నియదో యిందు లేవో చెపుమా యీనిర్దయాబుద్ధి నే
మఱితే ముందు విభీషణాదులకు రామా ఆర్త రక్షామణీ.

మ. పరులఁ శిష్యులఁ దల్లిఁ దండ్రి గురులఁ భ్రాతాదులఁ మిత్రులఁ
శర ణన్నంతనె యాపదల్ పరిహరించఁ రాముఁ డుండంగ నే
వెర పేలంచును బిన్న పెద్దలు బుధుల్ వేదాంతశాస్త్రంబులుఁ
మతియుం బల్కెడుపల్కు నమ్మితిని రామా ఆర్త రక్షామణీ!

మ. పరుగై రావదె ప్రోవ గానవొ సురల్ ప్రార్థించిరో సామగా
నరుచిం జొక్కితొ యాంజనేయుని వడిఁ రావించితో జానకీ
చరణాబ్జంబులు నొచ్చెనో యితరదేశప్రాణిసంరక్షు నే
మతితో జాల మిదేలనయ్య రఘురామా ఆర్త రక్షామణీ.

మ. శర ణన్నఁ ఋణమే విభీషణున కాచంద్రార్కఁ మైనట్టిదే
వర లంకాపురి ధారవోసి తనుచుఁ వాల్మీకి రామాయణా
ది రహస్యంబులు తెల్పుటల్ నిజములై తే నన్ను రక్షింపుమీ
మఱుమాటాడఁగ నింక నానసుమి రామా ఆర్త రక్షామణీ.

అంబికా!

ఉ. భారతివై సరోజభవుపాల వసించి రమావధూటివై
నీరజనాభుఁ జెంది ధరణీధరనందనవై మహేశ్వరుం
గోరి వరించితమ్మ నినుఁ గొల్వక యూరక యేలకల్గు సం
సారసుఖంబు లీమనుజసంతతికిం దలపోయ నంబికా.

ఉ. కూడెడివెండ్రుకల్ నిదుదకూఁకటఁ బ్రోవుగ బొడ్డుపై వళుల్
జాడలు దోఁప గ్రొమ్మలకచన్నులు మించుదొలంక సిగ్గునం
బూడఁగనేరముల్ మెఱుఁగుఁజూపుల సీన హిమాద్రియింట నీ
వాడుట శూలికిఁ మనము వాడుట గాదె తలంప నంబికా!

ఉ. వాలికకన్న ముంగురులు వాతెఱకెంపు మెఱుంగుఁ జంటిపైఁ
గ్రాలెడుతారహారమును గంకణచారుకరంబు డాపలం
దూలుచునున్న పయ్యెదయుఁ దోచినకన్నులు మోడ్చిమోడ్చి నీ
పాలగునీశుమేను సగపాలు మనంబునఁ జేర్చు నంబికా!

ఉ. లాచి పరాంగనల్ వరవిలాసమనోహర విభ్రమంబులఁ
జూచినఁ జూడఁ డుత్తముఁడు చూచినఁ జూచును మధ్యముం డదాఁ
జూచినఁ జూడకుండిననుఁ జూచును నీచుఁడు, నన్ను వీరిలో
జూచినఁ జూడకుండుగుణిఁ జూచిన చూపునఁ జూడు మంబికా!

చ. బెడఁ గగురత్నదర్పణముఁ బేరిన వెన్నెల లోసి నిచ్చలుం
డుడువఁగఁ బాలసంద్రమునఁ దోఁచి సుధాకరుమేనికందు వోఁ
గడుగఁగ, నేరిచేట సితకంజము ముంపఁగ, నై జకాంతితోఁ
దొడరినతల్లి! నీమొగముతో సరివోల్పఁగఁ జాలు నంబికా!

ఉ. భారతివై సరోజభవుపాల వసించి రమావధూటివై
నీరజనాభుఁ జెంది ధరణీధరనందనవై మహేశ్వరుం
గోరి వరించితమ్మ? నినుఁ గొల్వక యూరక యేల కల్గుసం
సారసుఖంబు లీమనుజసంతతికిం దలపోయ నంబికా!

ఉ. ఆదిమశక్తి యీతరుణి యాద్యకుటుంబిని యీకుమారి ము
ల్లైదువ యీతలోదరి చిదాత్మక యీసతి విశ్వమాత యీ
పైదలి సర్వలోకగురుభామిని యీచపలాక్షి యంచు బ్ర
హ్మాదులు వచ్చి నిచ్చలు హిమాద్రికి నిన్నె ఱేఁగింతు రంబికా!

సీ. బల్‌జరీయంచు చల్వాసఫేదు చీరపై
లాల్‌పావడా డాల్ విలాస మెసగ
ఒనరు నీరా నమో జూదాబగష్టు కం
చుకముపై గుబ్బచ నొన్నగసు లొలక్
వగగుల్క తగజిల్క జిగితళ్క కఠినవా
సాగసుకీల్జడకుచ్చ్ లొగి నటింప
నిగనిగ దగుమోము నొగిబాగు కస్తురి
వగచుక్‌బొట్టు తీవై చెలంగ

గీ. సరస మలరంగ తొలకరి మెఱుపు పనంగ
నలరు సీతాంగనను గూడి తొనసంగ
పృథ్వీజారామ బుట్టయపేట హేమ
సాధనిజధామ రఘురామసార్వభౌమ.

చ. గరుడని నెక్కి హేమపటకంకణరత్నకిరీటకుండలా
భరణము లెల్ల దాల్చి కరపద్మయుగంబున శంఖచక్రముల్
మెఱయఁగ నింద్రనీలమణిమేచకకాంతుల దివ్యమూర్తితో
బరగెడివేల్పు రామజనపాలుఁడు మాకు సహాయ మయ్యెడిన్.

శా. శ్రీనాథాంబుజ సంభవార్చిత నిజ శ్రీపాదపద్మద్వయ్
నానాదేవమునీంద్ర బృందకృతపుణ్య స్తోత్రపాత్రక్రియా
నూనై శ్వర్యవిరాజితు భుజగకేయూరాంకితు భక్తలో
కానీకైకశరణ్యు గొల్తు నిను దాక్షారామ భీమేశ్వరా!

భీమేశ్వర శతకము.

ఉ. గుండయ నుత్తమోత్తమునిఁ గూటికిఁ గప్పర మైకడంగి యొం
డొండుగ నాటియంగడికి నూరక తెచ్చితి తెచ్చియత్తఱిన్
నిండినవారిలోన నతనిన్ గడుఁబిన్నఁదనంబు సేర్చితే
మండుము నీదుపెద్దతనమా యిది కొట్టయశంకరేశ్వరా!

కస్తూరి భట్టురాజు.

మ. ధరలో నుద్ధురలో భుల్ల ధనముచింతం గాంచి కాసంత వే
సరితిం గేసరి తీవ్రరోగహతి నష్టంబై నరీతిన్ మదు
ద్ధురణం బొదరణంబున న్నిలుపవే తాపత్రయాగ్నిస్ఫుర
ద్ధరిమార్చిన్ బరిమార్చి భక్తసులభా గౌరీమనోవల్లభా!

గౌరీమనోవల్లభ శతకము.

ఉ. ప్రాణు నపానుఁ గూర్చి యలపాము గదల్చి తదూర్ధ్వకీలితో
డ్యాణము నొత్తి మేను దృఢమై నిగుడన్ బిగియించి దృష్టుల
ఘ్రాణముఁ జేర్చి యాప్రణవఘోషణముల్ విని యందు మానస
క్షీణము చేసినన్ బవనసిద్ధుఁ డనా శివదేవధీమణీ!

శివదేవ శతకము.

ఉ. వారక కాశిలో నిలిచి వర్ధిలుపుణ్యులు చచ్చి పుట్టఁగా
నేరరుగాని నేరుతురు నెన్నఁదుటం గనుచూపనైన దు
ర్వారవిషోరగేంద్రము శిరంబునఁ జుట్టఁగ నైన ఘ్రుంగి సొం
పారఁ గళప్రదేశమున నాగఁగ నైనను గాలకూటముల్.

కాశీ శతకము.

చెలువార గజాజినచేలముతో
గళనీలిమతో నహికంకణుఁడై
తలఁ జంద్రకళం గలదైవము మా
కులదైవము దైవతకోటులలోన్.

ఉపవాసము లెల్లను నుండుట నీ
కృప వచ్చుటకా యిది రిత్త సుమీ
అపవిత్రుని పుల్లని యంబలికై
సుపవిత్రునిఁ జేయుట శుద్ధి గదా.

రంగసాధుని తోటకములు.

ఉ. లోకము లెల్ల నీతనువులోనివ నీవట యెంతగల్గుదో
నాకపపద్మసంభవజనార్దను లాదిగ నెల్లవారలుఁ
నీకొలఁ దింతయంత యననేరక మ్రొక్కఁ దొడంగి రన్న ని
న్నేకరణిఁ నుతింతుఁ బరమేశ్వర! శ్రీగిరిమల్లికార్జునా!
(పండితారాధ్య దేవర.)

మ. నిను సేవించినఁ గల్గుమానవులకుఁ వీటీవధూటీ ఘటీ
ఘనకోటీ శకటీ కటీతటిపటీ గంధేభవాటీపటీ
ర నటీహారిపటీ సువర్ణమకుటీ ప్రచ్ఛోటికాపే టికల్
కనదామ్నాయమహాతురంగ శివలింగా నీలకంఠేశ్వరా!
(ఎట్టిప్రెగ్గడ)

ఉ. తల్లి సతీమతల్లి పదతామరసాశ్రితకల్పవల్లి భా
స్వల్లలితాంగవల్లి రతివల్లభుతల్లి కృపారసంబు పైఁ
జల్లి నిరంతరంబు మముఁ జల్లనిచూపులఁ జూచి నీవు మా
యిల్లను పాలవెల్లి వసియింపఁగదే జగదంబ భార్గవీ.
గొట్టెముక్కుల. నరసింహరాజు గారు

కార్తవీర్యార్జునా

శా. శ్రీరాజిల్లఁగఁ బ్రోజ్జ్వలన్మణిగణశ్రీ మించు సింహాసనం
బారూఢస్థితిచే వహించి ఘనభూపాలంకరిష్ణుండవై
రారాజుల్ వినుతింపఁగా భువనముల్ రక్షించుమీరాజసం
బారాధించి నుతింతు మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. లలితేంద్రోపలనీల భక్తజనపాలా సద్దయావాల ని
శ్చలసంధ్యారుణచేల సుందరతరశ్యామాయతాలోల ని
స్తులశుంభద్గుణజాల సంతతఘనస్తుత్యైకభూపాల య
త్యలఘుప్రాభవశీల మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. నవరత్నోజ్జ్వలదివ్యభూష నతనానాభక్తపోషా మహా
హవసంరంభవిజృంభమాణరిపుబాహాటోపశోషా జన
స్తవనీయోజ్జ్వలభాష దీనజనదోషద్వేష లావణ్యగౌ
రవసంమోహనవేష మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. గ్రహసందర్శన మైనచోట భయముల్ కన్పించుచోట్ల దురా
గ్రహవృత్తిరిపు లేచుచోట నిడుమల్ గారించుచోట్ల నవ
గ్రహవేధల్ ఘనమైనచో దమసుమంత్రంబే సదా ద్రవ్యసం
గ్రహమై భక్తులఁ బ్రోచు మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

శా. నీలేందీవరదివ్యకాయ సురమౌనిశ్రేణిసంస్తోయ భ
క్తాళీమానవసంవిధేయ కరుణాధౌరేయ విద్వన్మదో
త్తాలస్తంభనసాంపరాయ విలసద్గ్రైవేయ కళ్యాణభ
వ్యాలంకారనికాయ మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. కరుణాపాంగ నవాతసీకుసుమరంగత్కోమలాంగ ప్రభా
కరనీకాశకనద్రథాంగ రణరంగస్థైర్య శౌర్యక్షమా
చరసందోహతమఃపతంగ మకుటస్ఫారోత్తమాంగారి సం
హరదోర్దండభుజంగ మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. సరసీజాక్ష విశాలవక్ష భవశిక్షాదుష్టచోరారికుం
జరహర్యక్ష కృపాకటాక్ష బలదక్ష చక్రసంరక్ష భూ
భరణాధ్యక్ష మహోరగాది మృగకృద్వ్యాఘ్రాపహారేక్ష ని
ర్జరమౌనివ్రజపక్ష మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. పటుదీక్షాంచితబాహుదండ సమరప్రారంభ శుంభన్మదో
త్కటకోదండ ప్రచండకాండనతహృత్కంజాతమార్తాండ ని
ష్కటవిద్యోతితదానశౌండ హిమరుద్గండడద్వయోద్దండ దు
ర్ఘటదేవారివిఖండ మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. గిరిదుర్గాటవి దుర్గమస్థల జలాగ్ని క్రూరపైశాచచో
రరివుర్వ్యాఘ్రులులాయ సూకరమృగేంద్ర వ్యాళవైహంగ వా
శ్చరవర్షాతపశీతవాత ఘుననాశం బిష్టసంధాన ము
ర్వర నీమంత్రబలంబు మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. గరిమ స్నీదుషికారు వైభవము వక్కాణించగా శక్యమా
వరభేరీపటహాది ధంధణధణధ్వానంబులుఁ డిండిమో
త్కరడిండిండిమ డిండిమారవము లుద్యత్తూర్యనాదంబులు
ర్వరలోదుర్భరమార మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

మ. తురికీరాణి తురాణ్యరబ్బిహయముల్ దూకించి శాబాసు బా
పురెయంచుఁ మెడలప్పళించి హవుసింపొందంగ తేగాసుఁ
తరవారుల్ ఝళిపించగఁ బగలు సర్దార్ ఘూర్ణిషుల్ సేయనీ
హరువౌ డాలతునెంతు మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

శా. దాటుఁగులెక్కడు కల్గెముఁ పసిఁడిగండాపట్టు కింఖాపు చే
వాటంబై తగుజీనుపోషు మణిరవ్వల్ జుగ్గగాయించుదు
చ్చీటంగుఁ బిరుదందియల్ కలుగు తేజిఁస్వారియై లీలఁజే
ర్లాటం బాడెద వౌర మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

శా. జంగోష్ట్రేబషు జగా జిరాసరిఫెనల్ జామాతుమాంపట్టుక
మ్మిరుపేటీమొకమాలు రంచికిలిదమ్మొకమోరు షంపేడుదు
స్తురుమాల్ కస్తురిబొట్టు సిస్తుగులుకఁ తుర్కీహయంబెక్కి వా
హ్వారెనీవేఁగెదుస్వారి మేరునగధైర్యా! కార్తవీర్యార్జునా!

బ్రహ్మబిల పంచరత్నములు

సీ. నీలతోయదమధ్య నీవారశూకవ
త్పరిపూర్ణకాంతితోఁ బ్రబలుచుండు
శంపాలతలభాతిఁ జటుల ప్రకాశమై
చంచరీకమురీతి జరగుచుండు
కరికుంభమధ్యస్థ ఘనమౌక్తికద్యుతి
ప్రబలప్రకాశమై పరగుచుండు
శరదిందుచంద్రి కాస్వచ్ఛవిద్యోతమై
యాహ్లాదజనకమై యలరుచుండు

గీ. పద్మగర్భోద్భవముగొల్పు భానుపగిదిఁ
బటిమదీపించుఁ జటులహృత్పద్మమందుఁ
బరమహంసవిహార చిత్ప్రణవధార
పదుల నైదింట శోభిల్లు బ్రహ్మబిలము.

సీ. కరతలంబున నొప్పలరు నిష్టలింగంబు
నయనస్థలంబున ననువుపఱచి
నయనస్థలంబున నలరుస్త్రాణంబు
హృదయస్థలంబున గుదురుపఱచి
హృదయస్థలంబునఁ బొదలుసద్భావంబు
మంత్రస్థలంబున మరులుకొలిపి
మంత్రస్థలంబున మరులందు చిద్బిందు
కూటత్రయంబునఁ బాటుపఱచి

గీ. పాటకూటత్రయంబులో ప్రణవతేజ
తేజతేజోలయవ్యాప్త తేజమగుచు
మర్మవర్మాదికర్మముల్ మర్మమగుచుఁ
బదులనైదింట శోభిల్లు బ్రహ్మబిలము.

సీ. ప్రణవకుండలిశిరోమణి మండలంబున
మండలత్రయమున మాటుపడిచి
మండలత్రయమున మాటుపడున్నట్టి
అడుమఱుత్రయం బనువు తెల్సినచోట
నంగలింగజ్ఞానసంగ మెఱిగి
యంగలింగజ్ఞానసంగ స్థలంబున
నలబిందుపంచకం బైక్యపఱచి

గీ. పరచిదానందషట్కోశపద్మ మొంది
మందిరాంతరచిత్కళా మండలముల
నంబుజానంద మణితేజకంద మగుచు
పదులనై దింట శోభిల్లుబ్రహ్మబిలము.

సీ. పద్మకాశద్యుతిప్రతికాశమై చన
పావకస్థానంబు పైఁ దనర్చు
ప్రాణలీలాపాన పరిపూర్ణసంచార
కుంభకస్థాన తత్కుహారమందు
తాలుమూలాంతర ద్వాదశస్థానమా
పరనాళవీథుల ప్రబలఁడెలిసి
లింగాంగసంధాన లీలానుకూలమా
హంసాఖ్యరద్వయం బాక్రమించి

గీ. ఊర్ధ్వవర్ణద్వయంబున కూర్ధ్వ మైన
వర్ణభేదంబు లన లేనివనిత గనుచు
వనితకనుచూపులో నున్నవర్ణమగుచుఁ
బదులనై దింట శోభిల్లుబ్రహ్మబిలము.

సీ. కదలక! యూధారకమలంబులోనున్న
భుజగకన్యకఁ గూర్చి పొదలఁదీర్చి
సమమైన మలకలు చక్కఁగా సవరించి
షణ్మండలంబులు సంధిపఱచి
పరిమిత షట్చక్ర పద్మాంతములయందు
పరిపూర్ణ బంధముల్ పరగ నునిచి
ప్రాణవాయుస్థానపటుకళాసంపూర్ణ
ఘంటానినాదంబు కలయఁదెలిసి

గీ. తెలిసి విధుమండలంబులఁ జేటపడగ
పడగలాతోంటఁ బవనంబు ప్రణవనాద
నాదపరిపూర్ణచిత్కళానంద మగుచు
పదులనై దింట శోభిల్లు బ్రహ్మబిలము.

షట్చక్ర నిర్ణయము

సీ. ఆధారచక్రంబునందు భక్త్యంగంబు
వసుధాంశచౌదళవారిజంబు
పీతవర్ణము క్రియాభిధ కల్గినది శక్తి
ధాత పూజారియై తనరు నచట
నాల్గక్షరంబులు నమరుబీజంబులై
పరమసు జిత్తంబు పరగెనందు
నాసంబుముఖము నౌవాసనద్రవ్యంబు
పదపదార్థంబుగాఁ బక్వశుద్ధి

గీ. యొనర నైష్ఠికసద్భక్తి యుక్తముగను
లీలవర్ధిల్లు నాచారలింగమునకుఁ
గోరి యర్పించి శేషంబుఁ గొన్నయట్టి
భక్తలింగంబు నిరతంబు ప్రస్తుతింతు.

సీ. స్వాధిష్ఠచక్రాన సలిలాంశమగునాఁట
దళముల పద్మంబు దనరుచుండు
నందుఁబాయకయుండు నాఅక్షరంబులు
శ్వేతవర్ణంబని చెప్పనొప్పు
పూని మహేశ్వర స్థానంబు నిజమది
పూజారి విష్ణుండు పొదలు జ్ఞాన
శక్తి యటమెలంగు చామముఖంబగు
పాణిసుబుద్ధియై పరగుచుండు

గీ. చాల యవధానభక్తిచే మేలురసము
లలమి చేకూర్చి సుగురులింగార్పితంబు
చేసి శేషంబుభోగించి చెలగునట్టి
పరమమాహేశ్వరుల నేనుబ్రస్తుతింతు.

సీ. మణిపూరమను చక్రమం దనలాంశంబు
పరికింప దశదళ పద్మమచట
నరుణవర్ణము పదియక్షరంబులునందు
రుద్రుండు పూజారి రూఢినిచ్చ
శక్తినివాసంబు చక్కులే వదనంబు
యదిప్రసాదిక మార్గ మనగనొప్పె
నల నిరహంకారహస్త పద్మంబున
యాప్రదవ్యంబు లారూఢముగను

గీ. పక్వమొనరించి యవధానభక్తియుక్తి
యరయఁ జేకూర్చి లింగసమర్పితంబుఁ
గొన్న శేషంబుభోగించి కుశలుఁడైన
యాప్రసాదిని వినుతింతు ననుదినంబు.

సీ. సత్య మనాహతచక్ర ప్రభావంబు
పదిరెండు రేకుల పద్మమునికి
యసిలాంశ మగుద్వాదశాక్షరంబులుకూడి
హరితవర్ణంబుచే నలరియుండు
నరయనీశ్వరుఁడు పూజారియై చెలువొందు
నాదిశక్తియు నందు మోదమలరు
సరవి ముఖమును త్వక్స్పర్శయే ద్రవ్యంబు
నిత్యమానసహస్త నియతిఁబూని

గీ. లీల శోభించి సుచరాఖ్య లింగమునకు
యుక్తమొనగూడ ననుభావ భక్తికతన
ర్పితముచేసి స్వీకార మందినట్టి
ప్రాణలింగిని నిరతంబు ప్రణుతిఁజేతు.

సీ. స్వచ్ఛమైనవిశుద్ధ చక్రంబునందున
పదియాఱు దళములపద్మ మరయ
నందు పదాఱవు నక్షరంబులు గల్గి
యంబరాంశంబందు నతిశయిల్లు
నింద్రనీలచ్ఛాయనెనయు పరాశక్తి
యలసదాశివుఁడు పూజారిఁ దలఁప
కర్ణదేశంబును వర్ణింప ముఖసీమ
జ్ఞానహస్తంబును పూనిశబ్ద

గీ. పదపదార్థము నానంద భక్తిగూర్చి
సారమైనట్టి నిత్యప్రసాదనామ
లింగమున కిచ్చి శేషంబులెస్సగొన్న
శరణులగునట్టి ఘనులనే సన్నుతింతు.

సీ. సలలితమా జ్ఞేయ చక్రధర్మంబది
ద్వాదళపద్మముకాంతి తేజరిల్లు
ప్రణవాంశమగు దాన ప్రకటింపశక్యమే
అందులరెండు బీజాక్షరములు
యందుబొయ్యకయుండు నమ్మహాచిచ్ఛ
పూజారిపరశివుఁడూజితముగ
నిర్ణయింపఁ గపోతవర్ణ మచ్ఛోటను
హృదయంబు ముఖపద్మ ముది దలంప

గీ. పరిణయంబనుద్రవ్యమే భావహ స్త
మునను జేకూర్చి మహాలింగమునకుఁ దృప్తి
యవును సమరస భక్తిచే నలరి లింగ
మైక్య సుస్థలవర్తుల నభినుతింతు.

యోగపంచరత్నాలు

సీ. అష్టాంగ యోగరహస్యంబు లొనఁగూర్చి
బంధత్రయంబు నభ్యాసపఱిచి
కేవలకుంభకక్రియఁ బవను మరల్చి
కుండలీశక్తిమేల్కొనఁగదల్చి
నాదంబుబ్రహ్మరంధ్రమున ప్రోవఁగఁజేసి
ముక్తి సింహాసనమునకు వచ్చి
పాంచభౌతికమైన బ్రహ్మాండ పిండాండ
కరణముల్ సాంఖ్య మార్గమునఁదెలిసి

గీ. ఆత్మలింగంబు నేత్రమధ్యమునఁ జూచి
రాజయోగంబు గన్నఁధీరాగ్రగణ్య
ప్రణవ సంధాన తారకపదనిధాన
యోగబలసాంద్ర శ్రీగురుయోగిచంద్ర !

సీ. అంఘ్రిమూలం బొకటడ్డము పదము మ
ధ్యముగఁ గట్టిగ బిగియంగఁ బన్ని
కడమపాద మవలితొడ పిక్కసందుగా
నునిచి యాకుంచనంబునను మెఱసి
కడు పక్కళించి శీఘ్రంబుగా రొమ్మున
గడ్డ మూనించి వే కరయుగంబు
ఊరుద్వయంబున నూనిచి కాయంబు
నివిడి ప్రాణు నపాను నెయ్యపఱిచి

గీ. మనసుపవనంబు గూర్చి భ్రూమధ్యదృష్టి
నిలుపుబంధత్రయాభ్యాస నిరుపమాఢ్య
ప్రణవసంధాన తారకపథనిధాన
యోగబలసాంద్ర ! శ్రీగురుయోగిచంద్ర !

సీ. ఆధారమునను నుండి యాకుంచనంబున
బ్రహ్మనాళంబులో బాటపఱిచి
వదనం బొకించుక వంచి దంతంబుల
మధ్యస్థ్రసనంబు మాటుఁజేసి
నడుము నిక్కించుక కడు పక్కళించుక
యోష్ఠముల్ రెండును నొయ్యమూసి
యంగుళద్వయమునఁ బింగళాశశినాడు
లంటి పూరకగతి నంటఁబట్టి

గీ. గంధవహుని సహస్రారకమలమందుఁ
గూర్చితిరి కేవలంబైన కుంభకమున
ప్రణవసంధాన తారకపథనిధాన
యోగబలసాంద్ర ! శ్రీగురుయోగిచంద్ర !

సీ. తారకయోగవిద్యారహస్యంబు శీ
లించి శిరంబు నిల్లింతవంచి
పూర్ణిమాదృష్టిని బొమలు మీఁదికి నెత్తి
మనసుచేతను బిందు వనుసరించి
మండలత్రయములమధ్య నంతర్లక్ష్య
ముద్రనీలజ్యోతి మొనకుఁ జేర్చి
కంటిరెప్పలు రెండు నంటకుండఁగ వ్రాల్చి
లోచూపుకనుగంట లోనుపఱిచి

గీ. దివ్యతేజంబు చూచి మూర్తీభవించి
యాత్మలింగంబు గనుఁగొంటి వనుభవమున
ప్రణవసంధాన తారకపథనిధాన
యోగబలసాంద్ర! శ్రీగురుయోగిచంద్ర!

సీ. పంచీకృతంబైన పంచమహాభూత
కార్యముల్ కల్లలుగాఁగఁ జేసి
కామంబు క్రోధంబు కడు లోభమోహంబు
మదము మత్సరమును పదలఁజేసి
సంసారముననుండి సంగి యయ్యునుగాక
బురుదలో కుమ్మరపురువువలెను
శమదమంబులఁ జిత్త మమలత గాలించి
బ్రహ్మంబు నిలుకడ పఱిచి వేగ

గీ. నత్తుచిత్తును నానందసరళి నగుచు
లోనవెలిఁ బూర్ణమునననుంటి లీనమునను
ప్రణవసంధాన తారకపథనిధాన
యోగబలసాంద్ర! శ్రీగురుయోగిచంద్ర!

సీ. శ్రుతులుదెమ్మనివేఁడఁ జతురాననుఁడఁగాను
నమృత మిమ్మన హరిహయుఁడఁగాను
తనునెత్తుకొను మన ధాత్రినిగాను గం
బమునఁ బుట్టుమన డింభకుఁడఁగాను
ఆత్మజుఁగాఁ గోర నదితినిగాను భూ
స్థలి దానమడుగఁ గశ్యపుఁడఁగాను
బ్రహ్మత్వ మర్థింపఁ బవనాత్మజుఁడఁగాను
హరులఁ ద్రోలుమనంగ నరుఁడఁగాను
శరరూప మగుమనఁ బురదాహకుఁడఁగాను
కలి ద్రుంచుమన మౌనిగణముగాను

గీ. పదవులనుగోర నీపదపంకజాత
జాతమకరంద పాన ప్రశాంతచిత్త
బింబిత స్వప్రకాశకాభిన్నరూప
తత్పదార్థైక సుజ్ఞానధారదక్ష.

సీ. శరధిఁ జొచ్చుటగాదు గిరిధరించుటగాదు
ధరణినెత్తుటగాదు నరమృగేంద్ర
తనువుదాల్చుటగాదు దైత్యవేఁడుటగాదు
రాజవీరుల రణరంగమందు
దునిమివైచుటగాదు వనధిఁ గట్టుటగాదు
హలముఁబూనుటగాదు హరిమహీజ
మవనిఁజేర్చుటగాదు హరశరం బగుటగా
దశ్వవాహనముగాదస్మదీయ

గీ. మానసాంభోజకర్ణికా మధ్యసీమ
నిరుపమానందసంస దున్మేషవేష
తరుణతావక దాంపత్య చిరవిలాస
గరిమ కరుణించుఁ జెంతటి కార్య మభవ!

రామ నవరత్నములు.

సీ. శ్రీజానకీదేవి చెలువుగా వామాంక
తలమున ముద్దులు గులుకుచుండ
నగ్రభాగంబున నాంజనేయుఁడు నిల్చి
పాదంబు లొత్తుచు భక్తి నెఱప
వెనుక నెమ్మనమున వినయంబు తనరార
సౌమిత్రి మాత్తికచ్ఛత్ర మూన
నుభయపార్శ్వంబుల నొదిఁగి వింజామరల్
భరతశత్రుఘ్నులు పట్టి కొలువ

గీ. దండ సుగ్రీవుఁడు విభీషణుండు నవల
నంగదుండును జాంబవదాదు లుండఁ
దలి చలగఁ జూడఁగ నలనికళ
లలరునినుఁ గొల్తు నెపుడుఁ బట్టాభిరామ!

సీ. శ్రీవసిష్ఠాదు లాశీర్వాదములు సేయఁ
గల్యాణవాద్యముల్ కదిసి మ్రోయ
సరసపుణ్యాంగనాజనము పాటలు పాడ
నప్సరస్త్రీలు నృత్యంబు లాడ
దశరథజనకాదిధరణీశు లలరంగ
బాంధవుల్ మోదసంపదఁ దగంగ
కౌసల్యమొదలగుకాంత లానందింప
నిరువైపులను జెలు లెచ్చరింప

గీ. మిథిల శుభవేది నొండొరుమోఁదఁ గదిసి
పొనఁగి ముత్యాల తలఁబ్రాలు పోసికొనెడు
రమ్యమూర్తులు జానకీరామచంద్రు
లాత్మలో నుండి నను బ్రోతు రనుదినంబు.

సీ. కౌశికుయజ్ఞంబు గాచిన జయశాలి
యలయహల్యను బ్రోచినట్టి ఘనుఁడు
కాకాసురుని తప్పు గాచిన సదయుండు
మానిరక్షాప్రతిజ్ఞానిపుణుఁడు
శబరికోరికఁ దీర్చు చల్లనిదేవుండు
హనుమంతు నేలిన ఘనయశుండు
సుగ్రీవు వేగ ననుగ్రహించిన మేటి
దయ విభీషణుఁ బ్రోచు ధర్మమూర్తి

గీ. ఆర్తరక్షణబిరుదాంకుఁ డైనస్వామి
వేడుకలు మీఱ సీతమ్మతోడఁ గూడి
రామచంద్రుఁడు మమ్ము నిరంతరమ్ము
చింత లెడఁబాపి కరుణ రక్షించుఁ గాత.

సీ. శ్యామలకోమలజలదకాయమువాని
కమలసుందర లోచనములవాని
భానుకోటిప్రభాభరిత తేజమువాని
జిలుఁగుబంగరువల్వ గలుగువాని
నవ్యకిరీటసుందరహారములవాని
నునుమానికపు మొలనూలువాని
మణికంకణాంకితమంజీరములవాని
ఘనదీర్ఘబాహుయుగంబువాని

గీ. మందహాసంబువాని సమగ్రవేద
శాస్త్రముఖసర్వవిద్యలు చదువువాని
ఘనతపోజ్ఞేయమాహాత్మ్యకళలవాని
నిఖలయోగీంద్రుఁడగువాని నేఁ దలంతు.

సీ. శ్రీకరంబైనట్టి సాకేతపురములో
మాణిక్యమండపమధ్యసీమ
మందారతరుమూల సుందరమణిజాల
సింహాసనంబున జీవరత్న
కలితమౌదివ్యాష్టదళపద్మమునఁ దండ్రి
తొడను గూర్చుండి ముద్దుగనువాని
లలితేంద్రనీలకోమలశరీరమువాని
కమలవిశాలనేత్రములవాని

గీ. సోదరత్రయసహావాససుఖమువాని
నతుల మకుటాదిభూషితుండైనవాని
కనకమయచేలుఁ గౌసల్యకన్నకొడుకు
ధ్యాన మొనరింతు సేవింతు నభినుతింతు.

సీ. అందంపుఁజుంచుతో నాణిముత్తెమ్ములజోకైననెఱిరావిరేకతోడ
నిద్దంపువజ్రాలమద్దికాయలతోడ
మురువైన చిఱునవ్వుమొగముతోడ
బొజ్జపై నటియించు పులిగోరుతాళితో
రమణీయమణికంకణములతోడ
నవరత్నఖచితఘుంటలమొలనూలితో
నీకైనగిలుకుటందియలతోడ

గీ. తోడలచ్ఛ్మణభరతశత్రుఘ్నులాడఁ
బరుగులెత్తఁగ వెనువెంటఁ బరుగులెత్తి
తల్లి కౌసల్య రార నాతండ్రి యనుచు
నెత్తిముద్దాడు శ్రీరాము నే భజింతు.

సీ. దశరథసుతుడవై తాటకం బరిమార్చి
మఖపోషివై శిల మగువఁజేసి
శర్వునివిల్లుద్రుంచి జానకిఁ బెండ్లాడి
పరశురాము జయించి గురుపునాజ్ఞ
వని కేఁగి ఖరుఁ ద్రుంచి కనకమృగం బేసి
యినజుని గూడి వాలిని వధించి
వనధి బంధించి రావణుఁ గీటడంగించి
సీతతోడ నయోధ్యఁ జెలగుచుండి

గీ. తల్లులును దమ్ములును బ్రమోదమునఁబొదల
నాంజనేయాదిసహితుఁడవై సమస్త
రాజ్యమేలెడు పట్టాభిరామమూర్తి!
క్షేమ మొసగూర్చి మమ్ము రక్షింపవయ్య.

సీ. దశరథరామ నీదయకుఁ బాత్రుఁడ నయ్య
రక్షించు జానకీరామచంద్ర
కౌసల్యరామ చక్కఁగ నేలుకోవయ్య
దరిఁజేర్చవయ్య కోదండరామ
జయరామ నేను నీశరణొందినా నయ్య
రఘురామ నాపైఁ బరాకటయ్య
సాకేతరామ నాసన్నుతి వినవయ్య
పట్టాభిరామ చేపట్టవయ్య

గీ. అన్నమన్నించు చిన్నరామన్న ననుఁ
గన్నతండ్రివి మాకునీకన్ననెవరు?
శీఘ్రముగ మాకభీష్టసంసిద్ధిఁ జేయు
రామ శ్రీరామ కల్యాణరామ రామ.

సీ. నాచిన్న రామన్న ననుఁగన్న తండ్రి రా
నన్నేలునయ్య నాయన్న రార
నాముద్దులయ్య నాసామి రాఁగదవోయి
అప్ప చక్కదనాలకుప్ప రార
నాపెన్నిధానమా నాపుణ్యమూర్తి రా
నాయిం(ద్రనీలరత్నంబ రార
బంగారుకొండ నాపాలిభాగ్యమ రార
అమృతంపుఁ జెలమ రా యయ్య రార

గీ. చూత మెవ్వరు వత్తురో చూత మనుచుఁ
దల్లి పిలువంగ నందియల్ ఘల్లు మనఁగ
నవ్వి చెలరేఁగి గునగున నడచివచ్చు
నట్టికౌసల్యగారాపుఁబట్టిఁ దలఁతు.

సీ. శ్రీరామచంద్రునిపేర నంకితమయి
నవరత్ననామసుందరము నయిన
నవపద్యనవక మేనరుఁడైన భక్తితో
వ్రాసినఁ జదివిన వరుసతోడ
సంగ్రహించిన విన్న సకలఫలంబులు
శ్రీరాము లిచ్చును సిద్ధమెప్పు
డాయురారోగ్యంబు లైశ్వర్యమును గల్గు
నిష్టసంసిద్ధియు నెల్లవేళ

గీ. ప్రతిదినంబును మానక పరమనియతి
వినెడు పురుషుఁడు ధర సర్వజనులలోన
నుత్తమోత్తముఁ డగు వేదవేత్తలయిన
వానితో సాటిగారు భూవలయమునను.

దశసీసములు

సీ. పాలమున్నీటిలో ఫణిరాజశయ్యపై
యోగనిద్రాసక్తి నున్నవాని
కోటిసూర్యప్రభల్ మీఱుకిరీటముల్
వేయుమస్తకముల వెలయువాని
కౌస్తుభమణియును గర్ణకుండలములుఁ
గమలనేత్రంబులుఁ గలుగువాని
సిరియును భూదేవిచరణంబు లొత్తంగఁ
గరుణారసము చాలఁ గలుగువాని

గీ. దలఁతు నుతియింతు ధ్యానింతుఁ దగ భజింతు
నన్నుఁ గృపతోడఁ బ్రోవు మనాథనాథ!
శ్రీమనోనాథ! మాధవ! శ్రీయనంత
పద్మనాభ! దయానిధీ! పరమపురుష!

సీ. కొండిన్యసతినోము కానుక సోలేఁడు
నూకలిచ్చిన మెచ్చిసాకినావు
కోరి కుచేలుఁడు కొణిదెఁ డడుక్కలు దెచ్చి
యిచ్చిన సంపద లిచ్చినావు
పాంచాలియును మీకు బలుసుకూరయు నీళ్లు
బోసినఁ గృపతోడఁ బ్రోచినావు
సగ మొగిఁగొఱికి యూశబరియిచ్చినపండ్లు
భక్షించి యూమెఁ గాపాడినావు

గీ. భక్తవత్సల వరపంచభక్ష్యములను
నాకొసంగిన నర్పింతు నీకు నెపుడు—శ్రీమనో.

సీ. ఆదినారాయణ! ఆత్మపరాయణ!
కేశవాచ్యుత! హరి! వాసుదేవ!
శ్యామలాంబుదవర్ణ! కామితార్థప్రద!
సామగానప్రియ! సదయహృదయ!
భక్తరక్షామణీ! పరమాత్మ! పరమేశ!
దేవ! జగన్నాథ! దేవవంద్య!
శర్వాణిసన్నుత! గీర్వాణవందిత!
నీరజలోచన! నిగమవినుత!

గీ. లోకనాయక సద్భక్తలోకవరద!
పుండరీకాక్ష మము వేగ బ్రోవుమయ్య—శ్రీమనో.

సీ. గ్రాహంబుచేఁ జిక్కి కరి డస్సి మొఱవెట్ట
గజరాజునాపదఁ గడపినావు
తండ్రిబాధకునోపి తగమిమ్ము నుతియింపఁ
గరుణతోఁ బ్రహ్లాదుఁ గాచినావు
ఆపన్నఁడై వేఁడ నావిభీషణునకు
మెచ్చి లంకారాజ్య మిచ్చినావు
కట్టినపుట్టముల్ కౌరవు లొల్వంగఁ
బాంచాలి దురవస్థఁ బాపినావు

గీ. కాన శరణంబు వేఁడెదఁ గమలనాభ
అభయదానమ్ము మాకిమ్ము సుభగచరిత—శ్రీమనో.

సీ. దేవ జనార్దన దివ్యగోవర్ధన
ఖగరాజవాహన కలుషదహన
వసుదేవనందన వాణీశవందన
కాళీయమర్దన కంసహరణ
పంకజలోచన భవబంధవిమోచన
దారిద్ర్యభంజన దైత్యదమన
సన్మునిపాలన సద్ధర్మశీలన
కరిశాపనాశన యురగశయన

గీ. పరమపావన త్రిభువనపారిజాత
దీనమందార ననుఁ బ్రోవ దిక్కు నీవె—శ్రీమనో.

సీ. దాతవు తల్లివి తండ్రివి భ్రాతవు
హితుఁడవు బంధుఁడ వీవ మాకు
కావంగఁ బ్రోవంగఁ గర్తవు భోక్తవు.
పెన్నిధి వని నమ్మియున్నవాఁడ
నను నేరమెంచక యనుకంప గనుపింప,
దినరత్నమౌమణి దిక్కుసూపు
వేయు మోములు రెండువేలు జిహ్వాలుగల
శేషుండు మిము నుతి సేయలేఁడు

గీ. ఇట్టి మిమ్ము నుతింప నే నెంతవాఁడఁ
బాపకర్ముండఁబాపుండఁ బామరమతిని—శ్రీమనో.

సీ. ఉదయాస్తమనములనుడుగ కనెడునాదు
మాటలే మీనామమంత్రజపము
బాహాయుగ్మంబున బహువిధంబులఁ జేయు
పనులె మీశ్రీదివ్యపాదపూజ
ఎడపక పుడమిపై నిడెడునాయడుగులు
తగ మీకుఁ జేయు ప్రదక్షిణములు
శయ్యపై వేడ్కల శయనించు చిల్లను
ధరఁ జాగి సాష్టాంగదండ మిడుట

గీ. గాఁ దలంపుము ననుఁ జాలఁ గరుణఁ బ్రోవు
నాదుకోర్కుల నీడేర్చు యాదవేంద్ర—శ్రీమనో.

సీ. విప్నపం బవధారు విశ్వేశ యీపది
సీసముల్ చెప్పితిఁ జిత్తగించు
మిది కడుభక్తితో నేప్రొద్దు నుతిసేయు
పఠనసేయు మహానుభావులకును
నాయురైశ్వర్యంబు లతిశుభప్రదములు
విష్ణుకీర్తనములు వినుట బుద్ధి
కోరినకోరికల్ కొనసాగఁగాఁజేసి
ధనధాన్యపుత్రిపౌత్రాభివృద్ధి

గీ. సకలసంపద్విశేషముల్ సౌఖ్యములును
గలుగఁజేసి దృఢాంగులుగానొనర్చు—శ్రీమనో.

సీ. మాధవ! మీకథామాధురిఁ గ్రోలునా
నాల్క దుష్కథల ననంగ నియకు
వైకుంఠనిలయ! మీవర్ణనల్ వినునాదు
వీనులఁ బెఱికథల్ వినఁగనియకు
కమలాక్ష! మీపాదకమలంబు సూచునా
కన్నులఁ బరసతికాంక్ష యిడకు
శౌరి! నీనిలయంబు చేరఁగోరెడునాదు
చిత్తంబునకుఁ బరచింత యిడకు

గీ. ఘోరదురితంబు లెటునన్నఁ జేరనియకు
మాయురభివృద్ధికృప సేయుమయ్య నాకు—శ్రీమనో.

సీ. ప్రహ్లాద నారద బక దాల్భ్య శ్రీశుక
కశ్యప గౌతమ కణ్వ కుత్స
కపిల వేదవ్యాస కౌశిక మాండవ్య
బలి విభీషణ భృగు పరశురామ
జాంబవ ద్రుక్మాంగ దాంబరీషార్జున
వామదేవ వసిష్ఠ వైనతేయ
మాండవ్య విదుర మార్కండేయ గాంగేయ
శౌనకబృహదశ్వ సదృశులైన

గీ. నిన్ను వర్ణింపనేర్తురే నీరజాక్ష
నన్నుఁ గృపతోడఁ జూడు మనాథనాథ!
శ్రీమనోనాథ! మాధవ! శ్రీయనంత
పద్మనాభ దయానిధీ పరమపురుష.

కంచివరదరాజస్వామి.

సీ. చేతిలో వెనముద్ద చెంగల్వపూబంతి
రంగైనముత్యాలరావిరేక
పచ్చలుదాఁపినపతకంబు పులిగోరు
మేలైనముత్యాలమేలుసరము
నీలాలపోఁగులు నిగ్గులు మెఱయంగఁ
దీరుగైకొన్నకస్తూరిబొట్టు
ధగధగద్ధగకాంతి మిగులురత్నకిరీట
మలరారు పసిఁడిదువ్వలువచెలువ

గీ. మాస లూరింప వైశాఖమాసమందు
బసిఁడిరథ మెక్కి తిరువీథి బయలువెడలు
నిన్నఁ గంటి నాకోర్కి లన్నియును గంటి
వరగుణసమాజ! శ్రీకంచివరదరాజ!

కావేటిరంగఁడు.

సీ. మంచినీలపుఁజాయ మించుదేహమువానిఁ
గాచుచల్లనిచూడ్కిఁ జూచువాని
ఉరగేంద్రశయనుఁడై యొప్పుచుండెడువాని
మేలైనపచ్చలతాళివాని
కులుకునెమ్మోమున మొలకనవ్వులవాని
డంబైన మణికిరీటంబువాని
గుబులైన నవరత్నకుండలంబులవాని
పొసగిన కస్తూరిబొట్టువాని

గీ. ఆదిలక్ష్మికిఁ బ్రాణేశుఁ డైనవాని
మీనకేతనజనకుఁడై మెఱయువాని
నుభయకావేరి మధ్యమం దున్నవాని
రంగధామునిఁ బొడగంటిఁ బొంగుచుంటి.

సీ. శ్రీరమా హృత్సంగ చిరకౌతుకోత్తుంగ
హస్తాగ్రకలిత రథాంగ రంగ
కవిహృద్వనజభృంగ కలుష తమ పతంగ
కనదంఘ్రి సంభూత గంగ రంగ
అఖ్యయోగ్రనిషంగ రాక్షసమదభంగ
అంగజకోటి సమాంగ రంగ
నిమలకీర్తితరంగ విహగరాజతురంగ
మకుటసంఘటితోత్త మాంగ రంగ!

తరామ్నాయ పర్వత శృంగరంగ
మకారుణ్య రసమయాపాంగ రంగ
తానూన భద్ర సారంగ రంగ
నిగమాంతరంగ! కస్తూరిరంగ!

"కలగంటి నంతట మేలుకొంటి"

నుపు పెనుబాము పడగలు నిగిడించి
చల్లనిగాడ్పులచవులుగ్రోల
కౌస్తుభరోచులు కల్లోలపరిధూత
విద్రుమలతలతో వియ్యమంద
కదలుచున్నప్పుడు కనువిచ్చి చనువిచ్చి
యిందిర తనవంటమందు నొదుగ
నాభిపద్మములోనినలువ యొక్కొకమాటు
జలపక్షిరవముల కులికిపడగ

గీ. కన్ను మోడ్చినయపుడ పాలకడలిలోన
నుల్లమున లోకములఁ జూచుచున్న వాని
వారిజోదరు నీరజచారునయను
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. తనకుఘణావళి తలయంపిగాఁ జేసి
పాన్పైనవాఁ డొక్కపాఁపజేఁడు
తననాభిఁబూచినతామరఁ జదువులు
చదివెడునొకముది చదువువాఁడు
తనవక్షమున మనోజయంబునఁ (?) గ్రాలెడు
పుణ్యంపుఁ జూడ్కులపువ్వుఁ బోణి
తన్మూలమత్స్యావతారాదిలీలలు
తగిలిపాడెడు నొక్కదండె తపసి

గీ. సకలవేదాంతములుఁ దనజాడ వెదక
నుదధి పెన్నీఁటిపైఁ దేలుచున్నవాని
మేఘసంకాశరుచిగలమేనివాని
మొలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. కాటుకకొండపైఁ గాయుదేయెండకుఁ
జెలువైన పచ్చనివలువవాని
గగనోదరంబున నెగడుచందురునకుఁ
గవయైననాభిపంకజమువాని
పొడుపుగుబ్బలిమ్రోఁదిప్రొద్దుచందంబున
బొడవైనరత్నంపుఁ దొడవువాని
తరఁగలఁదోఁతెంచు నురుగులకాంతికి
గరుసైనధవళశంఖంబువాని

గీ. తెల్లదామరవిరిమ్రోఁదఁ దేఁటివోలెఁ
బాలమున్నీటిలోపలఁ బవ్వళించి
యోగనిద్రావిలోలుఁడై యున్నవాని
మొలఁత కలఁగంటి నంతటమేలుకొంటి.

సీ. శ్రీరామచంద్రుచేఁ జెలఁగి పూజలుగొన్న
పరమేశుఁ డారంగపతి యితండు
ఏడుకోటలలోన వేడుక విహరించు
కపటనాటకుఁడైన ఘనుఁడితండు
బ్రహ్మరుద్రామర ప్రముఖులకెల్లను
నాదిమూలంబై నయతఁ డితండు
వైనతేయుని నెక్కి వరుసదానవకోటిఁ
బరిమార్చు శ్రీజగత్పతి యితండు

గీ. విశ్వరూపంబు చూపిన వేల్పితండు
విశ్వ ముదరంబునం గలవిభుఁ డితండు
అట్టి శ్రీరంగశాయి నాయాత్మయందు
మొలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. ముస్నీఁటితరగలు మోచినచాడ్పునఁ
బులకాంకురంబులు మొలకలెత్త
ప్రిదిలినక్రోఁగిలి బిగియించు సిరిచేతి
కంకణఝణఝణాత్కార మెసఁగ
జలజాసనుఁడు లోనమెలఁగెడుపొక్కిలి
తమ్మిపైఁ దేంట్లు జుంజుమ్మ రనఁగ
గంధర్వగానంబు కన్నులఁ జిలికినఁ
బర్యంకనాగంబు పడగలెత్త

గీ. అల్ల నరకన్నవిచ్చి యింద్రాదిసురుల
విన్నపము లోలి నాలించుచున్నవాని
వెడఁదకన్నుల నల్లనియొడలివాని
మొలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. శ్రీకరరత్నశింజితనూపురస్ఫార
త్పాదపద్మంబులు పరగువాని
కాంచీకలాపసంఘటితదుకూలంబు
కాంచనచేలంబు గలుగువాని
గైవేయకంబులు కమనీయహారముల్
కంకణాంగదములు గలుగువాని
మకరకుండలరత్నమహనీయమకుట స
స్మందహాసవిలాసమహిమవాని

గీ. భరతలక్ష్మణశత్రుఘ్నపవనసుతులు
గొలువ జానకితోఁగూడి కొమరుమిగులు
నట్టియూరొధ్యరాము నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. ఇంద్రనీలసమూహసాంద్రఘనాఘనో
జ్జ్వలమైనదేహంబు గలుగువాని
సత్యప్రధానమౌ సాధుభావంబున
సజ్జనరక్షణ సలుపువాని
మేరుమహీధరభూరిధైర్యంబున
నబ్ధిగభీరత నలరువాని

గీ. భరతలక్ష్మణశత్రుఘ్నపవనసుతులు
గొలువ జానకితోఁగూడి కొమరుమిగులు
నట్టియూరొధ్యరాము నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. శతకోటికందర్పసమజగన్మోహన
భూరిసౌందర్యవిస్ఫూర్తివాని
త్రిభువనకోదండదీక్షాగురుం డన
బిరుదువిఖ్యాతిఁ బెంపెసఁగువాని
చండభండనధరాస్థలి దివ్యమేఘుంబు
వలె శరలాఘువం బలరువాని
సింధుబంధురగర్వసింధుర్రక్రమకళా
సింహావిక్రమకేళిఁ జెలఁగువాని

గీ. భరతలక్ష్మణశత్రుఘ్న పవనసుతులు
గొలువఁ బేరోలగంబునఁ జెలువ మలరు
నట్టి పట్టాభిరాము నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

సీ. ఆలోలకల్లోల మగుమాలికావలి
విలసితం బగుపాలవెల్లిఁ గంటి
నందు రత్నాంకితం బౌపెకుఁపడగలఁ
బ్రజ్వరిల్లెడు పెనుఁబాముఁ గంటి
దానిపై సుఖలీలఁ దగిలి నిద్రించెడు
పరమాత్ము నొకదివ్యపురుషుఁ గంటి
నాభవ్యు నురమున ననిశంబు రత్నంపుఁ
బ్రతిమఁ బోలెడు దివ్యభామఁ గంటి

ఆ. వె. నాలతాంగిమేని యందొక్కకళయు నా
సొబగువక్త్రిమందుఁ జొరఁగఁ గంటి
నంతఁ బుణ్యపాఠకాకీర్ణనాదస
మ్మిళితవిహగరుతుల మేలుకొంటి.

సీ. నీలమేఘచ్ఛాయ నెగడెడుతిరుమేన
మెండుగాఁ గస్తురి మెత్తినాఁడు
ధగధగద్ధగఁయనుతళుకుబిళ్లయు లెస్స
కటితటి దిండుగాఁ గట్టినాఁడు
కోటిసూర్యులకాంతి కుదురైనరత్నంబు
ఘనకిరీటము తలఁ గలిగినాఁడు
కలుముల నీనెడుకాంతిచే నొఱపైన
యురమునఁ గౌస్తుభ మూనినాఁడు

గీ. విరజ కావేరి మధ్యను వెలసినాఁడు
ఎలమి భక్తులకోర్కుల నిచ్చినాఁడు
అట్టిశ్రీరంగశాయి నే నాత్మలోన
మెలఁత కలఁగంటి నంతట మేలుకొంటి.

ఆర్తజన రక్షణోపాయ! యాంజనేయ!

సీ. శరధి లంఘించి చాశరథి యిచ్చినభూష
ణము సీత కొసఁగిననాఁటిరూపు
లంకారమాముఖాలంకార మాగ్రహో
న్నతి నీఱుచేసిననాఁటిరూపు
నీవాలమునఁ జుట్టి నీ వాలమున దైత్య
నాథులఁ బొరిగొన్న నాటిరూపు
మరుదీశసుతు డన మరుదీశసుతు కేత
నంబెక్కి తోడైన నాఁటిరూపు

గీ. తలఁచువారికి నాపదల్ తలుఁగు టరుదె
నీకృపాస్ఫూర్తి నీకీర్తి నిస్సమములు
మహితశ్రీరామపదభక్తిమద్ధ్యేయ
ఆర్తజనరక్షణోపాయ! ఆంజనేయ!

సీ. శ్రీరాము నాత్మలోఁ జేర్చుకొన్న మహాత్మ!
చిత్తంబులోన వసింపు మయ్య
కడులావుమైఁ జొటికడలి దాటినధీర
కడలేనిభవవార్ధిఁ గడపు మయ్య
భవునిసేమంబు సీతకు నొసంగినమేటి
పరిణామ మొసగి చేపట్టు మయ్య
భట్టించి మందులగట్టుఁ దెచ్చినదేవ
జీవనౌషధ మిచ్చి బ్రోవు మయ్య

గీ. హనుమ నీవు సమర్థుడ వయ్య యిపుడు
నింత నన్ను నుపేక్ష సేయింపఁదగునె—మహిత.

సీ. లవణవారాశి కోలకుఁ దెచ్చె నీరాజు
నగుచు నంబుధి దాఁటినాఁడ వీవు
రాతి నాతిగఁ జేసి రక్షించె నీరాజు
మకరి నంగనఁ జేసి మంచి తీవు
మాయలమారీచు మడియించె నీరాజు
చెడుకాలనేమి నుక్కడఁచి తీవు
లంకేశుఁ ద్రుంచె నాలములోన నీరాజు
వెస లంక నీఱుగావించి తీవు

గీ. ఆశ్రితావనుఁ డగురాము నంతరాజు
పతిహితుం డగు నీవంటిభంటు గలఁడె—మహిత.

సీ. పుట్టినాఁ డితఁడు శంభునియమోఘుం బైన
శక్తిచేఁ బార్వతీజఠరమునను
పట్టినాఁ డితఁడు చేపట్టుఁగొమ్మగఁ బంటి
చవిఁ జిన్ననాఁడె హస్తముల రవిని
కొట్టినాఁ డితఁడు గగ్గోలుగా లంకలో
వెన్నాడి యసురాదివీరవరుల
చుట్టినాఁ డితఁ డాజిఁ బెట్టని కోటగా
వాలంబు కపిసేన వలగొనంగ

గీ. ఇతఁడు దైవంబు పటుతేజుఁ డితఁడు సరస
బాహుబలవంతుఁ డితఁడు నాఁ బరగి తౌర—మహిత.

సీ. రాలవే యుడులు ప్రేలాలపోలిక నీవు
వాల మల్లార్చిన వానరేంద్ర!
తూలవే గిరులు బంతుల తెఱంగున నీవు
హస్తముల్ సాచిన నలఘుతేజ!
పగులదే మి న్నంటిపంటికై వడి నీవు
పెళపెళ నార్చిన భీతిరహిత!
తిరుగదే ధరణి కుమ్మరిసారెవలె నీవు
కుప్పించి యెగసినఁ గులిశదేహ!

గీ. దేవదానవమానవాధిపులలోన
నిన్ను వర్ణింపఁ దరమె నిర్నిద్రశౌర్య!—మహిత.

సీ. స్తంభసంభూతావసరఘోరతరనర
పంచాస్యకహకహార్భటులఁ దెగడి
శాకినీడాకినీసంతతలయకాల
భైరవకిలకిలార్భటులఁ దెగడి
సంవర్తసమయప్రచండ దండధరారి
భర్గకోలాహలార్భటులఁ దెగడి
దక్షాధ్వరధ్వంసకాక్షుద్రబలవీర
భద్రహూహూక్రియార్భటులఁ దెగడి

గీ. పొలుచు భవదట్టహాసంబు చెలఁగఁ బంక్తి
ముఖుని రొమ్ము పగుల్పవే ముష్టిహతిని—మహిత.

సీ. నిడుదవాలంబుతో గిలుగునామంబుతో
నిగనిగమెఱయు నెమ్మొగముతోడ
సహజవర్ణంబుతో సవరనివాంఛితో
సలీలపూరితకమండలముతోడ
పసిఁడియందియలతోఁ బట్టుజన్నిదముతోఁ
బాటలలోచనాబ్జములతోడ
కరములమోడ్పుతోఁ గటిహేమపటముతోఁ
గమనీయకుండలకాంతితోడ

గీ. కరుణగలమూర్తితోడ సాక్షాత్కరించి
నిండువేడుక నామది నుండు మెపుడు,
మహితశ్రీరామపదభక్తిమద్ధ్యేయ
ఆర్తజనరక్షణోపాయ! ఆంజనేయ!

ధరణి.

సీ. కుహనాకిటేంద్రునికోఱ సోఁకినభామ
కలిమిచూపులసింధుకన్యనవతి
అంభోజవర్ణున కైనశృంగారిణి
తాలిమికెల్లను దానకంబు
గజకుంభములమీఁదఁ గాపున్న దేవత
రాజశేఖరుమనోరథము రథము
పెనువేల్పుఁ గోర్కులఁ బిదికెడిధేనువు
మెట్టపట్టులకును బుట్టినిల్లు

గీ. హరునియష్టాంగములకును నాదివేల్పు
కడఁగి రత్నాదివస్తువుల్ గలుగుపెట్టె
యల్లవలయాద్రికిందటి యంటుబిళ్ల
భవ్యగంధాదిగుణముల భరణి ధరణి.

(నయనరగడ)

శ్రీ పార్వతీశుఁ జూడక
పాపాత్ముఁడ నగుచుఁ బోవఁ బథమునఁ జత్తుల్
దీపించు దృష్టి తొలఁగిన
శ్రీపతి నడుగంగఁ గర్త శివుఁడని చెప్పెఁ.

శ్రీశైలవల్లభుని శిఖరంబుఁ బొడగంటి
కాశీపురాధీశు గౌరీశుఁ బొడగంటి
సర్వలోకేశ్వరుని సర్వేశుఁ బొడగంటి
సర్వసంరక్షకుని సర్వంబుఁ బొడగంటి
పరమాత్ము నీశానుఁ బరమేశుఁ బొడగంటి
పరమ యోగీంద్ర హృత్పదనిలయుఁ బొడగంటి

చంద్రార్క శతకోటి సంకాశుఁ బొడగంటి
చంద్రార్క శిఖినేత్రు శంకరునిఁ బొడగంటి
రూపింపఁ బ్రకటస్వరూపంబుఁ బొడగంటి
నాపరంజ్యోతియై యమరుదేవునిఁ గంటి
వేదంబు లీశ్వరుని వినుతింపఁ బొడగంటి
నాదిదేవుఁడు రుద్రుఁడని శ్రుతులఁ బొడగంటి
శ్రుతి 'యేక ఏవ రుద్రో' యనఁగఁ బొడగంటి
శ్రుతి 'పరంబ్రహ్మ' మని శూలిఁబల్కుటఁగంటి
ముక్కంటికై శ్రుతుల్ మ్రొక్కఁగాఁ బొడగంటి
ముక్కంటిలీలచే మ్రోయుచుండఁగఁ గంటి
భర్గుఁడే తత్పరాత్పరుఁడనఁగఁ బొడగంటి
భర్గుఁ డరుక్కనిలోనఁ బ్రభ వెలుంగుటఁగంటి
బ్రహ్మాండములకోట్లు భర్గులోఁ బొడగంటి
బ్రహ్మాండమాలికా భరణభూషితుఁ గంటి
విశ్వరూపంబైన విశ్వేశుఁ బొడగంటి
విశ్వచక్షుని విశ్వవేద్య నభవునిఁ గంటి
మూఁడు మూర్తుల కాదిమూర్తి దేవునిఁగంటి
మూఁడు మూర్తులలోన ముక్కంటిఁ బొడగంటి
నష్టమూర్తుల కీర్తి లమరంగఁ బొడగంటి
నిష్టభోగములెల్ల నిచ్చు వేల్పని కంటి
నజ్ఞానతిమిరసంహారసూర్యునిఁ గంటి
సుజ్ఞాన సంశీల సులభ మోక్షముఁ గంటి
నష్టత్రయరూప మష్టయునిఁ బొడగంటి
దక్షాధ్వరధ్వంసధన్యవేషునిఁ గంటి
విమలాత్మ నాద్యంత విరహితునిఁ బొడగంటి

గమలలోచన నయనకమల పూజితుఁ గంటి
వృషభేంద్రవాహనుని విషకంఠుఁ బొడగంటి
వృషభధ్వజుండైన వేదవేద్యునిఁ గంటి
ధవళసంకాశంబు దశబాహుఁ బొడగంటి
భవదుఃఖ సంహారుఁ బంచవదనునిఁ గంటి
పురవైరి నంధకాసురవైరిఁ బొడగంటి
కరివైరిఁ గంకాళకరధాముఁ బొడగంటిఁ
గారుణ్య సాగరునిఁ గల్యాణుఁ బొడగంటి
నారాయణప్రియుని నాగకంకణుఁ గంటి
మహినొప్ప శ్రీశైల మహిమ నేఁ బొడగంటి
బహువేదశాస్త్రముల్ ప్రణుతి సేయుటఁగంటి
భూలోకకైలాస పుర మనఁగఁ బొడగంటి
ఫాలాక్షుఁడచ్చోటఁ బాయకుండుటఁగంటి
ధృతిఁ దూర్పు మొగసాల త్రిపురాంతకముఁ గంటి
నతులజ్యోతిర్లింగ మట యామ్యమునఁ గంటి
బలు పశ్చిమద్వార బ్రహ్మేశ్వరముఁ గంటి
జెలువొందు నుత్తర శ్రీమహేశ్వరుఁ గంటి
క్షితి లక్షకోట్లకును శివతీర్థములు గంటి
చతురొప్పఁ బదికోట్ల శక్తిరూపులఁ గంటి
దివ్యస్థలంబులను దివ్యులను బొడగంటి
దివ్యయోగీంద్రులను దివ్యమహిమలఁ గంటి
రంగొందు పాతాళగంగ నేఁ బొడగంటి
గంగపాతాళంబు గంగఁ గలియుటఁ గంటి
గంగలోఁ ద్రిజగములో గదలకుండుటఁ గంటి
గంగలో సురమునులు గదలకుండుటఁ గంటి

బుణ్య కుండము లెల్లఁ భూలుపారు నని కంటిఁ
బుణ్యజలములతోడఁ బూసఁగ ధారలు గంటి
సరి నొప్పు బంగారు శైలంబుఁ బొడగంటిఁ
బరికింప నవరత్న పర్వతంబులు గంటి
నెనసి యోగస్థలము లెల్లచోఁ బొడగంటి
ఘనబిలంబులు గుహలు గహ్వారంబులు గంటి
కామరూపుల గిరులఁ గణఁకతోఁ బొడగంటి
కామరూపుల నున్న కల్పతరువులఁ గంటిఁ
జరపర్వతంబులును జరవృక్షములు గంటి
ధరణిఁ బ్రొద్దొకచాయ తరులు గిరులును గంటి
గిరులు నీడలులేక క్రిక్కిఱియఁ బొడగంటి
తరులు నీడలులేక తనరుచుండుటఁ గంటి
నీడ దిరుగని శైలనికరంబుఁ బొడగంటి
వృక్షమొక్కటి సర్వ వృక్ష ఫలములు గంటి
వృక్షమొక్కటి సర్వ వృక్షజాతులు గంటి
నగపక్షి మృగతరులు నాట్యమాడుటఁ గంటి
నగపక్షి మృగతరులు నాథుఁ గొల్చుటఁ గంటి
నరసురాసురు లుమానాథుఁ గొల్చుటఁ గంటి
హరివిధీంద్రాదు లట నభవుఁ గొల్చుటఁ గంటి
రుద్రుఁ గొల్చినపెక్కు రుద్రులను బొడగంటి
రుద్రగణముల వివిధరూపధారులఁ గంటి
రూఢి తపములు సేయు ఋషులనేఁ బొడగంటి
కూడి ప్రొసెడు వేదఘోషంబుఁ బొడగంటి
సురదుందుభుల ప్రోఁత సొంపారఁ బొడగంటి
సురసతులు నాట్యంబు సొరిది నాడుటఁ గంటి

నాంగికమ్ము గ నాడు భృంగీశుఁ బొడగంటి
సంగీతనాదములు సకలదిక్కులఁ గంటిఁ
బరగ శ్రీశైలంబు భావమునఁ బొడగంటి
దురితంబు లన్నియును దొలఁగి పోవుటఁ గంటి
శ్రీపర్వతేంద్రంబు శిఖరంబుఁ బొడగంటి
శ్రీపార్వతీనాథుఁ జేరికొల్చుటఁ గంటి
నాదివ్యలింగంబు నర్చింపఁ బొడగంటి
మోదమున సాయుజ్య ముక్తి నీయఁగఁ గంటిఁ
బర్వతలింగంబుఁ బ్రాణేశుఁ డని కంటిఁ
బర్వతేశ్వరుహృదయ పద్మనిలయునిఁ గంటి
శ్రీకంఠ శ్రుతివచ శ్శ్రీతికంఠుఁ బొడగంటి
లోకేశు నిజభక్త లోకేశుఁ బొడగంటి
నజు నజరు నమరు నవ్యయు నీశుఁ బొడగంటి
గజకృత్తిధరు దయాకరు జగద్గురుఁ గంటిఁ
గ్రతువైరిఁ బురవైరిఁ గామారిఁ బొడగంటిఁ
బతి నుమాపతి నాదిపతి లోకపతిఁ గంటిఁ
బతి సర్వపతి దేవపతి యీశుఁ డని కంటిఁ
బతిభక్తులకు నాదిపతి శంభుఁడని కంటి
నతికాముఁ బ్రతికాము ననిలోముఁ బొడగంటి
నతిశుద్ధు నతిబుద్ధు నతిబౌద్ధుఁ బొడగంటి
శివకథామర్మములు శివధర్మములు గంటి
శివమూల మంత్రములు శివతంత్రములు గంటి
తారకబ్రహ్మంబు తత్త్వంబుఁ బొడగంటి
హారకగుహ్వర నీహారాద్రి నిభుఁ గంటి
నిర్వాణ నిస్స్పృహ నిష్పాపరుచిఁ గంటి

దుర్వార దుస్సార దుర్భేదహారుఁ గంటి
ప్రణవాది మంత్రప్రపంచంబుఁ బొడగంటి
నణిమాది గుణదూర మగువీథిఁ బొడగంటి
షట్తర్క షట్కర్మ షట్చక్ర గతిఁ గంటి
షట్త్రింశ దుత్తర స్థలలక్షణముఁ గంటి
అక్షరత్రయరూప మగునబ్ధిఁ బొడగంటి
నక్షరాంబుధిలోన నమృతంబుఁ బొడగంటి
నక్షరగ్రామంబు లండైదు పొడగంటి
నక్షరపు లక్షణము లన్నియును బొడగంటి
నమితశబ్దబ్రహ్మమంతయును బొడగంటి
విమలశబ్దబ్రహ్మ విభవ మేర్పడఁగంటి
చొర నవసరములేక శ్రుతు లున్కిఁ బొడగంటి
హరతత్త్వ నిరతులై యతు లున్కిఁ బొడగంటిఁ
గర్మంబు లందు డగ్గఱరామిఁ బొడగంటి
ధర్మముల్ తమ్రోవ తలపింపఁ బొడగంటి
శివభక్తి సంసార సీమదాఁటుటఁ గంటి
నవివేకులకు భక్తి యలవికా దని కంటి
నొగి నభవులో లోక ముదయింపఁ బొడగంటి
నగణిత క్రమశైవ మది దైవమని కంటి
నిరవొప్ప హరతత్త్వమే యంద మని కంటి
హరతత్త్వ మష్టోణ మానంద మని కంటి
రుసులెల్ల శైవస్వరూపులని పొడగంటి
విస మమృతమును జేయు విమలచిత్తులఁ గంటి
బసవన్న నన్నేలుభర్తగాఁ బొడగంటి
బసవన్న మాపాలిపరమేశుఁ డని కంటి

బసవాఖ్యత్రయము పావనం బని కంటి
బసవన్న భక్తులకుఁ బరుసవే దని కంటి
బసవా యనినఁ బాయుఁ బాపంబు లని కంటి
బసవా యనిన మోక్షపద మబ్బునని కంటి
కడఁగి కన్నపఁ డీశుఁ గాలఁ దన్నుటఁ గంటి
జడలతో గండూషజలము లుమియుటఁ గంటి
మిఱుమిండఁ డెంతయును మేటియని పొడగంటి
గఱకంఠుపైఁ గినిసి గంటివేయుట గంటి
ధరణి వేశ్యయు నంబి తర్కింపఁ బొడగంటి
నిరువురకుఁ బరమేశుఁ డెదుర నిల్చుటఁ గంటి
గొడుకుఁ జంపినఁ గాని కుడువ నను పతిఁ గంటి
నెడరు దిరిగిన కంచి యేడు వాడలు గంటిఁ
గొడుకుతోడనె కూడి కొని పోవఁ బొడగంటి
భల్లాణుపత్నిఁ దాపసుఁడు వేఁడుటఁ గంటి
నిల్లాలి భల్లాణుఁ డిచ్చి మ్రొక్కుటఁ గంటి
గఱకంఠునకు నక్కగారు దక్కుటఁ గంటి
నెఱుకమై శ్రీశైల మెక్కుడిగ్గమిఁ గంటి
మతిమంతు మడివాలు మాచధీమణిఁ గంటిఁ
జతురుఁడై యేనుఁగును జావ నుదుకుటఁ గంటి
భక్తులప్రతిహత ప్రభిత మతులని కంటి
భక్తులకుఁ బ్రత్యర్థిపరులు లేరని కంటి
భక్తులకు నెందు నాపదలు లేవని కంటి।
భక్తు లాపదలచేఁ బట్టువడ రని కంటి
భక్తు లహికేయూర పద బద్ధు లని కంటి
భక్తు లతి నిర్వాణ పదసిద్ధులని కంటి

భక్తులు జగత్రాణ పదలోలు రని కంటి
భక్తులు సదానంద పదశీలు రని కంటి
భక్త లేపదవులును బడయ నొల్లమిఁ గంటి
భక్తులకు నేరుచుల్ భక్తిఁ బోలమిఁ గంటి
భక్త లద్భుతకర్మ పారీణు లని కంటి
భక్త లద్భుత పుణ్యఫలభాగులని కంటి
భక్తుల కుమాభర్త ప్రాణంబులని కంటి
భక్త లుద్భట దోషభవ ముక్త లని కంటి
భక్త లసదృశభోగ భాగ్యీకు లని కంటి
భక్త లిహపరభోగ భాగ్యీకు లని కంటి
శివభక్త లచ్చర స్త్రీకరము లని కంటి
శివభక్త లాచారశేఖరము లని కంటి
శివభక్తి దూషకులు చిరపాపు లని కంటి
శివభక్తి దూషకులు చెడిపోదు రని కంటి
శివభక్తి కల్యాణసీమ దాఁటుట గంటి
శివభక్తి యభిమత స్థితికర్త యని కంటి
శివభక్తి శత్రులకు శివము లేదని కంటి
శివభక్తి మిత్రులకు శివసౌఖ్య మని కంటి
నిశ్చలము భక్తులకు నెఱియఁ జేకుఱఁ గంటి
దుశ్చరిత భక్తులకుఁ దొలఁగించు నని కంటి
త్రిభువనము భక్తులకుఁ దృణకణము లని కంటి
సభలందు భక్తులకు జయవాద మని కంటి
భక్తి యేవేదములు పడయలే వని కంటి
భక్తి యేవాదముల్ పడయలే వని కంటి
భక్తి యింద్రాదులును బడయలేర్రని కంటి

భక్తి సూర్యాదులును బడయలేరని కంటి
భక్తి బ్రహ్మాదులును బడయలేరని కంటి
భక్తి విష్ణ్వాదులును బడయ లేరని కంటి
భక్తి సత్యముచేతఁ బ్రభవించు నని కంటి
భక్తిరుచి సద్ గుణప్రారంభ మని కంటి
భక్తి గురుకారుణ్య ఫలమూల మని కంటి
భక్తి చాతుర్వర్గ ఫలదాయి యని కంటి
భస్మధారికిఁగాని భక్తి లే దని కంటి
భస్మంబు భక్తియును బావనం బని కంటి
భస్మ ముత్తమలోక పాథేయ మని కంటి
భస్మ త్రిపుండ్రంబు పరమార్థ మని కంటి
భస్మంబు శ్రుతులెల్లఁ బాటించు నని కంటి
భస్మంబు యోగసంపద మూల మని కంటి
భస్మంబు సర్వసంపత్కరం బని కంటి
భస్మంబు శివయోగ ఫలవృక్ష మని కంటి
భస్మ మిహావరములకుఁ బట్టుఁగొమ్మని కంటి
భస్మంబు మాపాలి పరమేశుఁ డని కంటి
భస్మంబు త్రైలోక్య పావనం బని కంటి
భస్మంబు కర్మాబ్ధిబాడబం బని కంటి
భస్మంబు ఋషులెల్ల భక్తిఁదాల్చుటఁ గంటి
భస్మంబు హార్యజులు భక్తిదాల్చుటఁ గంటి
రుద్రాక్ష రుద్రనేత్రోద్భవంబని కంటి
రుద్రాక్ష రుద్రస్వరూప మని పొడగంటి
రుద్రాక్ష వేదముల రూపు బల్కుటఁ గంటి
రుద్రాక్ష బ్రహ్మాది ఋషులు గట్టుటఁగంటి

రుద్రాఖ్య భవగజమ్మదుంచునని పొడగంటి
రుద్రాఖ్య పాపములు రోలఁ దోలుటఁ గంటి
రుద్రాఖ్య పుణ్యములు రొక్కఁ మిచ్చుటఁ గంటి
రుద్రాఖ్య జపమునకు రుద్రుఁ డౌనని కంటి
రుద్రాఖ్య ధరుఁడు శ్రీరుద్రుఁ డౌనని కంటి
రుద్రాఖ్య ఫలమహిమ రుద్రుఁ డిచ్చుట గంటి
సకల నిష్కళమంత్ర సంబంధ మని కంటి
నకలంక మగుమంత్ర మపవర్గ మని కంటి
పాదతీర్థముఁ ద్రావఁ బాపహర మని కంటి
బాదతీర్థముఁ ద్రావ ఫల మెక్కుడని కంటి
బాదతీర్థము వేదభ క్తిరస మని కంటిఁ
బాదతీర్థము తీర్థ ఫలసార మని కంటిఁ
బాదతీర్థముఁ ద్రావ భవహరంబని కంటి
ధరఁ బ్రసాదస్థలము తలఁపలేనని కంటి
సరిఁ బ్రసాదస్థలము చవి యెఱుంగుటఁ గంటి
నెలకొని ప్రసాదంబు నిలుప రాదని కంటి
మలసి ప్రసాదంబు మలహరం బని కంటి
గొనకొని ప్రసాదంబు కుడువవలె నని కంటి
పనిగొని ప్రసాదంబు భవహరంబని కంటిఁ
గుమతి ప్రసాదంబు కుడువరా దని కంటి
విమల ప్రసాదంబు విడువరా దని కంటిఁ
దెలియరు ప్రసాదంబు తెఱఁగజ్ఞులని కంటి
మల దేహికిఁ బ్రసాద మలవి కాదని కంటి
మునుకొని ప్రసాదంబు ముట్టరా దని కంటి
దనియరు ప్రసాదంబు త త్త్వజ్ఞు లని కంటి

నెనయు రుచు లీశునకు నీవలయు నని కంటి
గొనకొనక నిల్చి మతి కొనవలయు నని కంటి
ననుదినము నర్పించు నాతఁ డతఁ డని కంటిఁ
బెనఁగి ప్రసాదంబుఁ బెట్టరా దని కంటి
భర్గోపకృతులు సద్భక్తులని పొడగంటి
స్వర్గాది భోగముల్ సరకుగా వని కంటిఁ
గలదు లే దనరాదు కైవల్యమని కంటిఁ
గలదన్న చోటనే కలఁ డీశుఁ డని కంటి
తత్త్వంబు లార్యుఁడు దడవలే వని కంటి
సత్త్వాది గుణకోటి సంఖ్య కేమని కంటి
నఖిలేశునకు నాది యరయరా దని కంటి
నఖిలైక్యునకు నంత్య మరయరాదని కంటి
నఖిలేశునకు నెక్కఁ డరయలే దని కంటి
నఖిలాండనాయకుం డాదియని పొడగంటి
నఖిలంబుఁ బుట్టించు నభవుఁ డని పొడగంటి
నఖిలంబు హరునందు నణఁగునని పొడగంటి
సంసార హరమైన సర్వేశుఁ బొడగంటి
హింసకులు వడయలే రిహపరము లని కంటి
సచరాచరానేక జగదుద్భవముఁ గంటి
నచరంబున జగమ్ము లన్నియును బొడగంటి
కా దహంకారమమకారంబుఁ బొడగంటి
లే దితర పరతత్త్వ లేశంబుఁ బొడగంటి
నత్యద్భుతాకార మాకార మని కంటి
ప్రత్యక్ష మానంద పాకంబుఁ బొడగంటిఁ
బుణ్యపాపము లీశుఁ బొందనేరమిఁ గంటి

గణ్యముల్ శ్రుతు లీశుఁ గాననేరమిఁ గంటి
వేదము లుమానాథు వెదకి కానమిఁ గంటి
నాదిదేవుఁడు శంభుఁడని శ్రుతులఁ బొడగంటి
బంచవింశతిమూఁదఁ బతి రుద్రుఁడని కంటిఁ
బంచాశదక్షర ప్రభవంబుఁ బొడగంటి
నీలోకనిర్వాహ మీశానుఁ డని కంటి
నీలోకసన్నాహ మీశానుఁ డని కంటి
నీలోకనిస్తార మీశానుఁ డని కంటి
నీలోకనిర్వాణ మీశానుఁ డని కంటి
బ్రహ్మాది సురలెల్లఁ బశువు లని పొడగంటి
బ్రహ్మ విష్ణ్వాదులకుఁ బతి రుద్రుఁ డని కంటి
బ్రహ్మ విష్ణువుల కౌ వాదంబుఁ బొడగంటి
బ్రహ్మపద మిద్దఱను బడసి కానమిఁ గంటి
నంత లోకప్రభువు నరచేతిలోఁ గంటి
జింతించు భక్తులకు శివుఁడు లోనని కంటి
శివభక్తి తుదముట్టఁ జేరఁగాదని కంటి
శివభక్తి తుదిముట్టఁ జేరలే'నని కంటి
శివభక్తి శ్రుతుల కాశ్రితమగుట పొడగంటి
శివభక్తి నతుల కాశీర్వాదమని కంటి
నాసనన్యాస కరణాతీతుఁ బొడగంటి
దాసోహ మన్ప్రతోవ తలనున్న శివుఁ గంటి
ద్రోహు లద్వైతులకుఁ దొలఁగి పోవుటఁ గంటి
దేహదోషాతీత దివ్యభోగముఁ గంటి
సుఖదుఃఖములు శివుని సోఁకనేరమిఁ గంటి
నఖిలబీజములు సోమాదిత్యులని, కంటి

నారెండు వెలుఁగులే హారుకన్ను లని కంటి
గౌరీశుఁడే సర్వకర్త యనఁగాఁ గంటి
గారుణ్యమున శివుఁడు కనుపించె నని కంటి
కటకుమాటల భక్తిగలుగ నేరమిఁ గంటి
నెఱిఁగరా దెవ్వరికి నీశాను నని కంటి
మనదధీచుని దక్షు మఖమునను బొడగంటిఁ
బెనుపొంద శ్రుతుల శాపించి విడుచుటఁ గంటిఁ
బరగ శివమంత్రంబు ప్రబలిపొందుటఁ గంటిఁ
బరికింప శివభక్తి పదమొక్క డని కంటి
శరధిఁ దరువఁగ సద్విషాగ్ని పొంగుటఁ గంటి
సురలెల్ల గరళంబుఁ జూచి పాఱుటఁ గంటి
గరళ మవ్వీడు లోకకర్త మ్రింగుటఁ గంటి
గరకంఠనామంబు గణుతి కెక్కఁగఁ గంటి
క్షేమదస్ఫుట సౌఖ్యక్షేటంబుఁ బొడగంటి
సోమ ఖండాఖండ జూటంబుఁ బొడగంటి
భరిత నయనాభీల భాలంబుఁబొడగంటి
సురచిర స్ఫుటజైత్ర శూలంబుఁ బొడగంటి
క్రతుహరుని శుద్ధ కంకాళంబుఁ బొడగంటి
జితగజాజిన మహాచేలంబుఁ బొడగంటి
గురుమౌళి సురసరిత్కూలంబుఁ బొడగంటి
గిరిసుతా తనుభాగకీలంబుఁ బొడగంటి
నతిసుందరాకార మాది వృషభునిఁ గంటి
కతిరాగ భస్మాంగరాగంబుఁ బొడగంటి
గురుకుచము కచము ననుకూలంబుఁ బొడగంటి
హరినేత్ర పూజితుని నాదిమూలముఁ గంటిఁ

బరికింప నాలోని పాపంబు కడ గంటి
నరసిపాపము నన్ను నంటరా దని కంటి
బహుపాపధరుఁ డేల భక్తుఁడౌనని కంటి
బహుపాపములు నన్నుఁ బట్టి విడుచుటఁ గంటి
నయముగా నయనములు నాకీయఁ బొడగంటి
భయభక్తు లీ భర్గు పాదములు పొడగంటి
నిది పుణ్య మనికంటి నిది గణ్యమని కంటి
నిది యోగ మనికంటి నిది భోగమని కంటి
నిది ధర్మ మనికంటి నిది మర్మ మని కంటి
నిది నిత్య మనికంటి నిది సత్య మని కంటి
నిది పుణ్యములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది గణ్యముల కెల్ల నెక్కుడని పొడగంటి
నిది యోగముల కెల్ల నెక్కుడని పొడగంటి
నిది భోగములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది ధర్మములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది మర్మములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది నిత్యములకెల్ల నెక్కుడని పొడగంటి
నిది సత్యముల కెల్ల నెక్కుడని పొడగంటిఁ
గణఁగి సంసారంబు కడగంటి నని కంటిఁ
గణఁగి శ్రీగిరి చెన్ను కారుణ్య మని కంటి
ఘనుఁడు రంగన దూషకరగండఁ డని కంటి
జనకల్ప తరులలో జయశాలి యని కంటిఁ
దవిలి రంగనమంత్రి ధన్యకృతి యని కంటి
భువిలోనఁ బ్రోలాంబ పుణ్యవతి యని కంటి
నింక శ్రీగిరిఁ జేర నేఁ గందు నని కంటి

శంకరుని కృప వడయ సమయమిది యని కంటి
నీకను నాయెత్తు కృతు లిత్తు నని పొడగంటి
నీకంగృతుల్ చెప్ప నాకేమి భయమని కంటి
వడిఁగృతుల్ నాయెత్తు వచ్చునని పొడగంటి
మృడుఁ డింక నాకృతుల్ మెచ్చునని పొడగంటిఁ
దనర శ్రీరంగకవి దాత యని పొడగంటి
భువిలోపలఁ బ్రసిద్ధ పుణ్యుఁ డనఁగాఁ గంటి
శివభక్తి దీపి కాశీతాంశువని కంటి
శ్రీగిరీశునకు నర్పింతు నని పొడగంటి
శ్రీగిరీశ్వరునికృప చెన్నలరు నని కంటి.

---

*శివమంత్రవర్ణనము

(నమశ్శివాయ రగడ)

క॥ శ్రీకాము లతులకీర్తి
శ్రీకాము లుమాఫినాథచిత్తానంద
శ్రీకాములు సద్భక్తిం
జేకొనుఁడు 'నమశ్శివాయ' చెప్పెద మీకున్.

నమశ్శివాయ

శ్రీగిరీశ వశ్యమంత్ర మేకరము నమశ్శివాయ
ఆగమోపదిష్ట విధి మహాకరము నమశ్శివాయ
పంచవర్ణ పంచరూప భాసురము నమశ్శివాయ

అంచితానుర క్త జిత గజాసురము నమశ్శివాయ
సునిశితోపనిష దధీత సుస్వరము నమశ్శివాయ
కనదనూన భ క్తిరస వికస్వరము నమశ్శివాయ
పారలౌకికప్రధాన భాషణము నమశ్శివాయ
భూరిపుణ్య హేతుభూత భూషణము నమశ్శివాయ
సతత జన్మ దాహ దగ్ధ చందనము నమశ్శివాయ
నత విశిష్ట భక్తబృంద నందనము నమశ్శివాయ
శ్రుతిశిర స్సహస్ర రత్న సుందరము నమశ్శివాయ
మత ఋతర్క శరధి మథన మందరము నమశ్శివాయ
దారువన మునీంద్ర ముఖ్యధర్మదము నమశ్శివాయ
దూర దూర హత నికృష్ట దుర్మదము నమశ్శివాయ
తరుణ చంద్ర జూట పర్వ దర్పణము నమశ్శివాయ
హరణ భరణ శక్తి కృత సమర్పణము నమశ్శివాయ
పరమభక్త మహిత హిత విభావనము నమశ్శివాయ
చిరతరప్రభావ భావజీవనము నమశ్శివాయ
వామదేవ తత్త్వ లేఖ వాచకము నమశ్శివాయ
సోమపాన ఫల సహస్ర సూచకము నమశ్శివాయ
నరకహర విశిష్టమంత్ర నాయకము నమశ్శివాయ
ధరణిసుర సుధీ విధా విధాయకము నమశ్శివాయ
దారుణాధి జలధిమగ్న తారకము నమశ్శివాయ
కారణప్రధాన వస్తుకారకము నమశ్శివాయ
బాధపాప ఘోరకృత్య పాచకము నమశ్శివాయ
మూఢ గూఢ మోహబంధ మోచకము నమశ్శివాయ
కర్మదోష హరవిచార కారణము నమశ్శివాయ
ధర్మ మర్మ మూలమంత్ర ధారణము నమశ్శివాయ

ప్రస్తవ ప్రశస్త భరణ పండితము నమశ్శివాయ
మస్తకాయమాన విభవమండితము నమశ్శివాయ
రక్త భక్త నిత్య సత్య రక్షణము నమశ్శివాయ
భక్తలోక హృదయశోక భక్షణము నమశ్శివాయ
భజనధన్య సుజన వ్రజపంజరము నమశ్శివాయ
కుజనదృష్టి దోషకంజ కుంజరము నమశ్శివాయ
సర్గదుష్ట దుష్టచిత్తశాసకము నమశ్శివాయ
భర్గరూప దుర్గలసదుపాసకము నమశ్శివాయ
పురభిదభిమతానురక్త పోషకము నమశ్శివాయ
సురభవన కళంకపంక శోషకము నమశ్శివాయ
పాశుపత పథ ప్రవృద్ధ పాలనము నమశ్శివాయ
క్లేశ పాశ వలన దళన ఖేలనము నమశ్శివాయ
యోగిహృదయ సదయ జల పయోధరము నమశ్శివాయ
భోగిభూష పతివిభవ భూధరము నమశ్శివాయ
దురితహత నికృష్టదుష్ట దుర్భరము నమశ్శివాయ
నిరతిశయ దయూశమాది నిర్భరము నమశ్శివాయ
భవవిపినాపాక్ష దహన పాటవము నమశ్శివాయ
కవిముఖప్రసిద్ధ నియమ కాటవము నమశ్శివాయ
నికటపుణ్య తంత్రనిచయ నిశ్చయము నమశ్శివాయ
ప్రకటధీర భావభర తపశ్చయము నమశ్శివాయ
భూతనాథ చరణకమల పూజనము నమశ్శివాయ
ప్రాతప్రశస్త వస్తుభాజనము నమశ్శివాయ
శోషణాది శుద్ధికరణ శోధితము నమశ్శివాయ
పోషితాగమ ప్రమేయ బోధితము నమశ్శివాయ
ప్రసవశరవికార భావభంజనము నమశ్శివాయ

రసికభక్త రాజలోకరంజనము నమశ్శివాయ
కలుషగజనికాయ సింహగర్జనము నమశ్శివాయ
వలభిదాది చపలభజన వర్జనము నమశ్శివాయ
శరణగణ గణాధినాథ శాతనము నమశ్శివాయ
నరసురేశవినుతనత సనాతనము నమశ్శివాయ
ఘనఘనాఘచండ విపినఖండనము నమశ్శివాయ
మనసమథిత శివరహస్యమండనము నమశ్శివాయ
కుతలజాత భర్గరూపగురువనము నమశ్శివాయ
తతఫలప్రదాన కల్పతరువనము నమశ్శివాయ
మారమథన పరులలోని మంతనము నమశ్శివాయ
చేరి శివునిఁగొలుచువారి చింతనము నమశ్శివాయ
కలయ వెదకి శ్రుతులు దొలుతఁ గన్నయది నమశ్శివాయ
ఒలసి మంత్రకోటి గొలువ నున్నయది నమశ్శివాయ
నరకలోకవాసికైన నాకదము నమశ్శివాయ
విరసమతికి నైన నుడువివేకదము నమశ్శివాయ
అల్పపుణ్యమతుల కెందు నందనిది నమశ్శివాయ
కల్పకోటిశతములందుఁ గందనిది నమశ్శివాయ
పురహరునకు మొదలఁ మొదలఁ బుట్టినది నమశ్శివాయ
పరమధర్మ నిరతు లర్థిఁ బట్టినది నమశ్శివాయ
శివుఁ డజాది సురలకెల్లఁ జెప్పినది నమశ్శివాయ
కవసి వానవాది సతులఁ గప్పినది నమశ్శివాయ
దురితహరుఁడు దొడవుగాఁగఁ దొడిగెడిది నమశ్శివాయ
కరణదుఃఖ మలిన హతులఁ గడిగెడిది నమశ్శివాయ
ఓరవోక సర్వసమితి నుండెడిది నమశ్శివాయ
పారిజాతఫల సమృద్ధిఁ బండెడిది నమశ్శివాయ

దురితవితతిఁ దూరుపాఱఁ దోలెడిది నమశ్శివాయ
వరము లోలి నిచ్చుచోట వ్రాలెడిది నమశ్శివాయ
మునులు ఘనులు మించి తలఁచి మ్రొక్కెడిది నమశ్శివాయ
ఇనశశిశిఖినయనవీథి నెక్కెడిది నమశ్శివాయ
ఓటలేక పుణ్యపథము లూఁతెడిది నమశ్శివాయ
మేటిసుకృతకోటి నెల్ల మీఁతెడిది నమశ్శివాయ
తిర మిడుకొని విబుధవరులఁ ద్రిప్పెడిది నమశ్శివాయ
గురుముఖ్రపదత్రమగుచుఁ గ్రొవ్పెడిది నమశ్శివాయ
బహువిధ్రపమాదములను బాపెడిది నమశ్శివాయ
సుహితపుణ్య భోగపంక్తిఁ జూపెడిది నమశ్శివాయ
మూల మీ నమశ్శివాయ ముఖ్య మీ నమశ్శివాయ
శీల మీ నమశ్శివాయ శిఖర మీ నమశ్శివాయ
సుపథ మీనమశ్శివాయ శుద్ధ మీనమశ్శివాయ
నిపుణ మీనమశ్శివాయ నిత్య మీనమశ్శివాయ
గగన మీనమశ్శివాయ గర్త మీనమశ్శివాయ
నిగమ మీనమశ్శివాయ నిఖిల మీనమశ్శివాయ
వీర మీనమశ్శివాయ విమల మీనమశ్శివాయ
సార మీనమశ్శివాయ సౌఖ్య మీనమశ్శివాయ
ధనద మీనమశ్శివాయ ధన్య మీనమశ్శివాయ
జనన మీనమశ్శివాయ జన్య మీనమశ్శివాయ
యోగ మీనమశ్శివాయ యోగ్య మీనమశ్శివాయ
భోగ మీనమశ్శివాయ భోగ్య మీనమశ్శివాయ
సరస మీనమశ్శివాయ సత్య మీనమశ్శివాయ
పరమ మీనమశ్శివాయ బ్రహ్మ మీనమశ్శివాయ

కం. ఈయష్టో త్తరశతమున
బాయక పఠియించునతఁడు పరమానంద
శ్రీయుక్తుఁడు ధైయుక్తుఁడు
ధీయుక్తుఁడు నైతనర్చ్చ దివ్యమహా త్త్వ.

చం. అనిమనరంగనాథుఁడు దయానిధి శ్రీగిరినాథుమీఁదఁ జె
ప్పిన శివమంత్రవర్ణనము చిత్తసముద్గత భక్తియుక్తి వ్రా
సినఁ గొనియాడినఁ వినినఁ జెల్వొసలారఁ బఠించినఁ జగ
జ్జనులకుఁబుణ్యసంపద లసంఖ్యములై సమకూరు నిమ్మహిఁ.

రంగనాథుని శివకవిత్వము.

రంగనాథుఁడను కవీశ్వరునిఁగూర్చి యిటీవల చెలరేగిన వాద దావాగ్నిలోఁ జిక్కువడి నేనొడలు కాల్చుకొనఁజాలను. ప్రాచీన కావ్య లక్షణ శాస్త్ర కవిచరిత్రాది పరిజ్ఞానము గొల్పుటలో నాకుఁ బ్రాచీన లక్షణ గ్రంథకర్తలు పితృ తుల్యులు. ఊహ్యాని యువ్వెత్తున వారి పరిజ్ఞానము నుత్తుత్తి దానిఁగానే నూఁదివేయఁ జాలను. వారు భ్రమ ప్రమాదములు లేనివారనఁ గాదు. ప్రబల ప్రమాణములచే నట్టి వట్టిసరకును నిరూపించి కొట్టివేయుట లగ్గు. రంగనాథునిఁ గూర్చి యుపలబ్ధాంశముల నెత్తి చూపుటకే నాయీ యుపక్రమము. ఇందు ప్రామాణ్య చర్చను ప్రాజ్ఞులు కావింపఁగలరు గాక!

i

కర్ణాటక కవియగు తొంభెదార్యకవి 'పాల్కురికి సోమేశ్వర పురాణము'న రంగనాథుని విషయము నిట్లు చెప్పినాఁడు. చక్రపాణి రంగనాథుఁడను వైష్ణవునితో సోమనాథునకు మతవిషయమునఁ దగవు

వాటిల్లెను. అ శైవుని దర్శింపఁడుగాన సోమనాథుఁడు తెరచాటున నుండి వాదముచేయ నంగీకరించెను. కాని యావైష్ణవుని జయించుటకు సోమనాథుని పుత్రుఁడగు చతుర్ముఖ బసవేశ్వరుఁడే తలపడెను. వారిర్వురకు గొప్ప వాదము జరిగెను. రంగనాథుఁ డోడిపోయెను. పరాజయదుఃఖముతో నారంగనాథుఁడు శ్రీశైలమార్గముననే తిరిగి పోయెను. శ్రీశైల మల్లికార్జునిఁజూడక ద్వేషబుద్ధితోనే యరిగెను. ఆ శివద్వేషముచే నాతనికిఁ గన్నులు గ్రుడ్డివయ్యెను. అహోబలమున కరిగి యాతఁడు సరసింహస్వామిని ప్రార్థించెను. ఆ స్వామివలన స్వప్నమున శివాధిక్యబోధమును బడసి లజ్జితుఁడై తిరిగి శ్రీశైలము నకు వచ్చి మల్లికార్జుని బహువిధములఁ బ్రస్తుతించెను. ఒక కన్ను వచ్చెను. పదపడి పాలుకురికికి వచ్చి సోమనాథుని దర్శించి యపచారము క్షమింపఁ బ్రార్థించెను. సోమనాథుఁ డనుగ్రహించెను. రెండవ కన్నును వచ్చెను. రంగనాథుఁడు శైవదీక్ష నొసఁగుమని సోమనాథునిఁ బ్రార్థించెను. పుత్త్రుఁడగు చతుర్ముఖ బసవేశ్వరునిచేత సోమనాథుఁ డాతని శివదీక్షితుని జేయించెను. రంగనాథుఁ డప్పుడు వీరభద్రవిజయ శరభచరిత్రాదులను రచియించి గురుపాదములకర్పించెను."

ii

పాల్కురికి సోమనాథపురాణమే కాక కర్ణాటకకృతి యగు గురురాజచరిత్రముగూడ నీ చక్రపాణి రంగనాథుని చరిత్రమును జెప్పుచున్నది. తొంభెదార్యకవి చెప్పినట్టె యా గురురాజ చరిత్రకర్త సిద్ధనంజేశకవియు రంగనాథుని యీటమిని జెప్పినాఁడు. 'వీరభద్ర విజయము' 'శరభలీల' యను గ్రంథములనే కాక యాతఁడు శ్రీగిరినాథవిక్రమ మని యేనూఱు సీసపద్యముల తెలుఁగు గ్రంథమును గూడ రచించెనట! దానినే సంస్కృతమునఁగూడ రచించెనట! అ కవి యిట్లు చెప్పుచున్నాఁడు.

'శ్రీశైలభర్తకును సీసంగ నేనూఱు
లే సప్ప పద్యంగ నెంటు సావిరగళుం
భాసురద దండకం,సాహస్ర తారావళియు నాల్కు లయగ్రాహియు
ఆశతక వృత్తగళు దోధకం సావిరవు
భాసురద తోటకం నూఱు రగళెగ నేడు
భాషిసిద మత్తకోకిల మూఱుసాసిరం గీతియం తాఱునూఱు
సరస మంజెర వెంటు కందంగ నై నూఱు
విరచిసిద కృతియు మూవత్తాఱు గద్యగళు
నిరువ మూవత్తాఱు వుభయశతకం వొప్పుమిగిలు సర్వేశనివగ'

ఇందు 'శ్రీగిరినాథ విక్రమము' అనుపేర శ్రీశైల మల్లి కార్జునిపై నైదువందల సీసపద్యములను, నెనిమిదివేల పద్యములుగల మఱొకగ్రంథమును, వేయిపాదములు గల దండకమును, నొక తారా వళిని, నాలుగు లయగ్రాహులను, నొకవృత్త శతకమును, వేయి దోదక వృత్తములను, నూఱు తోటక వృత్తములను, నేఁడు రగడ లను, మూఁడువేల మత్తకోకిలలను, నాఱువందల గీతపద్యములను, నెనిమిది మంజరులను, నైనూఱు కందములను, ముప్పదియాఱు గద్యములను, ముప్పదియాఱు ఉభయశతకములను చెప్పినట్లు ఈ పద్యమునం దున్నది. ఇతని యీ కృతు లెల్ల నిప్పుడు మనకు గానరావు.

కాని శివదూషణచేఁ గన్నులుపోఁగా శివస్తుతిచేఁ గన్నులు తెచ్చికొన్నట్లుగా రంగనకవి రచించినట్లుగా శ్రీగిరిమల్లికార్జునినివేఁద రగడ యొకటియున్నది. 'శివభక్తిదీపిక' యని దానికిఁ బేరు. దానికే 'నయనరగడ' యని నామాంతరము.

iv

నేఁడు శివమంత్రవర్ణనము అనుపేర మఱియొక రగడ రంగ నాథుఁడు రచించినదిగానే దొరకినది. నమశ్శివాయరగడయని దీనికి నామాంతరము. దీని కడపట నీక్రింది పద్యమున్నది.

'అని మన? (మును?) రంగనాథుఁడు దయానిధి శ్రీగిరినాథుమీఁదఁ జె
ప్పినశివమంత్రవర్ణనము చిత్తసముద్గత భక్తియుక్తి వ్రా
సినఁ గొనియాడినఁ వినినఁ జెల్వొసలారఁ బఠించినఁ జగ
జ్జనులకుఁ బుణ్యసంపద లసంఖ్యములై సమకూఱు నిమ్మహిఁ.

ఈ పద్యమును రంగనాథుఁడే రచించెనో లేక తర్వాతికాల మున నితరుఁడే రచించెనో! ఈ రెండు రగడల నిప్పు డిక్కడఁ బ్రకటించినాఁడను. సిద్ధనంజేశ కవి పద్యములో లెక్కింపఁబడిన రంగనాథుని రగడ లేడింటిలో నిప్పటికి రెండు రగడలు దొరకినవన వచ్చును. 1. శివభక్తిదీపిక యను నయనరగడ 2. శివమంత్ర వర్ణన మను నీ నమశ్శివాయరగడ.

v

శివభక్తిదీపిక వ్రాఁతప్రతిలో కడపట నిట్లున్నది.

'వైష్ణవ చక్రపాణి రంగనాథుడు శైవ దీక్షాధారణమైన తర్వాతను చేసిన నయనరగళ'

vi

'ఏకశిలానగర వృత్తాంతము'లో రంగనాథునిగూర్చి యిట్లున్నది.

'రంగనాథుడు ఆందోళికపై నెక్కి చనుదెంచునప్పుడు త్రిపు రాంతకదేవుని గోపురంబు జూచి 'అదియేమి?' యని యడిగిన నావిపరాలు త్రిపురాంతక గోపురంబని పలుకుటయు నా శివభవనంబు

జూడనొల్లక మైనపుజడ్లు కప్పించుకొనియె. అప్పుడు రంగనాథుని నేత్రంబులు గానరాక జాత్యంధుని వలెనే మగిడి శ్రీరంగానకు పోయి యద్దేవుని ప్రసన్నుని జేసికొని నేత్రంబులు పోయెనని మొఱయాడు టయు, నద్దేవుండు కరుణించి త్రిపురాంతక దేవున్ని వేడుకొమ్మను టయు రంగనాథుండు మళ్లీ త్రిపురాంతకమున కేతెంచి యద్దేవునకు నమస్కరించి తనయెత్తుకృతులు సమర్పింతునని ప్రతంబుచేసి భక్తి మయంబగు రగడచెప్పిన నద్దేవుండు ప్రసన్నుండై రంగనాథునకు నిరుకన్నుల నొసగుటయు రంగనాథుడు పాలకూర్తికింజని సోమనాథునిచే శివదీక్షగైకొనియె. ఆయయ్యవద్ద శైవరహస్యంబులు తెలిసి కొనుచుండె. అంత నిక్కడ ప్రతాపరుద్రుండు రంగనాథుని ప్రభావంబువిని యాశ్చర్యంబు నొందెను.' రంగనాథుని గూర్చిన పైకథ నిన్నటి నేఁడో యెవరో సృష్టించిరని యుజ్జగింప వీలులేనిది.

vii

శ్రీనాథుని సమకాలపువాఁడగు కొలని గణపతి దేవుఁడు తన 'శివయోగ సారము' న చక్రపాణి రంగనకవి నిట్లు స్తుతించినాఁడు.

'అసమశివభక్తిరసమా
నసునిం బొల్కురికి సోమనాథుని, గవిరా
జసమున్నతయశు సద్యః
ప్రసాది యగు చక్రపాణి రంగనఁ గొలుతున్

viii

గురురాజకవి పద్యమున రంగనాథుఁడు నూఱు తోటక వృత్తములనుగూడ రచించినట్లు కలదు. ఛందో గ్రంథములలో రంగనాథుని తోటకము లివి రెండు కానవచ్చినవి.

బాలబోధచ్ఛందస్సులో —

తోటకము. ఉపవాసము లెల్లను నుండుట నీ
కృప వచ్చుటకా యది రిత్త సుమీ
యపవిత్రునిఁ బుల్లని యంబలికై
సుపవిత్రునిఁ జేయుట సుద్ది గదే.

హనుమచ్ఛందస్సులో —

తోటకము. చెలువార గజాజినచేలముతో
గళనీలిమతో నహికంకణుఁడై
తలఁ జంద్రకళం గల దైవము మా
కులదైవము దైవతకోటులలోన్

వీనినిబట్టి సిద్ధనంజేశకవి చెప్పిన తోటకవృత్తములను రంగనాథుఁడు రచించుట సమర్థిత మగుచున్నది.

రంగనాథుని యనుకరణము కావచ్చును. కాశీఖండమున శ్రీనాథుఁడు కూడ తోటకవృత్తరచనము చేసినాఁడు.

ix

బాలబోధచ్ఛందమున రంగనాథునిదిగా నీక్రింది కందపద్యము కలదు.

క॥ ఫాల తలభస్మ రేఖలు -

ఇది సమగ్రముగా లేదు. ఇది సిద్ధ నంజేశకవి పేర్కొన్న నూఱు కందములలోఁ జేరినదేమో!

x

ప్రయోగరత్నాకరములో రంగనాథుని మిత్రవిందాపరిణయములోనిదిగా నీక్రింది పద్యభాగ మున్నది.

"వనమాలి గొలుచు నందుననె యెల్లప్పుడు"

xi

పలువురు శివకవులు కవిస్తుతిలో రంగనాథుని శివకవినిగా స్తుతించినారు. మచ్చుకు ఒకటి.

భద్రకవి లింగకవి రంగనాథ ప్రశంస.

'దండితోఁ బండితత్రయముఁ గీర్తించి
సకలవేదపురాణశాస్త్రేతిహాస
నికరార్థములు ప్రమాణించి సద్భక్తి
శ్రీమతి నుద్ధరించిన పాలకుటకి
సోమనాథేశ్వరు సొంపుతోఁ గొలిచి
రంగద్విశాలాంతరంగంబునందు
రంగనాథునిఁ గవిరాజన్యుఁ దలఁచి
యసమానచరితుఁ బ్రత్యగ్రకల్యాణ
బనవేశుఁ బిడుపర్తి బసవేశుఁ గొలిచి'

(సానందోపాఖ్యానము)

xii

వైష్ణవుఁడైన చక్రపాణి రంగనాథుడు శైవుఁడై రంగనకవి యయినాఁడు. ఇట్లే శైవుఁడైన తెనాలిరామలింగకవి వైష్ణవుఁడై రామకృష్ణుఁ డయినాఁడు.

xiii

రంగనాథుని పద్యములుగా ప్రబంధరత్నావళిలో నీపద్యము లున్నవి. ఇవికూడ (శ్రీశైలమల్లికార్జున) శివస్తవపరములేకాన, పయి రంగనాథుని రచనములే యగుట సుస్పష్ట మయినది.

అదలనితేరు తేరికిని నాదరువై తగు విల్లు వింటికిం
గుదురగు నారి నారిపయిఁ గూర్చి శరంబు శరంబు బొడ్డునం

బొదలిన యంత యంతముఖముల్ నిజవాసములైన గుట్టిముల్
చెదరక నీకు నెట్టి పని సేయు నయా! గిరిజాధినాయకా!

ఓజు చేముట్టక యొగ్గానఁ బట్టక
చక్కఁగా దివిఁ బాఱు చక్రములును
లాయానఁ గట్టక లలి మేఁత వెట్టక
వర్ణహీనంబైన వారువములు
తవన వెట్టక జీవితము కాసు ముట్టక
సత్త్వసంపదఁ జూపు సారథియును
కడచీలఁ దట్టక ఘనముగా మెట్టక
గంభీరసంపద గలుగునిరుసుఁ

గలిగి తనరారునరదంబుఁ గడఁక నెక్కి
త్రిపురవిజయంబుఁ జేకొన్న దేవదేవుఁ
డిందుశేఖరుఁ డానందమందిరుండు
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత!

గోశతపంచవార్ధులును గోయుగవార్ధులు గోత్రివార్ధుల్
గోశరవార్ధుల్ విదితగోశర (వార్ధులు) పంచవార్ధు లా
కేశవతల్ప పద్మభవ కేకిపవాహన దానవేశ దే
వేశుల కిచ్చునట్టి పరమేశ్వరుఁ డీవుత మా కభీష్టముల్.

పొత్తపి వెంకటరమణకవి రచించిన లక్షణశిరోమణి యను లక్షణ గ్రంథములో 'అచ్చవెల్లి రంగన్నగారు' అనుపేర రంగనాథ రామాయణ ద్విపద లుదాహరింపఁబడినవి. 'అచ్చవెల్లి' యను గ్రామము నేఁడు కడపజిల్లా పులివెందల తాలూకాలో నున్నది.

xv

ఒకానొక లక్షణగ్రంథమున నిట్లున్నది.

రంగనాథయ పద్యము :—

ఉ. మంచెన చూచితే శివసమాహితచిత్తులు పద్మవాసనా
కుంచనచంచదున్మిషితకోమలమూల సరోజకర్ణికా
భ్యంచితబిందునాదరసభవ్యనిరంతరళబ్ధవల్లి శీ
లించు తెఱంగు శ్రీగిరిఁ జలింపనిమర్త్యనిలింపు లింపున్న.

చాటుపద్యమణిమంజరి

కవిప్రశంసాస్తబకము.

సంస్కృతకవులు.

బిల్హణుఁడు

ఈతఁడు కాశ్మీరదేశమువాఁడు. ఆంధ్రదేశమున క్రీ॥ పదవ శతాబ్దినాఁటి చాళుక్యరాజగు సోమేశ్వరుని యాస్థానమునఁ బెక్కేండ్లు కవీశ్వరుఁడుగా నుండి యా రాజు చరిత్రమునే విక్రమాంకదేవ చరిత్ర మను పేరఁ బ్రశస్తకావ్యముగా రచించినాఁడు. ఏదో కోపమువచ్చి తుదకు విక్రమాంకదేవుఁ డీతని సర్వస్వమును హరించి దేశమునుండి వెడలఁగొట్టఁగాఁ జెప్పిన శ్లోకము:-

శ్లో॥ సర్వస్వం గృహవా॥ర్తి కుంతలపతి ర్గృహ్ణాతు తన్మే పున
ర్భాండాగార మఖండ మేవ హృదయే జాగర్తి సారస్వతమ్
రే! భ్రూద్రాఃత్యజతప్రమోద మధునా ప్యాయాంతి మత్సందిరం
హేలాందోళిత కర్ణతాళకరటి స్కంధాదిరూఢాఃశ్రియఃం

తొలుత రాజాస్థానమునఁ బ్రవేశము కలుగకపోఁగా నందుకై పండితులవెంట రాజద్వారాశ్రయము జరుపునాళ్లలో నాతఁడు చెప్పి కొన్నది.

శ్లో॥ రాజద్వారే స్మశానాగారే విశంతి ప్రవిశంతి చ
దండవత్పండితా స్సర్వే బిల్హణో వృషణాయతే.

ఆతని వైదుష్యదర్పము:-

శ్లో॥ బిందుద్వంద్వతరంగితాగ్రసరణి, కర్తా శిరోబిందుకం
కర్మేతి క్రమశిక్షితాన్వయకలా యే కేపి తేభ్యోంజలిః
యే తు గ్రన్థసహస్రశాణకషణత్రుట్యత్కలంకైర్గిరా
ముల్లాసైః కవయంతి బిల్హణకవి స్తేష్వేవ సన్నహ్యతి.

రాజద్వారము నాశ్రయించి చెడిన బిల్హణాదులఁగూర్చి యెవరో చెప్పిన శ్లోకము:-

శ్లో॥ జీవన్నేవ పిశాచతా ముపగతఃఖ్యాతఃకవి ర్బిల్హణ,
ఛందోగోయ మితి ప్రభాకరగురు ర్ద్వేషా త్సముత్సారితః
మాతంగత్వ ముపేయివాఁ వరరుచిః ప్రఖ్యాతనామాపిస
రాజద్వార ముపాశ్రితైః ఖలు జనై ః కిం కిం న సంభావ్యతే॥

పెద్దిభట్టు

ఈతఁడు వెలుగోటి సింగభూపాలునినాఁటివాఁడు. మల్లినాథునిపేర సీతడే గ్రంథములు రచించెనని ప్రతీతి. అందు కీ యైతిహ్య మున్నది. మల్లినాథుఁడును పెద్దిభట్టు నన్నదమ్ములు. మల్లినాథుఁడు మందబుద్ధి గలవాఁడు. పెద్దిభట్టు పెద్దబుద్ధి గలవాఁడు. వీరు నివసించు గ్రామము చేరువ నడవిలో నొక యోగీశ్వరుఁడు తపస్సు చేసికొనుచుండెను. మందబుద్ధి యగుమల్లినాథుఁడు తత్పరతతో నా యోగీశ్వరుని శుశ్రూషించుచుండెను. పెద్దిభట్టును సకృత్తుగా సందర్శించుచుండెడివాఁడు. మల్లినాథుఁ డొకప్పుడు కార్యవశమున గ్రామాంతరమున కరిగెను. అన్నగారిచే నాజ్ఞప్తుఁడై యప్పుడు పెద్దిభట్టా యోగి నారాధించుచుండెను. అది యా యోగికి నిర్యాణకాల మయ్యెను. మల్లినాథుఁడు దగ్గఱ లేఁడయ్యెను. తన కిన్నాళ్లు చేసిన శుశ్రూషకై యా యోగి

మల్లినాథునకు సారస్వతము నుపదేశించి యుద్ధరింపఁదలఁచెను. కాని యట్లు తటస్థింపదయ్యెను. అప్పుడు సేవించుచుఁ జెంతనున్న పెద్ది భట్టును జూచి మీ యన్నకుఁ జేయఁదలంచుకొన్న యుపదేశము నాతని యసన్నిధిచే నీకుఁ జేయుచున్నాను. దీని ఫలము మీ యన్నగారికే చెందఁజేయుదువు గాక యని యొక మంత్రముపదేశించి యా యోగి సిద్ధిపొందెను. పెద్దిభట్టంతతో మహోపాధ్యాయుఁడయ్యెను. గుర్వాజ్ఞ చొప్పున నాతఁడు తాను రచించిన గ్రంథముల నన్నింటిని నన్నగారగు మల్లినాథునిపేరనే ప్రకటించెను.

మల్లినాథుని వైదుష్యము.

గ్రంథములందు మల్లినాథుఁడని పేరున్నది. కావున నా పేరే పేరొక్కనియెదను. ఈయన స్వతంత్ర గ్రంథము లంతగా రచించి నట్లు కానరాదు. హెచ్చుగా వ్యాఖ్యాన గ్రంథములే యగపడు చున్నవి. రఘువంశ కుమారసంభవ మేఘసందేశ కిరాతార్జునీయ శిశుపాలవధములకుఁ బంచకావ్యములన్న పేరు కల్గుటయును, సంస్కృత భాష నభ్యసించు విద్యార్థు లీ గ్రంథములనే ప్రధానముగా నారం భించి చదువుటయును, సుగమములైన మల్లినాథ వ్యాఖ్యలు వెలసిన తర్వాతనే యేర్పడిన దని కొందఱు తలంచుట కలదు. కాని తార్కికరక్షటీకలో మల్లినాథుడే "స్ఫుటీకృతం చైత దస్మాభిః పంచ కావ్యటీకాసు" అనుటవలన నాయననాఁటికే యీ గ్రంథములకుఁ బంచకావ్యసంజ్ఞ కలదని యేర్పడుచున్నది. ప్రధానముగా విద్యార్థు లీ గ్రంథములనే చదువుటకుఁ గారణము మల్లినాథ వ్యాఖ్యలు కావచ్చును. రఘువంశాది కావ్యములకు మల్లినాథునకుఁ బూర్వ కాలమందే పదులకొలఁది వ్యాఖ్య లున్నవి. కాని ఈయన వ్యాఖ్యలు వెలసిన తర్వాత వానికిఁ బ్రచారము తగ్గినది. ముద్ర

ణాది సౌకర్యము లేని యాకాలమునసే మన మల్లినాథుని గ్రంథము లాసేతుశీతాచలము వ్యాపించినవి. ఇట్టి వ్యాప్తికి వాని ఘనతయే కారణము.

మల్లినాథుఁడు రచియించిన గ్రంథము లివి తెలియవచ్చు చున్నవి. రఘువంశ, కుమారసంభవ, మేఘసందేశ, కిరాతార్జునీయ, శిశుపాలవధము లనుపంచకావ్యములకు వ్యాఖ్యలు; నైషధవ్యాఖ్య, భట్టికావ్యవ్యాఖ్య, ఏకావళివ్యాఖ్య, తంత్రవార్తికటీక, స్వరమంజరీ వ్యాఖ్య (పరిమళము), తార్కికరక్షటీక, జ్యోతిషగ్రంథము. రఘువీర చరితము— ఇది మల్లినాథకృతి యగునో కాదో!

పెద్దిభట్టు సింగభూపతి కాలమున నున్నవాఁడనుటకు సాధక ముగా నీ క్రింది శ్లోకము దొరకినది. తర్వాత దీనిని చమత్కార చంద్రికలో చూచితిని.

శ్లో॥ కిం వాససా చీకిరిబాకిరేణ కిం దారుణా వంకరటింకరేణ
శ్రీసింగభూపాల విలోకనార్థం వైదుష్య మేకం విదుషాం సహాయమ్.

పెద్దిభట్టొకనాఁడు చీఁకిరి బాఁకిరి చినుఁగులప్రాత కట్టుకొని, వంకర టింకర కఱ్ఱి చేతఁ బట్టుకొని సింగభూపతి విద్వత్సభకుఁ బోవు చుండఁ ద్రోవలో నెవరో యడిగిరఁట. "తాతగారూ! రాజసభ కిట్టి వేషముతోఁ బోవుచున్నా రే"మని. అప్పుడాయన పై శ్లోకముచెప్పెనట!

రెండవయర్థము:-పల్లకీ లేకపోయిన నేమి యని; పల్లకికి చీకిరి బాకిరి కుచ్చులు, వంకర టింకర బొంగు ఉండును. మఱియుఁ బెద్ది భట్టు గణాధిప ప్రసాదము గలవాఁడని చంపూరామాయణవ్యాఖ్యాది

శ్లోకములం దున్నది. రఘువంశాది వ్యాఖ్యలందుఁ బ్రథావముగాఁ జేసిన గణపతి స్తుతిశ్లోకము లున్నవి.

పెద్దిభట్టుపేర నీ క్రింది కథలను గొందఱు చెప్పుచున్నారు. "పెద్దిభట్టు తోడల్లుఁడు ఘనాంతము వేదవిద్య నేర్చినవాఁడు. మంచి కండపుష్టి కలవాఁడు. పెద్దిభట్టు మంచి సంస్కృత సాహిత్యము, శాస్త్రపాండిత్యముఁ గలవాఁడుగదా! పెద్దయల్లుఁ డగు నా వేదముగ్గుఁ డును, చిన్న యల్లుఁడగు నీ శాస్త్రచతురుఁడును నత్తవారింటి కేక కాలమున నొకప్పు డేతెంచిరి. అత్తమామ లా పెద్దయల్లు సలక్ష్య ముతో నగౌరవముతోను, నీ పిన్నయల్లుని మన్నన మర్యాదలతోను జూడసాగిరి. అతని వేదవైదుష్యమును వెక్కిరించి యాతని శాస్త్ర చాతుర్యమును సన్నతించిరి. అతనికి నడవలోఁ జాఁపమీఁదను, నీత నికిఁ బడుకగదిలోఁ బట్టెమంచమునీఁదను శయనవిధాన మేర్పఱిచిరి. పెద్దాతఁడు కోపమునఁ గుములుచుండెను. పిన్నాతఁ డుత్సాహమున నుప్పొంగుచుండెను. పడుక గదినుండి రాత్రి లఘుశంకకు బయలి కేఁగుచు నీ పిన్నాతఁడు ప్రోవలో నడవలోఁ బండుకొనియున్న తోడి యల్లు నొకతన్ను తన్ని యెఱుఁగక ప్రమాదమునఁ దన్నినట్లు నటించి "క్షమధ్వమ్" అని బుజ్జగించి పోవుచుండెను. ఒకనాఁడాయెను. రెండ్లాయెను. అనుదినము నట్లే తన్నుచు "క్షమధ్వమ్" చెప్పుచుండ సాగించెను. ఒకనాఁడు రెండ్లాల్లోర్చుకొనెను. కాని పెద్దయాతఁ డా మీఁద నాఁగఁజాలఁడయ్యెను. మూఁడవనాఁడు నట్లే యాతఁడు తన్ని "క్షమధ్వము" చెప్పెను. కోపాటోపముతో లేచి యా పెద్దయాతఁ డీ చిన్నయాతని సిగ పట్టుకొని వంగలాగి "పొగరుబోతా! ప్రతిదినముఁ దన్నుచు నొకటే క్షమధ్వము చెప్పసాగించితివి. నీకొక క్షమధ్వము వచ్చిన నాకు ముప్పది రెండు శ్రేయధ్వములు వచ్చును. ఏమనుకొ

న్నాఁవో నా దెబ్బ చూచికొమ్మ"ని ప్రథమా ద్వితీయేషు శ్రయధ్వం, ద్వితీయా స్తృతీయేషు శ్రయధ్వం, తృతీయా శ్చతుర్థేషు శ్రయధ్వం (ఇట్లు ముప్పదిరెండు శ్రయధ్వములు గల వేదమంత్ర మున్నది) అని సస్వరముగాఁ జదువుచు నొకొక్కఁ గ్రుద్దు చొప్పున ముప్పదిరెండు గ్రుద్దులు వెన్నెముకలు విఱుగునట్లు వీఁపుమీఁదఁ దగిలించెను. అవమానితుఁడై పిన్నయల్లు డడఁగి యుండెను. అనేకు లీకథను బెద్ది భట్టుపేరఁ జెప్పుదురు. తన్నులు తగిలినవనుటకు శ్రయధ్వములయిన ననుట పారిభాషికముగా వైదికుల వాడుకలో నున్నది.

ఎల్లప్పుడును సుకవి సూక్తి రసాస్వాదన తత్పరుఁడుగా నుండు నీ పెద్దిభట్టు స్త్రీవర్ణనమున మంచి మంచి శ్లోకములను జదువుచుండఁగా వినుచున్నవై యాతని యిల్లా లొకనాఁ డిట్లు వేఁడికొన్నదట. "వారిని వారిని వర్ణించిన శ్లోకములను జదువుదురే గాని ననొక్కనాఁడైన వర్ణింపవైతిరి గదా!" యని. నాఁ డిట్లు వర్ణించినాఁడు పెద్దిభట్టు.

శ్లో॥ మేరుమందరసమానమధ్యమా తింత్రిణీదళవిశాలలోచనా
అర్కశుష్కఫలకోమలస్తనీ పెద్దిభట్ట గృహిణీ విరాజతే.

గ్రంథ వ్యాఖ్యానదీక్షతోఁ గాలమెల్లఁ గడపుచుఁ బెద్దిభట్టింటి పని నంటించుకొనకుండెను. ఇత్యర్థఃఁ, ఇతిభావఃఁ అనుచు నీయన కూరుచుండుట వలన నిల్లాలికి గృహనిర్వాహము దుష్కరమగుచుండెను. ఒకనాఁ డొక యాప్తవిద్వాంసుఁ డతిథియై యింటికి రాఁగా నేఁడేమి కూరగాయలు వండెదవని పెద్దిభట్టు భార్య నడిగెను. ఆమె యిట్లు బదులు చెప్పెను. "ఇత్యర్థముల కూర - ఇతిభావముల పులుసు - వండెదను. మీరింటి నిండ నించుచున్న పదార్థము లివే కదా!"

ఈతఁడు శ్రీహర్షనైషధమునకు వార్ధక్యమున వ్యాఖ్య గావింప నారంభించెను. జీవిత సంశయముచేఁ దొందర తొందరగా రచించుట

చేత నా వ్యాఖ్య యపర్యాప్తకముగా నుండెను. అది చూచి యొక పండితుఁ డింత లఘువుగా రచించుచున్నా రేమని యడుఁగగా "మాఘే మేఘే గతం వయః" (మాఘమున, మేఘ సందేశమున వయస్సు కడచెను) అని పెద్దిభట్టు బదులు చెప్పెను. ఇట్టి కథలు మతికొన్ని యున్నవి.

బాణుఁడు.

ఈతఁడు క్రీ॥ శ-వ శతాబ్దినాఁడు హర్ష వర్ధనుఁ డను రాజునాస్థాన మున నుండి కాదంబర్యాది దివ్య గ్రంథముల రచించిన మహా కవి. ఈతఁడు మరణింపఁగా నీతని మిత్రుఁ డింకొక కవీశ్వరుఁడు చెప్పిన శ్లోకము.

శ్లో॥ ధ్వస్తః కావ్యేరుమేరుః కవివిపణిమహారత్న రాశి ర్విశీర్ణ ఃశుష్కశ్శబ్దాంభుసింధుః ప్రళయ ముపగతో వాక్యమాణిక్యకోశఃదిగ్వ్యాప్తానాం నిధానం నిధన ముపగతం హా హతా దివ్యవాణీబాణే గీర్వాణవాణీ ప్రణయిని విధినా శాయితే దీర్ఘనిద్రామ్.

కపర్ది స్వామి

ఈతడు మల్లినాథుని వంశమునఁ బూర్వుడట.

శ్లో॥ అంబా కుప్యతి నమయా
నస్మ్నషయా సాపి నాంబయా నమయా
అహమపి నతయా నతయా
వద రాజ్ఞ కస్య దోషోయమ్.

శాకల్య మల్లభట్టు:

ఈతఁడు రామాయణ యుద్ధకాండ శేషమును పూరించిన యయ్య లార్యుని బంధువు. విద్యానగరపు హరిహరరాయల సమకాలపువాఁడు.

శ్లో॥ ఏకోఽభూత్పులినాత్తతస్తు నలినాచ్చాన్యోఽపి నాకోరభూత్
ప్రాచ్యాస్తే త్రయఏవ దివ్యకవయో దీవ్యన్తు దేవ్యా గిరా
అర్వాంచో యది గద్యపద్యరచనా చాతుర్యవాగుద్ధతా
స్తాన్సర్వా నతిశయ్య ఖేలతితరాం శాకల్యమల్లఃకవిః

ఆహో నారద శక్ర కిం క్వను గతో భూలోక మాలోకితుం
కో రాజా భువి విక్రమో హరిహరో ధత్తే కియన్మండలమ్
ఆపూర్వార్ణవ మాపరార్ణవ ... ...
పూర్ణ స్తత్కవయో గజేంద్రవిజయీ శాకల్యమల్లఃకవిః.

అభ్యుద్ధృతా వసుమతీ దళితోరివర్గఃక్రోడీకృతా బలవతా బలిరాజలక్ష్మ్యాఃఏకత్రజన్మనికృతం యదనేన యూనాజన్మత్రయే తదకరోత్ పురుషఃపురాణఃలొల్లవారు

వీరిలోఁ గడపటివాఁడగులక్ష్మీధరుఁడు బహు మహాగ్రంథకర్త. గజపతి ప్రతాపరుద్రునియు శ్రీకృష్ణ దేవరాయలయు నాస్థానులలో విద్వత్కవిగా నుండినవాఁడు.

శ్లో॥ శేషాశేషోక్తిభూషాఃకణచరణ చణగ్రంథ సౌగంధ్య జిఘ్రూభట్టోక్తి ప్రౌఢిలీఢా గురుగురుతరగీర్గుంభశుంభద్వ్యజృంభాఃనిశ్శంకా శ్శంకరోక్తా పశుపతిమతనిర్వాహకా స్సాంఖ్యసఖ్యాయస్సశ్రీలొల్లలక్ష్మీధర విబుధమణే ర్భాంతి వాచాం నిగుంభాఃశ్లో॥ వయమిహ పదవిద్యాం మంత్ర మాన్వీక్షకీం వాయది పథి విపథే వా వర్తయామ స్సపంథాఃఉదయతి దిశి యస్యాం భానుమాన్సైవ పూర్వానహి తరణి రుదీతే దిక్సరాధీనవృత్తిఃఉదయతి దిశి యస్యాం భానుమాన్సైవ పూర్వా

శ్లో॥ సాయం సంఫుల్లమల్లీ సుమసురభిసుధా మాధురీ సాధురీతిః
ప్రేంఖత్పింఖానుపుంఖ స్ఫురదమరసరి ద్వీచివాచాలవాచః
లొల్లశ్రీలక్ష్మణాఖ్యో గుణమణిజలధి ర్భాసతే భూసురాళీ
కేళీనాళీకపాళీ దశశతకిరణో విద్వదగ్రేసరోఽసౌ.

శ్లో॥ యః కర్ణాటవసుంధరాధిపమహాస్థానే సువర్ణాయితో
యో విద్వన్నికషాయితో నృపగృహే వేమాఖ్య పృథ్వీశితుః
శ్రీమల్లొల్లటభట్టశిష్య యితి యో లొల్లాఖ్యయా ప్రథ్యతే
శ్రీశేషాన్వయశేఖర స్స హి మహాదేవో విపశ్చి న్మహాన్

శ్లో॥ నికషాయితు మీహే వా సువర్ణాయితు మేవ వా
సువర్ణాయితు మేవే హే నికషో న హ్యలంక్రియా

శ్లో॥ తర్కన్యక్కృత వావదూకనిచయం వాదిత్వ మాస్తాం మమ
వ్యాఖ్యాతృత్వ ముదారశిష్యనివహ శ్లాఘ్యం తథా తిష్ఠతు
స్వర్లోకాచ్ చ్యవమానసిద్ధకటినీ కల్లోలసల్లాపినా
ముల్లాసావచసాం న కస్య మనసాం మత్కా శ్చమత్కారిణః

శ్లో॥ గతోయం శంకరాచార్యో వీరమాహేశ్వరో గతః
షట్చక్రభేదనే కో వా జానీతే మత్పరిశ్రమమ్.

జగన్నాథపండితరాయలు

ఈతఁడు క్రీ. 1650 ప్రాంతము వాఁడు.

శ్లో॥ కవయతి పండితరాజే కవయ న్యన్యేఽపి విద్వాంస,
నృత్యతి పినాకపాణౌ నృత్య న్యన్యేపి భూతవేతాళాః

శ్లో॥ మాధుర్యై రపి ధుర్యై ర్ధార్ష్టాష్టీ రేతుమాష్టీకాదీనామ్
వధ్యైవ మాధురీయం పండితరాజస్య కవితాయాః

శ్లో॥ గిరాం దేవీ వీణాగుణరణనహీనాదరకరా
యదీయానాం వాచా మమృతమయమాచామతి రసమ్
వచస్తస్యాకర్ణ్య శ్రవణసుభగం పండితపతే
రధున్వా న్మూర్ధానం నృపశు రథ వాయం పశుపతిః॥

శ్లో॥ మధుద్రాక్షా సాక్షాదమృత మథ వామాధరసుధా
కదాచి త్కేషాంచి ద్భలు హి విదధీరన్నపి ముదమ్
ధ్రువం తే జీవన్తో ప్యహహ మృతకా మన్దమతయో
న యేషా మానన్దం జనయతి జగన్నాథ భణితిః॥

శ్లో॥ ఢిల్లీశ్వరో వా జగదీశ్వరో వా
మనోరథాన్ పూరయితుం సమర్థః
అన్యై ర్మహీపాలై ః పరిదీయమానం
శాకాయ వా స్యాత్ లవణాయ వా స్యాత్॥

శ్లో॥ నిర్మాణే యది మార్మికోసి నితరా మత్యంతపాకద్రవ
మృద్వీకా మధుమాధురీ మధుపరీ హారోద్ధురాణాం గిరామ్
కావ్యం తద్వి నఖే సుఖేన కథయ త్వం సమ్ముఖే మాదృశాం
నోచే ద్దుష్కృత మాత్మ నాకృతమివ స్వాంతాద్బహి ర్మాకృథాః॥

శ్లో॥ యవనీ నవనీతకోమలాంగీ
శయనీయం యది యాతి చే త్కదాచిత్
అవనీతల మేవ సాధు మన్యే
నవనీ మాఘువనీ వినోదహేతుః॥

శ్లో॥ న యాచే గజాళిం న వా వాజిరాజిం
నవి త్తేషు చి త్తం న మే కించిదస్తి
ఇయం సు స్తనీ మస్తకన్యస్తహస్తా
లవంగీ కురంగీ దృగంగీకరోతు.

సుసర్ల బ్రహ్మన్న శాస్త్రి.

ఈతఁడు కృష్ణామండలమున పెదకళ్లేపల్లి వాస్తవ్యుఁడు.

శ్లో॥ క్షేత్రం దాశరథిః ఖిలం నిజపదస్పర్శేన దోషోజ్ఝితం
తర్కజ్ఞస్య హి గౌతమీతటజుషో విప్రస్య స ప్రత్యదాత్
గోదాస్తకతీరసంస్థితిజుషాం షడ్దర్శనీదర్శినాం
శ్రీతిమ్మక్షితిపోఽఖిలం తదకర స్పర్శం విధత్తేఽధునాఃll

శ్లో॥ తద్ధిత స్తద్ధిత స్త్వద్ధిత స్త్వద్ధితః
సద్ధిత స్సద్ధితో మద్ధితో మద్ధితః
ఏక ఏవ హ్యసౌ తిమ్మ రాజప్రభు
స్తద్ధిత స్త్వద్ధిత స్సద్ధితో మద్ధితఃll

నడిమింటి మంగళేశ్వరశాస్త్రులు.

విశాఖపట్టణంజిల్లా పార్వతీపురము తాలూకాలోని నాగూరను నగ్రహారమున మీఁదఁ బేరొక్కన్న నడిమింటి మంగళేశ్వర శాస్త్రులసు నుద్దండవిద్వాంసుఁడు జన్మించెను. ఇప్పటికి నెనుబది యేండ్లక్రిందటివఱకు నీతఁడు జీవించియండెను. విశాఖపట్టణ మండల మందేగాక సర్వాంధ్రదేశమందును నీపండితప్రకాండునిపేరు ప్రఖ్యాతమయినది. వ్యాకరణశాస్త్రమం దీయన మహాపండితుఁడు. తెనాలి రామలింగనివిధము వాఁడు. సుకవి. సంస్కృతభాషాపరిచయము గోరు బాలురకయి సమాసకుసుమావళి యనుపేర నీయన రచియించిన లఘుగ్రంథము మనదేశమున బహువ్యాప్తికలది. సంస్కృతభాషా భ్యాసము సేయు ప్రతివిద్యార్థియు నాగ్రంథప్రతిని జదువుచున్నాఁడు.

1. బొబ్బిలి సంస్థానమునకు వీరి యగ్రహారము చేరువనున్నది. ఆ కారణమున బొబ్బిలిప్రభువులతో నీయనకుఁ దఱుచుగా సమాగమము కల్గుచుండెడిది. వక్క యెడమ్మవైపునుండి కుడ్మివైపునకుఁ బోయిన మంచిదా కుడ్మివైపునుండి యెడమ్మవైపునకుఁబోయిన మంచిదాయని యొక నాఁడు బొబ్బిలిరాజుగారు విద్వద్గోష్ఠిలో మంగళేశ్వర శాస్త్రులుగారి నడిగిరి. శాస్త్రులుగా రిట్లు బదులుచెప్పిరి! అది కఱవలేదుగదా!! కఱవకుండ నెటుపోయినను మంచిదే.

2. బొబ్బిలిరాజుగారు మీకు ఊరు+ఇచ్చెదమనుచున్నారని తదాస్థానోద్యోగియగు తనమిత్రుఁడొకఁడు చెప్పఁగా దానితత్త్వ మెఱిఁగిన యీయన యిట్లు బదులుచెప్పెను. ''మీరాజుగా రెప్పుడూ ఊరిస్తూనే వుంటారులెండి''...

3. బొబ్బిలిరాజుగారు సీతారామపురమను పేరుగల తమ సంస్థానగ్రామమున వేంచేసియున్న గోపాలస్వామియే యజమానుడుగా నొకప్పుడు యజ్ఞము చేయించినారట. ఆ యజ్ఞమునకు విచ్చేయను మన మంగళేశ్వరశాస్త్రులుగారికిని ఆహ్వానపత్రిక వచ్చెను. దాని కీయన యిట్లు బదులు వ్రాసిపుచ్చెను. 'ప్రభూ! శ్రీవేణుగోపాలస్వామి వారు స్వయముగాఁ జేయుచున్న యజ్ఞమును దర్శింప నేను దప్పక రావలసినవాఁడనే కాని నాకిక్కడ నొక్కచిక్కు తటస్థించినది. మాగ్రామమున రేగాలమ్మయని గ్రామదేవతకలదు. ఆమెను మాయూరనే నెలకొనియున్న పోతురాజను దేవరకిచ్చి పెద్దలు పెండ్లిచేసినారు. రేగాలమ్మ యెన్నాళ్లకును సమర్తాడదయ్యెను. పోతురాజు బ్రహ్మచర్యమున నిల్వఁజాలక తనకిట్టి యసందర్భవివాహ మేల చేయవలెనని మాగ్రామమువారిమీఁద మహాగ్రహావిష్టుఁడై యున్నాఁడు. మేమందఱము పోతురాజుగారివలన భీతిగొనియున్నాము. మా యదృష్టవశ

మున నీనాటికి రేగాలమ్మ పెద్దమనుష్యురాలయినది. మీరు శ్రీవేణు గోపాలస్వామివారియజ్ఞమునకుఁ బెట్టించిన సుముహూర్తము చాల దొడ్డదగుటచే మేము నదే సుముహూర్తమున సౌభాగ్యవతియగు రేగాలమ్మకు గర్భాధానమంగళము జరిపింపనిదివఱకే నిర్ణయించి పోతు రాజుగారి నాశ్వాసపఱచి ప్రయత్నములు జరుపుచున్నాము. గ్రామ మునఁ బెద్దవాఁడనగుటచే నేనాశుభకార్యమున కుండితీఱవలయును. అప్పుడుండకున్నను, సుముహూర్తమువార్చినను బోతురాజుగారికి మహోగ్రహాము వచ్చును. ఈకారణమున శ్రీస్వామివారి యజ్ఞమునకు రాజాలనందుకు నన్ను క్షమింపవేఁడెదను.'

4. బొబ్బిలిసంస్థాన గ్రామవాస్తవ్యులగు నొకరియింటఁ గొంత సామ్మ దొంగలు దోచుకొనిపోయిరట. దానిని విచారింప రాజుగారి కాయింటియతడు విన్నవించుకొనెను. కన్నముత్రవ్వక చేసిన దొంగ తీకము విచారింప సాధ్యముకానిదనియు నట్టి దొంగతీకములనుగూర్చి యింకమీఁద దమకు విన్నపము లంపుకొనరాదనియు ద్రోసిపుచ్చి యట్లే దండూరావేయించిరట. దానిమీఁద నీకవిచెప్పిన శ్లోకము:

శ్లో॥ చోరస్యద్రోర్వ్భేదాదర రవిఘటనాత్తత్ప్రిఘూణాప్రఖానా,
దేడూకచ్ఛేదనాద్వావిశతి యదిగృహంతత్రనో నోవిచారః,
కింత్వస్మాకంసురంగాకలనయితి పురే ఘోషయామాసయస్మా
త్తస్మాదేతత్సురంగాధిపతి బిరుదం ప్రోచురేతత్పురస్థాః.

5. తురుష్కులనుగూర్చి యీయన యీ క్రింది శ్లోకమును జెప్పెనట!

శ్లో॥ తురకఃకరకశ్చైవ ద్వావేతౌమలమోచకౌ,
తురకోదర్శనాదేవ కరకస్తునిషేవణాత్.

6. ఈయనకు రుక్మేశ్వరశాస్త్రులను అన్నగారు గొప్పవిద్వాంసుడుండెను. వీరిరువురును రాజకార్యవశమున నొకప్పుడు విశాఖపట్టణమువచ్చి యక్కడ శిష్యులతో స్వయంపాకము చేసికొనుచుండిరి. ఒకనాఁడు రుక్మేశ్వరశాస్త్రులు తమ్మునితో నిట్లనియె. "అబ్బీ, కూరగాయలకై బాజారునకు వెళ్లుచున్నాను. నే నేకూరతెచ్చినను యేదో యూహాపముచేయుచుందువు. నీకు సరిపడు పదార్థములు నాకు తెలియకున్నవి; నేడేమి తెమ్మందువో చెప్పుము" అనెను. మంగళేశ్వరశాస్త్రులు కోపముతో నే తెమ్మన్నది తెచ్చెదరేని మాణిక్యము తెండు, అనెను. రుక్మేశ్వరశాస్త్రులు చెప్పిన శ్లోకము:—

శ్లో॥ మాణిక్యక్రయణంలోకే మంగళాయభవేత్కుల,

మంగళేసహజేఽస్మాకం మాణిక్యాత్కింప్రయోజనమ్.

7. మంగళేశ్వరశాస్త్రిగారికి గోపాలశాస్త్రి యను కుమారుడు ప్రయోజకుడు విద్వాంసుడుండెను. తండ్రి జీవించియుండగానే యాతడు చనిపోయెను. ఎప్పుడును ఎల్లరను వెక్కిరించు స్వభావమే కలవాడగుటచేత గ్రామస్థులందరు నీయనను లోలోన ద్వేషించుచుండిరి. ఈయనను సాధింప వారికెన్నడును తటిదొరకకుండెను. ఇప్పుడురా సమయమనుకొని వారెవ్వరును శవమును మోయరారైరి. అట్టి దుఃఖసమయమందుకూడ యీతని చాతుర్యము కుంఠితము కాలేదు. ఇట్లనెనట:—కొడుకు గోపాలశాస్త్రి బ్రతికీ నిర్వాహకుడే. చచ్చీ నిర్వాహకుడేయైనాడే:—ఈ కథను విశ్వగుణాదర్శాది గ్రంథకర్త శ్లేషయమక చక్రవర్తి అర్వాణిపాలెం వేంకటాచార్యులపేరఁగొందరు చెప్పుచున్నారు.

8. విజయనగర ప్రభుడైన నారాయణగజపతి సన్నిధానమునకు సమ్మానము వడయుటకై యొకప్పుడొక మాధ్వ పండితుఁడు

వచ్చెనట. రాజుగారాయనవైదుష్యోన్మేషమును బరీక్షింపను బండిత సభ కూర్పించిరి. ఎందరో పండితు లందు వచ్చియుండిరి. మంగళేశ్వరశాస్త్రులును బ్రచ్ఛన్నముగా నచ్చటికి వచ్చియుండెను. మాధ్వ పండితుఁడు మతవిషయోపన్యాసముచేయ ననుజ్ఞగొని యద్వైతవిశిష్టా ద్వైతములను ఖండింప నారంభించెను. అద్వైతము శాబ్దప్రమాణ బాధితమని చెప్పుచు "భిదాసత్యం భిదాసత్యం భిదాసత్యమ్"అని శ్రుతివాక్యమున్నట్లు వైదికస్వరముతోఁ బల్కెనట. తోడనే మంగళేశ్వరశాస్త్రులు "భిదాసత్య మితియోవదతి స చండాలోభవతి స చండాలోభవతి స చండాలోభవతి" యని యంతకంటె రంజకముగా నుచ్చస్వరముతో శ్రుతిరీతిని బఠించెనట! అందఱు నబ్బపడి యీయన కేసిచూచిరి. రాజుగారభిముఖులైరి. ఎక్కడిదీ శ్రుతివాక్య మని యడిగిరి. మంగళేశ్వరశాస్త్రి లిట్లు పలికెను: 'ప్రభూ! మన మాధ్వాచార్యులుగారు సెలవిచ్చిన శ్రుతివాక్యము పూర్వపక్షవాక్యము. ఇది సిద్ధాంతవాక్యము. రెండును ఒక యనువాకమందలివే. తొమ్మిదవ యట్టమునన్నవి. వారు పూర్వపక్షగ్రంథమువఱకే చదువుకొన్నారు కాఁబోలును! కనుక నీ గ్రంథము వారుదహరింపఁజాలక పోయినారు. నేను తొమ్మిదవ యట్టమును బూర్ణముగా నేకరువుపెట్టఁగల్గుదును, అనెను. మాధ్వాచార్యులుగారి ముఖము మకమక లాడెను. అంతకు ముందు ప్రఖ్యాతినిబట్టి వినుకలిమాత్రమే కలిగియున్న మంగళేశ్వర శాస్త్రుల నప్పుడు కనుకలికలిగినందులకు సంతోషించి నారాయణగజ పతి చేరికయొసఁగి గౌరవించెను. అప్పుడు మంగళేశ్వరశాస్త్రులీ శ్లోక ముతో రాజు నాశీర్వదించెను.

శ్లో॥ పూషవాడాన్వయాబ్ధీందో। స్వస్తినారాయణ ప్రభో।
సేతేగాత్రే తదాశ్లోత్రే। వక్త్రేపుష్పేషు శోభతే.

9. ఈ శ్లోకమందలి గుట్టును చక్కని సంస్కృత సాహిత్యము గలవారు గుర్తింపఁగల్గుదురు. శ్లోకచాతుర్యమునకు మెచ్చి రాజీయు నను మిక్కిలి సమ్మానించెను. ఆ సందర్భమందే "శాస్త్రులుగారూ మీపాండిత్యమునకునుఁ, జాతుర్యమునకును దగినట్టుగా లేదండీ ఇంటి పేరు, నడిమింటివారు. మొదటింటివారుగాక నడిమింటివారయితిరి" అనెనట. రాజుకు ఈయనపల్కిన బదులు: "ప్రభూ! ఏ యిల్లయినను బూసపాటి చేయదా?"

10. మంగళేశ్వరశాస్త్రి లొకప్పుడు తమయూర నొకరియింట వివాహముహూర్తము జరుగుచుండఁగాఁ దాంబూలమునకు వెళ్లెను. మంగళసూత్రధారణ సమయమునఁ బురోహితుఁడు వరునిచే "మాంగల్యతంతునా నేనమమజీవన హేతునా! కంఠేబధ్నామిసుభగేత్వం జీవశరదాంశతమ్" అన్న శ్లోకమును బఠింపించుచుండెను. మంగళేశ్వరశాస్త్రిలు పెడదిరిగి యక్కడ నున్నవారితో మీ శ్లోకమున కర్థము తెలిసినదా యనెను. ఏదో కొంచెతనముండుననుకొని వారు తెలియలేదు సెలవిండని కోరిరి. శాస్త్రిలుగారుచేసిన యనర్థమిది-మాంగల్యతంతు-న ఇది మాంగల్యతంతువుకాదు, నేను ముసలి ముండకొడుకను. ఇట్టినాకింక నెక్కడిమాంగల్యమనిభావము. అనేన మమ-జీవనహేతు. న (నా?) దీనిచే నాబ్రతుకుఁదెరువును జెడినది. రెండేకరాలో మూఁడేకరాలో ఉన్నయాస్తి కాస్త తెగ నమ్ముకొన్నాను. జీవనోపాధిపోయినదనిభావము. కంఠే-బధ్నామి. నీకుత్తికకు త్రాడుకట్టుచున్నాను. నావల్ల నీకు సౌఖ్యములేదు సరికదా ఇదొక నిర్బంధముకూడ నీకు కల్గినది అని భావము. సుభగే-సుభగురాలా! (పరికరాలంకారము) త్వం-నీవు. సుభగురాలవు గనుక, శరదాం శతమ్=నూఱేండ్లపాటు, జీవ=జీవించుము.

11. విజయనగరసంస్థానమున నసంతరావను దుబాసియుండెను. ఏదోపనియుండి మంగళేశ్వరశాస్త్రి లాయనదగ్గఱ కేఁగెను. కుమార సంభవము చదువుచున్న శిష్యుఁడు వెంటనుండెను. అనంతరావుగారు పండితులచేఁ బొగడించుకొనఁ గోరికకలవాఁడని యీయన యెఱిఁగెను. ప్రాచీనశ్లోకములకు సందర్భానుసారముగా నానార్థములను జెప్పు చాతుర్యము మంగళేశ్వరశాస్త్రిలుగారికిఁ గలదని విని యనంతరావు గారును గోరిరి. ఏదేని శ్లోకమునకు వింతయర్థమును సెలవిండని:— మంగళేశ్వరశాస్త్రిలును వెంటనున్న శిష్యుడు చదువుచున్న కుమార సంభవశ్లోకము నెత్తుకొని యర్థముచెప్పెను.

శ్లో॥ అనంతరత్న ప్రభవస్యయస్య।
హిమన్న సౌభాగ్యవిలోపిజాతమ్,
ఏకోహిదోషో గుణసన్నిపాతే
నిమజ్జతీందోఃకిరణేష్వివాంకఃం.

అర్థమిది: హేఅనంతరత్న=రత్నమువంటి ఓయనంతరాయా! హి=ఎందువలన, జాతమ్ = (నీయొక్క) పుట్టుక, మన్న సౌభాగ్య విలోపి=నా (మంగళేశ్వరశాస్త్రిల) యిబ్బందినితీర్చునది (నఞర్థక న శబ్దముతో సుప్సుపా, అన్న విధినే సమాసము) యైనదో, అందువలన, అయస్య=శుభకర్మమునకు, ప్రభవసి=తగుచున్నావు (కాని) ఏకఃం= ఒక్కటి, అహిదోషఃం=సర్పదోషము, (కలదు.) అనఁగా సర్పమునకు రెండునాలుకలుండును. అట్లే, నీవు రెండుభాషలాడుదువు. (దుబాసి, ద్విభాషి), ఇది, గుణసన్నిపాతే=గుణసమూహమున, నిమజ్జతి= మునుఁగుచున్నది. ఇందోఃకిరణేషు=చంద్రకిరణములందు, అంకఇవ్వ కళంకమువలె:—

12. మంగళేశ్వరశాస్త్రులుగారు జగన్నాథస్వామిని సేవింపఁ గోరి యొకతూరి పూరి (జగన్నాథక్షేత్రము) కరిగిరట! పాండిత్య ప్రఖ్యాతిని విని యక్కడి యోడ్ర విద్వాంసులు వీరిని దర్శింప నరుగు దెంచిరి. అప్పుడీయన మంచి నిడుపును వెడలుపును గలమట్టియాకు లను కోసికొనివచ్చి విస్తళ్లు కుట్టుచుండెను. జగన్నాథక్షేత్రమున కరి గినవా రెవరును మట్టియాకు విస్తరిలో భుజింపరు. తర్వాతఁగూడ భుజింప రనఁగా నక్కడ నున్నప్పుడది యత్యంతము నిషిద్ధమే యగును గదా! ఈ కారణముచే నా క్షేత్రమున మట్టిచెట్లు చక్కఁగాఁ బెరిగి మంచియాకులతో నుండును. విలక్షణప్రతిభ గలవాఁ డగుటచే నీయన యా యాకులను కోసికొనివచ్చి విస్తళ్లుకుట్ట నారంభించెను. ఆ యోడ్రపండితు లది చూచి శాస్త్రులుగారి నాక్షేపించిరి. "అయ్యా! మట్టియాకులో భుజించుట నిషిద్ధము. అందును జగన్నాథ క్షేత్రమున భుజించుట యత్యంతనిషిద్ధము. అనుకరణీయమగు వర్తన ముతో నుండవలసిన మీరిట్లుచేయుట పాడికాదు" అన శాస్త్రులుగారు మట్టియాకులో భుజించుట యేల నిషిద్ధమయ్యెనని వారి నడిగిరి. "శ్రీనారాయణమూర్తి వటపత్రశాయి. స్వామివారికి శయ్యగా నగుటచే నత్యంత పూజ్యమయిన వటపత్రమున భుజించుట నిషిద్ధ మగును. ఈ క్షేత్రము స్వామివారి యవతార క్షేత్రము. ఇక్కడ భుజించుట యత్యంత నిషిద్ధము" అని వారు బదులు చెప్పిరి. శాస్త్రులుగారు వెడనవ్వు నవ్వి యిట్లనిరి. "ఇట్టి యవతార క్షేత్రమున శ్రీ స్వామివారి యవతారమూర్తులనే మడమడాయించి యాహా రించుచున్న మీ కాయన శయ్యయైన వటపత్రమున భోజనము నిషిద్ధమాయెనా! సెబాసు"!— ఓడ్రులు మత్స్యభుక్కులు. శ్రీ నారాయణమూర్తి మత్స్యావతారము నెత్తెను. కావున మీరు శ్రీ నారాయణుని యవతారమూర్తులనే యూరగించువారగుదురు —

శ్రీ శాస్త్రులుగారి పెట్టిదపు సమాధానమునకు వారు నిట్టూర్పువుచ్చి యూరకుండిరి.

13. మంగళేశ్వరశాస్త్రులుగారి నొకప్పు డధికారగర్వితుఁడగు నొక యభ్యున్నతుఁడు చేయెత్తక 'నమస్కారమండీ' యనెనట. శాస్త్రులుగారు "దీర్ఘమాయురస్తు" అని యాశీర్వదించిరి. దీర్ఘమ్-ఆయుఃమాయుఃఅస్తు అనియు నిక్కడ రెండు దెఱఁగుల ఛేదముకల్గును. మొదటి విధమునకు దీర్ఘాయుష్మంతుడ వగుమని యర్థము. రెండవ విధమునకు నీకు గొప్ప పైత్యము కల్గుగాక యని యర్థము. శాస్త్రుల గారి శబ్దోచ్చారము ద్వితీయార్థస్ఫోరకముగానే యుండెను.

14. అట్లే మఱొకప్పు డొకయుద్యోగి యీయన గుమ్మము దాఁటి లోనికిఁ బోవుచుండఁగాఁ బరిహాసపూర్వకముగా 'దండాలండీ' అనెనట! మాటాడక శాస్త్రులుగారు లోనికరిగి కొంతసేపటికిఁ దిరిగి వచ్చిరి. ఆ యుద్యోగి యడిగెను: "శాస్త్రులుగారూ! మీరు విశేషజ్ఞులు. నమస్కరించినప్పుడు ప్రత్యభివాదము చేయవలదా" యని. కోపము చిప్పిలఁగా నీతఁ డిట్లు బదులు చెప్పెను. అయ్యా, మీరు గుమ్మమున కావల నొక కాలు, ఈవల నొక కాలు నుండఁగా నడుమ నమస్కరించితిరి. దానికి నేనేమి ప్రత్యభివాదము చేయుదును! ఇందు జుగుప్సిత మగునర్థ మున్నది. ఇట్టిదే యింకొకటి.

15. మంగళేశ్వరశాస్త్రులుగారు కుమారెన త్తవారింటికిఁ బంప వలసి యుండెను. ఈ సందర్భము విని బొబ్బిలిరాజుగారు వారిని నత్కరింపవలసినదిగా రాజపురుషుని కాజ్ఞాపించిరి. రాజాజ్ఞానుసార మాతఁ డేదో యీయవలసినది యిచ్చివంపక వీరిని వికటముగాఁ బ్రశ్నించెను. 'అయ్యా, మీరు కుమారెన త్తవారింటికిఁ బంపునప్పు

డేమి పెట్టిపంపెదరండీ!' అని. ఈయన బదులు—'చిత్తము! మేము బీద బ్రాహ్మణులము! ఏమున్నది! ఇంత పసుపు కుంకుమ చీర రవిక యిచ్చి పంపెదము. తమవలె మేమేమి రాజాశ్రయసంపన్నులమా వేలు పెట్టి పంపుటకు?'

16. నరపరాజను నాతనిమీఁదఁ జెప్పిన శ్లోకము :—

శ్లో॥ యాగక్రియార్థంఖలు వృష్ణిరాజో వర్ణక్రియార్థంఖలుభృంగరాజః
తులాక్రియార్థంఖలు విత్తరాజో న కించిదర్థం భువి నర్నరాజః

17. దక్షిణామూర్తి విగ్రహమును స్వర్ణకారుఁడు హరింపఁగాఁ జెప్పినది :—

శ్లో॥ భూత్వా పౌల్కసకాత్ ప్రపద్య రజకా నాభాష్య పౌరాణికా
గానస్థాన ముపేత్య చాశుకరణా నాలింగ్య నత్వా కవీ,
వేశ్యాసద్మని సంప్రవిశ్యచ గతా వైద్యస్య పాణిగ్రహం
భూయో హంత సువర్ణకారసదనే సానంద మాస్తే మృషా॥

చాటుపద్యమణిమంజరి

కవిప్రశంసాస్తబకము

తెలుఁగు కవులు

వేములవాడ భీమకవి.

క. కూరడుగము కాయడుగము
నారయఁగా నుల్లి బచ్చ లల్ల మడుగ మా
పేరాముదపా కడిగినఁ
బారమ్మున నేసె నట్టి బాపఁడు ద్రిదివ్య.

ఈతనిపద్యములు పెక్కులు 'వైములమ భీమన' మీఁదివి. అక్కడ చూచునది.

శ్రీనాథ కవిసార్వభౌముఁడు.

కర్ణాటాధీశ్వరుఁడగు ప్రౌఢదేవరాయల నీతఁడు దర్శింపఁ బోయినప్పుడు చెప్పినపద్యము లీక్రిందివి ప్రొత్తగాఁ జేకూరినవి. దేవరాయల యాస్థానమున ధర్మాధికారిగా ముమ్మకవి యనుపేరి విద్వత్కవి యుండెనట ! ముందుగా శ్రీనాథుఁ డాకవీశ్వరుని దర్శించి యీక్రిందిపద్యములు చెప్పెనట !

సీ. పంపావిరూపాక్షబహులజటాజూటికా
రగ్వధప్రసవసౌరభ్యములకు
తుంగభద్రాసముత్తుంగవీచీఘటా
గంభీరఘుమఘుమారంభములకు

కళసాపుర ప్రాంతకదళీవనాంతర
ద్రాక్షాలతాఫల స్తబకములకు
కర్ణాటకామినీకర్ణ హాటకరత్న
తాటంకయుగధాళధళ్యములకు

గీ. నిర్మ్ణబంధనిబంధమై నెనయుకవిత
తెలుఁగునసు నంస్కృతంబునఁ బలుకనేర్తు
ప్రౌఢదేవేంద్రరాయభూపాలవరుని
సమ్ముఖంబున దయఁజూడు ముమ్మసుకవి!

చ. తరువున గాండివం చిడఁజె ధర్మజునానఁ గిరీటి యేను వా
క్సరసిజనేత్రయానతి విచారముచొప్పున గర్వహీనత్వ
మరలి తెలుంగుభూమి కసమానగతిం గొనిపోవువాఁడనై
బిరుదులు నారివాఁగుకడఁ బెట్టితి సత్కవిసార్వభౌముఁడన్

మున్న కవియొడ నీవిధముగా నార్జవము నెఱపెను. పిదప రాయలసంద
ర్శనమునకు జాగగుచుండఁగా రాయల కిట్లు వార్త పంపెను:—

సీ. డంబు సూపి ధరాతలంబుపైఁ దిరుగాడు
కవిమాఁదఁగాని నాకవచ (?) మేయ
దుష్కియోగంబుల దొరణిని చెప్పెడు
కవిశిరస్సునఁగాని కాలు చాఁప
సంగీతసాహిత్యసరసవిద్యల నేర్చు
కవులఱొమ్ములు గాని కాల్చి విడువ
చదివి చెప్పఁగ నేర్చి నభయందు విలసిల్లు
కవినోరుఁగాని వ్రక్కలుగఁ దన్న

గీ. దంటకవులకు బలువై నయింటిమగఁడఁ
గవులవాదంబు విన వేడ్క గల్గెనేని
నన్నఁ బిలిపింపు మాస్థానసన్నిధికిని
లక్ష్మణోపేంద్ర! ప్రౌఢరాయక్షితీంద్ర!

రాయలసందర్శనము సమకూరెను. డిండిమభట్టు ప్రత్యర్థి పండితుఁడుగా నేర్పడెను. బాలను యువతినిఁ బ్రౌఢను లోలను గూర్చి రాజు నాల్గు సీసపద్యములు చెప్పఁగోరెను. శ్రీనాథుఁడు చెప్పెను. అందొకటి:—

సీ. కమనీయకరపల్లవము మేను గదియంగ
నొయ్యన చాఁచిన నులికిపడును
ఆలింగనమునకు నక్కునఁ జేర్చినఁ
జేదోయి యురముపైఁ జేర్చికొనును
చుంబనమ్మున కోష్ఠబింబంబు గమకింప
వదన మొయ్య నొకింత వంచుకొనును
గిలిగింత సేఁతకుఁ గినుకయు సిగ్గును
మొలవంగఁ గన్నులు మోడ్చుకొనును

గీ. అట్టిబాల రతిక్రీడ ననువుపఱుప
నేర్పుగల్గునె పరులకు నీకుఁగాక
రాజపరమేశ! రాజాధిరాజవిభవ!
లక్ష్మణోపేంద్ర! ప్రౌఢరాయక్షితీంద్ర!

డిండిమభట్టారకునితోడి వివాద మీసందర్భమందలిది. ప్రత్యర్థినో జయించినపిదప శ్రీనాథుఁడు చెప్పినపద్యము లివి చేకూఱినవి.

మ. జననాథోత్తమ! దేవరాయనృపతీ! చక్రేశ! శ్రీవత్సలాం
ఛనసంకాశ! మహాప్రభావ! హరిరక్షోదక్షు! నాబోఁటికిఁ
గునృపస్తోత్రసముద్భవం బయినవాగ్దోషంబు శాంతంబుగాఁ
గనకస్నానము చేసి కాక పొగడంగా శక్యమే దేవరా.

కనకస్నానమహోత్సవము జరగినది.

శా. జోటీ! భారతి! యూర్భటిఁ మెఱియుమీ! చోద్యంబుగా నేను గ
ర్ణాటాధీశ్వరుఁ బ్రౌఢదేవనృపతిఁ నాసీరధాటీచమూ
కోటీఘోటకధట్టికాఘురపుటీకుట్టాకసంఘట్టన
స్ఫోటీధూతధరారజశ్ఛళకితాంభోటిఁ బ్రశంసించెదఁ.

ఇత్యాదిపద్యముల దేవరాయలను స్తుతించినాఁడు.

కందుకూరి రుద్రకవి.

ఈ కవి విశ్వబ్రాహ్మణకులుఁడు. ఈయనవంశమువా రిప్పుడు కందుకూరిదగ్గఱనే చింతలపాలెమను గ్రామమున నున్నారు. రుద్రకవియనంతర మీవంశమునకు "కవివారు" అని యుపనామ మేర్పడిన దఁట! నేఁటిదాఁక నీ వంశమువారు "రుద్ర" నామము పారంపర్యముగాఁ బెట్టుకొనుచున్నారు. ఈ క్రింది విధమున రుద్రకవిచరిత్ర విషయ మీవంశమువారిదగ్గఱఁ జేకూరినది:—

రుద్రకవి కృష్ణరాయలనాఁటివాఁడు. రాయలయాస్థానమున కీయనను దత్తత్యులు మంత్రులు రానీయరైరి. రాయలనన్నిహిత భృత్యుఁడగు మంగల కొండోజి యనువాని తోడ్పాటున రాయల సందర్శనము పొనఁగఁగా రుద్రకవి యీ క్రింపిపద్యము చెప్పినాఁడు.

క. ఎంగిలిముచ్చుగులాములు
నంగతిగాఁ గులము చెఱుపఁ జనుదెంచి రయా
యింగిత మెఱిఁగినఘనుఁ డీ
మంగలకొండోఁడి మేలు మంత్రులకన్నన్.

క. ఆపలు కాలించి మహా
కోపంబునఁ జాతయాఖ్యకోవిదుఁ డనియెన్
"కాపల్లీ? తేవర్ణఃఁ
కోఁపితు? వద, కించ నామ గుణవ?" న్నని తాన్.

రుద్రుని వాక్యము.

ఉ. బంధురవిప్రవప్రగృహభాసురగోపురసౌధవీథికా
బంధుతటాకకూపపరిపక్వఫలాన్వితవృక్షవాటికా
గంధమదభ్రమద్భ్రమరగానవిహారికిఁ గందుకూరికిన్
సింధుపరీతభూములను జెప్పఁగఁ నొప్పగుసామ్య మబ్బునే.

సీ. వరనిజకర్మధూర్వహిత బ్రాహ్మణులు మీర్
పరికింప నిలఁ బరబ్రహ్మ నేను
ఇనుముచేతను నొనర్చినశంఖచక్రాంక
గురువులు మీ రర్జగద్గురుఁడ నేను
దానప్రతిగ్రహాధీనబిరుదు మీది
పేషణీహానుమంత బిరుదు నాది
ఋషివంశభూషణశ్రేష్ఠులు మీరాతలు
కనకకుంతలపరిష్కారి నేను

గీ. అనుచుఁ దెల్పితి మామకఘనకులంబు
రాయలు వినంగ నంద తౌరా యనంగ
సత్కవులలోనఁ దాతయాచార్య! యేన
రూఢి కెక్కినకందుకూర్ రుద్రకవిని.

సీ. ఆమాట తప్తలోహశలాకతో దీటు
గా నాటి చెవిఁ బుట్టుకతినబాధ
యిట్టట్టుగాఁ జేయ నిట్టూర్పు నిగిడించి
యూరకే తలయూఁచి హుంకరించె
తాతయ తా"నిషీ"దేతి వాక్కడుగఁగా
రుద్రుఁ "డొక్కఁడ" నని రూఢిఁ బలికె
నపుడు "సమీచీన మద్య సమస్యా యి
మా వద"యని దుస్సమస్య లెన్ని

గీ. యిచ్చె నన్నిటిఁ బూరించె హృదయలసద
సూయఁ దాతయాజ్ఞైకవిధేయుఁ డైన
రాజుముం దతిజడరోషరక్తరూక్ష
వీక్ష నీక్షించి యిట్లనె దక్షుఁ డగుచు.

పూరించినసమస్య లీక్రిందివి యఁట:—తల లొక్కేఁబదినాల్గు కానఁబడియెఁ దద్దొరివక్షంబునఁ — దుగ్ధపయోధిమధ్యమున — వక్త్రంబుల్ పది కన్న లైదు—అస్ఖలితబ్రహ్మచారి—ఉండ్రా వోరి దురాత్మక — [ఈ సమస్యలు మోచెర్ల దత్తప్ప వెంకన్నకవులు పూరించిన వని వినికి. ఇవి యీవఱకు ముద్రితము లయినవి.]

ఉ. రింష్ట్రిహి యేమిటం గలచు? ఋతుము లెక్కడ యుండు? నంధకుక్
నంష్ట్రిసుఁ జేసె నేవిభుఁ? డనంతరమం దతఁడేమి చేసె చే
రుంష్ట్రిఖిలాత్ముఁ డైనలవురూప మదేగతి నుండెఁ? జెప్పమా
దంష్ట్రిలమీఁద శంకరుఁడు తాండవమాడెను రాముకై వడిక్.

క. పచ్చలు కెంపులు హేమము
నిచ్చలముగ విశ్వకర్మ నిర్మించె నయా
యుచ్చులకోలకై తాపిన
పచ్చనిరాచిలుకమీఁదఁ బచ్చిక మొలచెక్.

ఈక్రిందివి రుద్రకవి కోపించి రాజుమీఁదఁ జెప్పిన పద్యములఁట :—

ఉ. తిట్టుదునా భుజంగవిషదిగ్ధదవానలధాగధైగచి
ట్చిట్టచిటార్భటిప్రకటశీఘ్రమహోగ్రతదంతనిష్ఠురో
ద్ఘట్టనవిస్ఫులింగలయకారణదారుణలబ్ధలుబ్ధరా
ట్పట్టణగోపురధ్వజనిపాతహతాహుతిగాఁగ నుద్ధతిక్.

ఉ. తిట్టుదునా మహోగ్రకరతీవ్రవచోవరగద్యపద్యసం
ఘట్టఘరట్టఘట్టవధగా విధి గాచిన నైన మానినీ
పట్టణవప్రసౌధమణిబంధురసింధురసైంధవాఢ్యులక్
బట్టపురాజులక్ దొరలఁ బండితులక్ దురహంకృతాంధ్రులక్.

ఉ. తిట్టుదునా మహోగ్రకరతీవ్రవచోవరగద్యపద్యసం
ఘట్టఫణీంద్రకోటిఘనకంఠవిషాగ్నుల రీతి మెట్టునక్
నెట్టనఁ దాఁకఁగా వలయు నిందయుఁ జేయక పద్య మిచ్చినా
పట్టపురాజురీతి బహుభంగుల లెస్స సుఖింపఁగా వలెక్.

ఈవిధముగా సింహావలోకనముగా మూఁడుపద్యములను బలి కెనఁట! రాయలు భయభ్రాంతుఁడై మీసామర్థ్యము మాకుఁ దెలియ దాయె నని స్తుతియించెను. పిమ్మట నీశౌన్యసింహాసనారూఢుని గావించెను.

[అనఁగా:—అష్టదిగ్గజములనఁ బరగు కవీశ్వరు లెనమండ్రును రాయల యాస్థానమండపమున నెనిమిదిదిక్కులను నెనిమిది సింహాసన ములపై వెలసియుండెడివా రని యగుచున్నది. అందు రుద్రకవి యీశౌన్యసింహాసనమువాఁ డయినాఁడు.]

రుద్రకవి రాయలయాస్థానమునఁ బండ్రెండేండ్లు వసియించెను. సప్తకవు లనఁబరగు పెద్దన, తిమ్మన, పుత్తేటిరామభద్రయ, పింగళి సూరన, కవిరాట్టు, తెనాలిరామలింగయ, బట్టుమూర్తి యనువారితోఁ, దాతయాచార్యులతో ననేక విధముల వాగ్వాదములు సలిపెను. కవిరాట్టు ఎవ్వరో?

వరకవి కొండయ్య, ప్రెగడరాజు నరసరాజు ననునల్లుమామలు కవులు రుద్రకవి కవిత నాక్షేపించిరఁట. ఈక్రిందిపద్యములను రుద్రకవి చెప్పెనఁట :—

క. విదితంబుగఁ గవిరుద్రుని
సదమలవాగ్వనితశాస్త్రసంహితపదముల్
కుదిరికి తెలియక యూరక
వదరకురా వెట్టిముండ! వరకవి కొండా!

చ. "తెలియని వన్ని తప్పులని.—

[ఈపద్యము తెనాలి రామలింగనిపద్యముగాఁ బ్రఖ్యాతము. 'ఒకని కనిత్వమం దెనయు'ననుపద్య మింకొకటి దీనితోడిది రామలింగనిది కలదు.]

రుద్రకవికిఁ గొప్పోలు త్రిపురాంతకుఁడు, నాగళ్ళ చిట్టప్పయనువారిర్వ్వురు శిష్యులఁట! నవఘంటసురతా ననుపండితునితోవాదించుచు నీకిందిపద్యమును శ్రీకృష్ణరాయలఁగూర్చి త్రిపురాంతకుఁడు చెప్పినాఁడట!

చ. గడియకు నూఱుపద్యము లఖండతరప్రతిభ ఘటింతునో
బడిబడి నూఱుఘంటములఁ బద్యములఁ లిఖియింతునో పదం
పడి వివిధాంధ్రభాషలఁ బ్రబంధము లొక్కొకనాఁడు చేతునో
యడుగుఁడి మీమనంబునకు హర్షము వేంకటకృష్ణభూవరా!

[ఇది కృష్ణరాయలఁగూర్చినది కాని స్పష్టము. మోచర్ల దత్తప్పగారి నాదరించిన తెట్టుప్రభువు, వేజెండ్ల-వేంకటకృష్ణరాజుగారిం గూర్చి చెప్పఁబడినది కాఁదగును. "తెట్టుకుమారకృష్ణ జగతీవరనందన రాజ్యలక్ష్మికిం బట్టు"—పై వేంకట కృష్ణరాజుగారు, ఎండ్లూరిప్రభువగు మందపాటి రామచంద్రరాజుగారి మేనమామ]

చ. జబగడదష్ణు, లణ్ణు, శషసర్రు, కపయ్యు, ఝభ, ఞటంచు వా
జబజబలెల్లఁ జేసి యగసాలెల బేలల బోయపాలెపుం
బబువులఁ దేల్చి చేతఁ గలపైకము దోఁచుటగాదు రుద్ర! నీ
డబడబ భద్రమంత్రియెదుటం గొనసాగదు పోకుపోకుమీ!

అని భద్రమంత్రి చెప్పఁగాఁ గొప్పోలుత్రిపురాంతకుఁ డిట్లు చెప్పెను:—

క. భద్రా! శ్వానము మొఱిఁగిన
రుద్రాంకితజంగమయ్యరూఢికిఁ గొదువా
చిద్రూపుఁ డయినసాతూ
ద్రుద్రుఁడయా కందుకూరిరుద్రుఁడు ధాత్రిఁ.

చిట్టప్ప యిట్లు చెప్పినాఁడు.

క. రుద్రకవివాక్పటుత్వము
భద్రప్రదయుక్తిఁ దనరు భాసురలీలఁ
రుద్రస్వరూపు నెదురను
క్షుద్రు లెదురొక్కనఁగఁ గలరె కుంభినిలోనఁ.

"రవి గానని చోఁ గవి గాంచునే కదా." అన్న సమస్యను రుద్ర కవియే పూరించినాఁడఁట. పెద్దనగారు రుద్రకవిని "తగురా కవి రుద్ర"యని యిట్లు ప్రశంసించిరఁట.

ఉ. వ్యగ్రకవిత్వతత్త్వచతురాస్యులు సైయటభాష్యఫక్కికా
న్యగ్రహశక్తి కల్గినఘనుల్ కవు లెందఱు లేరు? నీదుప్ర
త్యగ్రవచోధురీణకవితల్ తగురా కవిరుద్ర! రుద్రభ
ట్టాగ్రసముజ్జ్వలస్ఫురితహాల్లులకుఁ స్వరపాళి కొజ్జలై.

శాకాబ్దములు 1480. జయసంవత్సర మాఘ శుద్ధ పంచమీ జయవాసరమున మల్కిబహిమ్ ప్రభువు రుద్రకవికి రెంటచింతల (చింతలపాలెము) గ్రామము నొసఁగినాఁడు. పై గ్రామము నేఁటికిని రుద్రకవివంశ్యులకే చెల్లుచున్నది.

శ్లో. అద్యాశీతిచతుశ్శతాధికసహస్రం వై శకాబ్దా గతా
స్త[అ]స్మిన్ శ్రీజయవత్సరే జయతిథౌ మాసేచ మాఘే తథా
పంచమ్యాం ద్వ్యయతింత్రిణీజనపదం రుద్రస్య విద్వత్కవేః
ప్రీత్యా శ్రీయిభరామభూపతి రదాత్ క్ష్మోణీధరాఖండలః.

సీ. ఇల శకవత్సరంబులు వేయుననూఁట
యెసుబదియును జనునెడ జయాబ్ది
మున మాఘుమాసంబునను శుద్ధపంచమి
నాఁడు మల్కిభరామనరవరుండు
తగుకందుకూరిదుర్గకవీశునకు జరు
గుంబల్లిపురిని మాన్యం బొసంగె
నై ఋుిభాగంబున న్బదేనుఁచ్చెళ్ళ
పొల మది రెంటచింతల యనంగ

గీ. నలరు పురియుత్తరమునఁ దా నరయ జోగి
రాజుగారి పొలంబు పూర్వదిశ.యొడ్డె
వారిపొలము దక్షిణము పాలేరు పడుమ
రమర గూడూరు పొలిమేర హద్దు లివియు.

మల్కిభరాము పొగడ్తపద్యములు :—

ఉ. రాసుతుఁ డైనమల్కియిభరామునికీర్తియు వెండికొండయున్
ద్రాసునఁ బెట్టి తూన్వ రజతాచల మెత్తున రాకయుండినన్
భాసురలీల నిల్వ నల బ్రహ్మ సదాశివు జాహ్నవీపతిన్
వాసుకికంకణున్ ఋుషభవాహనుఁ జంద్రకళావతంసునిన్.

చ. పొలుపుగ నంతరాళమునఁ బూచినపూవును బువ్వులోనఁ బెం
పలరినచెట్టు చెట్టుచిగురాకునఁ బండినపండు పంటిపై
కొలదలిపిండె పిండెగలకొమ్మయు నీకు దశావిభూతి ని
శ్చలసుఖ మాయువున్ మతి యొసంగును మల్కిభరామ
భూవరా! (?)

ఈక్రిందిపద్యమున రుద్రకవి నెవరో ప్రశంసించిరి.

మ. హరి యశోస్కందపురీజనార్దనువరం బందెఁ మహాసత్కవీ
శ్వరు లౌరాయలవారిసన్నిధిని హర్షంబందెఁ బట్టంబు గ
ట్టిరి యాంధ్రోళికల్ఁ జయోగ్రతరఘోటీ లగ్రహారంబు లం
దఱు చూడఁ బహుమాన మందెఁ గవిరుద్రాఖ్యుండు తా ము
[ఖ్యుఁడై.

"—దనుజమర్దన కందుకూరిజనార్దనా" అను మకుటము గల శృంగారపద్యాష్టకము (1భాగమున ముద్రితము) రుద్రకవికృతి యని వినికి. "బలవదరీదరీకుహరభాస్వదరీయదరీదరీ హరీ" యను మకుటము గల శతక మొకటి కూడ రుద్రకవికృతియే యని వినికి. అది సమగ్రముగా లభింపలేదు. మచ్చునకు మూఁడు పద్యములు మాత్రము :—

చ. కలశపయోధిమోఁదఁ దరఁగల్ మఱి హోరనిర్మోయ వేయుభం
గులతలపాన్పు పాము బుసకొట్టఁగ నేగతి నిద్ర చెందెదో
యలసతఁ దండ్రిచీమచిటుకన్నను నిద్దుర రాదు మాకు నో-బల.

చ. కలుషసరిత్తరీ పుషితగంధకరీ మహిభృత్కరీ భవా
చలభిదురీ దయారసవిశాలఝరీ నిగమార్థమాధురీ
ఖలగజకేసరీ విభవకంపితమేరుగిరీ లతాదరీ—బలవదరీ

చ. అలపగవానితమ్ముఁడు భయాతురుఁడై చనుదెంచినంతనే
బళిబళి వచ్చి తీవనుచుఁ బట్టము గట్టవె లంక కప్పుడే
కొలిచిన నిన్నె కొల్వవలెఁ గోరిక లిచ్చిన నీవ యీవలెఁ—బల

పంచరత్నము లనుపేర జనార్దనస్తోత్ర మొకటి రుద్రకవి కృతి యున్నది. ఒక్కపద్యము.

పంచ. అనాథనాథ నాగతల్ప యజ్ఞకల్ప మౌనిరం
జనా జనార్తినాశనా దిశాపరీవృఢార్ద్రశా
సనా సనాతనా యనాదిసత్య కందుకూరిశ్రీ
జనార్దనా జనార్దనా ససాహసారిమర్దనా!

సుగ్రీవవిజయ మను యక్షగానమును నిరంకుశోపాఖ్యాన మను రసవత్ప్రబంధమును రుద్రకవికృతులు లోకమున వ్యాపించియున్నవి. "మావంశమున రుద్రకవి నామధారులు పలువురున్నారు. కృష్ణరాయలనాఁటివాఁడు ప్రథమ రుద్రకవి. ఇబ్రహింనాఁటివాఁడు ద్వితీయ రుద్రకవి. వారికిఁ దర్వాతఁగూడఁ గవిత నేర్చినరుద్రకవులున్నా"రని యిప్పటివారు రుద్రకవివంశ్యులు చెప్పుచున్నారు. శ్రీకృష్ణరాయలు క్రీ. 1530-న స్వర్గస్థుఁడయ్యెను. ఇబ్రహీం పాదుషా క్రీ. 1558 రుద్ర కవి కిచ్చిన గ్రామము నేఁటికి ననుభూయమానముగా నున్నది. కాన యిబ్రహీంకాలమున రుద్రకవి యుండుట సునిశ్చితము. నిరంకుశోపాఖ్యాన కర్త యీతఁడు కాఁదగును. వేశ్యావర్ణనమున నాగ్రంథమందు సీసపాద మొకటి యిట్లున్నది "చేరి కన్నడభూమి చెలిపట్టు పాశ్చాత్యనృపతికైన నొకింత కృప తలిర్చు."—ఇట్లుండుటఁబట్టి యీ గ్రంథము విద్యానగరవినాశానంతరము రచింపఁబడినది కాఁదగు ననఁదగును. ఈతఁడే బాలుఁడుగాఁ గృష్ణరాయలనాఁటఁగూడ నున్నాఁడేమో! లేక యీతని తాత వేఱొకఁడే యీనాఁట నున్నాఁడో! కృష్ణరాయల నాఁట రుద్రకవి యుండెననుట కాధారముగా మీఁద నుదాహరింపఁబడిన యీభాణకములకుఁ బద్యములకుఁ బరమ ప్రామాణ్య మంగీకరింపరాదు. ఆ పద్యములు కొన్ని యిటీవలివా రావంశమువారే యైతిహ్యములనుబట్టి రచించియుందురు.

రుద్రకవివంశ్యు లిటీవలివారు రచించినపద్యము లివి కొన్ని :—

క. ఈసారికి వైశాఖపు
మాసానకు లక్ష్మి తొలఁగి మతిచెడి భ్రష్టై
వీసానకుఁ గొఱగాకయు
ఖాసారామన్న వల్లకాడుం జేరుఁ.

సీ. భాసిల్లునిభరాముపట్టభద్రుం డిచ్చె
భూదానశాసనపుణ్యలేఖ
వసియించు దిక్కుల వరకీర్తి యగునని
రసికశేఖరుఁడనె రమణతోడ
కరమొప్ప కాశికాపురముతో సరియగు
స్కాందపట్టణసీమ గడిఁదిఁ జెలఁగు
సరణి బేరై నట్టిజరుగుమల్లిపొలానఁ
దుదఁ బడ్డేకుచ్చెళ్లు దొరయ నొసఁగె
బహుకాలమును బుత్త్రిపౌత్త్రాభివృద్ధిగా
ననుభవించు మటంచు నానతిచ్చె
నిట్లు మేమిషభూమిఁ యించుకం తైనను
నాశ చెందినవారు కాశిలోన

గీ. విప్రగోవధ చేసిన విధి విధించు
పాపమునఁ జెంది మక్కాను బందిఁ జంపి
మేటి యగునానల నొసంగి మొసఁగినట్లు [?]
కందుకురిరుద్రఘనులకుఁ గరుణ నొసఁగె.

సీ. శ్రీలలరఁగ రెంటచింతలఖండ్రిక
కేవలప్రభుఁడు మల్కిభరాముఁ
డలరుద్రకవికి నత్యంత మాప్తవేమచే
నీనా మొసంగిన నివల మతీయు
తానీషపాచ్ఛావు తనరార నడపించె
వెనుక తావుక్ఖానుఁ డనువు మీఱ
దయచేసెఁ బిమ్మటఁ దగఁ బొల్ఖానుఁడు
నతనికిఁ బిదప నింపలరఁగాను
సాతులాఖానుఁడు సాహెబు మన్నించెఁ
దగనొప్పె నైదుముస్తాఖనుండు
గరిమతోఁ ననవర్తిఖానుఁడు కృప నిచ్చె
కడుసురాజిద్దవుల్ గారు నిడిరి
శ్రీవరుస ప్రభు వీవల దయచేసె
నందుకు సాక్షి యీయాననుభవంబు
దీనికిఁ గొర్లశీతిద్వయంబై యొప్ప
శ్రీజనార్దనవరశ్రీఁ జెలంగు
కవిరుద్రఘను నలఖండ్రిక ఫలభోక్త
లీరేడు పూరుషు లీవలయిరి
రుద్రాఖ్య, కవితయు, రూఢి తత్కులమందుఁ
దత్కులీనుల మేము దానికడను
క్షీరనదీతటక్షేత్రమందుఁ దపంబు
గావించు భవదీయకవులమయ్య

గీ. భూరిసుకవీంద్ర మందారమేరుధీర
చారుగుణశీల సత్క్రియాసత్యలోల
పల్లెచెంచలరాయ! సత్ప్రభువిధేయ!

రుద్రకవి విషయ మప్పకవీయమున నిట్లు కలదు:

చ. కొలఁదిగ మున్న చెప్పెఁ జలిగొండనృసింహుఁడు వెల్గ యంచు నీ
వల నగసాలిరుద్ర పనువాఁడును మొల్క లటంచుఁ గూరిచెఁ
దెలియక కొందఱట్లు వికృతిఁ బదమధ్యమునఁ లకారరే
ఫలతలపై యకారమును బాపుదు రార్యులు నవ్వునట్లుగఁ.

ఇందుకు వినుకొండలో గుంటుపల్లి భాస్కరయ్యగారి సమ్ముఖమంచుఁ గందుకూరి రుద్రయ్యగారు చెప్పినపద్యము—

చ. వెలగకు వెల్గయంచు సరవిం జలిగొండనృసింహుఁ డాడఁగా,
మొలకకు మొల్కయంచుఁ గవిముఖ్యుఁడు రుద్రయ పల్క దోసమా?
భళి భళి మంచిమాటయె ప్రబంధము నా జలరాశి యందులో
పల నెఱసు ల్గిహింతురె యపారము లౌమణు లెల్ల నుండఁగఁ.

మొల్క యనుప్రయోగము గలపద్య మిది—

ఉ. ఎన్నఁడు నేరిచెఁ బెళుకు లీచెలికన్నలు, కారుమబ్బు ల
న్నన్న! కురుల్, పిఱుందు పటువై పటువై ఖరిఁ గై కొనెంగదే,
మొన్నగదమ్మ పిన్న మొలమొల్కలు నేఁడివె ముద్దులాడి లేఁ
జన్నులు మిన్నలై పయఁటసందున దాఁగురుమూఁత లాడెడుఁ.

అల్లసాని పెద్దన్న

హరుఁ డధికుండు వింటికిఁ బురాంతకుకంటెఁ గిరీటి మేటి శం
కరపురుహూతనందనులకంటెను రాముఁడు నేర్చి నిందుశే
ఖరకపికేతుభార్గవులకంటెఁ గుమారుఁడు మిాఱు నంబికా
వర నర జామదగ్న్య శిఖివాహనుల కెక్కుడు రాఘవుం డిలన్.

రెండోపాదాన నిత్యసమాసము, మూఁడోపాదాన అఖండము.

కంకంటి పాపరాజు

గీ. ఒంటిమిట్టను గాపురం బున్నయట్టి
సిద్ధసానికి సంకల్పసిద్ధి రస్తు
చెలఁగి నామీఁదఁ బద్యంబు చెప్పినట్టి
పాపరాజుకు సంగమప్రాప్తి రస్తు.

తెనాలి రామలింగ కవి

క. ఒడ్డారపునాకొడుకులు
దొడ్డదొరల్ కవుల కీయ దొరకొనుచోఁ దా
మడ్డాలె వచ్చుచుందురు
ముడ్డా చూచెదవు భట్టుమూర్తనగారూ!

అళియరామరాయలకు వాయురోగము రాఁగా అంతఃపుర స్త్రీలతోఁ జెప్పినది:

క. ఓయమ్మలాల మందులు
వే యేల మకారకొమ్మువిషకవిగానిఁ
వా యెత్తకుండఁ జేసిన
వా యెత్తదు రామరాయవసుధేశునకుఁ.

మకారకొమ్మువిషకవి = మూర్తికవి, వాయి = వాయురోగము.

బెణక కవి

ఉ. శ్రీనరసింహదేవునివిశేషకృపఁ రచియింప నేర్తు నో
మానవనాథులార! నను మక్కువ సేయుచు నాదరింపుఁడీ
మానితవెన్న నామకులమాన్యుఁడ భీమయమంత్రిపుత్రుఁడఁ
మానిభశంకరాంబసుకుమారుఁడఁ బెణకూపకాఖ్యసత్కవిఁ.

గీ. రాగగరిమ లెఱిఁగి రహిమీఱఁ బదములు
పాడ నేర్తు ద్విపదపద్యఘణితి
దెలిసి చదువ నేర్తు ధీమంతు లవుననఁ
బేర్మి భీమయాఖ్య బెణకకవిని.

ఈతఁడుశా - శక 1621 ప్రమాదిసంవత్సరము నాఁటివాఁడు - తాడిపర్తితాలూకా సుఱుమంచిపల్లె బొందలదిన్నె గ్రామముల పొలమేరలసందున రాతిబండపైఁ బయి పద్యము లీకవి చెక్కించుకొన్నాఁడు.

క్షేత్రయకవి

క. తముఁదామె వత్తు రర్థులు
క్రమ మెఱిఁగినదాతకడకు రమ్మన్నారా
కమలంబు లున్నకొలనికి
భ్రమరంబుల నచ్యుతేంద్రరఘునాథనృపా !

"ఇతి మువ్వగోపాలభక్తేన క్షేత్రకవినా ఉక్తత్వాచ్చ" ఆంధ్రకౌముది.

కూచిమంచితిమ్మకవి

మ. కవివిద్వద్ధరణీసుధాశనవరుల్ కార్యార్థులై తన్ను డా
సి వడిఁ జేతులు దోసిలించుకొని యాశీర్వాదముల్ సేయ నె
క్కువ దర్పంబున నిట్టటుల్ గదలకే కొత్రమ్మిగినట్లుండువా
రవనిఁ దుర్మ్మపు లేమి యీఁగలరొ భర్గా ! పార్వతీవల్లభా !

వక్కలంక వీరభద్రకవి

సీ. అతఁడు రాజకిరీటుఁ డఖిలరాజకిరీట
ఘటితపదాబ్జసంగతులు మీరు
అతఁడు వారణదూరుఁ డఖిలవారణరాజ
గణసమాకులపురాంగణులు మీరు
అతఁ డాదిభిక్షుఁడు తతభిక్షుకానీక
యాచితార్థప్రదాయకులు మీరు
అతఁడు సర్వజ్ఞుఁ డంచితనైకసర్వజ్ఞ
పూజనీయసమస్తబుధులు మీరు

గీ. భళిర మీతోటిసాటి కేపాటిమేటి
సర్వలోకేశ్వరుం (డనఁ జనెడుశివుఁడు)
వత్సవాయజగత్పతీశ్వరతనూజ !
ఘనసుగుణసాంద్ర ! జగపతిక్ష్మాతలేంద్ర !

సీ. అంబుజం బిల్లుగా హర్షించుపువుఁబోణి
ధరజగజ్జఠరనిర్భరవటుహారి
హారశేషచ్ఛాయ యాకలోరశ్రేణి :
ధరశాఙ్గధరుబొడ్డుదనరుకొడుము
భూరిసింహాము గుబ్బిముగ రూఢిఁ గలచేడె
దక్షమఘుక్షయాద్ధత్యబలుఁడు
రథగజతురగభద్రజయాయురక్షితా
... ...

గీ. సంతతోత్సవశాలివై జగతి తేవ
నలరు మిల వక్కలంకవీరయను బ్రోవు
వత్సవయరాయ గజపతీశ్వరతనూజ
రాయజగపతిరాజ ! గోత్రాబిడ్డాజ !

దిట్టకవి తిప్పన

గీ. దిట్టకవిప్రసిద్ధి గలతిప్పన సత్కవిసార్వభౌముఁ డొ
నెట్టనినం గవిత్వమున నెవ్వరు వానికి నీడు గామిఁ దాఁ
గట్టినగోచిదక్క నొకకానియు డాఁపక యర్థికోటికిఁ
బెట్టుట బాపురే బిరుదు వెట్టిన వారిక చెల్లు నుర్వరఁ.

పుష్పగిరి తిమ్మకవి

ఈయన ములికినాటి బ్రాహ్మణుఁడు. నెల్లూరిమండలమండలి మోడెగుంటలో నున్నవాఁడు. ఈయనకృతులుగా సమారతుమా విజయము, కొన్నిశతకములు నుపలబ్ధములు. కంకంటిపాపరాజు నుత్తరరామాయణ మీయన రచియించినదేయని లోకప్రతీతి. సమారతుమారవిజయమునకు నుత్తరరామాయణమునకు శైలీభేదము గోచరించుటచే నా ప్రతీతి విశ్వాస్యము కానేరదని కొందఱవాదము. గ్రంథద్వయమందలి పద్యైక్యము వారు పాటింపరు. తిమ్మకవి నివాసగ్రామముచేరువ నుపలబ్ధమయినయొక ప్రాఁత వ్రాఁతపుస్తకమున గ్రంథాంతగద్యమున, పాపరాజప్రమోదసంపాదనార్థము, తిమ్మకవి రచియించినట్లున్నది. తిమ్మకవి సాహాయ్యముచే నానాఁడు మఱియుఁ గొందఱు కవులలో గణన గాంచిరి. ద్విపదభాగవతకర్త తేకుమల్ల రంగశాయికవి యిట్టివాఁడు.

మ. కమనీయం బగుసీదుకావ్యరస మాకర్ణించి నానాబుధుల్
సముఁడొ నీతడు పూర్వసత్కవులకున్ సాభాసురే యంచు స్తో
త్రము గావింతురు శంభుజూటతటినీరంగత్తరంగార్భటిఁ
బ్రమథాహంకృతిదూర! పుష్పగిరితిమ్మా! సత్కవిగ్రామణీ!

అడిదము సూరకవి

చ. ఇరువదిమూఁడుపూరుషము లిప్పటి కయ్యెఁ గవిత్వవృత్తిచే
నరపతు లెల్ల మెచ్చఁ బదునాల్గుతరంబులు మించుపిమ్మట
న్వెరవగు జీవనస్థితి లభించుట తోమ్మిది యయ్యెఁ బూరుషాం
తరములు నిక్కళింగవసుధాధవుచెంగట నాశ్రయించుటల్.

పూసపాటి పెద్దవిజయరామమహారాజుగారు బొబ్బుల్లాఖాను తోడి యుద్ధమునుండి తిరిగివచ్చుచుండఁగాఁ ద్రోవలోఁ జూచి సూరకవి చెప్పినపద్య మిది యొకటి!

సీ. గరిడీలలోపల గంతు వేయుట కేమి
యూఁచి పట్టి యరిపై దాఁటవలెను
సొగసుగ మొలకత్తి బిగియఁ జెక్కుట కేమి
వెఱవక వెరుల నఱకవలెను
మాటిమాటికిఁ జెడ్డమాట లాడుట కేమి
యదలించి రిపులఁ జెండాడవలెను
తొమ్మిన నెట్టగందమ్మి పూయుట కేమి
గాయంపునెత్తురుల్ గ్రమ్మవలెను

గీ. కాని లేకున్న సత్కీర్తికాంత గలదె
పూసపాటికులాంభోధిపూర్ణసోమ!
సమరజయభీమ! గజపతిసార్వభౌమ!
విమలసద్గుణరామ! శ్రీవిజయరామ!

సూరకవి తన శిష్యులఁగూర్చి చెప్పినదఁట:—

గీ. పారమందిరి యక్కినపల్లివారు
దుక్కిచేతను దీర దెందువుల కెల్ల
దూసి కృష్ణుండు చదువంకె దుఃఖపడును
ధీరుఁడై నిల్చె మురపాక సూరసుకవి.

చింతకాయ లిచ్చినవానిమీఁదిపద్యము—

గీ. బండ్లు నోడలు పట్టవు పలుకులై తె
చేరి వేఁడిన నీఁడాయెఁ జింతకాయ
కొండళంబాములో రాచకొడుకుకన్న
శంబమున మేలు రేగాని సన్నగాఁడు.

బాచన్నమీఁది పద్యము—

క. బాచా బూచులలోపల
బాచన్నే పెద్దబూచి పల్లూ దాన్
బూచంబె రాత్రి వెలితురు
బాచన్నను జూచి పట్టపగలే వెలితుర్.

శృంగవరపుఁగోట జమీనుదారు రాజభూపాలరాజుగారు విజయనగరపు పూసపాటివారితోఁ బోరాడఁబూనఁగాఁ జెప్పిన పద్యము—

గీ. విజయరామమహారాజవీరుఁ డేలు
పట్ట ములికించె రాజభూపాలరాజు
కడను మాటల కేమి యీకాలమునను
బుట్టి నవ్వేను బులితోఁక గొట్టి కఱచె.

పల్లాకిమిడిరాజుగారిమీఁదఁ జెప్పినపద్యములు—

క. గోవిందద్వాదశివలె
నే వచ్చితి రాకరాక నీనగరికినో !
పావనగుణ నారాయణ
దేవుమహారాజ సాహితీనవభోజా.

క. నీ విచ్చుబత్తె కర్చొక
భూవల్లభుఁ డిచ్చుత్యాగమున కెన వచ్చున్
భావనగుణ నారాయణ
దేవుమహారాజ సాహితీనవభోజా.

క. వారిధికిని వారిధియే
మేరునగంబునకు సాటి మేరునగంబే
నారాయణదేవునకు సరి
నారాయణదేవు గాక నరపతు లెదురా.

పాలకొండను గూర్చి చెప్పినది—

శా. రాజా జారుఁడు మంత్రి నిర్దయుఁడు నీరాష్ట్రంబులోఁ బెద్దలా
కోజుల్ కొండలు జీవహింసకును సంకోచింప రెవ్వారికిఁ
దాజీ మీయరు పాలకొండపురిలో దాక్షిణ్యశూన్యత్వ మీ
ఫాజీపట్టణ మేల వచ్చితిని నాపాపంబు సర్వేశ్వరా.

ఉ. నరసింగుండును వెంకప్రాతుఁడును గృష్ణాప్రాతుఁడున్ నాయుఁడున్
శరభాప్రాతుఁడు పాలకొండధరణీసామ్రాజ్యధౌరేయులై
ధర వర్ధిల్లెడురామభద్రనృపునాస్థానంబునం బంచముల్
చిరకాలంబుగ వీరివెంటఁ దిరుగఁ జేఁ మనం బొప్పనే.

బత్తుల - అయ్యన్న యనుదాతనుగూర్చి చెప్పినవానిలో—

క. ఇచ్చెడువానికి రణమునఁ
జొచ్చెడువానికిని గాక సురుచిరకీర్తుల్
వచ్చునె పందకు లోభికిఁ
బచ్చనివిలాఁకఁడ వయ్య బత్తులయయ్యా!

గీ. చేదుఁ బట్టువేళఁ జెలఁగి యేద్చును చిడ్డ
యంత కంత సుఖము నదియె యిచ్చు
నర్థి యడుగువేళ నది కష్ట మనిపించు
ననఘచరిత బత్తులయ్యనార్య.

పాలకొండ ప్రాంతమునుగూర్చి—

శా. శ్యామాకీర్ణవికీర్ణధామములు నశ్యేక్షురంభాటవీ
స్తోమంబుల్ బహుశాలిధాన్యతతు లెచ్చోట్ల నదీమాతృక
గ్రామంబుల్ బహుశాగ్రహారము లనేకంబుల్ ధరం జూడఁగాఁ
గ్రామం బన్నది లేదు క్షీరగిరిదేశంబందు నెందేనియున్.

కొట్రబొలకవియు సూరకవియు సమకాలమువాఁడు. వీరిర్వుర వాగ్ధాటి కోడి పర్వతా లనుపేరు గలకవి యొకఁ డూడనిఁబాడెను.

గీ. నరునినొగలమోఁద హరి యున్నచందాన
సూరకవివక్షేణ్యజోగఁ గూడు
కొట్రబొలకవియమరుంతవాగ్ధాటికిఁ
బర్వతాలుగాఁడు పాతిపోయె.

ఒకప్పుడు సూరకవి బోయదొంగలబారినుండి తప్పించుకొని చెప్పినది—

మ. హనుమంతుం డెదుట్ల దివాకరసుతుం డాచెంత సౌమిత్రియున్
దను సేవింపఁగ జానకీవిభుఁడు వాత్సల్యంబుతో నిల్చి యిం
పున నన్నెప్పుడు గాచుచుండఁగను నీబోయాధముల్ కిక్కచే
ననుఁ జంపంగలవారె రావుకులజన్మా! రంగరాయోత్తమా!

గంటము చేసి యిచ్చినకమసాలిమొదఁ జెప్పినది.

క. ముల్లోకంబుల నాలుక
పల్లిపరశురాముకీర్తి ప్రబలి వెలుంగుఁ
మల్లీసుమవల్లి జా
బిల్లిఁ మఱి పాలవెల్లి భీష్మునితల్లిఁ.

మన్నెదొరలమొదటి పద్యములు—

క. అర్బుదములు న్యర్బుదములు
బర్బరదేశాధిపతులు పడిగాపులు నీ
దర్బారునఁ బడియుందురు
దోర్బలసంపన్న మన్నెదొరయెరకన్నా.

క. ధీరాగ్రణి శివరామ
క్ష్మీరమణుండేలు చెముడు శంభరపురమా
పోరామారొంపిల్లా
పారాదామంగరాజ పాళెముపట్టా!

స మ స్య

ఉ. సారతరప్రబంధము లసంఖ్యముగా నొనరించునట్టియా
సూరకవీంద్రునిం జునిగి చూత మటంచును మాటిమాటికిఁ
ఈరసమెత్తి దుష్కృతుల నిచ్చినవారల నోరు మొత్తుఁడీ
మీరును మీరు మీరు మఱి మీరును మీరును మీర లందఱుఁ.

తన్నాదరించిన పొన్నపాటి వేంకటమంత్రి స్వర్గస్థుఁడు కాఁగాఁ జెప్పినది.

మ. కరుణాసాగరుఁ బొన్నపాటికులవేంకట్రామదాస్యఁ వసుం
ధరయుం దుంచక స్వర్గలోకమునకుం దర్లించినా వేమి? త
త్పురిఁ గల్పాదులు లేవె యాచకులకుఁ? భూయాచకశ్రేణి కె
వ్వరు దిక్కేమిది మొండిజగ్గడవు కావా? వెట్టిరే పల్కితిఁ

కవిప్రశంసాస్తబకము

కోట్ర భాల (భాస్కర) కవి

ఈయననుగూర్చి యొకానొకబట్టుకవి చెప్పినది.

శా. భట్రాజున్ సిరసించి పద్యములు చెప్పంబూనుచో మేటి యీ
చట్రాతింబలె నున్న వానికిని నిచ్చల్ తెల్వి పుట్టించు నే
కుట్రల్ నేరనిసత్యసంధుఁ డని లోకుల్ మెచ్చ వర్తించు నీ
కోట్రాభాలకవీందుశేఖరుఁడు మాకుం బూజ్యుఁ డెల్లప్పుడున్.

[ఆబట్టుకవి అడిదము సూరకవినిగూర్చి చెప్పినపద్యములు]

క. అంతా కవులము గామా
అంతింతో పద్యసమితి నల్లఁగ లేమా
దంతివి నీతో సమమా
కాంతాసుమబాణ! సూరకవి నెఱిజాణా!

క. రవి యెఱుఁగును భువితత్త్వము
భువిలోపల జనుల నెల్ల బోషించు సదా
శివుఁ డెఱుఁగు నాట్యతత్త్వము
కవితాతత్త్వంబు సూరకవియే యెఱుఁగున్.

కృష్ణ పాటి - వేంకటసుబ్బకవి

ఈయన కర్నూలు మండలవాసి. ఇప్పటికి డెబ్బదియేండ్లకుఁ బూర్వమున్నవాఁడు. మహానందిక్షేత్రమున జగద్గురుశ్రీ (పుష్పగిరి) శంకరభారతీస్వామి సన్నిధిని బ్రాహ్మణసమారాధనము జరుగుచుండు వేళఁ గుంభవర్షము గురియ నారంభింపగాఁ గవిత్వమహత్త్వముచే నావర్షబాధఁ దొలఁగించి శ్రీవారిచే గొప్ప సన్మానముఁ బడసినాఁడట! అప్పటి పద్యము లివి:—

ఉ. గోండ్రలు పెట్టి మేఘుఁ డతికోపమునఁ గురియుంగఁ జొచ్చె మా
తండ్రి! మరుత్తనూజ! నను దబ్బఱకాఁడని యెంచకుండ నీ
వేండ్రము నీవె మాన్పవలె వేయువిధంబులఁ గాకయున్న మీ
తండ్రికినైనఁ జెప్పి జలదప్రతిబంధము మాన్పు మారుతీ!

శా. విద్యుత్పింగళమంగళేక్షణకృపావిర్భూత శ్రీకృష్టిపా
ద్వద్వద్వేంకటసుబ్బసూరికవితోద్వృత్తత్వ మాలించి నీ
విద్యుద్దర్జనభర్జనాదు లడరఁ వేమారు వర్షింపకే
విద్యాశంకరభారతీవిజయము విక్రాంతి వాటిల్లఁగాఁ!

నశ్యమునుగూర్చి యీయనకును ఉయ్యాలవాడ నారసింహా
రెడ్డిగారి యాస్థానపండితుఁ డగునోబళాచార్యులకును జరిగినసంభాషణ
పద్యము లివి—

ఉ. నస్యము లేదుగా! పవననందననిర్వ్యకటాక్షవీక్షణా
వశ్యవరప్రభావనివభవానుభవాద్భుతభూమిభృద్ధనుః
కైశ్యఘుమంఘుమంఘునితగాంగరఘురీవిలుఠత్తరంగసా
దృశ్యకవిత్వతత్త్వముఖరీకృతవేంకటసుబ్బసూరికిఁ

శా. కోకో! నస్య మవశ్య మీశ్వరజటాకోటీరటద్ధ్యోధునీ
ప్రాకాశ్యోర్మిసకాశవేశలసుశబ్దప్రక్రియోపక్రమా
నేకగ్రంథనిబంధనార్జితసమున్నిద్రప్రతాపప్రథా
స్తోకశ్రీకర కృష్టిపాటికులసింధుస్వచ్ఛచంద్రోదయా!

అల్లమరాజు - సుబ్రహ్మణ్యకవి

ఈయన యిప్పటికి ముప్పదేండ్లకు ముందున్న గొప్పకవి. బహుగ్రంథకర్త. పీఠికాపురాధీశ్వరుఁ డగురావువేంకటమహీపతి గంగాధరరామారావుప్రభునిచే సమ్మానింపఁబడుఁ. ప్రభునామమును బొందించి యాశువుగా నీకవి చెప్పినపద్యము.

క. శ్రీధర శౌరీ వైకుం
ఠాధర శ్రీరావువేంకటమహీధరగం
గాధరరామారాయ
మ్మాధరునిం బ్రోవు మెపుడుఁ గరుణాదృష్టిన్.

కాట్రావులపల్లె యుప్పునీటి నూతులఁ గూర్చి చెప్పిన పద్యము.

క. దేవాసుర లబ్ధిఁ దరువ
నావిర్భూత మయి హాలహాల మపుడు మహా
దేవునకుఁ భీతిలి కా
ట్రావులపలినూతులందు డాఁగెను జుండీ.

వైదికుని కవిత్వము నాక్షేపించువారిఁగూర్చి చెప్పినది:—

ఉ. చందనశాఖికన్న విరసం బగుబూరుగు మేలటన్నఁ దీ
విం దగినట్లు వైదికకవిత్వసుధారసధార లెల్లఁ జె
ల్వొందఁగ భూతలంబున నియోగికవిత్వముతోడ సాటిరా
దందురు బెట్టిదం బగు నటందురు కొందఱు మూఢమానవుల్

బుక్కపట్నం తిరుమల తాతాచార్యులు

తెల్గు విశ్వగుణాదర్శకర్త యీతఁడు రోఁతగా బూతుఁబద్దెము లను జెప్పచుండువాఁడఁట! మఱుఁటిమల్లి—శాస్త్రులను నస్య మడిగి యీయన లేదనఁగాఁ గోపించి యీ క్రింది పద్యము చెప్పెను.

క. శాస్త్రుల్లట యీసీఁచుఁడు
పాస్తాత్తులమగఁడు వీనిపరువేమో కా
కాస్తంత నస్య మడిగిన
నాస్తే యని పలుక వీనినాలుకఫీఁకా.

ఇట్టి చెట్టతికమునకు నేవగించి వేఱొకకవి దూతి చెప్పిన పద్యము—

గీ. అహహా తిరుమలవంశంబు నడవిఁ గలిపి
బుక్కపట్టణ మంతయు బూది చేసి
కొంచెకూఁతలు నేరుచుకొంటి వౌర
కుటిలతిరుమలతాతన్న ! కొంచెదున్న.

తాతాచార్యుఁడు వైద్యముచేయునఁట! రోగము కుదుర్చుకొన్న వాఁడై యచ్చన్న యనునొకఁడు తా నిచ్చెదనన్నయీవి యీయక పోఁగా నీ పద్యము నీ యాచార్యుఁడు చెప్పెను:—

క. పచ్చడము దుప్పటాయెను
విచ్చలవిడి తులసిపత్రి విడియం బాయెఁ
అచ్చల నగుబా టాయెను
అచ్చన్నా ! నీదుకీర్తి యట్టిట్టాయెఁ.

తురగా - వెంకమరాజుగారు.

ముదిసి ముప్పునఁబడినప్పు డీపద్యము చెప్పుకొన్నాఁడఁట! ఈయన స్వర్గస్థుఁడయి యిప్పటికి నిర్వది యేండ్లు కావచ్చినది.

ఉ. దార యడంగెఁ బిమ్మట సుదారుఁడు రెండవపట్టి తీఱె దృ
క్కారము దూరమయ్యె నధికం బగుదేహపటుత్వ మాఱె నా
హారము వండిపెట్టుటకు నాఁడుదియుం గఱవయ్యె నేటి కీ
దారుణకష్ట ముంచితిగదా నతలోకవిపన్నివారకా !

మాడభూషి - వేంకటాచార్యుఁడు

ఈయన యిప్పటికి ముప్పదియేండ్లకు ముందు వైకుంఠవాసి యయ్యెను. 'విద్వా నభినపపండితరాయ'లని యీయనబిరుదనామము. ఈయన తర్కవ్యాకరణములందు గొప్ప పండితుఁడు. సంస్కృతాంధ్రములందు గొప్పకవి. శతావధానాష్టావధాన చాతుర్యమందీయన జగజ్జెట్టి. ఏకసంధాగ్రాహి. పనప్పాకం అనంతాచార్యులుగా రీయన ప్రాణమిత్రము. అనంతాచార్యులుగారిదగ్గఱి కొకప్పుడవలిప్తుఁడగు నొక యరవదేశపు విద్వాంసుఁడు వచ్చి స్వరచితములయినశ్లోకములను జదువుచు నర్థసారస్యము వివరించుచుఁ బ్రశంసించుకొనుచు నుండఁగా వేంకటాచార్యులుగారు వినుచునుండిరి. పదిశ్లోకము లయినవి. ఆత్మోత్కృష్టప్రశంసాపరాయణుఁడుగా నున్నయాపండితునితో "నయ్యా! యీశ్లోకములు పిన్ననాఁడు మానాయనగారు నాకుఁ జెప్పిరి. ప్రాచీన కవికృతములయిన యీశ్లోకముల ననంతాచార్యులుగా రెఱుఁగరుగదా యని యాత్మీయములుగాఁ జదువ నారంభించితిరా?" యని యడ్డుపలికిరఁట. కుపితుఁడై వెడలవ్వు నవ్వి యా యరవదేశపుఁ బండితుఁడు వేంకటాచార్యులుగారి నెఱుఁగక "యేదీ నీకు వచ్చునేని చదువుము. రచించినవాఁడను నేనే యిక్కడ నుండఁగా నాతోనే యిట్లు పలికెద వేమయ్యా! ఎవ్వరవు నీవు?" అని తుటారించెనఁట! 'ఇదిగో చదువుచున్నా'నని వేంకటాచార్యులుగా రన్నింటిని నేకసంధాగ్రహణమున నవ్వగించిరి. వెల్లబోయి యా పండితుఁడు వేఁడుకొనెనఁట! 'మీ మాహాత్మ్యము నెఱుఁగనైతిని మన్నింపుఁ'డని. ఈ విషయమనంతాచార్యులుగారివలననే నేను విన్నాఁడను. వేంకటాచార్యులుగారు రచియించినరామావధూటి తారావళినుండి కొన్ని పద్యములు—

సీ. శ్రీరాధికాకుచాశ్లేషజసంతోష
వివశుఁడౌశ్రీకృష్ణవిభున కెరఁగి
సకలవిద్యావాప్తిసాధనభూత యగు
శారదాంబకు నమస్కారము లిడి
యైహికానందప్రవాహపూరక మైన
శృంగారరస మాత్మ నిరవుకొలిపి
మదనసామ్రాజ్యసింహాసనారూఢులై
పురణించురసికశేఖరుల నెంచి

గీ. వివిధరతితంత్రపాండిత్యభవమహాను
భవములై పదార్థములుగ నేర్పఱిచి సీస
పద్యనక్షత్రమాలిక భావవిదుల
మనము లలరంగఁ గూర్తు రామావధూటి.

సీ. చక్కనికెమోమ్మవి సరసంపుఁబలుకులు
బారైనకురులు పొల్పారుబొమలు
సొగసైనచూపులు సోగకన్నులు తళుక్కు
మేరుచెక్కులు కాంతు లూరునొసలు
తీరైనచుబుకంబు దిద్దినశ్రీచూర్ణ
లేఖయు మృదువైనలేఁతనగవు
కుదురైనరదనముల్ గుమ్మబుగ్గలు నంద
మగునాస నాసికామండనములు

గీ. కలిగి చెలువొందునీమోముఁ దలఁచి వలచి
తాల్మి చెడి బెట్టుకై కొంతధైర్య మూని
గుట్టు చెడకుండఁ గాలంబు నెట్టుచుంటి
మధునిరతనాలపేటి రామావధూటి.

సీ. కనుమూసినంతలోఁ గలకల నవ్వుచు
వచ్చి కౌఁగిటఁ జేర్చి ముచ్చటాడి
మోము మోమునఁ జేర్చి ముద్దుల నూరార్చి
సారెసారెకు మోవి చప్పరించి
నన్నిట్లు లెడబొయ నాయమా మీకని
యతినిష్ఠురము లాడునంతలోన
మేల్కని నలుదెసల్ మిణుకుచుఁ జూచి క
న్నీరు మున్నీరుగా నెగడఁ బ్రతిది
గీ. నంబు రాత్రులు నిటులుండె నా యవస్థ;
యిట్లు కలలోన నన్నలయించకుంటె
వారిజాతాక్షి నాతోడ వచ్చి యిటనె
మమతతో నుండరాదె రామావధూటి.

సీ. నీమోము నీగోము నీమోవి నీతావి
నీసొరు నీతీరు నీకుఁ దగును
నీచనుల్ నీకను ల్నీ కౌను నీమేను
నీతొడ ల్నీనడల్ నీకుఁ దగును
నీగుట్టు నీబెట్టు నీకురుల్ నీమరుల్
నీచెల్మి నీతాల్మి నీకుఁ దగును
నీతళ్కు నీబెళ్కు నీనీటు నీగోటు
నీహొయల్ నీలయల్ నీకుఁ దగును
గీ. నీకుఁ దగినట్టిపురుషుఁడ నేన నాకుఁ
దగినసుందరి వీవ కాఁ దలఁచి చాల
వలచి యన్యోన్య మతనుని గొలిచి మిగుల
మంచితో నుంటిమిగదె రామావధూటి.

సీ. ఒకనాఁటికలలోన సకియ నీకాలిపా
జేబులో జందెంబు చిక్కినట్లు
ఒకనాఁటికలలోన సకియ నీచేతిపో
చీలోన నాకురుల్ చిక్కినట్లు
ఒకనాఁటికలలోన సకియ కౌఁగిటఁ జేర్చు
తఱిఁ గంఠె గడ్డానఁ దాఁకినట్లు
ఒకనాఁటికలలోన సకియ మెల్లన నాదు
గూబలో కొక్కోరో కూసినట్లు

గీ. లిన్ని విధముల నచ్చట నున్ననాఁటి
వన్నె లన్నియుఁ గలలోన వచ్చి యిచట
గాసి గూర్చుచున్నవి నిన్నఁ బాసి యెట్లు
మరులు నిల్పఁగనేర్తు రామావధూటి.

సీ. నమ్మినవాని నన్యాయంబు సేయుట
కాశిలో గోహత్యగాదె కలికి
వలచి వచ్చినవాని వంచనల్ సేయుట
నరహత్యగాదె పున్నాగవేణి
చెలిమి కోరినవానిఁ జేపట్టి విడుచుట
బ్రహ్మహత్యయెకాదె పంకజాక్షి
ఆడి తప్పినదోష మన్నిదోషములలో
మొదటిదోషము సుమీ మోహనాంగి

గీ. నిన్ను నమ్మితి వలచితి నీవు నన్నఁ
బ్రేమఁ జేపట్టితివి యిఁక విడువ ననుచు
బాసఁ జేసితి విప్పు డీపగిదిఁ గూర్మి
మఱచిపోవంగఁ దగునె రామావధూటి.

సీ. చంద్రఖండంబుపై జంద్రఖండము రేక
నుదుట గుంకుమవంక బదిలపఱిచి
కొండలపై మంచు నిండియుండినరీతి
జనులపై మైతైక జక్కపఱిచి
కలువరేకులఁ దుమ్మెదలు వ్రాలి యున్నట్లు
కనుదోయి నంజనంబును ఘటించి
బంగారుప్రతిమలఁ బటిక నార్చినరీతి
లలి జిల్లుమల్లుసెల్లా ధరించి

గీ. యంగజప్రభు విజయకాహళులపగిదిఁ
గాళ్ల నండెలు పాంజెబుల్ ఘల్లురనుచు
ప్రేమాయ మెల్లన వచ్చి నాప్రేమాల నిలుచు
తీవి మఱువంగఁదర మె రామావధూటి.

సీ. ఒకనాఁడు మేడపై నొంటిగా కిటికిటీ
లెల్ల బిగించి శయించువేళఁ
జల్లగా నే వచ్చి మెల్లమెల్లనె ముద్దు
లిడఁబోవఁగాఁ ద్రుళ్ళిపడి బిరాన
లేచి చెంగట నన్నుఁ జూచి సెబాసు రా
రండి యటంచు నురంబుపైకి
తిగిచి నాచిబుకంబుఁ దివురుచు నవ్వుచు
మధురవాక్యముల నన్ మరులుకొల్పి

గీ. సరసులై నట్టి నీవంటిజాణ లిట్లు
చెలులమానంబులను బయల్ సేయఁదగునె
యంచు మంచిగ బోధించినట్టినేర్పు
ముదికి మఱువంగఁ దరమె రామావధూటి.

సీ. చివనాఁటినుండి విజృంభించి సఖులతోఁ
బొందు లొనర్చితిఁ గుందరదన
యీలాటిమోహంబు లీలాటివిరహంబు
లేనాఁ డెఱుంగనే యిగురుఁబోఁడి
నీవంటిచెలియతో నేస్త మబ్బె నటంచుఁ
జాలఁ బొంగితిఁగదే జలజగంధి
యిప్పు డిచ్చెడఁబాసి యేఁగుట నాపూర్వ
పుణ్యంబు గాఁబోలుఁ బూవుఁబోఁడి

గీ. యింతపాపంబు జగతిలో నెచటనైనఁ
గలదె నాపాప మిటు పండెఁగాక యైనఁ
దరుణి నీమది కరుణమాత్రంబు తప్పి
పోవకున్నను జాలు రామావధూటి.

సీ. 'బోఁటి నేఁ డూరికిఁ బోవలె' ననుచు నే
నొక్కింత పలుకంగ నుస్సురనుచు
'నెపుడుఁ బ్రయాణాలె యేమి సేతు' నటంచుఁ
గనుఁగొలఁకుల నీరు గ్రమ్మఁ గొంత
సేపున ఁ, కెపుడు విచ్చేయుదు రొక్కొ! య
చ్చటనె యచ్చటల ముచ్చటల మరగి
యుందురో" యన భయం బొంది నే నెన్నటి
కిని నట్టివాఁడఁగా నని పలుకఁగ

గీ. నొట్టుసుండి తప్పక హుటాహుటిగ రండి
యనుచుఁ గౌఁగిటఁ జేర్చి బాష్పాంబు లొలుక
రేపు పోవచ్చు ననుచుఁ బ్రార్థించునట్టి
మంచి మఱువంగఁ దరమె రామావధూటి,

సీ. ధరలోన జన్మ మెత్తంగ నేమి ఫలంబు
సరసవిద్యల నెల్లఁ జదువవలయుఁ
జదివిన నేమాయె సారస్య మెఱిఁగిన
చెలియతో స్నేహంబు సేయవలయుఁ
జేసిన నేమాయెఁ జిడిముడి లేక వి
చ్చలవిడి ముచ్చట్ల మెలఁగవల్లయు
మెలఁగిన నేమాయె నెడబాయ కెల్లప్ప్ర
డేకీభవించి వర్తింపవలయు

గీ. నటుల వర్తింప నేమాయె నవ్విధమునఁ
జెడనిప్రేమలతోఁ దను ల్వీడువవలయు
నహహా యివి యెల్లఁ బూర్వపుణ్యమునఁ గాక
మనుజులకు వీలుపడునె రామావధూటి.

సీ. మేడలోఁ జన్నీళ్లు మెండుగాఁ జల్లించి
తడియొత్తి చిఱిచాఁప లిడి సుమృదుల
తల్పంబుఁ బఱిచి చెంతల మిన్నలగుషర్బ
తులును పోడావాటరులును గల్గు
సీసాలు చక్కెరల్ జీడిపప్పులును బా
దముపప్పులును మంచిద్రాక్షపండ్లు
కజ్జాయములు ముంతఖర్జూరము ల్గల
పల్లేముల్ ప్రేమతో భద్రపఱిచి

గీ. భోజన మొనర్చి నేను రాఁ బొలుపు మీఱి
శయ్యపైఁ జేర్చి యుచితోపచారములను
వేసఁగిపగళ్లు సుఖియింపఁ జేసినట్టి
మంచి మఱువంగఁ దరమె రామావధూటి.

సీ. కమలాక్షి నీమోమునుఁగనుఁగొన్ననాకన్న
లేనియుఁ గనుఁగొన నేవగించు
బింబోష్ఠి నీదుమోవిని గ్రోలునాజిహ్వా
యేనియుఁ గ్రోలంగ నేవగించుఁ
గలవాణి నీదు పల్కులు విన్ననావీను
లేనియును వినంగ నేవగించుఁ
గనకాంగి నీతోడఁ గలసిననాదుమే
నేనియు స్పృశియింప నేవగించు

గీ. సరసిరుహగంధి నీమేనిపరిమళంబుఁ
గొన్ననానాస యెదియు మూకొనఁగఁబోదు
అహహ! పంచేంద్రియములు నీయండె నాటి
మఱుల వీక నేమి సేతు రామావధూటి.

సీ. సౌధంబుపై నీళ్లు చల్లించి చిమ్మించి
చాపలు పఱిపించి చారురత్న
కంబళంబులు వేసి ఘనహంసతూలికా
తల్పంబుఁ బఱిపించి తమక మలర
నందుపై ననుఁ జేర్చి యగరుగంధముఁ బూసి
చలువపన్నీరులు చల్లి మల్లె
పూవండలును జాజిపూదండ లురమున
వేసి చల్లనిగాలి వీచుచుండ

గీ. రమణ నీరీతి వేసవిరాత్రులందు
రాగ మెచ్చంగ నిష్టోపభోగములను
ననున్ను సుఖియింపఁ జేసిననాఁటికూర్మి
మదికి మఱవంగ వశమె రామావధూటి.

సీ. ఉదయమే లేచి నిత్యవదలలే కైదాఱు
గడియలవఱ కుండి కదలి మేడ
డిగి వచ్చుచో వాకిటికిముందు గుబగుబ
నీ వేగి యావల నావలఁ గని
సైయన నే వేగఁ జని బసలోఁ గల
పనులెల్లఁ దీర్చి సాపాటు చేసి
గంధంబుఁ బూసి వేడ్కల మించి కెలఁకుల
నమ్మలక్కలు వెఱఁగంది చూడ

గీ. నీటుగా వచ్చుచోఁ జూచి నేఁడు దృష్టి
తాఁకు నని ప్రొద్దు గ్రుంకినతత్క్షణంబు
జీడిగింజల దృష్టి తీసినవిధంబు
మఱచిపోవంగఁ దరమె రామావధూటి.

సీ. ఊరు నేఁడే బైలుదేరుట నిశ్చయం
బైనచో నెదురు మాటాడలేక
మోము వెల్వోలఁబోవ ముచ్చటాడుచునుండి
ధ్యానంబు వేఱుగాఁ దల్లడిలుచు
నామాట లీమాట లడుగుచు నుచితోప
చారముల్ సేయుచు గారవమున
భోజనానంతరంబునను దమ్ములము గు
డాన్వితంబుగ నిచ్చి యవలఁ జేయి

గీ. చేతిలో నుంచి యూరికి శ్లేమముగను
బోయి శీఘ్రంబు రమ్మని పొలుపు మీఱ
నన్నఁ బంపిన యానాఁటినైపుణంబు
మఱచిపోవంగఁ దరమె రామావధూటి.

సీ. కడుపులోఁ గమ్మనికాంక్ష లూరుచునుండు
నిను జ్ఞాపకము సేయఁ గనకగాత్రి
కనుల కేమో తళుక్కును నట్లుగాఁ దోఁచు
ని న్నెన్న సౌదామనీలతాంగి
నిలువెల్ల నేమేమొ పులకించు నీతీరు
స్మరియించ శీతాంశురుచిరసుముఖి
సారెకు నేమేమొ నో రూరుచుండు నీ
మాటలఁ దలఁప బింబాధరోష్ఠ

గీ. యోచనగ నుండు మది కేమి తోఁచకుండు
దిగులుగా నుండు మరుమాయ దెలియకుండు
ధైవ మిఁక ముందటులు నేయఁ దలఁచినాఁడొ
మనకుఁ దెలియంగరాదు రామావధూటి.

సీ. ధరలో ననేకసుందరు లుందు రైవ వా
రలయందు నెందు నీవలెనె మంచి
గుణము విశ్వాసంబు కుందురు సత్యము తప్ప
కుండుట యుక్త మయుక్త మెఱిఁగి
తివురుట వినయవిధేయత లభిమాన
మాదరంబు దయామయాంతరంగ
మందంబు చందంబు నళుకును బెళుకును
సమయంబునను దెంపు సౌష్ఠవంబు

గీ. దగినసరసునిఁ జేపట్టి తప్ప లొప్ప
లెఱిఁగి విడువక ప్రేమచే నేలికొనుట
తెలివితేట లుపాయముల్ లలితవాక్య
మాధురియు నిన్ని గలవె రామావధూటి.

సీ॰ నీయాత్మ నాయాత్మ నిజముగా నొకటుంచు
నామనంబునఁ జాల నమ్మియుంటి
నాతోడఁ జేసిననమ్మిక లెప్పుడు
మఱచిపో వని యూఁది పఱిచియుంటి
నెవరెన్ని చెప్పిన నీఁక నన్ను విడనాడ
వంచు నామది నిశ్చయించుకొంటి
మవళరీరము లున్నమట్టుకు మనలోనఁ
బొర కల్గదని తలపోసియుంటి

గీ॰ వనితరో యిప్ప్ డిటు కాలవళముచేత
మనల కెడబాపు కల్గె నీమది విర క్తిఁ
బొరయ లోగడ సంగతుల్ మఱచిపోవ
మంచిమార్గము కాదు రామావధూటి !

సీ॰ ఘన మైనమోహంబుఁ గలవాఁడ నౌటచే
లలన నే నీకింత తెలుపవలసెఁ
బట్టుకై యభిమానపడువాఁడఁ నౌటచేఁ
దెఱవ నీకింత బోధింపవలసెఁ
బ్రౌఢానుభవ మాసపడువాఁడ నౌటచే
నింతి ని న్నింత ప్రార్థింపవలసెఁ
జెలిమిపై లక్ష్యంబు గలవాఁడ నౌటచే
వనిత నీకింతగా ప్రాయవలసెఁ

గీ॰ గాక తమతమ యక్కఱల్ గడపుకోనెడు
వార లందఱితోపాటివాఁడ నైన
నింత యేటికి? నీకు నొక్కింతయైన
మనమునను దయ లేదు రామావధూటి.

సీ. నీమోమునే నొక్కనిముసంబు గనుఁగొన
శశి యేటి కనిపించుఁ జంద్రవదన!
నీమోవి నే నొక్కనిముస మానిన దొండ
పండేటి కనిపించుఁ బలవోషి
నీకను లే నొక్కనిమిషంబు గనినఁ బ
ద్మమ్మేటి కనిపించుఁ దరళనయన
నీబొమల్ నే నొక్కనిమిషంబు గనుఁగొన్న
విల్లేటి కనిపించు విలసితభ్రు

గీ. నీదుచెక్కులు నే నొక్కనిమిష మైనఁ
గనిన నద్దంబు లేమిటి కనుచుఁ దోఁచు
నిట్టి నినుఁ బాసి యున్నా కిపుడు జన్మ
మే వృథా యని తోఁచు రామావధూటి.

సీ. శ్రీమించునెమ్మోము తామరవిరి తళుకుఁ
గన్నులు విరిసినకైరవములు
కుదురైనరదనముల్ కుందకుట్మలములు
తీరైననాసిక తిలసుమంబు
తరళాధరోష్ఠంబు దాసానిపుష్పంబు
పొలుపైనపొక్కిలి పొన్నపువ్వు
ఆదోఁక లగుజంఘ లగఁటిపూమొగ్గలు
చక్కనిమెయి శిరీషప్రసూన

గీ. మహహా మును మంచిమంచిపూ లరసి తెచ్చి
పొదవి నెమ్మేనుఁ జేసెఁ గాఁబోలు బ్రహ్మ
దాన నిలఁ గల యెల్లసుందరులలోన
మాకు స్పృహణీయ వైతి రామావధూటి.

సీ. నారంగములు బృహన్నారంగములు గల్గి
విలసిల్లునుద్యానవీథులందుఁ
గాదంబములు పద్మకాదంబములు గల్గి
తనరారుకాసారతటములందుఁ
బర్యంకములు మహాపర్యంకములు గల్గి
వినుతి కెక్కినసౌధవీథులందు
మణిపుత్రికలు నభోమణిపుత్రికలు గల్గి
సొరు మీఱినచంద్రశాలలందు

గీ. మనము మనముల మోహ ముమ్మరముగాఁగ
మరునిఁ బూజించి మించి యే డ్తెఱను రతుల
నతులగతులను దేలి సమ్మతుల మీఱి
ధీవి నుంటిమి గదవె రామావధూటి.

శిష్టు - కృష్ణమూర్తి కవి

శంఖవర్ణనము

సీ. చిగురువిల్తునియప్ప చేఁబూనునడిదంపు
రకపుఁ బసిండి పరం జనంగఁ
గొనసాగి దెస లల్లి కొనఁ బ్రాకు నతనికీ
ర్తిప్రతాపములచేరిక యనంగఁ
జెలియలి కనువేడ్కఁ జెంత కరుగుదెంచి
నిలుచున్న చిన్ని జాబిలి యనంగ
నాబిడ గీల్గంట నమరింపఁ గూర్చిన
కొమరారుబంగరుకుప్పె యనఁగఁ

గీ. బరఁగు నిందలి దక్షిణావర్తశంఖ
మార దామెరకులకలశాబ్ధిసోమ
విభవనిర్జితసుత్రామ విమలనామ
సద్గుణస్తోమ వేంకటసార్వభౌమ.

చ. తరుపున బర్హి యంతరపథంబున నీగనయంబు నీరజా
కరమునఁ గ్రొంచమ్ము బొదపి కంబభిదశ్రుతిసూర్యఘోటమ్ము
సరిమపధంబులక్రమత సక్రమతఁ దఱిఁ బల్క శుద్ధసా
హోరి యిపు డాలపించు నన నొప్పెను గాననసీమ నయ్యెడఁ.

చాటువులు :—

శ్లో॥ ప్రీత్యా దామరవేంకటేంద్ర భవతా నిత్యార్చిత స్సంతతం
కృత్యాకృత్యవివేచకో క్తిపదవీవృత్యాఽధికవ్యక్తిభాఁ
సత్యాధీశముఖామరార్చితపదః సత్యానుసృత్యాదరో
ద్వైత్యారాతి రయం తవాననకళా మత్యాద్యసాఁదభూత్.

ఆర్యా: కాంచనపిశంగవసనః
కవితారుణవర్ణపీఠసంవసనః
తరుణతరమందహసనః
త్వా మనతా ద్వేంకటేంద్ర సవిలసనః.

ఆర్యా: లక్ష్మ్యా స్తనభరకుంకుమ, లాంఛితవక్షస్థలాంచితః కృష్ణః
దామరకుమారవేంకట, ధరణీనేతార మవతు సుకుమారం.

కుండిననాయకతనయా
కుచయుగకాశ్మీరముద్రితోరస్కఃఁ
కురుతా త్కువలయనీలఃఁ
కోపి పుమా న్వేంకటేంద్రతవ కుతుకం.

శా. ఛిద్రాన్వేషణతత్పరో ననురమాసూను స్సపంచాశుగీ
ముద్రాముద్రితదోర్యుగప్రవిలసత్కాంతారబాణాసనఃఁ
సద్రాగద్య నిరీక్ష్య తే మమ తనుం సంతర్దయన్నిర్దయం
నిద్రా నైతి నిశా న యాతి తరుణీ నాయాతి కాయాతనా.

శా. యాతా కాచనదూతికా యదుదితం వ్యాఖ్యాతుమేతర్హి సా
నాయాతా బత పంచబాణవృతనాకోలాహలో ద్యోతతే
ఏకాకీ వ్యవనం వనంతసమయే డ్డా దహం నిష్కటే
నిద్రా నైతి నిశా న యాతి తరుణీ నాయాతి కాయాతనా.

జవః స్థిరత్వం రేఖా చ భ్రమణం దృష్టి ర్భ్రమః
అన్వేదః పటువాగ్రూపం పాత్రప్రాణా ఇమే దశ.

శిష్టు-సర్వాంశాస్త్రి

దామరవేంకట భూపాలుని యాజ్ఞాప్రకారము శిష్టు-సర్వాంశాస్త్రి చెప్పిన పాటుపులు

దక్షిణావర్తశంఖము

క. కలిమిచెలి బొడుబిడకుఁ
డ డ
బొలుపుగఁ బాల్వోయ నిడినపొంబాలడ నా
నలకారు నిందుఁ దగుని
వ్వలమురి వేంకటనృపాల వరగుణశీలా.

చ. తరుణశశాంకశేఖరుఁడు దామరవేంకటభూమిపాలుఁ డా
దరమువఁ జల్పుపూజనల దానముల న్మదమంది మిత్రుఁడౌ
సిరి నిడువాని కాన యిడఁ జెచ్చెర నాతఁడు పంప వచ్చి సు
స్థిర మగుశంఖసేవధిగ ధీఁ దలపోయుదు దివ్యశంఖమున్.

స్తంభవర్ణనము

సీ. సంతతంబును సుప్రసాదత మించుప్రా
సాదలక్ష్మి వహించుజడ యనంగ
రత్నసంపదఁ జూడ రహి మరంగున నిల్చు
వరుణుఁ డెక్కినదంతికర మనంగ

రాజ్యరథుకు రమారమణుఁడు నిల్పినఁ
గన్పట్టుతనదగుగద యనంగ
నిచటి చాగము విని యే నెంత యని కంది
కొల్వ వచ్చిన దేవతుజ మనంగ

గీ. భావుక భవత్సభాంతరభాసమాన
రాజరత్నమయ స్తంభరాజ మొప్పఁ
బోషితబుధాళి తోషితభూజనాళి
కృతినళినహేళి వేంకటక్షితిపమాళి.

ఉ. గాలికిఁ దూలుకేతనము ఖడ్గముగా బలవైరిమేడతో
నోలి నెదుర్పఁ నీదగు సమున్నతసౌధము కప్పఁడాలొగిఁ
గేల నమర్చి మిన్నలమి కేరుచు నెత్తిన బాహుశాఖ నా
నీలపుఁగంబ మొప్పఁ నవనీనుత వేంకటనాయకాగ్రణీ.

చ. అవవరతంబు నీకుఁ బురుషార్థచతుష్టయిఁ గూర్తు నంచు సూ
చన మొనరించు నాల్గయిన శౌరిభుజార్గళమో యనంగఁ బై
నునిచిన దిమ్మికై ల్దగ సమున్నతతావకసౌధమం దొగిఁ
దనరును నాల్గుగంబములు దామరవేంకటనాయకాగ్రణీ.

చ. మిలమిల లీనునీపసిడిమేడప్రకాశము పేరిపుత్రుతో
నలబలవైరిసౌధరుచి యస్దుహితం జతఁగూర్చి వియ్యపుం
జెలిమి వసంతముం జిలుకఁ జేర్చిననీలపుఁగ్రోవి నాఁగ రా
జిలు నల శాలకంబమనఁ జెన్నగు దామరవేంకటాగ్రణీ.

పీఠికావర్ణనము

సీ. కలధౌతరేఖికావలయితపీఠస
మీరణప్రేరణతీరకలిత
ఫేనసరసిలోన మానుగఁ బొడమిన
యలరుప్రవేణికాప్రావృతతదు
పరిపీఠికాశోణపంకజ మ్మన మించు
కనకపీఠికనత్కర్ణిక నొగి
నివసించుసిరితోడ నెనరూనుమనసునఁ
గలయ నల్లన నల గరుడవాహుఁ

గీ. డితఁడె నుమ్మ త్వదీయసంతతసుఖాభి
రూపసౌధాంతరమ్మున గూఢి నిన్నఁ
బ్రోవ వచ్చె సమంచితాభ్యుదయశాలి
వినుతగుణపాళి వేంకటావనిపమాళి.

సీ. చుట్టుగట్టినవెండికట్టునీలపుఁబీట
క్షీరాబ్ధివేష్టితక్షితివలయము
తదుపరినిహితస్ఫ్రామమణీగణ
ఖచిత మాపీఠము గగనతలము
దానిపై నెరజాయ లీనురాంకవకుథా
స్తరణంబు విస్ఫుర త్తరణిబింబ
మందలి తులసీదలారుణకుసుమాళి
మరకతమాణిక్యమయనలినము

గీ. గాఁ దదీయాంతరమ్మున గమల నెనసి
యున్న దేవుం డితం డిదె నిన్నుఁ బ్రోవ
వచ్చియున్నాఁడు నీరతి మెచ్చినాఁడు
వినుతగుణసాంద్ర దామరవేంకటేంద్ర.

సీ. కలధౌతరేఖకానలయి తేంద్రోపల
పీఠము నిర్ఝరీవృతనగేంద్ర
మప్పీటపై నొప్పు గప్పురామని మించు
పేరియకొక్కండకు వెలయుశిరము
దానిపై నెఱరంగు లీనురాంకవవధ
ధాతురాగస్ఫురద్ధరణితలము
ఆమోద మరకతకోమలదీప్తుల
నలరారు తులసీదళాళి కవని

గీ. యది నిరంతరకుసుమప్రగర్భ మగుట
నిత్యమాధవసంబంధనియతి నొదవె
నిదియు నీమహిమోన్నతి గదర సుగుణ
వార దామరతిమ్మభూవరకుమార.

సీ. అనుదినం బరుణోదయమున గజేంద్రమో
క్షణపఠనం బీవు సలుపునపుడు
సిరిమగఁ డేరీతిఁ గరిఁ బ్రోచెనని మదిఁ
దలఁపగ నవ్వేడ్కఁ దెలుపఁ గ్రింది
కరిపీట కరియుఁ బైఁ గననగు రెండవ
యది కుంభముగ నందుఁ బొదలుతులసి
కారుణకుసుమంబు లంబులోడనలగ్న
శైవలకహ్లారసమితి గాఁగ

గీ. నవ్యకుథకాంతి యాస్ఫాలనక్రియాత్మ
కరనఖద్యుతి గాఁగ నీ ఫరయు మనుచు
నెదుట నిలుచున్నవై కుంభుఁ డితఁడె సుమ్ము
వినుతగుణధుర్య వేంకటావనిపవర్య.

సీ. తనమోము నిగనిగ ల్దవిలి యిట్టటు సరి
గాలి నీడ్వఁగ స్వేయకళలు దొరిగె
నాలుగు తెన్నులై నడుమ మిక్కిలి కంది
యున్నరూప్యప్రాంతయుక్తపీఠ
ముదబంధుఁడు శోణకుథసమాస్తృతతదు
పరిపీఠభుజగారిపదములఁ బడి
ద్విజరాజ వీవును ద్విజరాజ నేనును
సరివాని శరణార్తి నరయఁ గీర్తి

గీ. యనుచు వేఁడుచు నున్నటు లరసి నగవు
నెరయ సాష్టాత్కరించెను నియతి నీకు
నీ వొనర్చినయారాధనావిధిఁ గని
వినుతగుణపాళి వేంకటావనిపమాళి.

సీ. పౌలస్త్య దురమున భంజించి చుట్టురా
మ్రోయురాయంచలమూక నొప్ప
పుష్పకమున భూమిపుత్రికతో నెక్కి
నలుప్రక్కలందును గొలుచు కొమ్మ
మొకముల ముఖకాంతిచకచక ల్వ్యాపింప
నరుదెంచురాఘవుఁ డనఁగ రజత
వేష్టితాంధఃపీఠవిలసదింద్రోపల
పీఠియం దరుణప్రవేణికాంచ

గీ. ద్రవమేయచ్ఛవిచ్ఛట లలమి పర్వఁ
గూరుచున్న సిరిపతి చెన్నారు నోర
శశ్వదార్జితపుణ్య విశ్వజనగణ్య
నీతినై పుణ్య వేంకటనృపవరేణ్య.

ఉ. ప్రీతుఁడ నైతి నీతెలివి వేంకటనాయక కాశి క్షేఁగునీ
తాతకు దర్శనం బొసఁగి ధన్యునిఁ జేసితి నిప్డు వచ్చి నిఁ
జేతు నటంచుఁ బీఠయుగనీలనగేంద్రముతోడ నాజగ
న్నేతయె యేతదాకృతిగ నిల్చె ప్రసాద మెసంగఁ జెంగటఁ

శా. తారాంకాభ్రసరిత్పరీవృత మదఃపీఠం స్వరూర్ధ్వస్థితం
పీఠీశోణకుథాబ్జభాపరిగతం సత్యం తత స్తత్పరే
దివ్యే దామ్న్యరుణప్రసూనతులసీపత్రప్రభౌ శ్రీహరి
ప్రత్యక్షౌ భవతః కి మత్రభవతః శ్రీవేంకటేంద్రప్రభో.

తారావృతాధరసమున్నతపీఠికాగ్రే
స్వారుణ్యవత్కుథసమాస్తృతపీఠతార్క్ష్యే
ఆరా దుపేత్య విదధాతి ముదం సదారో
నారాయణ స్తవ స దామరవేంకటేంద్ర.

శా. ఊర్ధ్వస్థాచ్యుతపాదసారసలసన్మాధ్వీద్యుషన్నిమ్నగా
పీఠా దూర్ధ్వగతా ద్విహాయ సుపథా ప్రాప్యాధరం పీఠకం
స్వస్థానాశ్రయ తత్పరాకన ఖలం తత్రైవ నానాదిశో
ధావంతీ న పునఃపపాత ధరణీ శ్రీవేంకటేంద్రప్రభో.

పాటువులు:

సిరి నెరిమించునెమ్మపురిఁ జెన్నగ నొదలఁ దాల్చి మేల్మిబం
గరు మొలనూలిగంట గలుగల్లున ప్రోయఁగ మోముఁదామరం
బిరునగ వొప్పఁ దల్లికడఁ జిందులు ద్రొక్కుచు నాడునల్లవే
ల్పు రహి నొసంగు నీకుఁ గలుము ల్దయ దామరవేంకటాధిపా.

క. కృష్ణుఁడు పదకమలనయ
జిష్ణుఁడు నరకాదిదైత్యజిత్వరకేళీ
ధృష్ణుఁడు భక్తశ్రీవ
ర్ధిష్ణుఁడు వేంకటనరేంద్రుఁ దిరముగఁ బ్రోచున్.

కంకతికావర్ణనము

చ. హిమకరకీర్తి వేంకటమహీరమణా కలధౌతదంతప
త్రములు ప్రదీప్తహంకృతిఁ బరస్పరము న్గలహించిచె...చె
య్యమరఁగఁ బట్టి నీసముఖమం దొగి నత్తగవెల్లఁ దీర్పఁగా
సమయనిరీక్షణక్రమము సల్పుచు నిల్చె నచంచలాకృతిన్.

చ. అనుపమరాజతద్యుతిసమంచితమై భవదీయసన్నిధి
దనరును దంతకంకతము తావకకీర్తులకుం దరంబుగా
క నొగిలి పుత్రి గంగ దలఁ గ్రక్కునఁ దాలిచి స్రుక్కి కొల్వ ప
చ్చినయజహత్స్వపాదహిమశృంగియ నాఁదగు వేంకటాధిపా.

ఉ. అర్ణవమేఖలావసన మై తగునీదుయశంబుఁ గాంచి దు
ర్వర్ణత నంటి వెండి మదవారణసద్ద్విజకంకతాప్తి స
ద్వర్ణము నంటి నిన్నుఁ గొలువంగ భవత్కరపాళిమై త్వద
భ్యర్ణము చెండె వేంకటధరాధిప సూరిజనోదయత్కృపా.

గీ. సారగురుబుధ మిత్రమందారమహిమఁ
దనరునీమేడఁ గని దివం బనుచు నుచిత
గతి రజతకంకతాకృతిఁ గవియు శశియుఁ
జొంకముగఁ గూడి నిలిచిరి వేంకటేంద్ర.

ఉ. దామరవేంకటక్షితిప తావకహర్మ్యము తావరీవెసూ
దామర పట్టి విట్టినుడి తప్పగునేని భవత్ప్రికాశమం
దేమర కెప్పుడు న్నిలుచునే రజతచ్ఛదిపట్టివృత్తిలీ
లామహనీయకంకతమరాళకులాగ్రణి యిట్లు లొద్దిక.

ఉ. దామరవేంకటేంద్ర సతతంబును నీమహనీయసద్గుణ
స్తోమము లెక్క వెట్టుటకుఁ జొప్పడు చొప్పగ నాత్మ నెంచువా
గ్రామకరంబు నాకలితకాప్యశిరోఘనకంకతంబు ల
క్ష్మీమహితస్థితిం దగుఁ బ్రకీర్ణతదీయరథాళి వ్రేళ్లుగా.

సీ. దేవకి కలవసుదేవునకును మనో
రంజనముగ మధురం జనించి
యమునఁ దరించి న్యాయముగ యశోదకుఁ
బట్టియై సతులఁ జేపట్టి ప్రోచి
గోపసుతులతోడ గోపాలన మొనర్చి
సుర లుల్లసిలఁగ నసురులఁ ద్రుంచి
ధరమెత్తి ప్రజజనోద్ధరణం బొనర్చియు
వెడగైనకాళియు వెడల నడఁచి

గీ. తరణిజహ్రదంబు నిర్దోషతరముఁ జేసి
ప్రబలు శ్రీకృష్ణుఁ డెప్పుడు ప్రబలఁజేయు
నీమహైశ్వర్య మంతయు నేమ మమర
కృతినళినహేళి వేంకటక్షితిపమౌళి.

పారిజాతవర్ణనము

ఉ. నే నిలఁ బారిజాతమని నిక్కముగాఁగఁ బ్రసిద్ధిఁ గాంచితిం
దానును బారిజాత మఁట దైవతసూనము తప్పిదంచు జు
మ్మీనన యాయతాత్యరుణవృంతము పేరిటిదీర్ఘకోపముం
బూనెను శ్రీపురమారపదపూర్వక వేంకటభూమినాయకా.

శోణవృంతము పారిజాతకసూన మొప్పగు వేంకట
క్ష్మోణినాయక యత్తమామలఁ గొల్వ నేయ మరుంగునఁ
రాణ నొద్దిక మీఱి నిల్చిననల్వచెల్వ సముల్లస
చ్ఛోణిమాయతచిత్రకాంకనశోభమానముఖంబు నాఁ.

సీ. మహిఁ గలకొలఁకుల విహరింప సరసిజా
సనవాహనావతంస మొకనాఁడు
చనుదెంచి గతిగర్వమున మించు నిందలి
రాయుంచగమిఁ గని రాణమాట
వాసిగ సిరినడవడుపున నెందును
లేమి తెల్లము గర్వమేమి మనకు
నన విని సిరి యెందుఁ గన నగు నని భువి
వెదకుచు నీయింట వెలసియున్న

గీ. సిరిని వెరపున మైమాటిచెంత నిలిచి
కాంచునంచల సహచంచుకముఖము లనఁ
దనరు నీపారిజాతము ల్లైర్యనయవి
వేకనిస్తంద్ర ధామరవేంకటేంద్ర.

శ్రీపాస్య...వరదాస్యకృతిప్రసిద్ధ్యై
భూపారిజాత కుసుమోపధి రాజ ఏషః
వృంతచ్ఛలారుణమణీమయవేత్రధారీ
ప్రాంతస్థితః సపది వేంకటభూపమౌళే.

భాభాంతి పారిజాతప్రసవాః కురువిందదండసంకలితాః
హీరమయా స్తాటంకా ఇవ లక్ష్మ్యా వేంకటావసీరమణ.
భూపారిజాతమధునా సిక్తో య శ్శ్రీపతి స్త్వయా
భూపారిజాత మధునా వేంకటేంద్ర ధునోతి తే.
పాణౌ వేంకటభూపాల పారిజాతం తవాధునా
దానపత్రాంకనారోద్యన్ముద్రికేవ విరాజతే.
సిందూరపేటకాంత
స్సిందూరాకర్షణా త్తత్రేభ్యోయం
వృంతయుతపారిజాత
ప్రసవః శ్రీవేంకటేంద్ర పద్మాయాః.
వృంతాంచత్పారిజాతప్రసూనం వేంకటనాయక
సంధ్యాభ్రలేఖాగ్రలసత్కవిభ్రమదవిభ్రమః.

శ్రీచూర్ణకర్ణికా వర్ణనము

చ. ఘన మగుధైర్యలక్ష్మ్ము మును గాసిలఁ జేసితి విప్ప డీవు సే
యునియత హేమదానముల నొక్కటఁ జిక్కితి నంచు మేరు వి
క నను భవత్కటాక్షమునఁ గన్గొని రక్షణ నేయుమంచు వే
డొ్కను నిను బంగరుంగణికడొంకున వేంకటభూమినాయకా.

క. శ్రీవేంకటధరణీవర
తావకకరపద్మలగ్న తగణికరమ యీ
సౌవర్ణకణిక శ్రీచూ
ర్ణావళి తల్లగ్నరసపరాగమ తెలియ.

శ్లో. శ్రీచూర్ణద్రవముద్రిత
చంచత్కాంచనశలాలికా కనతీ
స్వావదనమరందమేదుర
పరాగలిప్తారవిందనిలయేవ.

కూర్మపురాణపుస్తకము

సీ. నల్లనివేగిసబల్లలు ప్రక్కల
జానగు నీలంపుఁ జరులు గాఁగ
నందంద పైపయిఁ జందనబిందువుల్
రహి నిగ్గు లీన్మగరాలు గాఁగ
నంతరాంతరముల నలరుపచ్చనితాళ
పత్రము ల్లాళువాపసిఁడి గాఁగఁ
గట్టినయెరపట్టుదిట్టంపుసూత్రము
కోణరత్నప్రభాస్ఫూర్తి గాఁగ

గీ. రమ్మసానువు గూర్మపురాణపుస్త
కచ్ఛలమ్మున నర్థనికాయములను
బంచి యిడకుండ ని ష్వేడ వచ్చెఁజుమ్మ
వినుతగుణసాంద్ర దామరవేంకటేంద్ర.

శ్లో. సభ్యాస్తే భగవత్కథాజలనిధిం మథ్నంతి సంవిత్సుధాం
యుక్త్యా కూర్మపురాణమందరధరం సంతుష్టచిత్తా బుధాః
శోణాంచద్గుణకర్ణారుణవపు స్సర్వాధిపప్రావృతం
సత్వం దామరవేంకటక్షితిపతే త్వం ప్రేరకః శ్రీపతిః.

ఉద్ధరిణె.

క. వెన్నని పచ్చని ఘుట్టపు
వన్నియపూఁతలఁ దనర్చు పాఁపదొర యనఁ
జెన్నగుఁ బొన్నధరణియ
పన్నతగుణవేంకటేంద్ర సద్గుణసాంద్రా.

ఉ. పన్నగ నీవు భూధరము భారముచే భరియింపుచుండ నా
పన్నగరాజు సంతసిలి పచ్చనిపుట్టపువన్నియ లొయ్యి
జెన్నగ వెన్న మోచికొని శీఘ్రగతి న్నినుఁ గానవచ్చె నో
పన్నతకీర్తి వేంకటరసాపతి హాటకదర్వికోపరి.

క. వాసవిరథచోదకతా
భాసురకృష్ణాగ్రహస్తభర్మకశయ నా
భాసిలుఁ బసిఁడిగలంతిక
వాసవసమ వేంకటేంద్ర వరగుణసాంద్రా.

సీ. నఁటస్థలీలసద్వనజాలయూహస్త
వాస్తవ్యహాటకనల్లకి యన
విశ్వజనీనతావిశ్రుతమహిమయు
ద్భురజిత్కరస్ఫురన్మురళి యనఁగఁ
బద్మప్రబోధనప్రథమాన తేజస్క
భాస్కరప్రత్యగ్రభాను వనఁగ
పన్నతకాశ్మీరితాన్నపూర్ణాశయ
స్థలలసత్తపనీయదర్వి యనఁగఁ

గీ. దగి పసిఁడియుద్ధరిణె మించు దామరాన్వ
యాంబునిధిపూర్ణిమాచంద్ర యాదవేంద్ర
తరుణకరుణాకటాక్షవిస్ఫురణపూర్ణ
విభవవిద్యావినిస్తంద్ర వేంకటేంద్ర.

(చాటుసమస్యలు)

సీ. మేచకరత్నజిల్లోచనరోచులు
తేఁటిదాటులక్రియ దాటిదాటి
ఆభుగ్నరుచిరలంబాలకరుచులును
తేఁటిదాటులక్రియ దాటిదాటి
లలితపక్ష్మస్థలీలాంఛనప్రభలును
తేఁటిదాటులక్రియ దాటిదాటి
వికసితతాపింఛవిగ్రహద్యుతులును
తేఁటిదాటులక్రియ దాటిదాటి

గీ. యోఁచఁ బర్వసుపర్వసమాజమాన్య
మకుటకోటినీరాజితమహితపాద
యుగళుఁ డగుచిన్ని వెన్నఁ డొసఁగు శుభములు
దామరకుమార వేంకటధరణిపతికి.

సీ. నాళీకనిర్వ్యస్తధూళీధురీనట
త్సారంగలీలచేఁ జూకళించి
సామంతజనపాళిసంవర్ధితానూన
సారంగలీలచేఁ జూకళించి

మధ్యభాగస్ఫురన్మణిరశనారత్న
సారంగలీలచేఁ జొకళించి
సానుమదశినాథసంజాతమదమత్త
సారంగలీలచేఁ జొకళించి

గీ. పొగడికకు నెక్కుకురులుఁ జూపులుసు గట్టు
పుట్టము న్నడలుం గల్గి పొలుచు కడలి
పట్టి చూపట్టి మిమ్ముఁ జేపట్టి ప్రోచు
వినుతగుణసాంద్ర దామరవేంక టేంద్ర.

మ. భవదభ్యర్చితభార్గవీరమణశుంభద్రత్నపీఠాధరో
ర్ధ్వావిలగ్నస్థితిపారిజాతతులసీపత్రాళి సేయుం దదా
స్యావిధుప్రాక్న్వసమాగమత్కమమిథోహాంపూర్వికాసంసద
ద్భవిభావర్యుపమర్దశంక నలరింప న్వేంకటక్ష్మాపతీ.

శిష్టువారివి ముగిసినవి.

ఉ. ఇందుసమాఖ్య వేంకటమహీరమణా రమణీయమై సదా
నందన మైనసౌధభవనంబున నిఘనపారిజాత మం
చుం దనరఁ బుధుల్ పొగడుచోఁ బెఱనాలుగుకల్పవృక్షముల్
పొందిక విన్కి వచ్చి కొలువుం గనె నాలుగుకల్పవృక్షముల్.

చ. అమలమణీమయాధరధరాతికనత్కమలాకరంబునఁ
గమలము నీదుమేడ యిటు గానియెడఁ డీగునే తదంతరా
ళమునకు నింద్రనీలజటిలం బగుకంబము పేరి తేఁటిమొ
త్తము లొకఁడై నృపాలమణి దామరవేంకటనాయకాగ్రణీ.

కాకిత వర్ణనము.

ఉ. ప్రాణసమస్తసాధుకవి దామరవేంకటనాయకేంద్ర నీ
పాణితలంబునం దగుకృపాణిక కాగిత మట్లు కానిచో
రాణఁ దతంతరాళలిపిరాజిమిషంబునఁ దిన్నగై కడుఁ
నాణెము లైనచాయలు ఘనంబుగ నొప్పనె దప్ప కెప్పుడున్.

సీ. శ్రీవేంకటేంద్ర భవతా పునరీక్షణాయ
సత్యవ్రతేన హృదయో నిహితోద్య దృష్టిః
వైతాన్యనుషంగమలినశ్రుతివర్ణనోష్మ
మీనోఽచ్యుత స్సలిపి కాగిత కైతవేన.

మంచెళ్ల వాసుదేవకవి.

ఈతఁ డాంధ్రశబ్దచింతామణినృత్తిని గంధవహమును రచించెను.

గీ. వసుధలోపల మంచెళ్లవారి యిల్లు
శారదాదేవి నాటకశాల యండ్రు
వాసుదేవుని కవితావిలాస మచట
ప్రోల బంగారుగజ్జెలప్రోఁత గాదె.

ఉత్పల విజయనరసింహాచార్యుఁడు

ఉ. వాయువశంబునఁ గృహము వంగెను దాడి పడెం బొలంబులో
మాయది గాని వేఱొకటి మాయది గాదది దేవరంచు నీ
రాయఁడు తాను దెచ్చుకొని రాయిడి వెట్టు న దెట్టికృత్యమో
మాయది దేసిరాజువరమంగపతీశ్వరమంత్రిచంద్రమా !

ఉ. కంచనపల్లికృష్ణయకుఁ గల్గినవైష్ణవసిద్ధి స్వాములఁ
వంచన చేసి తాను ప్రతివందనవాంఛఁ దలంచుమాత్రమే
పంచనఖప్రబుద్ధనఖపాళికి నక్కలజిత్తు లెంతయా
కాంచనశైలచాప శశిఖండకలాప శివా శివాధవా !

గీ. కాటుదోమల కెల్ల నుచ్చాటనంబు
మహిషములు పాలు పిదుకంగ మంత్రసిద్ధి
సై రభపురంధ్రికిని వీచుచామరంబు
చెలఁగు నిరుదండపచ్చిక సిండమండ!

డొల్ల పేల్ల పురాణకథ గూర్చుట

క. తప్పెను మూడిన దనుటకు
నిప్పటికి శిఖండిపార్థు లెదురయు రేపు
ల్లెప్పేటిరున గురునకు
మెప్పము పార్షదునకారుసూరగు విలువ.

గీ. బంధుకిరవది వద్దని పార్థివేంద్ర
జయము సేకూరు పాడుచేజెర్ల యసఁగ
ఎల్లజనములు రవరవం గొల్లు మసఁగఁ
బాపదళిరాజు పల్లెత్తి పలుకఁడయ్యె.

చంద్రశేఖరకవి

హత్తుగ రామభద్రునికటాక్షమ నాయెడఁ బట్టి కావ్యజృం
భత్తరధాటి మేటి ననుఁ బట్టఁగ దుష్కవిశత్రుఁ డోడు భూ
భృత్తులు చంద్రశేఖరకవీంద్ర యనఁ మనినాఁడ వీరరా
హుత్తుఁడ రెండువీథుల మహోద్ధతిఁ జొచ్చి కవిత్వపాటనో
న్మత్తతురంగి నెక్కి హురుమత్తులు చూపుదు రాయరాణువ.

కుప్పా ఆంజనేయశాస్త్రి

సీ. సచ్ఛాత్రులై బుధుల్ చనుదెంచినారని
నయనముల్ శ్రుతులకు నడపువార్త
శ్రుతులంత నావార్త నతిమోదసంపూర్తి
భుజశీర్షముల కెట్లో బోధ సేయు
నిజరూప ముప్పొంగ భుజయుగ్మ మాప్తుని
జానులదరిఁ జేరి సంప్రతించు
నీరీతిఁ దంతెల నిచ్చి యెవ్వానిదే
హంబు దా సాష్టాంగ మాచరించు

నట్టిసౌందర్యవారిధి నట్టిసుగుణ
గణ్య నచ్యుతరాజవరేణ్య వర్ణ్య
వేఱు వర్ణింపఁగలవారు లేరటన్న
నేను వర్ణింతు నని యూడ నెంతపాఁడ!

వారణాసి-సుబ్రహ్మణ్యశాస్త్రి

సీ. సోయగంబున సూనసాయకుం డగు సాటి
పౌరబడి తనువు గోల్పోవఁజేసి
నానంద మొదవింప నమృతాంశుఁ డగు సాటి
క్షీణింపకుండఁ బ్రవీణుఁడేని
దాక్షిణ్యమునను సీతాకాంతుఁ డగు సాటి
యల సాధ్వీ గానల కనుపఁడేని
నర్థుల కిడునెడ నంబుదం బగు సాటి
గర్జించి మనములఁ గలఁచఁడేని

యనుచుఁ బొగడొందు మీర్జాహ్వయాంకితుండు
మహిత సౌజన్య సౌలభ్యమాన్యతముఁడు
సతతబుధజనసత్క్రియాచరణయుక్తి
ధన్యుఁ డచ్యుతరామరాజన్యవిభుఁడు.

తుర్ల - జోగయ్యకవి

శ్లో. కవిత్వే వాదిత్వే రిపుజనమదోద్రేకహరణే
ధనిత్వే దాతృత్వే బుధపరమనోరంజనవిధౌ
ప్రభుత్వే భోగిత్వే భగవతి చ సద్భక్తివిషయే
నరేంద్రస్యాత్తుల్యో నహి జగతి మీర్జాక్షితిపతే.

మెప్పెర్ల - తిరుమలాచార్యుడు

శ్లో. జ్యోతిశ్శాస్త్రచమత్కృతిప్రకటనార్థం యామి రాజ్ఞాంసభాం
నోగచ్ఛా మ్యుదరంప్రతి ప్రతికలం కుత్రాపి యం భూపతిం
శ్రీమన్నల్లపరాజవంశతిలకే మత్పోషణార్థం స్థితే
నీలాద్రిక్షితిపే సమస్తవిదుషాం దారిద్ర్యవిధ్వంసిని.

వడ్డిపర్తి - మంగయ్యకవి

సీ. సౌమ్యాస్యమున కుద్ది చంద్రుఁడె యందుమా
వృద్ధికీయంబుల వెలయుచుండె
సౌందర్యమున కుద్ది కందర్పుఁ డందుమా
యంగవిహీనుఁడై యలరుచుండె
ఘనవదాన్యత కుద్ది కర్ణుఁడె యందుమా
నీచకులంబున నెగడియుండె
వరధైర్యమున కుద్ది స్వర్ణాద్రి యందుమా
మానవాగోచర మగుచు నుండె

నిట్టిగుణములు గలుగువా రెట్లు సాటి
యవని నల్లపరాజవంశాబ్ధిజాత
రామరాజబహద్దురరాజమణికి
యుక్తి గాదు వచోతిశయోక్తి గాదు.

వజ్ఝల-బుచ్చన్న శాస్త్రి

మ. భువనాతీతమనోజ్ఞరూపిణి సభాభూషాయమాణక్రియా
స్తవనీయస్ఫుటవాగ్విలాసిని సుధాధారాసారమా
నవహృద్వర్షిణి మామకీనరసనానవ్యాసనాసీన నా
కవితాకామిని నాదరింపవలదా గాఢానురాగంబునన్.

శా. తేజోరాశి దివాకరాన్వయమునన్ దేదీప్యమానుల్ మహా
రాజశ్రీపదమూలబీజహితమిశ్రాప్రౌఢనామాంకితుల్
రాజత్కీర్తిధురంధరుల్ గలిగి రార్షగ్రంథసంపాదనా
నైజుల్ నల్లపరాజువా రనఁ దునిన్ రాజన్యరత్నంబులై

చం. నవకవితాసుధారసము నల్లపరాజకులామరావతీ
భవబుధరాజనందనులు పర్వ సభన్ గవిరాజపోడశ
ప్రవణకళానిపానదృఢపాన మొనర్చుటచే జరామృతుల్
గవయనిదేహధారు లయి ఖ్యాతి వహించిరి విక్రమంబునన్.

వేదుల-సూర్యనారాయణశాస్త్రి

శ్లో. రాజా నల్లపరాజవంశతిలకో మిశ్రాయశోలాంఛన
శ్శ్రీమానచ్యుతరామరాజవిభురా ట్రాజన్యచూడామణిః
ఆశానాం పరిపూరణేవ హృదయం వాచాం నికాయై శ్శ్రీతిం
సౌందర్యేణ వికాసయంశ్చ నయనే జాగర్తి చంద్రో యథా.

నరసింహ భారతీ స్వాముల వారు

గీ. పైఁడిగిన్నెను సుధ నుంచి పాలు పితికి
యుంగరపుఁ బ్రోవేలఁ గలయంగ రంగలించి
తొడలె పాన్పుగఁ దగునట్లు పడకమార్చి
బుగ్గపై గిల్లి పాడుచు నుగ్గు పెట్టి
పెంచెఁ గాఁబోలు భారతి పిన్ననాఁడు!
గాక యుండిన వాక్సుధాగరిమ గలదె!
అమలనల్లపరాజవంశాబ్ధిచంద్ర!
సత్యకీర్తి! సీతారామచంద్రమూర్తి!

దీనికి రాజుగారు చెప్పినవి.

క. విన నింపు గలుగుఁ దొలుతను
వినినంతనె రసముఁ గ్రోల వేడుక కలుగుఁ
వినియును గనియును దనియదు
మనమది నీకవనమహిమ మానివ రేణ్యా.

క. అంద మగునీదుసుకవిత
చందము మది నద్భుతంబు సంధించెను నా
వందన మిదె గైకొమ్మా
నందీశపదాబ్జభృంగ నరసింహాయతీ!

వకీఁ - అప్పలనరసింహకవి

మ. అలభోజప్రభుదర్శనంబునను గావ్యంబుల్ రచింపంగ నే
ర్పు లెలర్పఁ లలి గల్గు నందురు గవీంద్రుల్ తత్ప్రివాదావళుల్
దలఁపఁ సత్యములో యసత్యములొ దెల్పంజాల నీలాద్రిభూ
ఫలలామ్ము స్మరియించునంతనె కవిత్వం బొప్పగా నొప్పెడిఁ.

మ. ప్రీతి నజ్ఞప్రభు నిత్యకాంచన సమాశ్లేషాభిషేకోత్సవ
స్థితికన్న గడుశ్రేష్ఠమై బరఁగునీతిప్రాజ్ఞ నీలాద్రిభూ
పతిసూత్రాదరణంబు జ్ఞానరహితవ్యాపారిణీభోగసం
గతికన్న సరసాంగనాజనకటాక్షుంబే యువామోదమా.

సీ. శ్రీకరా వినుతగుణాకరా శాత్రవ
భీకరా ప్రాకటాస్తోకవిభవ
సుందరా మణిమయమందిరా సంతతా
నంద రాకేందుపుణ్యాయశ శుభద
పావనా శ్రితమానవావనా సజ్జన
భావనాళీకమిత్రా వరగుణ
భాజనా మృష్టాన్నభోజనా విలసత్ప్రీ
యోజనా కవిజనభోజసదన

గానవిద్యానిపుణ ! వైద్యగణితలక్ష
ణాంధ్రగీర్వాణయవనవిద్యాప్రవీణ !
రక్షితాఖిలదీన ! మిత్రాప్రధాన
బిరుద ! వేంకటనీలాద్రిధరణినాథ !

సీ. రోగపూరితులు నీరోగు లౌదురు గదా
మీవైద్యశాస్త్రప్రభావమునను
జ్ఞాన హీతులు సుజ్ఞాను లౌదురు గదా
మీజ్ఞానమహిమప్రమేయమునను
ధనహీను లత్యంతధనికు లౌదురు గదా
ధన్యప్రాప్తసంప్రీతివలన
రసహీను లైనను రసికు లౌదురు గదా
రసికకథాసుధారసమునఁ

గానఁ జేరితి మీాసన్ని ధానమునను
రోగ మెడఁబాపి జ్ఞానంబు రూఢి నొసఁగి
దీనతను మాన్చి రసికతాధీనుఁ జేసి
యెలమి నేలుము నన్ను నోనృపకుమార.

రా మ క వి

సీ. వెలిబట్టు వెలిబెట్టు వలిగట్టు తలకట్టు
బలుచట్టు పలగొట్టు వాలుగుట్టు
కలమించు చెలినించు కలయించు నలయించు
విలుగొంచు బలుఁగ్రుంచు విభునిసంచు
మగరాలు తొగరాలు నగజూలు తొగజూలు
వగరేలు దగ నేలు వానిడాలు
సరిపారు దరిజీఱు దరిదూరు నరిఁజీరు
సరిమీఱు నెఱవీరు సన్నతీరు

నగనగేశ్వర శారదనారదౌఘ
శారదానారదామృతపూరదరద
దరదరత్కుందవిస్ఫూర్తి త్వత్కీర్తి
రమ్యగుణసాంద్ర! నీలాద్రిరాజచంద్ర!

సీ. శేషశై లోత్తుంగ శేషఫణాకదం
బము మగతాలకంబంబు గాఁగ
బరమసంపత్పూర్ణ పరమహీనాథపూ
స్నమితి బల్రతనంపుఁబ్రబమిద గాఁగ
సమితసంపద్గర్వ విమతపరంపరా
స్ఫూర్తి తైలా క్తసద్వర్తి గాఁగ
దావకీలిస్ఫురత్తాపకీనప్రతా
పంబు ప్రకృష్టదీపంబు గాఁగ

పద్మజాండోర్ధ్వఖండ మన్పటుళరావ
ముంచి మీకీర్తికాంత భాజీంచినట్టి
కజ్జలము సుమ్మ గగనభాగమ్ము నమ్మ
రమ్యగుణసాంద్ర ! నీలాద్రిరాజచంద్ర !

సీ. నపరసవిస్ఫారనాటకాలంకార
సాహితీపరిపూర్ణశక్తిశాలి
హృద్యానవద్యాంధ్రవిద్యావినిర్మిద్ర
పాండిత్యకౌశలీపరివృతుండు
పారశీకవిశేషభాషాచమత్కార
బంధుర ప్రతిభాధురంధరుండు
ప్రకటశస్త్రగజాశ్వరత్నాదికానేక
శాస్త్రపరీక్షావిచక్షణుండు

పృథుతరాటోపకవితకీర్తిప్రతాప
కాంతిపూరితసకలదిగంతరుండు
విత్తవితరణనిర్వ్యక్రవిక్రమాది
రమ్యగుణపాళి నీలాద్రిరాజమౌళి.

మిక్కిలి - మల్లయ్యకవి

ఉ. ఎట్టి సువంశమందు జనియించిన నట్టిగుణాళి మీఱి చూ
పట్టినమానవుం డొకరిప్రాపునఁ బూజ్యతఁ గాంచుఁ గానఁ దా
నెట్టన వీణదండ మొకయించుక తుంబిఫలంబు లేక గ
న్పట్టునె రమ్యమై గుణగణాకర వేంకటరాయశేఖరా!

(శిథిల మగుపండితరాయశతకములోనిది)

చాటుపద్యమణిమంజరి

రాజప్రశంసాస్తబకము

విక్రమార్కుఁడు

సీ. ఉదయతాళం బెక్కి యుట్టిచేరులు గోసి
శూలాలపాతఱి గూలవై చె
...గ్ని నుతికి యప్పాతాళకేతుపుఁ
దెగటార్చి శశిలేఖఁ దెచ్చుకొనియె
బేతాళు బంధించి బిలకన్య పాపకుఁ
దనమేనికండలు తఱిగి మేపె
సైతాణినగరంబుఁ బరువడి సాధించి
గుళికసిద్ధునిఁ బట్టి గోళి చేసె
రసకూటమున కేగి రణతాంబరములోని
గవి నున్న సింహాము గజము దునిమెఁ
గన్నంబులో నెరకాలునితలఁ ద్రుంచి
పాములమొగ్గని పంత మడఁచె
జడియక పాలంక బడి సదాశివునిచే
నసితాతపత్రంబు లందుకొనియె
కౌద్దాసురునిఁ జంపి రయమున నింద్రుచేఁ
గనకంపుఁబు త్తడిగద్దెఁ దెచ్చెఁ
గంతరక్తంబునఁ గాళికి విందిచ్చి
యరయ హోమాగ్నికి నాహుతయ్యెఁ
జిత్రకంకాళిచే సింగినాదముఁ గొని
మొఱవెట్ట మృత్యువు ముక్కుఁ దునిమె
యోగవాగాలు కంబము నొనరఁ దాల్చి
చెప్ప నరుదుగ లోకప్రసిద్ధుఁడయ్యె
నెన్ని చూడంగ నిటువంటి వెన్ని లేవు
విక్రమార్కుండు చేసిన వితరణములు.

సీ. భరతునిలాగునఁ బరశురాముని రీతి
రంతిదేవునిభంగి రాముఁవలెను
నంగునిరేఖ యయాతిభావంబునఁ
బృథువిధంబున భగీరథునిమాడ్కి
గయులీల మాంధాతకైవడి నంబరీ
షునిరూఢి శశిబిందుసోయగమున
శిబిపోలిక మరుత్తుచెలువున నంగుని
కరణి సుహోత్రునిగౌరవమున

గీ. సగరువెరవునఁ బురుకుత్సునరణి నలుని
రమణ నర్జునక్రియఁ బురూరవునిచంద
మున హరిశ్చంద్రు తెఱఁగున వినుతి కెక్కి
సాహసాంకుండు వసుమతీచక్ర మేలె.

క. పొడగన్నంతనె వేయును
నుడివినఁ బదివేలు నగిన నూర్వ్వేలు మనం
బొడఁబడ మెచ్చినఁ గోటియు
నడిగెడివారలకు విక్రమార్కుం డిచ్చెఁ.

సీ. ప్రకటప్రతాపాతపముచేత వైరుల
కన్నులఁ జీకట్లు గ్రమ్మఁ జేసి
ఖడ్గహాలాహలగరిమచే నహితుల
సమ్మతాశనులఁ గాఁగ నలవరించి
సలలితసతీకీర్తిచంద్రికఁ బగతుర
మనసులతాపంబు మట్టుకొలిపి
సముద్రగనారాచశరవృష్టి విమతుల
తనువులఁ జెమటలు దనువు గొల్పి

గీ. చిత్రచారిత్రవిక్రమశ్రీ వహించి
సాహసాంకమహీపాలచక్రవర్తి
జలధివలయితవసుమతీచక్రవర్తి
చండభుజదండకలితుఁ డై యుండు నంత.

సీ. నవరత్నభూషణాగారతరణభూమి
విలసిల్లుకల్యాణవేది గాఁగ
దళితకుంజరకుంభకలితమౌక్తికరాజి
రమణీయసేసాక్షతములు గాఁగ
సమరసంక్రీడనసందర్శనాగత
సురకోటులును బెండ్లిదొరలు గాఁగ
బహువిధజయతూర్యబహులనిస్వనములు
రమ్యమంగళతూర్యరవము గాఁగ

గీ. నుచితకాలజ్ఞుఁ డగుభట్టి యొజ్జ గాఁగ
సచల (వీర) ప్రతాపాగ్ని సాక్షి గాఁగ
విజయలక్ష్మిసమేతుఁ డై విలసనమున
సాహసాంకమహీపాలచంద్రుఁ డొప్పె.

సీ. బలమునఁ జలమునఁ బ్రాణరక్షణమున
భీము భీమాగ్రజు భీమగురునిఁ
జెలువున సంకల్పసిద్ధిఁ దేజంబునఁ
బద్మారిఁ బద్మజుఁ బద్మమిత్రు
శివభక్తి మూర్తి విశిష్టదానంబున,

—— (పాఠము) ——

అర్థిభ్యః కనకస్య దీపకపిశా విశ్రాణితా రాశయో
వాదే వాదవిషాణినాం ప్రతిహతా శ్శాస్త్రోక్తగర్భా గిరః
ఉత్ఖాతప్రతిరోపితై ర్నృపతిభి శ్శాలై రివ క్రీడితం
కర్తవ్యం కృత మర్థితా యది విధే స్తత్రాపి సజ్జా వయమ్.

ప్రతాపరుద్రచక్రవర్తి.

సీ. పూర్వాపరాద్రులు పొలిమేరలై యుండ
నేరాజు జగమెల్ల నేలఁ గల్గె
లక్ష్మింపఁ దొమ్మిదిలక్షలవిలుకాండ్రు
నేరాజుబలములో నెలమిఁ గలరు
ధరణి డెబ్బదియేడుగురు నాయకోత్తము
లేరాజు సేవింతు రిచ్చగించి
దాక్షిణాత్యుల నెల్లఁ దఱిమి జయస్తంభ
మేరాజు నిల్పె రామేశ్వరాన

గీ. నతఁడు కాకతివీరరుద్రావనీశుఁ
డమ్మహారాజు చెప్పంగ నలరె ధాత్రి
రాజశేఖరుఁ డెంతయు రమణతోడ
జగముఁ బాలించు భూలోకచక్రవర్తి.

మైలమభీమన.

ఈతనిపేరఁ గల్గుపద్యములు ("గరళపుముద్ద——" ఏఱువభీమ-) వే(లే)ములవాడభీమకవికృతములుగాలక్షణగ్రంథములందుదాహరింపఁ బడినవి. ఈక్రింద నుదాహరింపఁబడుపద్యము లెల్ల నొక్కవరుసలోనివే

యగుటచే నొక్కరిచేతనే (భీమకవిచేత) రచియింపఁబడిన వనుకొనెదను. భీమకవిపద్యములు నల్లసిద్ధి, సాహిణిమారన, చాళుక్యచొక్కభూపతి, కళింగగంగు(చోడగంగఁడు) తెలుంగాధీశుఁడు, మైలమభీముఁడు ననువారికిఁ బ్రస్తుతించినవి యగుటచేత- నాయందఱు సమకాలమువారు కాఁదగుదురు. భీమకవినిగూర్చి "ప్రబంధరత్నావళి" పీఠికలోఁ గొంత విస్తరించిచర్చించియున్నాను. విజయనగరసంస్థానపుఁబ్రభువు లగుపూసపాటివా రీమైలమభీమునసంబంధు లఁట ! ఈతఁడు ఏలేరు, కసిమి, వేంగి, కళింగలను జయించినట్లు పద్యములం దున్నది. ఏఱువభీమ మైలమభీమ పదము లొక్కనిపేళ్ళే. ఏఱువవంశమున నల్లభీముఁడని ఎట్టిభీముఁడని యిద్దఱు భీము లున్నారు. అందొకఁడు మైలమభీముఁడు గాఁబోలును.

ఉ. యాచకఖేచరుండు సుగుణాంబుధి మైలమభీమఁ డీల్గినఁ
జూచి వరించె రంభ, యెడఁజొచ్చెఁ దిలోత్తమ, దారి నిద్దఱిఁ
ద్రోచె ఘృతాచి, ముగ్గురుకు దొడ్డడిక్కయము పుట్టె నంతలో
నాఁచుకుపోయె ముక్తిసతి నవ్వీరి యద్దశఁ జూచి నిర్జరుల్
నోఁచినవారిసొమ్ము లవి నోమనివారికి వచ్చునే ధరఁ.

[ఇందలి కడపటి చరణము నాచనసోముని యుత్తరహరివంశ మందును గలదు.]

చ. అహితులఁ దాఁకి పోరునెడ నంబుధి కల్గిననాఁటిరాము గో
గ్రహణమునాఁటిపార్థు గదఁ గౌరవు నేసిననాఁటిభీము నా
గ్రహ మెసఁగం బురత్రయముఁ గాల్చిననాఁటిలలాటలోచనున్.
మహి నుపమింపఁగాఁ దగునె మైలమ భీమునిభీమవిక్రమున్.

ఉ. పన్ని తురంగమంబునకుఁ బక్కెర వెట్టినవార్త హేరిచే
విన్న భయంబునం గలఁగి వీసరనాడును చక్రగోట్టమున్

మన్నియపట్టణంబులును మక్కొన వేంగి కళింగ లాదిగా
నిన్నియు నొక్కపెట్టిగసె నేఱువభీమన్నపాలుధాటికిఁ.

క. అరివరు లేఱువభీమని
పొరువున మనలేరు చిచ్చుపొంతను వెసనై
తెరువునఁ బెసరై జూదరి
సిరియై రేనెట్టుక్రింద జిల్లెడుచెట్టై.

ఉ. ఆలములో నరాతులకు హమ్మని మారొక్కనవచ్చునే మహా
కాళికి శూలికిఁ బ్రళయకాలపుగాలికి రాఘువేంద్రుబా
ణాళికిఁ బట్టినాయకునఖాళికి మత్తగజేంద్రవైరిదం
ష్ట్రాళికి దావపావకశిఖాళికి మైలమభీముఁ డాల్గినఁ.

ఉ. నేరుపు బ్రహ్మఁ జేరె నిజనిర్మల తేజము సూర్యుఁ జేరె నా
కారము కామునఁ జేరె నధికం బగులక్ష్మి యనంతుఁ జేరె గం
భీరత వార్ధిఁ జేరెఁ గలపెంపు కులాద్రులఁ జేరెఁ గీర్తి దా
నూఅట లేక త్రిమ్మఱుచు నున్నది మైలమభీముఁ డీల్గినఁ.

చ. గరళపుముద్ద లోహ మవగాఢమహోశనికోట్లు సమ్మెటల్
హరునయనాగ్ని కొల్మి యురగాధిపుకోఱలు పట్టుకార్లు ది
క్కరటిశిరంబు దాయి లయకాలుఁడు కమ్మరి వైరివీరసం
హరణగుణాభిరాముఁ డగుమైలమభీమనభుడ్గసృష్టికిఁ.

మ. తెరలంబోతి నభంబు దాఁకినఁ బయోధిం జొచ్చినఁ శైలగ
హ్వారముల్ దూఱినఁ జిక్కభీముఁడు నృపవ్రాతంబుఁ బోనిచ్చునే
గరుడండై చని పట్టు మింటితుద నుగ్రగ్రాహమై చొచ్చి సా
గరమధ్యంబున మ్రింగుఁ బట్టుకొను సింగంబై గుహాంతంబునఁ.

క. ఆలమునఁ జిక్కభీముఁడు
వా లతివేగమునఁ బెఱికి వడి తుదఁ గవియ్య
బ్రేలిపడఁ బడుగు నేసెను ?
ఏలేరును గసిమి భైరవేశుం డెఱుఁగ.

ఉ. వీరగుణప్రతాపగుణవిశ్రుత! మైలమభీమ! నీయళం
భారభమానతారకరహారవిలాసము నీనికేతనం
భారభమానతారకరహారవిలాసము నీభుజార్గళం
భారభమానతారకరహారవిలాసము చిత్ర మిద్ధర.

ఉ. భండనభీమ నీయెదురఁ బాఱక నిల్చినశాత్రవుల్ బృహ
న్మండలపుండరీకపురనాకనివాసులు నోర్చినఁ బృహ
న్మండలపుండరీకపురనాకనివాసులు చచ్చినఁ బృహ
న్మండలపుండరీకపురనాకనివాసులు చిత్ర మిద్ధర.

చ. విదితగురుప్రతాపగుణవిశ్రుత! మైలమభీమభూప! నీ
పదిలపుఖడ్గధారఁ దెగి పాతినవీరుఁడు గోపురంబుపై
విదితసువర్ణరత్నమయవేదికమీఁదను నిల్చి కాంచు నౌఁ
బదిపదు లగ్నిహోత్రులను బన్నిరుసూర్యుల నూఱుచంద్రుల.

చ. అసమునఁ గాశికానగరమం దసువుల్ త్యజియించినంతనే
యసదృశ మైనకన్న గల దచ్చట మైలమభీమభూప నీ
యసిఁ దెగిపడ్డవైరులకు నంబకముల్ పదినూఱు లయ్యె నీ
యసికిని వారణాసికిని నంతర మెంత దలంచి చూచినఁ.

క. వసుమతిలోఁ జిరకాలము
మశకంబై మనుటకంటె మదకరికుంభ

గ్రసనం బగుసింహంబై
మసలుట యొకగడియ చాలు మైలమభీమా!

(అమృతనాథుఁడు) మాచయ బ్రహ్మఁడు

ఈతఁడు నాచనసోముని వసంతవిలాసకృతికిఁ బతి యని, యీ గ్రంథమందలి మొదటిపద్య మిది యని శ్రీరామకృష్ణకవిగా రుదాహరించినారు.

శా. శ్రీచన్నంగవక్రేవఁ గ్రొమ్మొఱఁగుల శృంగారపుందోటకుఁ
బ్రాచీనం బగుచున్న వింశతినఖప్రౌఢి సుఖాంభోధివే
లాచంద్రోదయ మైనదేవుఁడు కృపాలంకారచిత్తంబునన్
జూచుఁ మాచయబ్రహ్మధీమణిఁ గవిస్తోమైకచింతామణిన్.

ఈతనిఁగూర్చి చాటువు:—

సీ. కమలంబునకుఁ బుట్టి కమలంబుచుట్టమై
కమలంబు తననాభిఁ గాంచిగాక
గంగకు నుదయించి గంగ నౌఁదలఁ దాల్చి
గంగలో భువనంబు గలపి గాక
జలరాశి జన్మించి జలరాశి లంఘించి
జలరాశి బాణాగ్నిఁ జమరి గాక
వహ్నికి నుదయించి వహ్ని నెచ్చెలిఁ జేసి
వహ్ని ఖాండవముపైఁ బ్రాఁకి గాక
గీ. యూర్ధ్వకేవ్వారు నీతోడ నొరయువారు
బుద్ధితేజోరమాశౌర్యభూతియత్న
కాంతివిక్రమఖ్యాతిసంగతుల నలరి
ప్రాభవోదార! మాచయబ్రహ్మధీర!

హరిహరరాయలు

చ. హరిహరదేవ నీ వవినతారుల నద్భుతలీలఁ ద్రుంపఁగా
గరికరి వాజివాజి నవఖండవిఖండవిఖండధారలై
యరుదుగ నీదుహేతి జఠరాగ్నులఁ బర్వుచు నెప్పు డుండురా
ధరధర ధారధార ధరధార ధరాధర ధారధారలన్ (?)

ప్రౌఢరాయఁడు

సీ. సర్వసర్వంసహాచక్రవర్తికి భట్టు
ఘన మైననాయకాగ్రణికి భట్టు
రణసముద్భటవీరరాహుత్తునకు భట్టు
కనుపట్టుదాతరాయనికి భట్టు
ప్రియనయోన్నతి గలబిరుదురాజుకు భట్టు
సుచరిత్రుఁ డగుగృహస్థునకు భట్టు
సప్తసంతానాతిశాంతాత్మునకు భట్టు
గణుతింపఁ దగుమంత్రిమణికి భట్టు

క. కాక యత్యంతలోభవికారగరిమ
చటులదుర్భాషితానేకజనకరోరుఁ
డైనమేధావిహీనున కవునె భట్టు
లక్షణోపేంద్ర ప్రౌఢరాయక్షితీంద్ర.

పోతుగంటి - మైలాసేఁడు

సీ. బలిమిఁ బ్రతాపునికొలువునాయంకుల
కుంచెలు మాన్పినగురుభుజుండు
భువి దొడ్డమారెమ్మగవిని దూరుచు నర్గు

ప్రకటవిద్వేషినాయకులమగఁడు
ఎలమి డెబ్బదియేడ్గు రలరారఁ గొల్చిరా
రుద్రదేవుని యొద్ద భద్రగజము
పరతేర నందఱుఁ బాఱంగఁ గరిఁ ద్రోచి
హరిదంతిభీమాంకుఁ డనఁగఁ బరఁగి

గీ. ధరణిలోన వెలయుదండాడుగండాంక
భీమనృపతిపుత్ర పృథులగోత్ర
పోతుగంటిమైలభూపాల ! నీచేతి
హేతి కెదురు నిల్వ నెందు లేరు.

సీ. మానిసిగొండొద్ద మన్నె వేశ్యాభుజం
గాంకబొమ్మయదేవు నాజిఁ బరపె
నీసునఁ బైపడ్డ బోసంగికడదాఁకఁ
బరఁగ మంగయనేని భంగపఱిచె
పోరిలో మెఱయుకొండూరినల్లయరెడ్డి
... ... వెసఁ జీమలేటిబయల
నుప్పరపల్లొద్ద నుద్వృత్తిఁ బైపడి
ఢిల్లితురుష్కుల ద్రుళ్ళడంచె
ఢిల్లిలో దెలుఁగుబిజ్జలనృపాలుని గెల్చి
తావిశలకీర్తిధర్మగతిని నిల్పె ?

గీ. .....
భీమభూపాలసుతుఁడు తద్భీమబలుఁడు
వైరిగజభీముఁ డమితసత్ప్రియుండు
ఘనభుజాశాలి యగుపోతుగంటిమైలి.

సీ. ఢిల్లిలో సురధానుఁ డొల్లివేదిధరాది [?] (డల్లాయుదీ॰ధరా)
దృ(ధ్య)తుండు ప్రత్యక్షసాక్షి గాఁగ
మహనీయజయశాలి మలికినేమారుండు
జగదేకశూరులు సాక్షి గాఁగ
జగతిపై డెబ్బదేడుగురు నాయంకులు
నక్షీణబలయుతుల్ సాక్షిగాఁగ
సహజసాహసయుద్ధసన్నద్ధవరభటా
శ్రయమైనదాకోలు సాక్షిగాఁగఁ

తే. సూర్యవంశోదయఖ్యాతుఁ డార్యతెలుఁగు
బిజ్జలనృపాలు గెల్చెఁ దద్భీమబలుఁడు
వైరిగజభీముఁ డమితసత్యప్రియుండు
ఘనభుజాశాలి యగుపోతుగంటిమైలి.
ఈ యన కొడు కు .

సీ. మాయుఁ డే భాశోరమల్లసంహరణాంక
చాఁగు రే తెలుఁగుబిజ్జలవిభాళ
హాహా సముద్ధతాహవవైరిగజభీమ
మేలుమేలు కులపిశాలిగోత్ర
హోహోసతీక్ర్తిసముచ్ఛ్రితబ్రహ్మాండ
హాహేప్రశస్తదండాడుగండ
యువుర పాంబాదేశహాన్నబ్బవరగండ
బళి బేతిదంపభూపాలదళన

గీ. యనుచుఁ గొనియాడుదురు నిన్ను నర్థిజనులు
మగధమాళవనేపాళమత్స్యసభల

భీమభూపాల సత్పోత్ర పృథుచరిత్ర
విభవనాభాగ మైలభూవిభునినాగ!

ఉ. వల్లభ! భోగభాగ్యసురవల్లభ! చారువివేకశారదా
వల్లభ! నిత్యసత్యరఘువల్లభ! ధర్మవిచారద్రౌపదీ
వల్లభ! వాగ్విలాసఫణివల్లభ! కాంతివిహారశారదా
వల్లభ! చింతపల్లువురవల్లభ! అబ్బనృపాలువల్లభా!

మ. కదిలెన్ ఖండియరాయవల్లభుఁడు వేడ్కన్ దాడి యీధాత్రిపై
నదె ఛత్రం బదె చామరం బదె హయం బన్నన్ భయభ్రాంతులై
కదనోర్వీధరచాపచక్రధృతిగా ఖడ్గాదిశస్త్రాస్త్రముల్
చదరన్ వైచి తదీయవైరులు గిరుల్ సంప్రాప్తులై రక్కసే!

అతనికొడుకు

ఉ. భండన మాటపట్టు జయభామిని నెచ్చెలి చండవిద్విష
న్మండలి దేహరక్తములు మానక పానకముల్ గ్రసించు ను
ద్దండత డాకినుల్ నఖులు తక్కినభూతము లర్థి లిమ్మహిన్
ఖండియరాయవల్లభుని గన్న నృపాలకరాసివుత్రికిన్.

అతనియనుజుండు

సీ. ప్రతిపక్షసుందరీబంధుర స్తనముల
పసుపుఁబయ్యెదలకుఁ బాయు తెరువు
రిపురాయభామినీవిపులధమ్మిల్లంబు
విరులనెత్తావికి వీడుకోలు
శత్రవకామినీచటులనేత్రంబుల
కలికికాటుకలకుఁ గానివావి

యరిరాయభామినియారుణాధరముల
సొబగువీడెములకుఁ జుక్కకెదురు

గీ. చేసి నాకార ధాత్రి నీచేకతారి
వైరిగజభీమ వల్లభేశ్వరకుమార
ననజహిత తేజ ! కామినీజనమనోజ !
బహుతరాటోప ! సింగభూపప్రతాప !

ఈసింగమనేఁడే రావు (చౌసీతివరాల) సింగమనాయనిభావమఱిఁది

గజరావు - తిప్పరాయఁడు

సీ. యవనుల గెల్వఁడే యంపరాయలు చూడ
నెట్టైన గంబముమెట్టుబెట్టఁ
బరిపంథియోధులఁ బరపఁడే వాఁడిమై
నుద్దండవృత్తి కోనూరియొద్దఁ
గాటయవేమభూకాంతుసైన్యం బెల్లఁ
గొట్టఁడే యలగుండుగొలనికేవ
చమడపామాత్యుని సాచిగాఁ గొట్టఁడే
కొండవీ డాపెద్దకొండగడిని

గీ. బ్రబలరణరంగజయభేరిభాంకృతుండు
రాయచేకోలుగండధరాధిభుండు
రామ రఘురామ బలభద్రరామవిభుఁడు
దీప్రబలుఁ డైనగజరావుతిప్పభూనుఁడు.

సాహిణిమారన

సీ. జడలలో మిన్నేఱుఁ జంద్రరేఖయుఁ గల
యాతఁడీతండు నేమాదు రొక్కొ

నరవజ్రికవచంబు వజ్రాయుధము గల
యాతఁ డీతండు నేమాదు రొక్కొ
కోల్పోవుతనయుండు క్రోఁతిచెక్కెము గల
యాతఁ డీతండు నేమాదు రొక్కొ
చెలికుసింగిణివిల్లు సెలగోలయునుగల్గి
నాతఁ డీతండు నేమాదు రొక్కొ

శంభుఁ డాతండు శాశ్వతారంభుఁ డితఁడు
ఇంద్రుఁ డాతండు భోగదేవేంద్రుఁ డితఁడు
పార్థుఁ డాతండు సమరసమర్థుఁ డితఁడు
మారుఁ డాతండు సాహినిమారుఁ డితఁడు

అనవేమారెడ్డి

రెడ్డిరాజులలో నీతఁడు విఖ్యాతబలపరాక్రముఁడు. క్రీ. శ. 1370 ప్రాంతముల నున్నవాఁడు. రెడ్డిరాజ్యమునకు నద్దంకి రాజధానిగా నుండఁగా నీతఁడు క్రొత్తగాఁ గొండవీడుదుర్గమును గట్టించి తనకు రాజధానిగాఁ జేసికొన్నాఁడు. "కొండవీడుం రాజధానీం సవిచిత్రా మకల్పయత్। దృష్ట్వా త్వష్టా పి వైచిత్ర్య ద్యస్యామ భూస్సవిస్మయః" ఈతఁడు వెల్గోటి వెలమరాజులతోఁ బోరాడి రాజ్యమును బెంపు వెలయఁజేసినశౌర్యశాలి. ఈయన ననరాజధానీప్రశంసాత్మక మగు సమస్య:—

ఉ. ప్రేటున కాఱుతుస్కలుగ వేయఁగ జాలినరాయరౌతులుఁ
బోటరు లైనవీరభటపుంగవు లోయనవేమభూప! నీ
వీటను గల్గి యుండఁగను విగ్రహు లెంతటివా రెదుర్వఁగా
ఘోటకహాటకప్రకటకుంజరధాటికిఁ గొండవీటికిఁ.

ఉ. కాటమరెడ్డివేమఁ డవఘాటమహాద్భుతచండఖడ్గుఁడై
కాటమతేనికోట గొని గౌతమవాహిని దాఁటి పోయి యా
కోటల నున్న రాసుతులఁ గోమలులఁ దగఁ గొంచు వచ్చెఁ బో
ఘోటకహాటకప్రకటకుంజరధాటికిఁ గొండవీటికిఁ.

ఉ. ఘోటకభోటహాటకురుకొంకణసింధుమరాటలాటక
ర్ణాటకళింగవంగద్రవిళాంగవిదేహకరూళదుర్గముల్
సాటియె యన్న వేమవిభుఁ డేలినదుర్గ మైనయీ
ఘోటకహాటకప్రకటకుంజరధాటికిఁ గొండవీటికిఁ.

ఉ. ఎత్తినబీర మొప్పఁ గడునేపున వేమయయన్న వేముదం
డెత్తినవార్త విన్నఁ బరువెత్తుతలంపులె యెత్తుఁ గాని మో
మెత్తను తెప్పలెత్త గొడుగెత్తఁ బతాకము లెత్తఁగా మనం
బెత్తద శత్తరంబుమెయి నెత్తినభీతి నరాతికోటికిఁ.

శా: భద్రత్యాగగుణాయురాహవకళాప్రస్ఫూర్తిఁ గోదండసం
పద్వీక్షాకృతి నన్న వేమనృపతిఁ భాషింతు నీభూమి నే
భద్రేభాంతకు భానుపుత్త్రి భరతుఁ భాషాప్రియుఁ భార్గవుఁ
భద్రుఁ భాను భగీరథుఁ భవసుతుఁ భంగోద్భవుఁ భావజుఁ.

క. విని చెప్పకున్న దోషం
బని చెప్పినఁ గొండె మందు రది యెట్లన్నన్
నిసుఁ బొంది కీర్తికామిని
యన వేమనృపాల! దెసల కరిగెను జుమ్మా!

సీ. వీరనారాయణవిభుఁడు గొల్లైన యెత్తె
నేవంక దాడిగా నేఁగువాఁడో

రాజవేళ్యావిటరాజు తేజీ నెక్కి
వాహ్యాళిగా నెందు వచ్చువాఁడొ
జగనొబ్బగండండు సరసబంటులఁ జేర్చి
నేఁటఁ జుట్టుకో నెన్నినాఁడొ
కలియుగబేతాళఘనుఁడు ఖడ్గము పూనె
ధరలోన నెవనికై తలఁచినాఁడొ

గీ. యెఱుఁగరా దని వేగరు లెఱుఁగఁ జెప్ప
నీదుశాత్రవబలములు నిద్రలేక
తివిరి జడిసిరి నీఖడ్గతీవ్రధాటి
నతనుసమరూప! యనవేమనాఖ్యభూప!

సీ. సంహారభైరవచండబాహాదండ
డమరుడిండిమ (రవా) డంబరంబు
మందరక్ష్మీంద్రమంథానసంధాన
దుగ్ధాబ్ధిగాంభీర్యధూర్వాహంబు
నృహరి కంఠ కఠోర కహకహా ... ...
... ...

సీ. పావకపరమేష్ఠిపవనపారావార
పాకశాసనులు నీపాటివారు
కందర్పకాళ్యవీకమలాధిపతికర్ణ
కాలకంధరులు నీకరణివారు
యామినీశయయాతియాదోధిపతియక్ష
యమతనూభవులు నీయంతవారు
తపనతాటక? వైరితాలాంకతారాద్రి
తారకాంతకులు నీతరమువారు

గీ. శుద్ధిమతిరయగాంభీర్యవృద్ధిరూప
శాంతికరుణావితరభూతికాంతిభాగ్య
సారధనధర్మ తేజోతిశౌర్యధైర్య
భుజబలంబుల ననవేమభూపవర్య!

సీ. భరతభాషారాడ్భిదురభీష్మభుజగాధి
భూభేశభైముల పొల్పువాఁడు
మధుమారమిహిర మీనధవముద్గరమూఁగ?
భిన్మేరిమైత్రుల పేర్మివాఁడు
శకశాక్ర శిబిశీక (వకురీట) శుకశూక
శేషశైనేయుల సెలవువాఁడు
కరికాలకిరికీల కురుకూలకైస కేస
కైటభారాతుల కరణివాఁడు

గీ. స్థితికళావేష్టిజవసహ్యధృతిజయార్థి
తనుమనోజాతధైర్యసదన.....
.....దానవిద్యాయ బుద్ధివినుత
ఘనబలోపేతుఁ డనవేమజనవిభుండు

ఉ. ధారుణి రాణివాసిననితానను చున్నది యన్న వేముతో
మారుతభుక్కులాధిపుని మానఁగఁ గారణమేమికల్గెనో
... ... నారి యైనయా
నారికి నారియైనఁ బరనారులు నవ్వరె ముజ్జగంబులన్.

క. ఏపనికిఁ దగినమనుజుని
నాపని కనువంగ లేక యవనీశుఁడు దా

నోపనిమనుజునిఁ బంపిన
నాపని దాఁ జెతిచినట్టు లనవేమనృపా!

సీ. కర్ణాటభూపాలు కంఠహారముమీఁద
గురురాజు ముత్యాలగొడుగుమీఁద
హిందుదేశాధీశు నెల్లిజల్లీలందు
గాళ్ళేశు వజ్రాలగద్దెమీఁదఁ
బాంచాలభూపతి పట్టుపుట్టముమీఁదఁ
బాండ్యభూపతి వెండిభరణిమీఁదఁ
గాళింగభూపతి గంధసారముమీఁద
సౌరాష్ట్రవిభు చంద్రశాలమీఁద

గీ. నాడుఁ బాడు నటించును నవఘళించుఁ
బొంచుఁ దురలించుఁ గుప్పించు భూత్కరించు
సంతసంబున నీకీర్తిజలజనేత్ర
మానుషోపేంద్ర! యనవేమమండలేంద్ర!

పెదకోమటిరెడ్డి

ఉ. వీపున మోపెఁ గచ్ఛపము వెండి భుజంగమరాజు మస్తక
స్థాపితఁ జేసె నీవు వసుధారమణీ బెదకోమటేంద్ర! బా
హాపరిరంభగుంభసముదంచితఁ జేయుట యింత యొప్పనే
మోపరు లేమొయింగుదురు ముగ్ధలతోడివిహారధర్మముల్.

పెదకోమటి వేమారెడ్డి

ఈయనకు సర్వజ్ఞచక్రవర్తి యని బిరుదు. అమరుశతకవ్యాఖ్యా సాహిత్యచింతామణ్యాది కృతుల కీయన కర్త. శ్రీనాథకవిసార్వ్వభౌముఁ డీయన యాస్థానమున విద్యాధికారి. క్రీ. శ. 1404 మొదలు 1420 వఱకు నీతఁడు రాజ్యపాలనము చేసినాఁడు.

సీ॥ కపటకంఠీరవాకారనారాయణ
ష్వేళానినాదంబు గేలిసేయుఁ
గల్పాంతదుర్దాంతకాలభైరవభేరి
ఘమరుకోన్మాదం బడంగఁ జేయుఁ
బ్రళయకాలాభీలపటు ఘోరనిర్ఘాత
పటుపుటారావంబుఁ జటులపఱచు
కుహనామహాకాలకోలాహలోత్తాల
పాతాళనినదంబు భంగపఱచు

గీ. గండు మెఱుసినరిపుకోటిగుండె లవియఁ
జండగతి మ్రోయు నీరణోద్దండభేరి
జయరమాసంగ! రాయవేశ్యాభుజంగ!
యతులబలధామ! పెదకోమటన్న వేమ!

సీ. కానీనకాకోక కానీనకాకోక
కానీనకాకోక కాద్రవేయ
కాద్రవేయాధర్మ కాద్రవేయాధర్మ
కాద్రవేయాధర్మ కాలకాల
కాలకాలప్రాంగ కాలకాలప్రాంగ
కాలకాలప్రాంగ కారకార
కారకారగ్రాహ కారకారగ్రాహ
కారకారగ్రాహ గ్రాహగ్రాహ

గీ. గాహగాహాను గాహాను కైనధూమ
ధూమనాటీక నాటీకదురభిమాన
రమ్యగుణలోల! సంగడిరట్టపాల!
యమితగుణధామ! పెదకోమటన్న వేమ!

చ. ధరణియె బొమ్మరిల్లు వసుధావరపంక్తులు బొమ్మ లంబుధుల్
గురుగులు చక్రవాళగిరి కోట నభం బది సేనకోర ని
ర్జరగిరి గడ్డిపీట యినచంద్రులు మేటినివాళిపల్లెముల్
గురుతరపుణ్యు డైనపెదకోమటివేమనకీర్తికాంతకున్.

సీ. ఆచెంప నుద్దండ? (అచ్చంపువుద్దండ?) అనవేమపుర మును
గ్రామంబు తోరణ కట్టిరేని
ధరణికోటను గల్గుధనధాన్యవస్తువు
లరికట్టుకొని చూఅలాడిరేని
మునుకొని యభిమానముద్ద (?) భక్షింపంగ
సారెకు జేతులు చాచిరేని
అభ్యంజనము సేయునన్న గారికి [నన్న వేములు] దెచ్చు
నూనెలో జెప్పులు నూటిరేని

గీ. కణగి శత్రులు [విప్రులు] సేయునో గాత్యమునకు
నోర్చియుంటివి నీసాటి యుర్వి గలడె
[ఓర్చి కీర్తులు గాంచితి వుర్విలోన
నెన్న రాజులు సాటిరా రెవ్వరైన]
సమదరిపువీర రాజవేశ్యాభుజంగ!
అతులబలభీమ! పెదకోమటన్న వేమ!

కాటయవేమారెడ్డి.

ఈతఁడు కాళిదాసునాటకత్రయమునకు వ్యాఖ్యాత. కుమారగిరిచే గొండవీటిరాజ్య మేలించినవాఁడు. "నప్తాకాటయశౌరేః పౌత్రో మారస్య కాటనృపసూనుః। వీరాన్న పోతనృపతే ర్జామాతా జయతి వేమభూపాలః"—ఈయనభార్య కుమారగిరితోఁబుట్టువు. కుమారగిరి తనయవసానకాలమున నీతనికి రాజమహేంద్రపాంతదేశమును బాధ్యోషికముగా నొసఁగి యక్కడికిఁ బంపినాఁడు. తనయేకపుత్రిఁడగ

మృతినొందఁగాఁ నితఁ డారాజ్యమును దనయల్లుఁ డగువీరభద్రారెడ్డి కరణముగా నొసఁగి యాతనికి బాసటయై యక్కడ జీవితశేషమును గడ పెను. కుమారగిరి యనంతరము కొండవీటిరాజ్య మేలినపెదకోమటి వేమారెడ్డి కీయన విరోధి. పెదకోమటివేమునికిఁ జెల్లఁదగిన రాజ మహేంద్రరాజ్యము నీతఁడు పడయుట విరోధకారణము. శ్రీనాథుఁ డీతని 'మనుతుల్యుఁ' డనిప్రశంసించెను.

ఉ. మానుషదానమానబలమానితధర్మరమామనోజ్ఞ శో
భానుతభూతివిత్తములఁ గాటయవేమనఁ బోల్తు వానివి
వానివిరోధి వానివిభు వానివిపక్షుని వానియగ్రజు
వానిమఱింది వానిసుతు వానియమిత్రుని వానిమిత్రునిన్.

ఉ. ఓలి నరాతులం దునిమి నుగ్రతఁ గాటమరెడ్డివేమభూ
పాలుఁడు రాట్సభాపురభంగము చేసినభీమురీతి, నా
కాలపుఁబార్థివేశ్వరి జగంబును జాల నుతించుచుండఁగా
నాలిపరాభనంబునకు నంబుధి గట్టినరాముక్కైవడిన్.

అల్లయవేమారెడ్డి.

శ్రీనాథుని కాశీఖండము కృతిగొన్నవీరభద్రారెడ్డి కీతఁ డన్న. శౌర్యమూలమునఁ దమ్మునికి వచ్చినరాజమహేంద్రరాజ్యము నీతఁడు నిర్వ్యాకపరాక్రముఁడై పెంపొందించినాఁడు. క్రీ. శ. 1440 ప్రాంతముల దాఁక నీతఁడు కలఁడు. ఈతనిపయిఁ జెప్పఁబడినపద్యములు పెక్కులు. శ్రీనాథకవీశ్వరునివి:—

సీ. వివిధవిద్యోద్దండ విద్వత్కుముదకాండ
హరిణాంక! రూపనారాయణాంక!
నీతోగ్రకరవాల నిర్జితారిన్యపాల
నప్తాంగ! రాజవేశ్యాభుజంగ!
సకలమహీరాజ్యసంరక్షణోద్యోజ్జ్వ

కులశీల! గుజ్జరిదళవిభాళ!
భామాజనస్వాంతపరితోషణలతాంత
కోదండ! రాయచేకోలుగండ!

గీ. జయవిజయ జన్యకాంభోజహాయసమాజ
ఖురవిపాటనసంభూతకుతలరేణు
పటలనిబిడఘనధ్వాంతభరితభువన
విజయరఘురామ! అల్లాడవిభునివేమ!

సీ. ఖండేందుమౌళిపై గలహంసపాళిపై
గర్వారభూళిపై గాలుద్రవ్వు
మిన్నేటితెఱలపై మించుతామరలపై
మహిమంచునులపై మల్లరించు
జంభారిగజముపై జంద్రికారజముపై
జందనధ్వజముపై జొక్కళించు
ముత్యాలసరులపై మొల్లగ్రొవ్వీరులపై
ముదికల్పతరులపై మోహరించు

గీ. వెండిమల యెక్కి శేషాహి వెన్నఁ దన్ని
తొడరి దుగ్ధాబ్ధి ధిధి
నెఱతనం బాడి నీకీర్తి నిండి యహహా
విజయరఘురాను! అల్లాడవిభునివేమ!

తే. దండయాత్రాఘోషతమ్మటధ్వనులచే
గంతులు వేయించెఁ గప్పకొండ
కితవకాలాభీలకీలానలముచేత
నేలపొం గడగించెఁ బాలకొండ
ఆరట్టజాదట్టహాయదట్టములచేత
మట్టితూ ర్పెత్తించెఁ బొట్టునూరు
భూరిప్రతాపాగ్నిఁ బుటములు వెట్టించె
విద్వేషు లనఁ గళావెండిపురవు

గీ. అనఁగ నుతి కెక్కి తౌర కేళాదిరాయ
యరులపండునమండువాయవనహరణ
బళియధూళియమాళవబందికార
విజయరఘురామ! అల్లాడవిభునివేమ!

వీరభద్రారెడ్డి.

శ్రీనాథకవికాశీఖండము నీతఁడు కృతిగొనెను. రాజమహేం
ద్రము రాజధానిగాఁ గృష్ణానద్యుత్తరతీరముననుండి చీకటి, చిలకసము
ద్రపులదాఁక రాజ్యమేలినవాఁడు. ఈయనయన్న యళ్ళయవేమారెడ్డి
బహుసమర్థుఁడు. కొండపీడు రాజధానిగా నాంధ్రదేశ మేలినపెద
కోమటివేమారెడ్డికి వీరు విరోధులు. పెదకోమటివేమారెడ్డియుఁ దత్పు
త్రుఁడును స్వర్గస్థులయినపిదప శ్రీనాథుఁడు వీరి యాస్థానమునకుఁ
జేరెను. ఈయన పద్యములందును గొన్ని శ్రీనాథునివి కలవు.

సీ. జయ రాజవేశ్యాభుజంగాంక! నిశ్శంక!
యభ్యుదయంబు రాజాధిరాజ!
మంగళం భానతమండలీకరగండ!
సంకల్పసంసిద్ధి సమరవిజయ!
బ్రహ్మయు నరిరాయబసువశంకరముద్ర
వర్ధిల్లుగాయగోవాళబిరుద
మహి మించు రిపుచెంచుమలచూఱికారాంక
స్వస్తి కర్పూరనసంతరాయ

గీ. అంధ్ర(కర్ణాటకళింగ) సింధుయవనచో
వీరలక్ష్మీస్వయంవర వీక్షణోద్య!
భరణి పాలింపు మాచంద్రతారకముగ
విక్రమోన్నిద్ర! యళ్లయవీరభద్ర!

సీ. వృద్ధకచ్ఛపరాజు వీఁపు భగ్గనఁ దన్ని
ఫణిసార్వభౌమునిపడగ దన్ని
ధరణీస్థలముఁ ద్రొక్కి గిరులెక్కి వరవార్త
నగసతో నంభోధివరులఁ జూచి
యనిలమార్గము దాఁటి యినమండలము దూఁటి
శశి దూతి నక్షత్రసమితిఁ గేతి
ఘనశింశుమారచక్రముఁ ద్రిప్పి యబ్జాత
భవు మించి గోలోకశివ మడంచి

తే. యేకవిభవంబుతో నడ్డమాక లేక
పూర్ణవిధుగాత్ర నీయశోంబురుహనేత్ర
జగము లన్నియుఁ దానయై సంచరించె
విమతలయరుద్ర! యల్లయవీరభద్ర!

ఉ. భద్రమురుత్పీయాణగుణపౌరుషదానవినీతిశౌర్యసం
పద్ధీషిమప్రశస్తిగుణవర్ణితుఁ డల్లయవీరభద్రుఁ డా
భద్రకభద్రభద్రగజభద్రకభద్రకభద్రభద్రక
ల్పద్రుమవీరభద్రబలభద్రసముద్రసురాద్రిభద్రులన్.

సాగిబై చరాజు.

సీ. శూరత వైరిరాజులఁ గాని జిక్కున
ప్రేయవు మానగోవిందరాయ
అది లావు నిది ఘనం బనుదళంబులఁ గాని
చొచ్చి నఱ్కవు దివిచూఅకార
ప్రధనదక్షుఁడు మహాబలుఁ డగున్నృపుఁ గాని
యొఱయవు రాయరావుత్తమిండ
పటఖానుఖానాది బలుదుర్గములు గాని
కొన విలఁ బులియమారోఁకలుగండ

గీ. గండభేరుండ యుత్తమగండబిరుద
వీరకేదార రణరంగవీరభద్ర
నవ్యగుణహార సాగి గన్నయకుమార
బళిర బై చామమహాపాత్ర బవుచరిత్ర.

సీ. బహుముఖబ్రహ్మాండభాండంబు దివెగూసె
సంపూర్ణవీరరసంబు చమురు
భిమప్రతాపార్కబింబంబు తీరువత్తి
విజయసంగరభూమి వేఁటపొలము
పంచమహాశబ్దబంధంబు గంటలు
కరవాలభైరవాకార మంబు
మేటివైరులపాలిమృత్యువు చొప్పరి
సహజసన్నాహంబు శక్తి గాఁగ

గీ. రాత్రివగ లన కేప్రొద్దు రాజసమున
గంట వేటాడె దహితమృగములు సమయుఁ
గాంతిహిమధామ గండరగండనామ
శత్రునారాచ గన్నయసాగిబై చ!

సీ. నెరవుగాఁ బేరిననెత్తురువబ్బలు
గుఱుతుగా నంటినక్రొవ్వుపొరలు
మేపుపొట్టలమీఁద మెదలాడుఁ బేవులు
చెదరి చించినగుండె చేరుగుదులు
మూఁపైనతుప్పలు మాంసఖండంబులు
చరణముల్ కరములు శల్యములును
మొదలికి నూడినమూలుగుకొడుపులు
పవనంబు సోనిపచ్చితలలు

గీ. కందుకూరొద్ద భూపాలు కలసి మెసఁగ
ఘానమల్కాల గెల్చుటే ఘనము నీకు
బల్లసురథాణబిరుదసంపాదపాద
శత్రునారాచ గన్నయసాగిబైచ!

సీ. పులితలాటంబుకై కలహించుదా మెల్ల
మల్లయ్య నని (?) రేకు మడఁగఁ గొట్టి
నెతిగండభేరుండబిరుదుకై వట్టిన
వెల్లంకులను నాజి విఱుగఁ ద్రోసి
మునుక రక్తక్షేత్రమునకునై యొరసిన
యినుగంటి తిమ్మనియే పణంబి
బల్లెనుర్కాణపట్టుబిరుదముకై
సెట్టిపల్ రాఘవుచేత చెఱిచి

గీ. మతియుఁ దక్కినమన్నీల నురుము చేసి
మించె నీకీర్తి దిక్కుల మేదినందు
బల్లసురథాణబిరుదసంపాదపాద
శత్రునారాచ గన్నయసాగిబైచ!

శ. ఈసాగిబైచభూవరుఁ
డీసాగినమొదలు నర్థి లేచిరి సిరుల్
రాసాగి బలె మందినఁ
బోసాగిరి వైరు లింద్రపురికిని నమరుల్.

మ. సరసాగ్రేసర సాగిగన్నయకుమారా బైచభూపాల యి
ద్ధరణీ నీకరిగోరు చెల్లునఁట చిత్రంబా తలంవంగ ని
ర్భరతారుణ్యవయోవిజృంభ యగురంభానారిపాలిండ్లు నీ
యరిగో రెంతయుఁ జెల్లుచుండు నఁట జంభారాతిలోకంబువ.

శ్రీకృష్ణదేవరాయలు.

ఈక్రిందిసమస్య లొల్ల లక్ష్మీధరపండితునిచేఁ బూరింపఁబడినది. ఈతఁడు కృష్ణరాయని యాస్థానవిద్వత్కవి.

శ్లో. శ్రీకృష్ణక్షితిపాలదత్తమణిభి ర్విద్వత్కవీనాం గృహా
నానారత్నవిచిత్రకుట్టిమభువో రత్నాకరత్వం గతాః
అబ్ధిః కేవలవారిపూరనిలయ స్సంభావ్యతే సజ్జనై
రంభోధి ర్జలధిః పయోధి రుదధి ర్వారాన్నిధి ర్వారిధిః.

ఇదే సమస్యకుఁ బ్రాచీనతర మగువేఱొకపూరణము:—

శ్లో. అంబా కుప్యతితాత! మూర్ధ్ని విహితా గంగేయ ముత్సృజ్యతాం
విద్వ న్షణ్ముఖ కాగతి ర్మయి చిరం తస్యా స్థినాథా వద
రోషోత్కర్షవశా దశేషవదనై ఃప్రత్యుత్తరం దత్తవా
నంభోధి ర్జలధిః పయోధి రుదధి ర్వారాన్నిధి ర్వారిధిః.

సీ. చెడిపి రాలొత్తినయడుగుఁదమ్ములకును
గట్టుపయ్యెదఁ జించి చుట్టుకొనుచు
బయలైనకుచకుంభపాళులకును జంటి
శిశువుల మాటుగాఁ జేర్చుకొనుచుఁ
గసుగందులకు వడగాలికిఁ జాటుగాఁ
గచభరంబులు విప్పి కప్పుకొనుచు
పిడినతురుము నీవియడ్డాక సడలించి
చేలాంతము ముసుంగు చేర్చుకొనుచు

గీ. భానమల్కొనజీరులమానవతులు
చాటువరువున నీవు కల్బరిగ గొనిన
బ్రమసి దెసచెడి నలుగడఁ బఱతురౌర!
యూహవోపేంద్ర! కృష్ణరాయక్షితీంద్ర!

మ. అలలం బాతితి వేమి? కృష్ణ! పతిదేవా! కృష్ణరాయమ్మ
తలనాథుం డనివారితాన్న మిడఁగాఁ దద్బ్రాహ్మణాపోశనం
బులకుంబోయె నముద్ర(మగ్ర?) జీవనమిఁకం బూరించు నారాజు ని
ర్మలితాన్నోదకదానధారల విచారం బేల ప్రాణేశ్వరీ!

మ. నరసాధీశ్వరుకృష్ణరాయజగతీనాథా! భవత్కీర్తికిఁ
సురకల్లోలిని వీఁగి భర్గుని జటాజూటంబు ప్రాపించె నా
హరుఁడవ్వాహినివార్థిముంచుటభయస్వాంతాంగుఁడై పూనెనో
గరిచర్మంబు కపాలముఁ భసితముఁ ఖట్వాంగముఁ శూలమున్.

సీ. అమితప్రతాపబాలార్కవిస్ఫూర్తిచే
నదన గోల్పడియె నయ్యుదయశిఖరి
భేరీభణంభణాఘోరనాదములచే
వినుకొండ దురంబు విఱిగిపడియె
వాహినీసవుతాబు (?) వాహాముఖంబురా
లక్కయై కరఁగె బెల్లంబుకొండ
క్రూరరాహుతీక్ష్ణకులిశధారలచేతఁ
గొలసి చెట్టువగట్టుఁ గొండవీఁడు

గీ. కూలె బెజవాడ కంపించెఁ గొండపల్లి
పగిలెఁ గటకంబు గగ్గోలుపడియె ఢిల్లి
యేకధాటిగ నీవు దండెత్తినపుడు
కీర్తిరాయధారేయ! కృష్ణరాయ!

సీ. స్వచ్ఛశైలగురుచ్ఛచ్ఛాయచ్ఛాయాభి
నవసుధానిధిలాంఛనము నణంచి
శంభుశుంభద్బుజాస్తంభదంభస్తంభ
శాంభవీవిగ్రహచ్ఛవి హరించి

భానుకన్యా సా..... .

..... దతిమి

... ...

... ...

గీ. యెదురులే కెల్లచో జరియించుచుండు
నభ్రగంగాంబుశరదభ్రశుభ్రజలరు
హాభ్రముప్రియదభ్రమాదభ్రమహిమం
బబలు శ్రీకృష్ణరాయభూపాలుయశము.

సీ. .....తరాకాళీయ
ఘనశరాసనకళాకార్తికేయ
సగరహరిశ్చంద్రజననాయకన్యాయ
రక్షితసకలార్థరాజదాయ
కర్ణశకదనరంగస్థలగాంగేయ
(గాయకసుకవిప్రకాండగేయ)
వివిదార్థివాంఛితవితరణరాధేయ
... ...

సీ. జంభారిగంభీరరంభాకుచస్తంభ
సంభోగగరిమ నీసమరమహిమ
చింతామణ్యాకాంతసంతానసిద్ధాంత?
శాంతికరంబు నీసత్కీర్తి
ధాటీసమారంభ భేటీరణభేరి?
భేరీరవంబు నీభీమగరిమ
చండోగ్రవండమై ఖండించురిపువసి
ఖండించి వైచు నీ ఖడ్గధార

గీ. చంద్ర చందన మందార చారురుచిర
కుటిలగోక్షీర సురరాజ కంతనములు

నవఘుళించును నీకీర్తి యఖిలదిశల
కీర్తిరాధేయ! నరసింహకృష్ణరాయ!

అళియరామరాయలు.

క. సలకము తిమ్మం డనియెఁ
వలుబీజము నోయెఁ బ్రజలు బ్రతికితి మనఁగా
వెలసి నయొ రామరాయఁడు
ములు వుచ్చినచోటఁ గొఱ్ఱు మొత్తినభంగిన్.

విజయరాఘవరాయలు.

నాళీకభంగక్ర దతీప నదీనబంధుఃి
వత్రుత్రపో నవసుధావిభ వైకహేతుఃి
రాజా కి మిందురపి నాగ్యభిమానహారీ
రాజా పరం విజయరాఘవసార్వభౌమఃి.

బిరుదావళులు

విప్పర్లవారి బిరుదావళి

కాకతి ప్రభువుల సేనాధిపతు లగుడెబ్బదియేడుగురు నాయకులలో విప్పర్లవారి బిరుదావళి- స్వస్తిసమస్తసకల సామ్రాజ్యలక్ష్మీలక్షణాలంకార వీరగుణాభరణ విక్రమప్రతాప వైభవశృంగార సత్యహరిశ్చంద్ర శౌచగాంగేయ అన్నదానోడకదాన వస్త్రదాన సువర్ణదాన గోదాన భూదాన కనకదాన చింతామణి సకలవిద్యావిశారద నిజకులపార్థివవర్ధన కదనపూర్ణిమాసుధాకర బలవద్వైరి పొన్నయ మహీపాల గోధూమఘట్టన ఘట్టరయమాన దోర్దండమండన కొలని పుర మహీపాలకశిరఃకందుకక్రీడావినోద చిచ్చెటికోనయ కొత్త మాతంగఖండన ప్రమదరిపుకదనప్రచండ గండరగండ గండ

భేరుండ నిఖలజన ముఖఫలక శరణాగతవజ్రపంజర, స్వామిద్రోహ కులాంతక కీర్తికర్పూరపూరిత బ్రహ్మాండకరండ వేంగి చాళుక్య హన్యాలవోడుగండ బిరుదరాజభయాకర ఏకాంగివీర చోడకటక వజ్రప్రాకార సంగతిరట్టపాలక మానదుర్యోధన యేతాడిమాదినా యని తలగుండుగండ కాసలసోముని గర్వాపహరణ పట్టెలమల్లని ప్రాణాపహరణ దొడ్డవ భీమని దుర్గర్వాహరణ కొల్లూరి బేతీని హల్ల కల్లోల తిరుమల్లి నాయని దిశాపట్ట కొంగిమాయదేవుని కోలాహల అల్లుర్తి పురారి మానవర్థన చించెడి కొమ్మినాయని శిరశ్ఛేదన దాడిమల్లని తలగుండుగండ ఆర్యభీము సప్తాంగహరణ బొంటు నాగ దేవుని నిర్మూలన త్యాగనాగని దళవిభాళ వివిధ మణి ఖచిత కనక దండ కిరీట ధవళ చ్ఛత్రచ్ఛాయావలయవేదిత రాజ్యలక్ష్మీప్రసన్న చామరసమీచీన పీజితకరనికానీక శంఖునినద మూర్ఛిత రిపువాహినీ కర నిజప్రతాప మహిమానుకూల కరవాల భైరస గోకులమారి గోకుల దిశాపట్ట దుష్టగోకులమానమర్దన రణమున పెక్కండ్రు నాయకు లొక్కెత్తుగండ దివిచూరకార పులియమారోక్కలు గండ మండలీ కరభూమకేతు మండలీకరమకరధ్వజ కటకనిబ్బరగండ హత్తు ముప్పురగండ తెరసావంత భారమండలీకరగండ తనకేలు బిరుదంబున బుద్ధవర్మవంశవిస్తారక కమలగర్భచరణోద్భవ పరనారీదూర వంశ విస్తారక అభిమానకురునరేంద్ర భటకోవకరతే నాయకాంచాచ్ఛమ్మ వరరట్ల గోత్రపవిత్ర భటవిరోధికరతే నాయకాంచాచ్ఛమ్మ భట్టు వెడు రేపుమధ్యాహ్న పరిగళతె నాయకాంచాచ్ఛమ్మ దేవబ్రాహ్మణ భటక విదానసంపన్న శ్రీనారాయణదేవరకు యేడువేల గంగిధేనువుల సమ ర్పించిన దానసంపన్నులున్నూ శరణాగతజీవరక్షాపాలకులున్నూ దుష్ట గోకుల పట్టితెచ్చే గోడార్లచేత వారిహలాయుధంబులు ప్రళింబించి త్రదక్షంబున చీరలు దడిపి చర్మసమేతంబుగా గొడ్డులకుబెట్టి వారితలలు

ఖండించి గొడ్డులకు గుబ్బలు గావించి వారికవచంబు లొలిపించి గొడ్డు లను పచ్చివిలాసంబు గావించి యెత్తించిన యెర్రగొడ్డులున్నూ కొంకణ ఘూర్జర ద్రవిడ ద్రామిళ ఉజ్జయిని యని నల్లాది రాజులు ఆదూరిబైళ్ళ ఏనుగుదళంబులతోఁ దలపడి తమపేరు చెప్పి యేనుగ తోండంబులు ఖండవిఖండశతఖండతుండంబులుగా వేసి ఆట లాడించి ఆ రాజులపడుతలలు పట్టితెచ్చి తమ్మేలిన కరికాళచోళ చక్రవర్తికి సమర్పించి ఆ నృపాలుండు మెచ్చియిచ్చిన ఆరాజ్య బిరుద పదసంపద లెట్టివనిన-ఏకశంఖంబులున్న, ఎట్టిగొడ్డులున్న, హూను మంతుపడియు, ఆలవట్టంబును, ప్రముఖగిరులున్న పులికాలియొడ్డున పులితోటలు పక్కెరసమెర పులితలాటంబును రెడ్డెరికంబును గండ భేరుండమును గండభేరుండ తలాటంబును అరిరాయ గజాంకుశం బును దక్షిణదోర్దండమండితంబై శాసన యంగల పసుపుపావడ విక్ర మార్చిత (దిత్య?) ధనంజయలోల సరికర్ణ ఖేచర శిబిజీమూతవాహ నులు గల త్యాగసింహాసనాధీశ్వర పెరియూరి త్రికూటేశ్వరాదిదేవ దివ్యశ్రీపాదపద్మారాధక లైన విప్పర్లనాయంకులాన్వయాది బిరుదు విజయప్రశస్తి విజయాభవ.

పైశాలవారి బిరుదు

దివ్యశ్రీ పాదపద్మారాధకు లైనవిప్పర్లనాయంకులాన్వయాది విజయప్రశస్తి విజయాభవ-పైశాలవారి బిరుదు. గండరాదిత్య గండ రశాప్య గండరమోగీత గండభండార ననూనారునరువత్తు కొమరవేశ్యా భుజంగ చిక్కు తిరుకాళ హేమగళ ప్రధానికరగండ యిమ్మడిగండ నాయకరగండ ముమ్మడిగండ నాయకరగండ హత్తత్తపామండలీకరగండ హిత్తిగురుతో మండలీ కరగండ కూడికాదోమండలీకరగండ కూడివిచ్చో మండలీకరగండ నెరటికోడ్డో మండలీకరగండ అడ్డదోడి పెమమండలీకర

గండ కెంచుమండలీకరగండ కెరయుమండలీకరగండ గుజ్జమండలీకరగండ మొయిలుక్రింద మడమె త్తినడిచే మండలీకరగండ మిసినీరుకులో మండలీకరగండ కెరయు నరకులో మండలీకరగండ హి త్తిగలి బెదరి హ త్తి త్తపో మండలీకరగండ మదనారి తలగుండుగండ విసర్పతల గోమండలీకరగండ బల్లాడదేవుని నీబలవంతు ముదిద్దో మండలీకరగండ బల్లాడదేవుని యిందుకు మదిద్దో మండలీకరగండ బల్లాడదేవుని నీ ముందుకు మదిద్దో మండలీకరగండ భల్లాణ మోహినీ పేషిణీహనుమంత పార్థివపరశురామ అసురనర కందుకుదాబ్భళ్లు యందరో తాటంక విభాళ భట్టుబాహ్మణ పంచాణుహటణ పరగసేనా సాలీనోంటిభృంగి భూపాలిమార్జవి తికట తిర్యాచార్యవోస బిరుదుగండ కోరటు మురారి నిషదనిక్కురాయ తిదోడమండలీకరగండ బిరుదుల వెన్నసమ్మట ఖండేరాయ చౌహత్తుమల్ల కరికమల కలయబిలి యమ్మాడు అంతుంబొమండలీకరగండ తనయందుకూడు బంటందు కూడు తొ త్తందుకూడు నాయబందుకూడు ముమ్మొమండలీకరగండ హాన్నబ్బరగండ హత్తుముప్పరగండ త్యాగిసహస్రబాహ వెల్లటూరి పురవరాధీశ్వర నృపదవంశోద్భవ పాంచాలదేశాధీశ్వర వైరిగజా భీమ దండొడుమండలీకరగండ యెల్లనాయంకుల నందనవనమవాలు గండ ముస్నాదేలు జివులున్నా కోలొముక మందునాలుకయు గల్లు నాయకాంచామ్మ నల్లగిరి తెల్లగిరి నాయకాంచామ్మ వంది తేగుడిచి వాసాల కింద ఖండేనాయకాంచామ్మ గండిచెరువు కట్టయెక్కి దొడ్డమారెమ్మగ విని దూరేనాయకాంచామ్మ కాసారవల్లని బెంకోలుగండ కందూరి సోమని బెంకోలుగండ బెండపనాయని బెంకోలుగండ కొండపనాయని దిశాపట్ట మొగులువలె గూడి మంచువలె విచ్చే నాయకాంచామ్మ 'పిశాల' కులకమలమార్తాండ భక్తతలాట రాయరావుత్తవేశ్యా భుజంగ దేవబ్రాహ్మణశ్రీపాదపద్మారాధకు లయిన పిశాలనాయం

కులాన్వయాది బిరుదు విజయప్రశస్తి విజయాభప.

ఈ బిరుదిచ్చినవాడు పోతుగంటి మైలానేండు. తెలుగుబిజ్జలుని గెలిచి బిరుదుదెచ్చినందుకునూన్నా పోతుగంటి మైలానేనినుండి చింతపల్ల శింగమనేనిదాక్కా వంశావళికిన్ని యివే పద్యాలు.

సీ. బలిమిఁ బ్రతాపుని కొలువునాయంకుల
కుంచలు మాన్పినగురుభుజుండ !
భువి దొడ్డమారెమ్మగవిని దూరుచు నర్గ
నసమవిద్వేషినాయకుల మగఁడు
యెలమి డెబ్బాదేడ్గురను గొల్చిరా ?
రుద్రదేవునవంద భద్రగజము
పటి తేర నందఱు పాఱంగఁ గరి ద్రోచి
హరిదంతిభీమకుఁ డనఁగ బరగె

గీ. ధరణిలోన వెలయ దండోడుగండాంక
భీమనృపతిపుత్ర పృథులగోత్ర
పోతుగంటి మైలభూపాల నీచేతి
హేతి కెదురు నిల్వ నెందు లేరు.

సీ. మాసిసికొండొద్ద మన్యవేశ్యాభుజం
గాంకు బొమ్మయదేవు నాజిఁ బరపె
యీసులపై బడ్డ పోసంగికడదాఁక
పరగ మంగయనేని భంగపఱిచేఁ
బోరిలో మెఱయుకొండూరి నల్లయరెడ్డి
నీకు వాలిచె చిదులేటిబయట
తుప్పరపల్లొద్ద నుద్ధతిఁ బైపడి
ఢిల్లీ తురుష్కుల ద్రుళ్లడంచె

గీ. బిజ్జలన్నృపాలు గెల్చి తా విశదకీర్తి
ధర్మగతి నిల్పె భీమభూధవుని సుతుఁడు
వైరిగజభీముఁ డమితసత్వ్రపయశుఁడు
ఘనభుజాశాలి యగుపోతుగంటిమైలి.

సీ. ఢిల్లిలో సులతాను తొల్లివేదిధరాది
దక్షుండు ప్రత్యక్షసాక్షిగాఁగ
మహనీయజయశాలి మలికినేమారుండు
జగదేకశూరులు సాక్షిగాఁగ
సహజసాహసయుద్ధసన్నద్ధవరభట
శ్రేయమైనదాకోటసాక్షిగాఁగ
... ...
... ...

గీ. సూర్యవంశోదయఖ్యాతుఁ డార్యు తెలుఁగు
బిజ్జలన్నృపాలు గెల్చెఁ దద్భీమబలుఁడు
వైరిగజభీముఁ డమితసత్వ్రపయశుఁడు
ఘనభుజాశాలి యగుపోతుగంటిమైలి.

సీ. మాయురే భాశోరమల్లసంహరణాంక
చాఁగురే తెలుఁగుబిజ్జళవిభాళ
హాహా సముత్సాహయరినీరగజభీమ
మేలుమేలు కులపిశాలగోత్ర
హోహోహో సతీకర్తిసముచ్ఛ్రితబ్రహ్మండ
హోహోహో ప్రళస్తదండోడుగండ
అవుర పాంచాదేశహాన్నబ్బవరగండ
భళి బేతిదంప భూపాలదళన

గీ. యనుచుఁ గొనియాడుదురు నిన్ను నర్థివరులు
మగధమాళవనేపాళమత్స్యసభల

విభవనాథాగ మైలభూవిభునినాగ
భీమభూపాలు సతోష్ణత పృథుచరిత.

సీ. కుటిలశాత్రవకోపకొల్మి కాఁకలఁ దేలి
ఘనరిపునేత్రడాకంట నిల్చి
యరిరక్తధారచే నందంద పదనంది
శత్రుపటపుఁ గరసాన మెఱసి
పగడగ్రొవ్వునఁ జికిలిబారుగా నమకూడి ?
సమదారిమొనచాయఁ జాయమించి
యధికకకంఠాంతరం బనుబలువర చొచ్చి
కాలకూటపులోహకాంతి మెఱసి

గీ. చటులభేతాళ కమ్మరి చాతఁ బ్రబలి
నెగడె జయమార్గగుణరాశి నీకరాసి
నరనుతోదారనాగ భూవరకుమార
యమితవిభవేంద్ర పోతుగంటవుబలేంద్ర !

ఉ. వల్లభ భోగభాగ్యసురవల్లభ చారువివేకశారదా
వల్లభ నిత్యసత్యరఘువల్లభ ధర్మవిచారద్రౌపదీ
వల్లభ వాగ్విలాసఫణివల్లభ కాంతిచకోరశారదా
వల్లభ చింతపల్లుపురవల్లభ అబ్బనృపాలువల్లభా !

మ. అడె ఛత్రం బడె చామరం బడె హయంబన్నఁ భయభ్రాంతులై
కదనోర్వీధరచాపచక్రధృతికాళ్గాదిశస్త్రాస్త్రముల్
చెదరఁ వైచి తదీయవైరులు గిరుత్ సంప్రాప్తులై యొక్కరే
... ...
అతని కుమారుండు

ఉ. భండన మాటపట్టు జయభామిని నెచ్చెలి చండవిద్విష
న్మండలి యంగరక్తములు మానక పానము లాసుచుండ ను
ద్దండవిదాకినుల్ సఖులు తక్కినభూతము లర్థి లిమ్మహిం
ఘుండియరాయవల్లభుని గన్న నృపాలకరాసివుత్రికిఁ.

అతని యనుజుండు

సీ. ప్రతిపక్షసుందరీబంధుర స్తనముల
పసపుఁ బయ్యెదలకుఁ బాయునెలవు
రిపురాయభామినీవిపులధమ్మిల్లంబు
విరులనెత్తావికి వీడుకొలుపు
శత్రవకామినీచటులనేత్రంబుల
కవికాటుకలకును గానివావి
యరిరాయభామిని యరుణాధరంబుల
సొబఁగువీడెములకుఁ జుక్కకొమరు

గీ. చేసె నారార ధాత్రిని జేతరాశి
వైరిగజభీమ వల్లభేశ్వరకుమార
కమలహిత తేజ కామినీజనమనోజ
చిరతరాటోప సింగభూపప్రతాప!

ఈ సింగమనేడే రావుచౌశీతివరాల సింగమ నాయని భావ మఱది-అతని యనుజుండు,

సీ. ఘనతరదండోడుగండప్రచండ నీ
కభ్యుదయపరంపరాభివృద్ధి
వైరిగజాభీమవనరాశిగంభీర
ధనకనకవస్తువాహనసమృద్ధి
ఖండియరాహుత్తమిండ విక్రమబాహు
శౌర్య నీ కెపుడు నైశ్వర్యమస్తు
విలసిల్లు తెలుఁగుబిజ్జలురాయసప్తాంగ
మలరె నీకును సుదీర్ఘాయురస్తు

గీ. వాలుగడ్డంబు మొండైన ప్రేలుచెవులు
యిల్కకోలెముఖము వోడునాల్క గలుగు

వైరులకు మిండ వర్ధిలు వసుధలోన
భాగ్యసంతృష్ణ వల్లభూపాలకృష్ణ.

ఇనుగాలవారి బిరుదావళి

స్వస్తి సమస్తమహామండలేశ్వర మహాసామంతపదవీసమేత
ఉత్తరదిగ్భాగపూర్వసింహాసనాధీశ్వర అయోధ్యాపురసామ్రాజ్య
లక్ష్మీనిర్వాహక హరిశ్చంద్రమహారాజ రాజ్యస్థవిశేషకార్యధురం
ధర లోహితాశ్వదక్షిణభుజాదండ భగీరథ స్వ (ల) కార్యవిస్తారక
అనవేమ మహీపాలుని సకలసేనాధీశ్వర దితిపురమహారాజరాజ్యభారక
ఇక్ష్వాకుసేనాసమరముఖరవికులాంభోనిధి హరిక్రీడావినోద చంద్ర
భూపాలపాదపంకజభ్రమరాయమాణ దశరథమనోరథ సౌస్మిల
చతుర్దిక్కు మహామండల మండితాయమానరామభాగీరథ లక్ష్మణ
శత్రుఘ్న కార్యనిర్వాహక మహోక్షత్రిపురవరాధీశ్వర శ్రీ లక్ష్మణ
దేవ మహాపట్టాభిషేక మహోత్సవ మహాసంతుష్ట కరికాళచోళ రాజ్య
సముద్ధార కావేరీతీర శ్రీరంగనామధేయ దివ్యశ్రీ పాదపద్మారాధక చతు
ర్థకుల సుధార్ణవ సంపూర్ణచంద్ర రాజేంద్రచోళరాజ్యప్రతిపాలక సమర
ముఖహానుమంత యినుగాలగోత్ర కదనత్రినేత్ర యన్నిచ్చి కుడువ
బెట్టు నాయంకరగండ కార్యబృహస్పతిస్వరూప ఘడికోట మల్లాయ
లిదాయరాటసపయికి వనకుఠార శత్రుకులనిర్జిత అరిబలత్ల్లడ
సాహసాభరణ గిరిదుర్గ వజ్రాయుధ స్థలదుర్గహలాయుధ వనదుర్గవైశ్వా
నర జలదుర్గ బడబానల సత్యహరిశ్చంద్ర యందు వొబ్బన్న సము
ఖంబున పంజోళ్ల పడమట బండ్లవాగున బలాన పులిని బొడిచిన
సబలసహస్రబాహ పులియ మారోళ్లుగండ బాహుబలభీమ వైరి
గజవిదళపంచానన సమరముఖరామ దాక్షిణ్యపారిజాత పరివార.

సంగడి సన్నాహ అఖిలజనపురుహూత ఆశ్రితపారిజాత పాలూరి పుర వరాధీశ్వర శ్రీ నరసింహదేవ దివ్యశ్రీపాద పద్మారాధక—

ప్రతాపుం డిచ్చినబిరుదంబు లెట్టి వనినను వర్ణతలాటంబును నుభయవింజామరంబులున్న ఇత్యాది నామాదిప్రశస్తిసహితులయిన యినుగాల నాయంకులాన్వయాది బిరుదు విజయప్రశస్తి విజయాభవ దిగ్విజయాభవ—

ఆరవెల్లివారిబిరుదావళి

స్వస్తి సమస్త గుణగణాభరణ చంద్రచూడామణి కృతివరా భరణ పరివారభరణ సమరసమయమార్తాండ వీరలక్ష్మీ నిజేశ్వర ఆర వెల్లి పురవరాధీశ్వర దశదానవిలాస నిత్యదాన మాధవ పరబలా విలంబితభీమ వితరణ గుణస్తంభ ఆశ్రితవల్లభ భండనవీరావతార కదనప్రచండ గండరగండ గండభేరుండ యేరున తొండని దక్షిణ భుజాదండ కామినీజనమనోవల్లభ నాస్తింబరగండ నాళువాంబరగండ నరగజకేసరి పన్నిమూర్కొలుగండ పరగండ భైరవ యెక్కుడు గాండ్ల దీక్షాదిగురువ విలువిద్యపరశురామ పులితలాటరాయరా హుత్త వేశ్యాభుజంగ శ్రీకృష్ణవేణ్ణాజలక్రీడావినోద చోడాలుండిచ్చిన చోతందిరిన్ని భల్లాణు డిచ్చిన బల్లపందిరిన్ని ముత్యాలపందిరిన్ని యేకశంఖంబును నీలచ్ఛత్రవింజామరంబులుం గలిగి సేతుబంధ రామే శ్వరదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన ఆరవెల్లినాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయాభవ—

అలఘుచర్లవారి వంశావళి.

స్వస్తి సమస్త భూమండల మండితభుజాదండ కీర్తికర్పూర వస్త

మాన సాహిత్యవినోద సకలదానవినోద పురసుతధాన బవురయ నోలా
హలపతిహితాధారక విశ్వాలోక కరుణాపారిజాత అరిరాయనాయంక
మంగళసూత్ర పవిత్ర గర్వితరిపురాజ కదనకాలకంటక అరిరాయ
హృదయభల్ల మూరురాయవేట భల్లాండ రాయకొమరుహాన్నిబ్బర
గండ సప్తసంతాన సమర్థ సంగడి రక్షపాలక మానదుర్యోధన
అసహాయశూర అరమనిగొండియరగండ అంచమనేని గొండియర
గండ స్వామిద్రోహరగండ అర్థప్రాణ పంచకరగండ పతిహితా
భరణ ప్రజమెచ్చగండ బంధుజన చింతామణి పరనారీదూర
తురగారోహణ రేఖారేవంత ఆరట్లరాయరాహుత్త వేశ్యా
భుజంగ అదనెన్ని సప్తదిశా నాయకాంచ్చాన్న మృదుమని సామంతర
గండ ఉభయదళపూజలింగమ చరుకుకేతారెడ్డి తలగుండుగండ బిరుదు
బిసగొమ్మి రాయరగండ కస్తూరి కర్పూరకావినోదిరాయకొమార వీర
తాణిరాయకొమరు వుత్కళఖటవీరలలాట కాంతిమాళవ రాయూత్సాన్న
సమరముఖ హనుమంత సాహస సామంత జలధిబడబానల కృష్ణవేణ్ణా
జలక్రీడావినోద మృదుకొలని వీరక్షేత్రాణో భారతికమల్ల పారావార
చతుర్దశ అభంగభార్గవయేకాంగి వీర వీరావతారరాయనాయంకయేనుగ
విధి ఆఖట్ట రాహుత్త విభాళ సంగ్రామభీమ అవుటకోట కొమర
భయభంగవర్జిత రణవిజయపరాక్రమ విజయలక్ష్మినివాస వైరిసామంత
రాగొలకతారిరాయకాలానల శరణాగతవజ్రపంజర చాతుర్యభోజరాజ
భూదానబలీంద్ర అన్నదానహరిశ్చంద్ర అరిరాజకోపకాలాగ్ని రుద్ర
ఉద్దండరాజోరగవైనతేయ రాజమార్తాండ చౌహత్తుమల్ల విషమఘాటీ
పాంచాల గిరిదుర్గదహనదావానల స్థలదుర్గహరణహలాయుధ జలదుర్గ
జలధిబడబానల మండలీకర వీరక్షేత్రాణో (జర్ఝూరు ?) దంతావళ ప్రతి
ధనుః కోలాహల కెరుదాడు నాయంకరగండ బిరుదు యీసడించు
నాయంకుల తలగుండుగండ లాలుసరి బిరుదాంక వర్తమానవైభవామ
రేంద్ర దేవబ్రాహ్మణప్రతిపాలన భటకవిజనస్తోత్రపాత్ర.

పల్లవుం డనురాజు యేర్వసింహాసనంబున కెత్తి నడచిన యేర్వ రాజు తమ అలఘుచర్ల నాయకవర్గంబుల బిలిపించి కదనంబున కేర్వ రచి తురంగంబులవల్లన కంటి ఛత్రిశాయుధ ప్రవీణులై పంచమహాలా- యుధంబులతో పురంబు వెడలి యుద్ధసన్నద్ధుడై తలపడి భద్రగజం బులు కయ్యంబున కెదిరినట్లు సింహంబులు పోరాటంబునకు చేరినట్లు ఒండొరులమీద తను ఘుండంబు లెత్తి మొత్తిన తుత్తునియలై వీర భటుల శరీరంబులు కరంబులు చరణంబులు బాహులు శిరంబులు ఉత్తుంగతరంగంబులైన తురంగంబులను ఖండతుండంబులై పడిన గజ తండంబులను ఛత్రిశాయుధంబులు వైచి శరణంబు వేడిన గాచి పల్ల వుల బిరుదంబు గైకొని తమ్మేలిన యేరువరాజు సముఖంబున బెట్టి విన్నవించిన ఆ నృపాలుండు మెచ్చియిచ్చిన బిరుదంబు లెట్టినవిన - నిత్యకల్యాణమున్న, పచ్చతోరణమున్న, తిరుమణిన్న, నాగబంధ మున్న, ఉభయకులపవిత్రముంగల పల్లవవంశోద్భవుని బిరుదంబులు ఉజ్జ్వలతలాటంబును అర్ధనారి తలాటంబును కవితలాటంబును ధవళ చ్ఛత్రచామరంబులున్న యెర్వరాజు తమ అలఘుచర్ల నాయంకుల బిరుదంబు లిచ్చిన యెర్వరాజు స్థాపనాచార్యులైన పంచపాండ్యవరద గోపాలదేవదివ్య శ్రీపాదపద్మారాధకులైన అలఘుచర్ల నాయంకు లాన్వయబిరుదు విజయప్రశస్తి దిగ్విజయీభవ—

పసుపులవారి బిరుదావళి

స్వస్తి సమస్తపసుపులసింహమ పసుపులగోత్రపవిత్ర అరిగండ భైరవ మణికంటినారాయణ మేదినిమీసరగండ స్వర్గమర్త్యపాతాళ త్రిభువనదాతలశిరోమణి రాచూరిదుర్గ ప్రతిపాలన ముదిగంటి వీర క్షేత్రాణో భారతీకమల్ల గోసంగి ములుసనిమీసాలతో తల ద్రుంచిన

మిాసాలమండలీకరగండ ఝుట్టిభల్లాణ హల్లకల్లోల చరుకుముారాన్న సప్తాంగహరణ కత్తెరగండకరశిరచ్ఛేదన గోనెగండ్ల పూర్వసింహాసనా ధీశ్వర దేవళేశ్వరు వంశపారావార పారిజాత శ్రీమద్రామాయణ కృతినాయంకు లైన పసుపులకులాన్వయబిరుదు విజయప్రశస్తి విభవ విజయాభవ దిగ్విజయాభవ—

రేపాలవారి బిరుదావళి

స్వస్తి సమస్తరేపాలసింహమ పాతాళగరుడ మన్మథనాథ సుబ్బ నాటిగొంగ ఘుడియంకసింహమ ఘుడికి బోరుదలుప కన్నడమన్నేని తల గుండగండ నిడదవోలి వీరఖ్రేతాణో భారతీశమల్ల తెల్లతలాటరాయ రావుత్త వేశ్యాభుజంగ కోలాహక నాయంకరగండ బిరుదు లెల్లి హన్నిబ్బరగండ రాయగజసింహమ కొంకణ రాజ్యస్థాపనాచార్య కొంకణ రాజ్యత్రికర్త అవుట కోటకొమర భయ భంగవర్జిత కర్ణాటకమదవిదారణ అ(రి)జాత హనుమంత వైరిగర్భ నిర్భేదన మన్నెకాలాంతక సంగరవిజయ కిరీటి సంతానదాన చింతా మణి సంగీతగంధర్వ కిన్నరేశ్వర సాహిత్య విద్యాకథాభరణ విద్యల భోజరాజావతార విజాపురీహల్లకల్లోల విరుగు లేని మన్నెవిభాళ గెల్పులరాయ రాయసాహత్తుమల్ల గిరిదుర్గరాయమానమర్దన దొరుసు మన్నెవిభాళ—

ఓరుగంటి ప్రతాపుని సేనాపట్టభద్రుడైన? కీర్తిబిరుదాంకులైన రేపాలనాయంకుల బిలిపించి గబ్బినాటిరాజులమీాదికి దండెత్తు మని చతురంగసబలమేతంబులతో గదలి రణంబునకెదరి వారితలలు ఖండించి గబ్బినాడు తమకు సింహాసనంబుగా జేసుకొని త మ్మిలిన ఓరుగంటి ప్రతాపునికి విన్నవించిన ఆనృపాలుండు మెచ్చి యిచ్చినబిరుదంబు లెట్టి

వనిన— తెల్లపట్టుతలాటంబును తెల్లడాలు డమారంబును తెల్ల పావడ యును ధవళశంఖంబులును ముత్యాలజగజంపు అరుణచ్ఛత్రచామరం బులును మొదలయినవి రేపాలనాయంకులకు బిరుదంబు లిచ్చిన బెజ వాడ మల్లేశ్వర దేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన రేపాలనులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయాభవ—

సన్నగూరివారి బిరుదావళి

స్వస్తి సమస్త నిరుపమమాణిక్యమ పూర్వసింహాసనాధీశ్వర మూరులోకరగండ గండరగండ యిరుదత్తుగండ గండగోవాళ కాంచీ రక్షపాలక చోడరాజ్యస్థాపనాచార్య నాయంక చరువు భంగార భరత సంగీత తాన పరివారసంగడిసన్నాహ పరనారీదూర పరమమాహేశ్వర పరపురుషార్థక కుమారకంఠీరవ భట్టును గడపనిగండ పరదళవినోద పరమన్నెభయంకర ధాంతిమన్నెవిభాళ బహుధాన్య స్థాపనాచార్య పొన్నబలనాథదేవదివ్య శ్రీపాదపద్మారాధకులయిన సన్నగూరి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి.

పెంపాలవారి బిరుదు

స్వస్తి సమస్త పంచమహాశబ్దానురాగ పంచమహాసామంత సింహాసనాధీశ్వర పరనారీదూర సద్గుణాధార పరోపకార పరమన్నె పరమేశ్వర పరబలసాధక పరబలనిరంకుశ వితరణగుణకర్ణ దానమాన (గానతాన?) విద్యాధర ప్రజమెచ్చుగండ బంధుజనచింతామణి భరత సంగీతసాహిత్య రత్నాకర నాయకరత్నమ నవరసరచనాచార్య సత్య హరిశ్చంద్ర శౌచగాంగేయ గోబ్రాహ్మణహితార్థక చారుకుల దీపక పెంపాలగోత్రపవిత్ర యెర్వరాజురాజ్యమూలస్తంభమ చౌషష్టి విద్యా

కళాప్రవీణ స్వామిద్రోహరగండ దొడ్డభీమదేవుని శిరచ్ఛేదన రణతంగ
విజయసన్నాహ ఆప్రగోపుదిశాపట్ట కాసుల సోమునిగర్వాహరణ పట్టిస
మల్లుని ప్రాణహరణ సమరనిశ్శంక మన్యభీమనాయని మానమర్దన
మన్యమాదినేని దళవిభాళ మన్యపాతనితలగుండుగండ పరబలమేఘు
పవన అప్రతిహతప్రతాప వైరితిమిరమార్తాండ మల్లమహారూప
మానమర్దన రూపకందర్ప లక్ష్మీలక్ష్మణసంపన్న విక్రమాదిత్య
అంజనాపుత్ర అహితపటలనికరలంకారి పదహీనచేకోలు పార్థివ పరశు
రామ దీక్షాకుమార యెర్వతొండ భూపతిదక్షిణభుజాదండ కటక
భల్లానిగర్వాపహార మెరుగుటలుగులు పొడగని పొడవలువు నాయం
కరగండ ఉత్తమగండ ఉభయరగండ గండరగండ గండభేరుండ బత్తీసా
యుధప్రవీణ హొన్నకట్టో కదిరకట్టోనాయంకరగండ హత్తుమప్పరగండ
తురగారోహణరేఖా రేవంత ఆజ్ఞాదండ ప్రతిజ్ఞాపరశురామ కమలపురి
పురాన్వయ కోదండనారాయణ వివేకదేశాభివంశావతారులయినవారి
బిరుదంబులు భీమారావు ముత్యాలతలాటంబును కనకదండెంబును
గరుడతలాటంబును చామరంబులును పంచవన్నెవాద్యంబులును గల
పెంపాల కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయాభరణ దిగ్విజయా
భరణ—

పొన్నెపల్లివారి బిరుదావళి

స్వస్తి సమస్త పొన్నెవల్లిసింహమ పొన్నెపల్లి గోత్రపవిత్ర
రాయయిమ్మడి బిరుదవిఖ్యాత త్రిభువనదాతలరాయ మెండొడ్డమండలీ
కరగండ డబ్బకుడుబుకులమారి డంబుకులతలగుండుగండ డంబుకుల
నిర్ధూమధామ సనకునాయంకరగండ వికటనాయంకులతలగుండుగండ
సమరగాంగేయ యేకాంగివీర శత్రురాజగజసింహమ మడమొత్తి

మడమదిరిగే నాయకాంచాస్లు చిన్నగిరిదుర్గవిభాళవ స్తేటిరాజులతలగుండు గండ కాసులసోమనితలగుండుగండ అవుటకోటవిభాళ వైరిగర్భనిర్భేదన బొమ్మయదేవుని నిర్భూమధామ వోరుగంటికోట విడిచి కోటబొయ్యేనాయకాంచాస్లు కుట్టమన్యవిభాళ వోరుగంటి ప్రతాపుని దక్షిణభుజాదండ ప్రతాపరామావతార దలబిరుదురగండ రుక్మాంగదుని ద్వాదశిచూరకార వెనకముందర చూచేవైరినాయకులమిండభానుగంటి పట్టణప్రాకార ఉదయరాజు రాజ్యస్థాపనాచార్య కనకవసంతరాయ బహుబిరుద పంచఘంటాపట్టుతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ పొన్నెపల్లి గో(ఖ)? నాథదేవదివ్య శ్రీపాదపద్మారాధకులయిన పొన్నెపల్లి నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

వెదునూళ్ళవారి బిరుదావళి

స్వస్తి సమస్తవెదునూళ్లపురవరాధీశ్వర దాతలదాతరాయ ధర్మస్వరూప అన్నదాన అమృతదాన గజదాన తురంగదాన గోదాన భూదాన కన్యాదాన నవరత్నదాన మహామండలేశ్వర అనవరతదాన ధారాప్రవాహ వైరిడిబ్బేయేడుగురువెలమకులభుజగ సప్తవిషయ నాయకాంచాస్లు సమరముఖహనుమంత సంతతదానకర్ణ గజతురగ రేవంత కాకతి రాజసేనాపట్టభద్ర కాయధాన్యము కొరువట్టి నాయకాంచాస్లు భట్టకవిజనస్తోత్రపాత్ర పంచపాండ్య రాయహల్లకల్లోల ముత్యాల తలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ శ్రీరామేశ్వరదేవదివ్య శ్రీపాదపద్మారాధకు (లయిన.....?) ధవళచ్ఛత్రంబును మౌక్తికచ్ఛత్ర కిరీట నవరత్న భూషణాది దుకూలాంబరంబును గలవైన వెదునూళ్ళకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

వేరట్లవారి బిరుదావళి

స్వస్తి సమస్తవేరట్లసింహమ వేటభల్లాణ అణకుమీాసరగండ సురియకరబేతాళ వర్ప్రసాదక సువర్ణతలాట రాయరాహుత్త వేశ్యా భుజంగ అభిమాన లక్ష్మీనివాస వేరట్లకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీాభవ దిగ్విజయీాభవ—

దేవునూళ్లవారి బిరుదావళి

స్వస్తి సమస్తదేవునూళ్లపురనరాధీశ్వర బిరుదు బిల్లెమ్డుగండ చెనకునాయకరగండ కూడివిచ్చోనాయంకరగండ కూడికాదోనాయం కరగండ దప్పితలగుండుగండ జాదురతలగుండుగండ గురిజాల గణపతి కంచకుద్దాళ ముమ్మడిసింగతలగుండుగండ ముమ్మడిబైచతలగుండు గండ త్రిభువనపట్టర్ల గొంగ పట్టర్ల మానమర్దన తెలుగు దేశాది తెలుగు రాహుత్త పొమణిపతెకొమరాంచాళ్ల అర్ధనారీతలాటేశ్వర చలువర గండ శలగోలపార్థివ మొగులువలెగూడి మంచువలె విచ్చి పొయ్యే నాయకాంచాళ్ల పరదళము పొడగని దేహమందు (జొడురాగెవళ్లు?) కాళ్లపాదుకలు మెట్టేనాయకాంచాళ్ల అర్ధనారీతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకులైన దేవునూళ్ల కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీాభవ—

వల్లచెళ్లవారి బిరుదు

స్వస్తి సమస్త వల్లచెళ్లపురవరాధీశ్వర రాయనాయంక గండ భేరుండ వికటనాయంకులతలగుండుగండ చంద్రగిరిసోమనాథనిదిళా పట్ట కులుగొండవీరక్షేత్రాణోభారతీకమల్ల భట్టును గడవనిగండ ఉజ్జయినీ పురవరాధీశ్వర ఘడికోటమల్లని తలగుండగండ కానూరి

ప్రాంతిక మంగళభావ పల్లికులరాజవిదారణ డేగనాగదేవుని తలగుండు గండ ఉత్తమగండ వైరిగండ గండరగండ గండభేరుండ కొట్టల కేతినేని ప్రాణాపహార చీకటిరామనాథుని శిరశ్ఛేదన ఆర్యభీముని సప్తాంగచూర కార బొంటునాగదేవుని దళవిభాళ రాయనాయంక సురియకరభేతాళ కాలిపీఠంబును కంచుడమారంబును గరుడధ్వజంబును మౌక్తికంపు ఛత్రంబును ముత్యాలతురాయి గలవాడ ఉదయరాజురాజ్యస్థాపనా చార్య శ్రీ లక్ష్మీనారాయణ దేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన ముత్యాలతలాటరాయరాహుత్త వేశ్యాభుజంగు లయిన పల్లచెళ్ళ నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

జంబులూరివారి బిరుదు

స్వస్తి సమస్త భువనాభ్యంతరనిరంతర ఆదిగశ్చేశ్వర అనవరత భూసురాశీర్వాదసంపన్న సకలవిద్యావిశారద శరణాగతవజ్రపంజర ఉన్మ దన మదనమోహన వశీకరణసంతాప కామినీ పంచబాణావతార అరి రాయ హృదయమాహేశ్వర మూడురాయచుట్టుల భల్లాడ అలవూరి జోగుల పరమేశ్వర వరప్రసాదక డెబ్బదేడ్డురునాయంకులను బంతిగా బెట్టి చక్రక్రమంబుగా విడిపించినట్టి నరవర సమరఘోరభంగప్రతాప గోపికొండ దానవమురారి త్రివిక్రమచూడామణి కంచిచూరకార గజ మల్లుతలగుండుగండ అల్లుభీమునిసప్తాంగవైరి కంచి బొడిచి కంచి తలుపులు డిచ్చి ఆలవూరి బాలబొమ్మేశ్వరదేవనగరికి యెక్కి తలు పులు దాటించిన యడబలరాయ ఝుంగిలమన్నియరగండ ఝుంగిల మన్ననాయకాంచాన్ల బళితవిషితలగుండుగండ చండమార్తాండ భూరి దేవునితలగుండుగండ పైడివెనకె వీరప్రవేశ చాంగుతొండమనేని తిక్కమనేని తలగుండుగండ చాంగువారి చాంగుమండలీకరగండ అదట్టు

మండలీకులు అడ్డెలున్నారు దుష్టమండలీకులు వొడ్డెన వున్నారు. రణమందు మార్మ్మలసినరావు తుట్టంకవన్నె సున్నారు. రాయమన్నె మృగవేటకాడ ఉన్నప్పటికిన్ని మోగుండుమారు పీటికిన్ని మోగుండు అక్కడీసహస్ర బాహాదోని దోసుబామల్ల కాత్తికొమరురాయాం ఛామల్ల నిత్యకల్యాణమున్న పచ్చతోరణమున్న గలిగి వారణాశి దేవదివ్య శ్రీపాదపద్మారాధక పంచవన్నెతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ త్రైలోక్యమల్ల భుజబలభీమ పాండ్యరాజగజకేసరి పాండ్యరాజ్యస్థాపనాచార్య అవుదుంబరాభరణ గండహస్తి గండనారా యణ రాగివాశి తెలుగుబొమ్మదళవాయ మాయదేవాచ్చామల్ల జంబులూరి పురవరాధీశ్వర కలవరోలనిగుండ భూపతిశిరఃఖండన రాధాంక నిర్ధూమధామ మేడిపల్లికంచినేని శిరచ్ఛేదన చాంగూరి గజహత్తురాయ రగడకురాయ కోలాహలమంత్రిచూరకార పసవుల నిర్ధూమధామ ఆశ్రితపారిజాత దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధక లయిన జంబులూరినాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీ భవ—

దేసట్లవారి బిరుదు

స్వస్తి సమస్తదేసట్లసింహమ సూర్యవీర్య సంకర్షణ ప్రజ మొచ్చుగండ చెంచుమలచూరకార మన్యడేగనితలగుండుగండ మద విరోధుల మానమర్దన మారుతుమూరు మలయురాయకరగండ కూటువ మూకగుండెడిగుల దేదీప్యమానదేసట్ల పురవరాధీశ్వర రామని దూత రావణుని చెంకులుగండ కుంభకర్ణాదుని ముష్టివిదారకా పండిటి మీదిగుండ పడనున్న పిడుగ నీళ్లలోనిముల్ల డెప్పరపు నాయనాయంక రాయనాయంకుల శిరఃఖండన రాయనాయంకులకు సీములోనింకెల? దన్నాలకోటరాయవేశ్యాభుజంగ శ్రీమల్లికార్జున దేవదివ్య శ్రీపాద

వద్మారాధక దేవబ్రాహ్మణ స్థాపనాచార్య లయిన దేసట్లకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

అరటవారి బిరుదు

స్వస్తి సమస్త అరట్లపురవరాధీశ్వర అరిరాయభయంకర ఆశ్రితపారిజాత అనవరతభూసురాశీర్వాదసంపన్న అరులహృదయ శూలమ మదమచ్చరులతలగుండుగండ సమరనిశ్శంక సంగ్రామరాయ సంగరకిరీటి సకలదానవినోద సంగీతసాహిత్యభరతవినోద భట్టజనకవి బాంధవ పతిహితహనుమంత భండనభీమ యెకెశెకేనుడురాహుత్తుల గండ గండలవోరుగల్ల భలానికొలువున బల్లమదహస్తిని వకట్టు అట్టు మట్టను వకట్టుక వంచింపగా అరట్లు అరట్లు అట్లుకొని తొలివి డెమున్న తొలికట్నమున్న పుచ్చుకొన్న మొల్లమూరిబిరుద రాఘవ వరకుమార ద్వాదశి సోమవారమునాడు యలమింట పడమటిబైట కరెమల్లిదేవునితో తలపడి యుద్ధంబు చేసి సేనలనున్న అతనిన్న తెగ టార్చి అర్ధనారీతలాటంబు పుచ్చుకొన్న అతులితబల్లిదుండ కామినీ చిత్తచోర మన్యమృగవేటకాడ బిరుదురాజుల బెంకోలుగండ తురగా రోహణరేఖా రేవంత కోదండనారాయణ దేవదివ్యశ్రీపాదపద్మారాధకు లయిన అరట్లనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీ భవ—

పాలూరివారి బిరుదావళి

స్వస్తి సమస్త పాలూరి సింహమ పాలూరిపురవరాధీశ్వర కంచి చూరకార జగమల్లు తలగుండుగండ గంగేశ్వరభైరవుని పురంబు నాట బొడిచి తండించిన సురేలాంఛనవిభాళ చలమర్తిగండ. భట్ట (కవిజన)

భాంధవ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన పాలూరినాయం
కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మల్లెలవారి బిరుదు

స్వస్తి సమస్త మల్లెలపురవరాధీశ్వర వోసబిరుదురగండ వొడ్డియ
దళవిభాళ రాయదండిపెదమోట్ట గండమన్నీలమారి చిక్కమగరుడ
తలాట రాయరాహుత్తవేశ్యాభుజంగు లైనమల్లెలనాయంకులాన్వయ
బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మరువట్లవారి బిరుదు

స్వస్తి సమస్త మరువట్లసింహమ మరువట్ల పురవరాధీశ్వర బెల్లము
కొండ రామనాథుని శిరశ్ఛేదన సురియకరభేతాళకతాసిసాళ్వబిరుద తిని?
కతారి రాయూంఛాల్మ పొడవనిపోట్లున్న పెట్టనిత్యాగమున్న పొగిడించు
కనే నాయకాంఛాల్మ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లైనమరు
పట్లనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మండిపల్లివారి బిరుదు

స్వస్తి సమస్త మండిపల్లిసింహమ మండిపల్లి పురవరాధీశ్వర
అంధకార జగజ్జ్యోతి లజ్జవై రాగ్య? సప్తాంగచూరకార భట్ట (కవిజన)
భాంధవ చలమర్తిగండ రాచర్లదుగ్గస్థాపనాచార్య స్వయంభూనాథ
దేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన మండిపల్లి నాయంకులాన్వయ
బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మధుపాలవారి బిరుదు

స్వస్తి సమస్త మధుపాలసింహమ మధుపాలగోత్రపవిత్ర నాయక

చూడామణి యలడాయవెన్న నమ్మెట ఘోరరణశూర పరశార్యసము
ద్ధారణ సేతుబంధరామేశ్వర దేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన
మధుపాలనాయంకులాన్వయబిరుదు విజయప్రశ స్తి విజయీభవ దిగ్వి జ
యీభవ—

మరిచెట్లవారి బిరుదావళి

స్వ స్తి సమస్త మరిచెట్లసింహమ మగ్గరంబురిగండ వేదండ
పురవరాధీశ్వర యాదవగిరి చూరకార కప్రవిటు (?) గొంగ రణముఖ
భైరవ అభంగరాయరాహుత్తవేశ్యాభుజంగ దేవబ్రాహ్మణ శ్రీపాద
పద్మారాధకు లయిన మరిచెట్ల నాయంకులాన్వయబిరుదు విజయ
ప్రశ స్తి విజయీభవ—

మోతేవారి బిరుదు

స్వ స్తి సమస్తమోతేగజసింహమ జయంతనంతనలకూబర
సౌందర్య ధర్మవిస్మరణకారణ జననాథసింహానన నండూరివీరఘ్నో
(జంఝూమారుత) స్వచ్ఛమౌక్తికమైశివైకఛత్రబిరుదచ్ఛాయాసమా
చ్ఛాదిత భువలయ ప్రభావనిలయ యడ్డబలశాసనాధీశ్వర దేవబ్రాహ్మణ
శ్రీపాదపద్మారాధకు లయినమోతేనాయంకులాన్వయబిరుదు విజయ
ప్రశ స్తి విజయీభవ—

ముద్దునూళ్ళవారి బిరుదు

స్వ స్తి సమస్త ముద్దునూళ్లసింహమ హేమానుకూలి నింగివెల్లి
పురవరాధీశ్వర సాహి మెరాణి తలగుండుగండ మొనకుమొన నూత్రధారి
మొనకు మచ్చరిగిబరిగండ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు
లయిన ముద్దునూళ్ళనాయంకులాన్వయబిరుదు విజయప్రశ స్తి విజయీ
భవ—

గుండేటివారి బిరుదు

స్వస్తి సమస్త గుండేటిసింహమ గండరాభరణ గండరగండ గండభేరుండ సామంతకొమర ఘుండేరాయసామంతకొమర జవినిక నారాయణ వేగిమువ్వరగండ వేగిదిశాపట్టరాయభుజంగ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన గుండేటి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

డొబ్బదులవారి బిరుదు

స్వస్తి సమస్త డొబ్బదులసింహమ రణరంగభైరవ మల్లికా వల్లభ సహకారబాంధవ కొత్తబిరుదులనెత్తిపిడుగ గంధగజగవయ వాసబిరుదరగండ వొడ్డియదళవిభాళ కొలిపాక పురవరాధీశ్వర శ్రీ నారాయణదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన డొబ్బదుల నాయం కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

తాండిపాములవారి బిరుదు

స్వస్తి సమస్త తాండిపాములవంశోద్భవ గండరగండ ప్రజ మెచ్చుగండ శ్రీధాన్యకటకపురవరాధీశ్వర యేటిపేరు కృష్ణవేణీ బంటుపేరు ప్రజమెచ్చుగండ రాజుపేరు ప్రజమెచ్చుగండ రేవుపేరు పాపవినాశన పంచుగపేరు నచుగుచు పనుగ? పదివేలతోనున్న బిరుదు ధరించిన దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన తాండిసాముల కులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

గుండిపర్తివారి బిరుదు

స్వస్తి సమస్త గుండిపర్తి పురవరాధీశ్వర ఆడితప్పవరగండ

అభరణ మండలసంస్తుత్య ఆశ్రితకల్పవృక్షమ గుండిపర్తినాయంకులా
న్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

కాటిపర్తివారి బిరుదు

స్వస్తి సమస్తకాటిపర్తిసింహమ బెరుకుటొయ్యారంపు
చక్కని మన్యసింహమ అనవరతభూసురాశీర్వాదసంపన్న చెనకువైరుల
మిండ స్వామిహితైక భాస్వత్స్థైర్య (శౌర్య?) మేటి ప్రతాపాధీశ్వర
వైరిసప్తాంగహరణ గొడగనూరిమల్లని సప్తాంగహరణ దండినూరి
మల్లనిదానభంజన సంగ్రామశూర లేని బిరుదులు పొగిడించుకునే నాయ
కాంచామల్ల గంధకస్తూరి పరిమళాలంకృత వైరి జీమూతపవన
గలాలుసరి గజాంకుశ వొడ్డియదేసగి సప్తాంగహరణ ప్రల్లదమాడి
పొయ్యేటన్న మీసరగండ మాహూరిపురీవీరక్షేత్రాణో భారతీక
మల్ల పరాక్రమకంఠీరవ కనకగిరిదుర్గ విభాళుతైన కాటిపర్తి నాయంకు
లకు ఉదయభానుండు మెచ్చియిచ్చిన బిరుదంబులు ధవళచ్ఛత్ర చామ
రాందోళికాలవట్టంబులును పంచవన్నె పావడంబులున్న బిరుదు
ఔదార్య వితరణగుణంబులు గల్గి ధనకనకవస్తువాహనసమృద్ధి గల్గిన
కాటిపర్తినాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పాలపర్తివారి బిరుదు

స్వస్తి సమస్త పాలపర్తిగోత్రపవిత్ర బిరుదు బెకోకలుగండ
పొసబిరుదు కొమరవేశ్యాభుజంగ అసహాయకొమరరక్షక బెళియత్రి
క్షేత్ర రణమున వెన్నిచ్చి వచ్చే నాయంకరగండ పరివారసంగడి
సన్నాహ జాణమర (?) వివేకనారాయణ దేవబ్రాహ్మణ శ్రీపాద

పద్మారాధకు లయిన పాలపర్తి నాయంకులాన్వయ బిరుదు విజయ ప్రశస్తి విజయీభవ—

కందూరివారి బిరుదు

స్వస్తి సమస్త కందూరిగోత్రపవిత్ర రణమున వెన్నిచ్చి వచ్చే నాయకాంచామల్ల కూటువమూకలగుండెడిగుల రణమున పంతము లాడి వెనకతీసే నాయకరగండ కోటానుకోమ్మానం జవరాలినిన్ని యేలినయేలికనున్న యరగండ్రాన విడిచిపాయ్యే నాయకాంచామల్ల శ్రీరంగనాథదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయిన కందూరినాయం కులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పెనుగొండవారి బిరుదు

స్వస్తి సమస్త పెనుగొండకేసరి అపుదుంబరాయ అకలంక మల్ల భట్టరభావ పరనారీమూర ఖండసహాయ బిత్తరపుగొయ్య అంత రాంతర అరిమండలీకులతలగుండుగండ తిరువీధి వీరచూడామణు లయిన పెనుగొండనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీ భవ—

వరువట్లవారి బిరుదు

స్వస్తి సమస్తవరువట్లవంశోద్భవ అకలంకరామ బల్లరగండ మూరులోకరగండ మూర్తిముకుంద ధరాభరిణబిరుదాంక రుద్రబిరుద బ్రహ్మరాటస గొలిపాకగోత్రపవిత్ర రాజనారాయణదేవదివ్య శ్రీపాద పద్మారాధకు లయినవరువట్లనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

నింగివెల్లివారి బిరుదు

స్వస్తి సమస్తనింగివెల్లి పురవరాధీశ్వర వెగువకులవంశతే మండలీకాంచామల్ల మెల్లాఘోడానుబంధతె మండలనాయకాంచామల్ల మెల్లాఘోడానుబంధతె దోయికులదంచుణి శౌరికుల నాయకాంచామల్ల నింగివెల్లి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పాండ్రాజులవారి బిరుదు

స్వస్తి సమస్తపాండ్రాజుల నాయకవంశోద్భవ త్రైలోక్యమల్ల భుజబలభీమ పాండ్యరాయమానమర్దన పాండ్యరాయ తలగుండుగండ పాండ్యరాజ గజకేసరి పరివారసంగడిసన్నాహ శత్రుతిమిరమార్తాండ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన పాండ్రాజులనాయంకులా న్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పులియాలవారి బిరుదు

స్వస్తి సమస్తపులియాల పురవరాధీశ్వర సత్యహరిశ్చంద్ర శౌచగాంగేయ మూరులోకరగండ గండగోవాళ కాంచీపురరక్షపాలక కనకపూర్ణదానధారాప్రవాహ అసహాయశూర విక్రమారాకనతార దేవబ్రాహ్మణ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన పులియాలనాయం కులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

ఉప్పనూరివారి బిరుదు

స్వస్తి సమస్త ఉప్పనూరి వంశోద్భవ దాయలతలగుండుగండ వైరివీరసామంతరాగొల అభేద్యవైరినాయంకకోటలగొంగ హంకార

రాయమండలీకరగండ అదటుమండలీకరవేశ్యాభుజంగ కూడివిచ్చు
నాయకరగండ కూటువరాయకొమార గుండెడిగుల ఉన్మదనమదన
మోహనవశీకర కామినీపంచబాణావతార దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మా
రాధకు లయినఉప్పనూరినాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి
విజయాభవ—

కంజరియవారి బిరుదు

స్వస్తి సమస్త కంజరియపురవరాధీశ్వర గండరాభరణ కూడి
విచ్చువరగండ వైరినారాయణ వైరిసామంత వైరిభుజాదండ వైరిగజ
కేసరి వైరినాయంకమదవిభాళ వైరిమన్నీలమోర చిక్క మొనసిన
చోట వెన్నిచ్చే నాయకరగండ హుంకారకొమరవేశ్యాభుజంగ దేవ
బ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన కంజరియ నాయంకులాన్వయ
బిరుదు విజయప్రశస్తి విజయాభవ దిగ్విజయాభవ—

యేటుకూరివారి బిరుదు

స్వస్తి సమస్త యేటుకూరివంశోద్భవ సామంతకొమర ఖండే
రాయ మల్లసామంతకొమరఖండేరాయ దాయలతలగుండుగండ పూర్వ
సింహాసనాధీశ్వర అవుణిభావనారాయణ కూడివిచ్చు నాయకరగండ
కూడలిసంగమేశ్వర శ్రీపాదపద్మారాధకు లయిన యేటుకూరినాయం
కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయాభవ దిగ్విజయాభవ—

పైడిపాలవారి బిరుదు

స్వస్తి సమస్తపైడిపాల వంశోద్భవ సువర్ణనక్షత్ర శ్వేతచ్ఛత్ర
లాంఛన చనసునాయంకరగండ యేరువశాజు రాజ్యస్థాపనాచార్య ఘుడి

యంకమల్ల అర్థిజనచింతామణి వొడ్డియదేవుని సర్వదళవిభాళ స్వామి కార్యధురంధర స్వామికార్య వంచకుని తలగుండుగండ పరమన్యభయం కర దేవబ్రాహ్మణ దివ్యశ్రీ పాదపద్మారాధకు లయిన పైడిపాలనాయం కులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

ఆవాలవారి బిరుదు

స్వస్తి సమస్త ఆవాలవంశోద్భవ నెరవాడగొంగ చేతనియంక తా నున్నకోట విడిచి మారుకోట సంపించేనాయకాంచామల్ల పరదళ భయంకర పరనారీదూర పరమునిస్తారక పరపురుషార్థక చౌషష్టివిద్యా వినోద నేలకువట్ట మాడునాయకాంచామల్ల దేవబ్రాహ్మణ శ్రీపాద పద్మారాధకు లయిన ఆవాలనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

శనగపూడివారి బిరుదు

స్వస్తి సమస్తశనగపూడివంశోద్భవ బిరుదుబిసగొంబు రాయర గండ ఛత్తీసాయుధప్రవీణ గండరాభరణ ఓరుగంటి వీరక్షేత్రాణో జింఝూమారుత పారావారగంభీర దుష్టరగండరాయ త్రిపురారిదేవుని తలగుండుగండ రాయకొమరవేళ్ళాభుజంగ విప్పర్లకోట విలువిద్య పరశురామ గయ్యాళించుమడమెట్టుగండ తురగారోహణ రేళారే వంత దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన శనగపూడి వాయం కులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

పాయేటివారి బిరుదు

స్వస్తి సమస్తపాయేటివంశోద్భవ పరబలసాధక వరివారసంగడి పన్నాహ కాళ్ళగిజీమూతవాహన కూడివిచ్చునాయంకరగండ మల్ల

కుమారమానమర్దన మామనియ్యంకరమార మారుమలయు నాయం
కరగండ కూడలిసంగమేశ్వర శ్రీపాదపద్మారాధకు లయిన పాయేటి
నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

గోసంగివారి బిరుదు

స్వస్తి సమస్త గోసంగివంశోద్భవ జంగిలీమండల (నాయ)
కాంచామల్ల మండలీకరమృగవేటకాడ నిశ్శంకసిర్భయమల్ల జాదువ
రాయ పరశులింగమ సప్తదళపతి నాయకాంచామల్ల వులువభానుని
సప్తాంగచూరకార మలుకనేమూలుని మానమర్దన గజగంధవారణ
తలాట రాయరావుత్త వేశ్యాభుజంగు లైన గోసంగి నాయంకులా
న్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మంగివూడివారి బిరుదు

స్వస్తి సమస్త మంగివూడినంశోద్భవ అత్యుగ్రనారసింహదంష్ట్ర)
అతులితపరాక్రమ మధురగుణసంపన్న భీమవిఖ్యాత బిరుదావళి
బిరుదాంకులఘటిలారి గణముఖనికళంక శ్రీపార్వతీదేవుని దివ్యశ్రీపాద
పద్మారాధకు లయిన మంగివూడి నాయంకులాన్వయ బిరుదు విజయ
ప్రశస్తి విజయీభవ—

మాధవరేకులవారి బిరుదు

స్వస్తి సమస్తమాధవరేకుల (కుల) కమలమార్తాండ దేవ
బ్రాహ్మణ భటవందన అరినృపాలవెన్నుసంబెట రాయకుండదీక్షాది
గురువరణము పొడగని శంకించే నాయకాంచామల్ల వులువులు
వ్రావర్తిన్ని? కోరుపట్టినాయకాంచామల్ల గుహుని రాజ్యస్థాపనాచార్య

లయిన మాధవశేఖరుల నాయంకులాన్వయబిరుదు విజయప్రశ స్తి విజయీభవ—

శిరుసునూళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్త శిరుసునూళ్ళవంశోద్భవ వైరినాయంకరగండ అరిరాయగండభేరుండ మేదినీరాయమలనరగండ బల్లాడరాయమద విభంజన వెన్నాడరాయని గర్వాపహరణ కూడివిచ్చు నాయకరగండ కొలనివీటి సర్వగర్వాపహరణ పరివారసంగడిసన్నాహ హేమాద్రి దానచింతామణి అరిబలతిమిరమార్తాండ దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన శిరుసునూళ్ళనాయంకులాన్వయబిరుదు విజయప్రశ స్తి విజయీభవ—

ముయ్యూర్వులవారి బిరుదు

స్వస్తి సమస్తముయ్యూర్వులవంశోద్భవ కన్నడదళవిభాళ గుత్తి హన్నిబ్బరగండ గుత్తిహత్తమున్వరగండ రాదేవు సహదేవు తలగుండు గండ బొగ్గులకొమాళ్ళ తలగుండగండ మొనమొట్టుగండ పెడమొట్టు గండ అభినవదిశావల్లభ అర్థిజనచింతామణి అలఘుతర్కప్రతాప దయారస ధీకలాప శ్రీనారాయణదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయినముయ్యూ ర్వుల నాయంకులాన్వయబిరుదు విజయప్రశ స్తి విజయీభవ—

శ్రీమొళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్తశ్రీమొళ్ళపురవరాధీశ్వర అసహాయగండనారా యణ త్రిభువనకోటగొంగ చలముకు చలమర్తిగండ తిక్కన బయ్యని తలగుండుగండ గంగాసుధుని తలగుండుగండ ఘుడికోటమల్ల మలుక

జీమూత తలగుండుగండ ఉత్తమగండ ఉభయరగండ ఉదుటుమ్మన్ని యరగండ దేవబ్రాహ్మణశీపాదపద్మారాధకు లయిన శ్రీమెళ్ళనాయం కులాన్వయచిరుదు విజయప్రశస్తి విజయీభవ—

అయోధ్యవారి బిరుదు

స్వస్తి సమస్త అయోధ్యపురవరాధీశ్వర సత్తిక తప్పువరగండ ఆదిరాజాన్వయచరిత్ర పూర్వసింహాసనాధీశ్వర అరుల పొడగని వెన్నిచ్చి వచ్చే నాయకాంచామల్ల కూడి విచ్చునాయకరగండ పరివార సంగడి సన్నాహ అయోధ్యనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

కొమరవెల్లివారి బిరుదు

స్వస్తి సమస్త కొమరవెల్లివంశోద్భవ పరబలసాధక పరబల నిరంకుశ వితరణగుణకర్ణ దానమాన వివేకవిద్యాధర ప్రజమెచ్చుగండ బంధుజనచింతామణి భరతసంగీత సాహిత్యరత్నాకర నాయకరత్నమ నవరసాలంకార సత్యహరిశ్చంద్ర దేవబ్రాహ్మణహితార్థక చాయకుల దీపకపవిత్ర యెర్వరాజు (రాజ్య) మూలస్తంభమ దొడ్డభీమదేవుని శిరచ్ఛేదన బలుసామంతుల తలగుండుగండ రణరంగవిజయ విజయ సన్నాహ మన్యభీమనేని దళవిభాళ ఆవులగోపునిదిశాపట్ట సమర నిశ్శంక మన్యభీమినాయని మానమర్దన మన్యమాదినేనివిభాళ మన్య హితని తలగుండుగండ రూపకందర్ప లక్ష్మీలక్ష్మణసంపన్న గుత్తి కోట ముమ్మినేని ప్రాణాపహార దళభీమినేని దిశాపట్ట అశ్వకామి దేవుని విదారణ యెర్వతొండభూపతి దక్షిణభుజాదండ మెరుగుటలు గులు గని వులికేనాయకరగండ ఉత్తమగండ ఉభయరగండ గండర గండ గండభేరుండ నారసింహ అనంతభండార యెర్వరాజు కార్య

హితార్థక దేవబ్రాహ్మణ శ్రీపాదపద్మారాధకు లయిన కొమరవెల్లి నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

చెరుకువారి బిరుదు

స్వస్తి సమస్త చెరుకునాయకవంశోద్భవ త్రైలోక్యమల్ల భుజబలభీమ పాండ్యరాజగజకేసరి పాండ్యరాయప్రస్థాపనాచార్య జొదుంబరాభరణ అభగ్గహివుళ గంధహస్తి గండనారాయణ పాండ్యవాశి తెలుంగు బొమ్మెదళవాయ మామడెకాంచామల్ల జంబులూరిపుర వరాధీశ్వర కలువణోలనిగండ భూపతిశిరఃఖండన చాగుగజాహత్తు రాయ జలుక్కరాయకోలాహల మన్నియచూరకార పసపులవంశ నిర్ధూమధామ ఆశ్రితపారిజాత బంధుజనకల్పభూజమ సాహసరఘురామ దేవబ్రాహ్మణ దివ్యశ్రీపాదపద్మారాధకు లయినచెరుకునాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మారట్లవారి బిరుదు

స్వస్తి సమస్త మారట్లవంశోద్భవ మల్లవోలి పురవరాధీశ్వర అభంగరాయ సాళ్వధట్టివిభాళ దుర్భిక్షవైరిమధ్యాహ్న కల్పవృక్షమ నుడిదంతిగండ శరభతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ శ్రీగిరి నాథదేవదివ్య శ్రీపాదపద్మారాధకు లయినమారట్లనాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

కొప్పాళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్త బిరుదుబొల్లోడుగండ అర్ధనారీనటేశ్వర చనసు నాయంకరగండ చెలువరగండ శలగోలపార్థివ లాలుగరిగజాంకుశ

విశలబిరుద ప్రతాపాధీశ్వర గురిజాల ముమ్మడేవు మానవిదళిత యిమ్మడిముమ్మడి దళవిభాళ దుగ్గిదారవేముల వీరక్షేత్రాణో భారతీక మల్ల దొడ్డపాటిసమరమన్నియ జంఝూమారుత మిమ్మిరేల ప్రాకార హల్లకల్లోల గూండూరి యాభళు తలగుండుగండ దూదిబొమ్మిరాజు మనోభయంకర ఎొడ్డియదేశాది సామంత గర్వాపహరణ గజరాజ బిరుదప్రతాపాధీశ్వర పొడవనిపోటున్న పెట్టనిత్యాగమున్న పొగిడించుకొనే మన్యకొమాళ్ళమిండ ఆడితప్పువరగండ అష్టదిగ్గాజమనో భయంకర ఆదిగర్భేశ్వర దేవబ్రాహ్మణ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన కొప్పాళ్ళనాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ—

నెలవెల్లివారి బిరుదు

స్వస్తి సమస్త నెలవెల్లిపురవరాధీశ్వర మార్బలసింహమ రాయనాయంక ఉత్తమగండ చెల్లూరణభూమి నాయకాంచామల్ల మల్ల వారటుమురారి పట్టుతలాట దక్షిణభుజాదండ యెర్వసింహాసనాధీశ్వర సింహతలాట రాయరాహుత్తవేశ్యాభుజంగ సంగ్రామపరశురామ దేవ బ్రాహ్మణ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన సూర్యపుటము గుడారంబును సువర్ణకెక్కెంబును కంచుడమారంబును కాలిపెండెంబును సింహతలాటంబునుం గలనెలవెల్లినాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీభవ దిగ్విజయీభవ—

నిడిమానివారి బిరుదు

స్వస్తి సమస్త సకలసామ్రాజ్యలక్ష్మీలక్ష్మణసంపన్న మహా సామంత పదవీసమేత అనవరతభోగభాగ్యధురంధర ఉత్తరసింహాసనా

ధీశ్వర సత్యహరిశ్చంద్ర సమరరఘురామ చారుకులదీపక నిడుమాని
గోత్రపవిత్ర ఉదయరాజు రాజ్యస్థాపనాచార్య మండలీకవీరప్రతాప
మండలీకరాజవేశ్యాభుజంగ మండలీకరగండ అర్థిగడపనిగండ ప్రత్యర్థి
తలగుండుగండ బాహుబలభీమ అన్నదాన ఉదకదాన వస్త్రదాన
గోదాన భూదాన చింతామణి సకలవిద్యాపారంగత సకలకళాప్రవీణ
సకలసేనాధీశ్వర యెర్వతోండభూపతి తలగుండుగండ అదవరాజు
దక్షిణభుజాదండ అదవకులరక్షక చెంచుమలచూరకార ఆదవెన్ని
దుర్గవిభాళ ఆదవెన్నిసప్తాంగహరణ ఆదవెన్నికొండభూపతి సర్వ
గర్వాపహరణ రాచూరి మదనిబెంకోలుగండ రాచూరి సోమని
బెంకోలుగండ రాచూరి సప్తాంగహరణ గిరిదుర్గవజ్రాయుధ వనదుర్గ
వైశ్వానర జలదుర్గబడబానల కాకతిగణపతిరాజు రాజ్యభారక గండ
భేరుండ పట్టుతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగ దేవబ్రాహ్మణ
ప్రతిపాలక పుత్రమిత్రకళత్రాది బాంధవసంరక్షక అఖిలధర్మస్వరూప
ఆదినారాయణ సేవాపరుండ సకలకార్యవిశారద కులస్థానపౌరుష
ప్రసిద్ధు లైననిజుమాని నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయీ
భవ దిగ్విజయీభవ—

విరియాలవారి బిరుదు

స్వస్తి సమస్త మన్నెకులసరోవర రాజహంస సరస్వతీకర్ణా
వతంస అయ్యనసింహ అరిబలగండ విరియాలకులకమలమార్తాండ
సత్యహరిశ్చంద్ర శౌచగాంగేయ పరనారీదూర కటకమున్నర్య శౌర్య
మున్నర్య బంధుజనకల్పభూరుహ నానాప్రశస్తు లైనయిమ్మడిరాజుల
తలగుండుగండ యొడ్డురాజులదిశాపట్ట పట్టల నీబలంబుల గెల్చిన
భీమనాథునకు కరికాలుండు మెచ్చి యిచ్చిన యుభయవింజామరంబు
లును సింహాముఖ కనకదండంబులును కాళాంజియు లోహాఖండ తుర

గంబును మాణిక్యతలాటంబును తెల్లపట్టుగుడారంబును కంచుడమారం
బును ముత్యాల కుచ్చుగొడుగు గల సురధాని నిర్ధూమధామ రాత
గుంట్లపురవరాధీశ్వర వైరికుమారవాహినీ భుజంగవైనతేయ కా ర్తి
కేయదుష్టతరక్షణ దాతనిర్ఘాతదోర్దండకరహాంతకమల్ల కార్ముకధనం
జయ పతిహితహాసుమంత భండనభీమ ఆజ్ఞాదండ ప్రతిజ్ఞాపరశురామ
పరబలభీమ దుష్టరాజగజాంకుశ టేరాసామంత భారామండలీకరగండ
గడి విడిచి కూడి విచ్చేనాయకాంచామల్ల వోరుగంటి కాకతిరాజు
రాజ్యస్థాపనాచార్య పరాక్రమకంఠీరవ శ్రీరంగధామదేవదివ్య శ్రీపాద
పద్మారాధకు లయిన విరియాల నాయంకులాన్వయబిరుదు విజయ
ప్రశస్తి విజయీభవ—

మట్నాళ్ళవారి బిరుదు

స్వస్తి సమస్త మట్నాళ్ళ సింహమ మట్నాళ్లగోత్ర మహా
మండలేశ్వర భండనపార్థివమిండ గజకేసరి దుష్టరాజగజాంకుశ రణరంగ
భైరవ కొంకణదిశాపట్ట రణరంగభీమ విమలకళాపారీణ అనంతభోగ
సంపన్న ఉభయదళ దక్షిణదేశాధీశ్వర సన్నద్ధ తురుష్కరసందోహ
సమరమార్తాండ ప్రళయకాల విక్రమ కళాపారీణ బిరుదుమన్యవిభాళ
ఉదయభానుం డిచ్చిన పలుబిరుదు రాహుత్త తనకింత బిరుదునేగి
నాయకరగండ బసువశంకర బిరుదంబు గైకొన్న మహామేటిప్రతాపశూర
కమ్మనూరి నాగన కోలాహల యిమ్మడి ముమ్మడి మండలీకరగండ కేరమ
మన్నియ విభాళ అటకుంట్ల పురవరాధీశ్వర మధ్యాహ్నవిరోధి నాయ
కాంచామల్ల మట్నాళ్లగోత్ర పవిత్ర భైరవవరప్రసాదక దక్షిణ
దోర్దండ సమరకీర్తికర్పూర ప్రబ్రహ్మండకరండ బిరుదురాజభయంకర
యేకాంగివీర చోడకటక వజ్రప్రాకార సంగడిరక్షపాలక బిరుదు గైకొని
కనకగిరిరాజులతో దలపడి ఖండతుండంబులు చేసి వారిశిరంబులు దును

మాడి మగటిమి మెఱసి త మ్మేలినయుదయభానుండు మెచ్చి యిచ్చిన కాలిపెండెంబును కంచుడమారంబును నవరత్నకలితతలాటంబును కరి తురగాందోళికంబులును మెచ్చియిచ్చిన మట్టూన్నాళ్ళనాయంతులా న్వయబిరుదు విజయప్రశస్తి విజయాభవ దిగ్విజయాభవ—

కదురునూళ్లవారి బిరుదు

స్వస్తి సమస్త కదురునూళ్ళవంశోద్భవ యడగండ వరదరాజుల తలగుండుగండ కోటానుకోమ్మ యేలినయేలికను విడిచి పొయ్యే నాయకాంచామల్ల పరదళము గని వెన్నిచ్చి పొయ్యేనాయకాంచామల్ల పరివారసంగడిసన్నాహ భండనభీమ శ్రీరామేశ్వరదేవ దివ్యశ్రీపాద పద్మారాధకు లయిన కదురునూళ్ల నాయంతులాన్వయబిరుదు విజయ ప్రశస్తి విజయాభవ—

పలుకునూరివారి బిరుదు

స్వస్తి సమస్త పలుకునూరి వంశోద్భవ నగర పంతము లాడి వెన్నిచ్చి వచ్చేనాయకాంచామల్ల యేలినయేలిక పోటూసించి తిరిగి చూచేనాయకాంచామల్ల ఏలినఏలికను రణమందు విడిచి పొయ్యే నాయ కాంచామల్లశ్రీరామేశ్వరదేవ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన పలుకునూరి నాయంతులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయాభవ—

రావిపాలవారి బిరుదు

స్వస్తి సమస్త రావిపాలవంశోద్భవ పెనుగొండకేసరి అవుదుం బరాయ అకలంకమల్ల భట్టరభావ పరనారీదూర ఖండసహాయ బిత్తరపు గొయ్య అంతరంతర అరిమండలీకుల తలగుండుగండ తిరువీది వీరచూడా

మణు లయిన రావిపాల నాయంకులాన్వయ బిరుదు విజయప్రశస్తి విజయాభవ—

కొమ్మునూరివారి బిరుదు

స్వస్తి సమస్త కొమ్మునూరివంశోద్భవ ఉత్తమగండ ఉభయర గండ విరోధించు నాయంకుల శిరఃఖండన ప్రతివిధానమాన పర బెంకోలుగండ పొన్న బలనాథదేవ దివ్యశ్రీపాదపద్మారాధకు లయిన కొమ్మునూరి నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయాభవ—

బలసట్లవారి బిరుదు

స్వస్తి సమస్త బలసట్లసింహమ బలసట్ల పురవరాధీశ్వర చోడ రాజ్యస్థాపనాచార్య లైన శరణాగతవజ్రపంజర అరిబలభీమ చనసు నాయంకరనిర్ధూమధామ రామేశ్వరదేవ దివ్యశ్రీపాదపద్మారాధకులయిన బలసట్ల నాయంకులాన్వయబిరుదు విజయప్రశస్తి విజయాభవ—

ధాన్యవోలివారి బిరుదు

స్వస్తి సమస్త ధాన్యవోలివంశోద్భవ అనవరతగుణగణాలంకార సహస్రాభరణ మండలస్తుత్య అభంగవీరనారాయణ శత్రుమన్యవేశ్యా భుజంగ శరణాగత వజ్రపంజర అనవరత కనక కర్పూరదానధారా ప్రవాహ ధాన్యవోలిపురవరాధీశ్వర శ్రీరంగధామదేవ దివ్యశ్రీపాద పద్మారాధకు లయిన ధాన్యవోలి నాయంకులాన్వయబిరుదు విజయ ప్రశస్తి విజయాభవ దిగ్విజయాభవ—

కోర్కంటివారి బిరుదు

స్వస్తి సమస్త మహామండలేశ్వర మహాసామంత పదవీసమేత ఉత్తరదిగ్భాగపూర్వసింహాసనాధీశ్వర ఆయోధ్యాపుర . సామ్రాజ్య

లక్ష్మీనిర్వాహక హరిశ్చంద్రమహారాజు రాజ్యస్థాపన విశేష కార్య
ధురంధర లోహితాస్య దక్షిణభుజాదండ భాగీరథ సకలకార్యవిస్తారక
అనవేమమహీపాలుని సకలసేనాధీశ్వర దితిపురమహారాజు రాజ్యభారక
యిక్ష్వాకసేనాముఖ రవికులాంభోనిధిచంద్ర హరిక్రీడావినోద అజు
పాదపంకజభ్రమరాయమాణ దశరథమనోరథ సౌస్థిల చతుర్దిక్
మహీమండల మండితాయమాన రామభాగీరథ లక్ష్మణశత్రుఘ్న
కార్యనిర్వాహక మాహిష్మతీపురవరాధీశ్వర శ్రీలక్ష్మణదేవమహాపట్టాభి
షేకమహోత్సవ మహాసంతుష్ట కరికాలచోడ రాజ్యసముద్ధారక కావేరీ
తీర శ్రీరంగనాథదేవ దివ్యశ్రీపాదపద్మారాధక చతుర్థకుల సుధార్ణవ
సంపూర్ణచంద్ర రాజేంద్రచోడ రాజ్యప్రతిపాలక సమరముఖ హను
మంత కోర్కంటిగోత్ర కదనత్రినేత్ర వెన్నిచ్చి కుడు? నాయకరగండ
కార్యబృహస్పతి స్వరూప ఘడికోటమల్లయలదాయరాక్షస వైరివన
కుఠార శత్రుకులనిర్జిత అరిబలతల్లడ సాహసాభరణ గిరిదుర్గవజ్రాయుధ
స్థలదుర్గ హలాయుధ వనదుర్గవైశ్వానర జలదుర్గబడబానల సత్యహరి
శ్చంద్ర యేరువ కర్ణుని నముఖంబున పంజులబండవాగున సబలాన
వులిని బొడిచిన సబల సహస్రబాహ పులియమారోక్కలుగండ బాహు
బలభీమ వైరిగజవిదళపంచానన సమరముఖరామ దీక్షాదక్షపారిజాత
పరివారసంగడిసన్నాహ అఖిలజనపురుహూత ఆశ్రితపారిజాత వాడూరి
పురవరాధీశ్వర శ్రీనరసింహదేవ దివ్యశ్రీపాదపద్మారాధక యిత్యాది
నామాదిప్రశస్త సమస్తహితు లైన కోర్కంటినాయంకులాన్వయ
బిరుదు విజయప్రశస్తి విజయీభవ—

మారట్లవారి బిరుదు

స్వస్తి సమస్త మారట్లసింహ మారట్లగోత్రపవిత్ర మధ్యాహ్న
కల్పవృక్ష. దుర్భిక్షవైరికామధేను కల్పవృక్ష చింతామణి మాన

దుర్యోధన నుడుదంతిరాయచేకొలుగండ హంపీరహరిసాలకసమాన
అసహాయశూర పొడువనిపోటు పొగిడించుకనే మన్నెకొమాళ్ళమిండ
బిరుదు పొగిడించుకొని త్యాగమియ్యక జుణిగేమన్నెకొమాళ్ళమిండ
కలుగొండవీరక్షేత్రాణో భారతీకమల్ల కలుగొండయుద్ధరంగమందు
వన్నిద్దరు సామంతుల జంపిన భారతీకమల్ల అదటురాయమానమర్దన
హంకార రాయజగజ్జ్యోతి మన్నెనెరవాహిసీకోటలగొంగ మలకగజ
సింహమ కోర్కొంటిసింహ ఆదవిన్నిరెడ్డి మస్తకరంపమ ఆరవెల్లి
నాయంకుల ఆత్మబాంధవ కోర్కొంటినాయంకుల కోలాహల డెబ్బదే
డ్డురుగోత్ర పద్మనాయకబాంధవ అప్రతిహతప్రతాప పరబల విదళం
చిత? పరవీరభయంకర అదురుమన్నెకొమరమిండ మలయమన్నె
కొమాళ్ల మస్తకరంపమ తలయు మన్నెకొమాళ్ళ వెలయచేసిన
తాత్పర్యనిర్వాహక ఏకాంగివీర రణమందు యెంతటి వీరనైన సంహా
రించినయట్టి సింహవీరబలాఢ్య కంభంమెట్టు నాయంకుల గర్వాపహార
యేరువరాజుల నెత్తిపిడుగ ఉదయరాజు రాజ్యస్థాపనాచార్య గజపతి
గజసింహమ సమరాన మడమ దిరిగే నాయంకరగండ సున్నెరాయని
మస్తశూల గంభీరశూరుని హల్లకల్లోల దుర్గదళవిభాళుని నిర్ధూమధామ
బంగాళఘ్రతుని ప్రళయాంతక కుమారభీమునికోలాహల శీకాటిరామని
శిరచ్ఛేదన అయ్యారవిపురవరాధీశ్వర మోహినీపట్టవగ్గన సత్యభాషా
హరిశ్చంద్ర దుష్టనిగ్రహ శిష్టప్రతిపాలక చాపగాంగేయ ఆలపూరి
బాలబ్రహ్మేశ్వర శ్రీపాదపద్మారాధకు లగు మారట్ల నాయంకుడగు
మల్లారావు

సీసమాలిక.

తండ్రెల్ల యసునూరు ధర్మంబు పాలించి
యందుఁ బ్రఖ్యాతి వైయె యమరుచుండి

మల్లప్పకీర్తులు వెల్లివిరియఁ జేసి
శ్రీమల్లికార్జునసేవ గొనరి
.....
భక్తిసంపన్నుఁడై ప్రౌఢి మీఱి
శ్రీశైలమందున శివభక్తియుక్తుఁడై
మల్లికార్జునసేవ మమత నొంది

భక్తులలోపలఁ బరమభక్తుండన
నతనివరమునను నధికబలుల
వీరమదేవుండు వెలయుపుత్రుల మువ్వు
రను గాంచె నిల మూర్తిత్రయము లనఁగ
యువ్వరివ్వరటన్న నహితులఁ జెండాడి
మంతు కెక్కుకొమారమల్లఘనుఁడు
మల్లప్పకీర్తులు వెల్లివిరియఁ జేసి
ధర్మంబు నాల్గుపాదముల నుండ

బహుదళంబులఁ గూల్చి బలమునఁ జెండాడి
గుతికొండదుర్గము నతుకుకొనియె
నాదుర్గమం దున్న (యరుల) సామంతులఁ
బడఁదన్ని పరిమార్చి బలియుఁ డంత
నాక్రమించుకొనియు.....
.....
కోట యాళువరియుఁ గొమ్మ కొత్తడములు
భద్రపఱచి.....
అదిమొదల్ గుత్తికొం డనుపేరు - నతి
మదమునఁ జెండి కొమారుఁ డనఁగ

నతనివంశం బెల్ల నధికతేజము చెందెఁ
బుత్రాభివృద్ధిచేఁ బొలుపుఁ గనియె
వీరివంశం బెల్ల వీరవైష్ణవు లైరి
కడమవారలు కలికంఠభక్తు (లైరి?)
మల్లప్ప కనుజుఁడై మహిమోదవిలసిల్లి
.....
వీరభద్రవిభుండు విక్రమోర్కులవంటి
సాహసవంతుల సంహరించె

గంగకు సాటిగాఁ గడు విక్రమించిన
... .
కృష్ణవేణ్ణానది కేవలపశ్చిమం
బేలేశ్వరం బన నెసఁగుపురము
ముట్టడిగాఁ జుట్టి మొనసినశత్రులఁ
బరిమార్చి యార్చియు బలియుఁ డగుచు
ననిబారి కెదురుచు నందున్న రాజుల
నతులితశక్తు లై హత మణంచి
దిక్పాలకుల నెల్లఁ ద్రిప్పుచుఁ దోలిన
వీరభద్రుం డన వెలసె నప్పు
డావీరభద్రుని నతిమోదమునఁ జెండి
యేలేశ్వరపువారు హెచ్చి రపుడు
వీరభద్రునికిని వెలయఁ దమ్ముం డైన
మాచభూపాలుండు మహిమ మీఱి
శ్రీపర్వతంబునఁ జెంద్రశేఖరుఁ గాంచి
యతనిపాదములకు నతి యొనర్చి

భాగ్యసంపన్నుఁడై బహుపదార్థముఁ గూర్చి
యొక్కఁడ నుంపుదు నిది యటంచు
వీరమాంబను దల్లి వివరించి యడుగఁగా
ఘనశివాలయమునకడను వెలయ

.....

తల్లియు మతిచేత ధర్మపరుఁడు
శ్రీపర్వతంబును జెన్ను మీఱఁగఁ గాంచె
మనసిజహరుఁ డైనమల్లికార్జునునకు?

గోపుర ప్రాకార గర్భగృహంబులు ?
పసిఁడినిర్మితులుగాఁ బరిఢవిల్లఁ
బడితరంబులు చాల బహుళముల్ చేసి శా
శ్వత మైనపరమేశుభక్తి మీఱి

.....

ధర్మంబు విశ్వమంతయును నిండ
సూర్యచంద్రాదులు సొంపైనభువియును
నాకాశవాణియు నఖిలమునులు
నష్టదిక్పాలకు లలరెడుకాలంబు

తనకీర్తి ధర్మంబు నొనరఁ గాంచి
యంతయు నటమీఁద నహితులఁ జెండాడి

.....

గుమ్మళం బనునూరుఁ గొమరొప్పఁ గావించి
పట్నంబు కోటయు భద్రపఱిచి
పదివేలబలముల హృదయసమ్మతి యైన

.....

వారియాస్తబలంబు నలనొప్పఁ జూచియు
నిదియె వేళ యటంచు నెచ్చరింపఁ
బదియుఁ దొంబదివేలు పరబలంబులవారి

.....

బహుబలంబులఁ గూర్చి పరహక్కి మొనసిన
రణమున శినరభూరమణుఁ గొట్టి
వీరమహాదేవువిక్రమ మెడలించి

.....

జయ మటఁ జేకొని జగదేకమల్లుతి
భువనైకమల్లుర నవనిఁ గూల్చి
వీరభైరవు నిల విదళించి మించియు

.....

మదగజకుంభకుంభములు ద్రవ్యాలు చేసి
బలపరాక్రము లైన బలియుల ధర*

వీరకుమారవరుల ఘూర్జరయిల్వలరాయ దండధరోద్దండసామంతుల
బరిమార్చియు ఉదయరాజు రాజ్యస్థాపనాచార్య లైనడేగనాగదేవుని
శిరంబు ఖండించి రణగబ్బిని రణములో ద్రుంచి కాసులసోముని గర్వం
బణంచి సాహసప్రతాపు లైన బలియు డైనట్టి బలవీరసామంతుని బలి
యన బంధన? బట్టి మల్లనిబెంకోలుగండ యేరువభీముని శిరచ్ఛేదన
గర్వించి యెదిరినకాల్వసేనుని శిరంబు ఖండించిన వరబలాఢ్య దిశాధి
పతి యైన 'దేసింగరాయని రాజ్యంబు నిల్పినరమ్యయశోలగ విలసిల్లి
వంశాభివృద్ధి నొనరించి హరిహరభక్తులై యతిమోదమున నెంది ధర్మ

---

*ఈ సీసపద్యాలిక తప్పులతడకగా నుపలబ్ధ మయినది. శక్య మయిన సంస్కారములు జరిపి యిట్లు ప్రకటించితిమి.

జ్జలని చాల జనులు మెచ్చంగ వెలసి రన్నదాన ఉదకదాన కన్యాదాన కనకదాన గోదాన భూదాన గజదాన షోడశదాన మహాదాన విశేష దాన సప్తసంతానాధీశ్వర సమర్థు లైన త్రిమూర్త్యాకం బైనట్లు కుమార మల్లప్ప వీరభద్రవిభుండు తంగెళ్ళమాచాకాపు మొదలుగా త మ్మేలిన కరికాల(రాళి?) చక్రవర్తిని దర్శించిన నాన్యపాలుండు మెచ్చి యిచ్చిన మహాఘనరాజ్య బిరుదసంపద లెట్టి వనిన తనచతురంగబలంబులకు సేనాధిపతిగా పట్టంబు గట్టి వజ్ర వైడూర్య గోమేదిక మరకత మౌక్తిక పుష్యరాగ నీల కెంపు పచ్చలు మొదలైన నవరత్నఖచితంబు లగు బహుభూషణంబులును చీనిచీనాంబరంబులును గంధ కస్తూరి కుంకుమ పరిమళాలంకారం జేసి సింహాముఖంబు కనకదండెందలంబును కంచు ఢమారంబును గండపెండెరంబును కాలండెయు నుభయవింజామరం బులు ముత్యాల జంపుగొడుగును తెల్లపట్టుగుడారంబును పంచవన్నె వాద్యంబును అరిరాయ లాలుసరిగబాంకుశంబును గజతురంగంబులును శుభ్రవర్ణం బైనవీరహనుమంతకొక్కెంబును కర్పూరతాంబూలంబు లును ఆలపూరి బాలబ్రహ్మేశ్వర శ్రీపాదపద్మారాధకు లయిన మహా వీరరభసకౌత్రవంతు లగు మార్లనాయంకు డగు తంగెళ్లమాచా రావుకు యీ బిరుదు ప్రశస్తులు మహావీరపదవీసామంతులకన్న మును పుగా నొసంగిన మెచ్చి శరభతలాట రాయరాహుత్త వేశ్యాభుజంగుడై తన భుజాబలిమిని కులబిరుదు చలబిరుదు సంతరించి మార్లనాయంకు డగు తంగేళ్ళమాచారావు తెచ్చిన అన్వయాదిబిరుదు విజయప్రశస్తి విజయాభవ—

కొప్పనూళ్లవారి బిరుదు

స్వస్తి సమస్త కొప్పనూళ్లసింహమ కొప్పనూళ్లగోత్రపవిత్ర కన్నడమలెనేని తలగుండుగండ కాపురపుమలెనేని తలగుండుగండ

దళపతిరావు సప్తాంగహరణ వేమవరపు లింగమనేని తలగుండుగండ
కొత్తకోటమలెనేని కోలాహల పెంపారాయల ఆదిమూలమ కంబం
మెట్టు నాయంకుల కంట్లోటినెరస భల్లాని పట్టుక భంగపఱిచిన అభంగ
విక్రమ ఆడి తప్పేటివారి తలగుండుగండ తగవు తప్పి నడచేటివారలక
మిండ పులిమీసాల నుయ్యాల లూగిన మహావీర శరణాగతరక్షామణి
అసహాయశూర మన్యగజకంఠీరవ సర్వశాస్త్రిప్రవీణ కైసేయని భుజ
బలపరాక్రమవంత రూపజితకందర్ప డెబ్బదేడ్గురు పద్మనాయంకుల
వశీకర కాటయవేమని తలగుండుగండ మండవమలెనేని మస్తకరంపమ
ముగురురాజుల పూజాలింగమ పాతాళగరుడ పంజరాదుల నెత్తిపిడుగ
మళయాళరెడ్డిమస్తకరంపమ సూరసేన సూరారెడ్డి శిరచ్ఛేదన అవుటు
కోటమల్లానాయుని సప్తాంగచూరకార ఆదినరాహరెడ్డిని భంగపఱిచిన
కొప్పనూళ్లనాయంకుల త మ్మేలినభల్లానచక్రవర్తి రప్పించి గంధ
కస్తూరి పరిమళద్రవ్యంబు లొసంగి నవరత్నభూషణాంబరంబులు
కర్పూరతాంబూలంబు లొసంగి పాంచాలరాజులమీద సెలవనిన
సెలవు గైకొని దొడ్డు కొంచమని చూడక వారిబలంబు లరువదియారు
వేలగుర్రంబులు నెనమన్నూరు గజంబులమీద అయిదువేల కాల్బ
లంబు లారువేల గుర్రంబు లేబదిగజంబులతో రాజుల కెదురు నడచి
గజంబుల కడిఖండంబులుగా జెండి కాల్వురబలంబుల కాలునిపురి కనిపి
తురంగంబుల తుత్తుమురుగా నఱకి పాంచాలరాజులతలలు ఖండించి
విజయంబు చేకొని త మ్మేలినభల్లానచక్రవర్తిని దర్శించిన ఆనృపాల
ఘనుండు మెచ్చి యిచ్చిన ఘనరాజ్యబిరుదపదసంపద లెట్టి వనిన అరి
రాయ లాలుసరిగజాంకుశంబును సురుమాయిబిరుదున్న బాలార్క-
జాదున్న సూర్యపుటముగుడారంబును సువర్ణతలాటంబును కాలి
పిండెంబును కంచుఢమారంబును కనకదండెందలంబును నుభయ

వింజామరంబులును ముత్యాలజంపుగొడుగును పంచమహావాద్యంబులు
మొదలైనవి యొసంగిన గైకొని మహాపదవీసామంతు లైన కొప్ప
నూళ్లనాయంకులు మహాపరాక్రమవంతు లైనరావు వంశోద్భవు లైన
తిప్పారావు అన్నమనేడు మొదలుగా నాచంద్రార్కంబుగా నీ యాది
చలబిరుదు సంతరించిన విజయాభవ—

సీ. 1యవనుల గెల్వఁడే యంపరాయలు చూడ
నెట్టైనఁ గంభము మొట్టుబెట
పరివంధియోధులఁ బఱపఁడే వాఁడిమై
నుద్దండవృత్తిఁ గోనూరియొద్ద
గాటయదేవభూకాంతుసైన్యం బెల్లఁ
గొట్టఁడే యలగుంగుగొలన్కకేన
చమరపామాత్యుని సాచి కొట్టఁడె.....
కొండవీటను బెద్దకొండగడిని
ప్రబలరణరంగజయభేరిభాంకృతుండు
రాయచేకోలుగండ ధరాధినేత
రామరఘురామబలభద్రరామనిభుఁడు
దీప్తబలుఁ డైనగజరావుతిప్పఘనుఁడు:

సీసమాలిక.

శ్రీవిష్ణుదేవుని శ్రీపాదమునఁ బుట్టి
గంగకు సైదోడనంగఁ బ్రబలు
పంటవంశాగ్రణి పరమపావనుఁ డైన
పేటయల్లన్నకుఁ బ్రియతనూజు
లయ్యన్న నీవును నలఘుఁ డాపేరప
నాగన గంగభూనాయకుండు

---

1 ఈపద్యము ప్రత్యేకముగా నిండే మఱొకచో ముద్రితము.

రంగభూపాలుండు రణవీరగాండీవి
వసుధ నార్గురు చక్రవర్తు లనఁగ
మిముఁ బెంచ వార్తాన మీమేనమామ వే
వారెడ్డి చెన్నభూవరుఁడు వాసి
వన్నెగా మిము రాయమన్నీలు దొరలును
రాజులుఁ గొనియాడఁ దేజముగను
నీసోదరులలోన నెలకొన్న నాగన్న
రణవిక్రమార్క వీరప్రతాప
శాలి నిశ్చలవృత్తి శాత్రవబలముల
బలసి కొతుల దండములను గవయు
తద్వైరిసంఘ మందఱి.....తన
కరఖడ్గధారచే నటికి నటికి
దెంబివురిబయళ్ళ సింహాలగ్నవ్యక్తి
దేవతల్ దెచ్చినదివ్యరథము
రహి నెక్కి చేరి వీరస్వర్గ మచ్చోటఁ
దదనంతరంబున హాదలు మొఱసి
తక్కినరిపులు నీతమ్ములు రంగన్న
నిలిచి ఖడ్గా.....ద్రుంచె
.....
మేనికి భూషణమ్రోక మమర
వీ కొంతయును ..... నీయుగాఁ జూపుచుఁ
బారుషఖ్యాతిచేఁ బరిధవిల్లు
గంగన్న రంగప్ప కదనశూరవీరుల
బత్తితో నినుఁ గొల్వ నత్తి నీయు

చెలఁగఁ బ్రౌఢి మెఱసి శ్రీమంతుఁ డైనట్టి

.....

హేమాద్రి దానచింతామణి భోగసు

త్రాముఁ డంబుధిగభీరగుణశాలి

కనకశర్వ్వారవసంతరాయఁడు సత్య ?

సద్గుణాంచితుఁ డార్యజనవిధేయుఁ

డంగనాజనమోహనాకారరూపవాఁ

చాలుండు రాయవేశ్యాభుజంగ

జగనొబ్బగండ నిశ్చలవీరనారాయ

ణాంకసద్బిరుదాంకుఁ డమితకీర్తి

రేఖాప్రతాపధురీణుండు పంటవం

శాగ్రణి నిశ్శంకుఁ డర్జునాంశఁ

జెలువుగా విలసిల్లె గజదుర్గానకు ?

హృదయ భీకరమహాబిరుద మైన

దేసూరికోటలో వాసి వన్నె ఘటిల్ల

బంధువుల్ దొరలును బరిజనముల

తో నుండె...నని మానవేంద్రులు మెచ్చి

రయ్యారె సకలదిగంతరముల

నంతలో ఖాఁఖానుఁ డాగ్రహింపఁగ సుబా

మీఁద దండెత్తి.....ఘుండి

కోట ముట్టడి వేసికొని దోషచిత్తుఁడై

యక్కడి ఘుడికోట లాక్రమించు

మని శాగితమి పంప నంబరుఖానుండు

నది చదువుక (వేగ) హాదలు మొలసి

బల్లిదుం డగుముర(రల్లు)ని బాలోజి
యహిపతి రాయభూరాగ్రగణ్యు
బాజఖానుని.....వంతుఁ డైన
మహ్మదుఖాను దుర్మత్తుండైన
కైరాతఖానునిఁ బేరుపేరులఁ బిల్చి
ఘడిసీమ లన్నియుఁ గట్టు మనుచు
నెలవు పెట్టిన వారు బలువిడి నే తెంచి
యతివేగ మటముకో టాక్రమించి
క్రూరుఁ డైనట్టి దుర్గోజిపండితులను
నిర్భయు నచట తాఁకెంబు పెట్టి
యలకోట తెల్నాట కోటాదిగాఁ గల?
కోటల నన్నియుఁ గూడఁగట్టి
ముట్టడి సేయను మొనగాండ్రఁ గైసేసి
బాధాపరానను ధాఁకె ముంచి
కంచి చెంగలపట్టు కరుగుడిపాలెంబు
నాక్రమింపఁ దలంచి యలమురారి
జల్లి యున్నగ్రసాహసి బాలోజి
.....
అహిపతిరాయండు నయ్యవారిపురంబు
.....
పేటలు గెల్చియు బెరుకుగాఁ గంచిపై
జగడ మిచ్చిరి ప్రజల్ పగిలిపాఱి
నంతటఁ గంచితో నెంతయు ముట్టడి
బాఁకినచో నిపు డాఁక మొఱసి

నిను బంతరించినన్నృపమణీ దామర
వేంక టేంద్రుని రాజ్యవిభవమెల్ల
నుద్ధరింపఁ దలంచి యుద్ధరన్నాహమై
యవ్వుడు దామర యుక్కభూపు
ననుమతిఁ గైకొని పినతండ్రి యైనట్టి
పెదకృష్ణవిభుని నీ (పెద్ద) యుల్లుఁ
డత్యంతరణశూరుఁ డైనదేవాకెడ్డి
పెద్దన మొదలైనదొరల దేసూర నునిచి ?
యధురాంతకపుగోత్రమన్యసింహము ...
కూచి నేయించి గగ్గోలుగాను
పల్కు వెల్కును లేక యత్యంతఘోరమై
బహువాద్యఘోషముల్ పరిఢవిల్ల
భట్లు నీబిరుదు లేర్పాటుగాఁ బొగడంగఁ
గటికెవా రెచ్చరిక లటు నేయ
నెలయోధ లగురెడ్డిదొరల రాజుల మంచి
కైజతపోటరికాండ్ర వీర
భటుల హెచ్చైనతుపాకులచేరువ
కాండ్లఁ గూర్చుక భయంకరనిరూఢి
గా శత్రుపురములు గాల్చినాఁ డుగ్రుని
ధాకతో మటముకోటలను జేరి
కదిసి లగ్గల కెక్కి ఖడ్గధారలచేత
బిరుదురావుత్తులపించ మార్చి
గబ్బిగంబుల (వీర) కంఠనాళంబులు
గరిమ రిగ్గునఁ దెగ నటకి నిందు

శిలెదార్ల బొండుగత్ దెగటార్చి సీల్చిన ?
రిపుపతానీరాతు - లమ గొట్టి

.....

కపటగరీజుల గర్వ మణఁచి

.....

వీఁక మరాటీలపే రణంచి

అభిసికణోజుల యంగముల్ దెగటార్చి
దళక్త దృగ్గ్రోజిగళముఁ ద్రుంచి
నెత్తురు మాంసంబు మెత్తనిక్రొవ్వును
రణభూతథేతాళరాజు కపుడు
విందు గావించవహో వీరలక్ష్మిని జెంది
దయ వచ్చి ధర్మదారయును వేగఁ
బట్టించి యంతటఁ బటువిజృంభణరీతిఁ
దనరుచుఁ గీర్తిప్రతాప మలర
నతనిడాలు డమార మతనిదస్త్రాత
మంతయుఁ గైకొని.....

.....

గావించి చెంజిలగ్గల కెక్కువలె నని
పొడ వైననిచ్చెనల్ పొంకవతిచి
పలుఫిరంగీగుండ్లు బాణాలమోపులు
మందుతిత్తులు చాల నందగించి
యుల చెంజిలోఁ గలమలక మొల్కలు పలు
రకమైనప్రజలు హేరాళముగను

ముక్కలు గోయించ నుక్కుచిప్పలు చాల
చేయించి నీపరిసేవకులను
విడిచి చెంజీపురివీధిని - నిధుల
రాశికాకిట మెల్లు రాల హెచ్చు
విడిపించినాఁ డతిహృద్భీతి దీనుఁడై

.....

అంబరుఖానుండు నంతట బాలోజి
యహిపతిరాయండు నలముదారి
జల్ల్యాదిగా దొడ్డసరదారు లందఱు

.....

అదె వచ్చేఁ బేట కృష్ణార్జునుం డంచును
వెలిచువారును బూరి గలిచువారు
నై విజ్ఞిపోయిరి యలసరదారులు
నీయుద్ధజయము వర్ణింపఁ దరమె
యీవార్త వినినమన్నీలు దామెరవేంక
టోర్వీవరుండు.....న
కనుజన్మఁ డైనరంగప్పఁ దోడ్కొని రాజ
సమునబాబు.....పొడ ?
గని పిల్చి నీవు గెల్చినగెలుపులను నా
యనివారు దెల్పఁగా విని నబాబు
జోకతో నిచ్చ మేలోక్క యెలమిని బా
బాసహా శౌర్యం బయారె యనుచు
.....మెచ్చి పంపె వైభవ మొప్పగాను
కాలీలు చౌకటుల్ నాలుగగలు

గీ.....కట్టిమన్నీలలోనఁ
గదనహాంవీర పేచెల్లఘునకుమార
కృష్ణభూపాలచంద్ర సతీక్ర్తిసాంద్ర
ధరణి వర్ధిల్లు మాచంద్రతారకముగ.

దాచునూళ్ళగోత్ర బిరుదు

స్వస్తి సమస్త సకలసామ్రాజ్యలక్షణాలంకార వీరగుణాభరణ విక్రమప్రతాప దాచునూళ్ళగోత్రపవిత్ర దశదాన నిత్యదాన విలంబిత పరదళవిభాళ గంధవారణ గంధస్తుత నిశ్శంకమల్ల వేంగిమువ్వరగండ కాలవిమన్నియల తలగుండుగండ అసహాయశూర విక్రమార్కావతార కొదమసింహమ సకలశాస్త్రిప్రవీణ స్థలదుర్గహరణహాలాయుధ వన దుర్గవైరివైశ్వానర గిరిదుర్గదళన వజ్రాయుధ సత్యభాషాహరిశ్చంద్ర చాపగాంగేయ ఆహవభీమార్జున పరశురామ దుష్టనిగ్రహ శిష్టపరి పాలక దశరథరామ యుద్ధరంగమందు మడిమె దిరిగే మన్నెకొమాళ్ల మిండ బిరుదు పొగిడించుకొని త్యాగ మియ్యక జూణిగేమన్యకొమాళ్ళ మిండ కలుగొండ వీరక్షేత్రాణో భారతీకమల్ల ఆదిమన్యరెడ్డి మస్తక రంపమ ఆరవెల్లినాయంకుల ఆత్మబాంధవ కోర్కొంటినాయంకుల కోలా హాల యిమ్మడిమువ్మడిగండ నాయకరగండ హుత్తిత్తపోమండలీకర గండ నాస్తింబరగండ నాళువబ్బరగండ ప్రతిగండభైరవ ప్రళయ మారోకులుగండ యెకుకుడుగాండ్ల దీక్షాదిగురువ డబ్బెయేడ్డురు గోత్రపద్మనాయకబాంధవ అడిండిన(?) తలగుండుగండ మచ్చరుద్రమ దేవుని మానాపహరణ కన్నడమలెసేని కంఠవిదళన వేమవరపు లింగమ నేని విదళించిన పరాక్రమకంఠీరవ బండికోటరెడ్డి ప్రాణాపహరణ కుట్లూరి మారారెడ్డి మస్తకరంపమ వీరకుమార ఘూర్జరరాయధట్ట విభాళ యిల్వలశాయనిశిరఃఖండన సుంకమల్లనిభోజ్ర్పాణాపహార పథ

బలసాధక ఏకాంగివీర భద్రచంద్రగుప్తమానమర్దన అదితిసోదరగండ? సత్యహరిశ్చంద్ర మానదుర్యోధన ధనగిరిదుర్గవల్లభ దుర్గనిశ్శంకమల్ల బిరుదభీకరు లయినట్టి బిరుదుఘనులు తమ్మిలిన ఓరుగంటి ప్రతాపుండు తనచతురంగబలంబులకు సేనాధిపతి దాచునూళ్ళ గోత్రోద్భవుం డైనగుండయ గురునాథారావును పట్టంబు గట్టి లాంగూల గజపతి బలంబుల మీద పంపు సెలవనిన సెలవు గైకొని వానిబలంబుల బాఅదరిమి చతురంగబలంబుల హతముచేసి వారి బిరుదులు గైకొని గజతురంగంబులను ప్రతాపునిసముఖంబున నుంచిన సంతోషభరితుండై బిరుదంబుల నొసంగె అవి యేవి యనిన వాని కనకదండము అందలంబును కంచుడమారంబును కాళాంజియు గండపెండేరంబును నుభయ వింజామరంబులును మాణిక్యతలాటంబును సింహాసనాలును తెల్లపట్టు గుడారంబును సూర్యపుటము గుడారంబును సురుమాయి బిల్లులున్న వంచవన్నె నవాయుధంబులును బిరుదంబులును దాచునూళ్ళగోత్ర పవిత్రుం డగు గుండయగురునాథునకు గంధకస్తూరి కుంకుమ పరిమళాలంకృతుని చేసి యంబరకర్పూరతాంబూలాదుల నొసంగెను పెంచి తనభుజబలంబువల్ల చలబిరుదురగండడై షోడశమహాదానంబులం జేసి సంతానంబు వడసి (నర?)సింహదేవ దివ్యశ్రీపాదపద్మారాధకు లయినవారి వంశంబులవారలకు ఆయురారోగ్య పుత్రపౌత్రాభివృద్ధి యవుపట్టుగా (సుభన?) కనకవస్తువాహనసమృద్ధి యగునట్టుగా వరంబు వడసి ధర్మాతుం డవని నాచంద్రతారార్కంబుగాను జయ విజయీభవ దిగ్విజయీభవ—

గని తిమ్మానాయఁడు

ఈతఁడు కృష్ణరాయలనాఁటి వాఁడు. నంద్యాల తాలూకాలోని గని రాజధానిని ముఖ్యనివాసముగాఁ జేసికొనియున్నందున నితనికి గని తిమ్మానాయఁడనువ్యవహారము కలిగెను.

అచ్యుత దేవరాయల ప్రభుత్వకాలములో గుండ్లకమ్మ యను నదిసమీపమునఁ బుట్టకోట యను పట్టణములోఁ జాబోలు తిమ్మరాజనునతఁడు తనతమ్ముఁ లైనకొండ్రాజు, నాగరాజు, అన్నమరాజు మొదలైన వారలను సహాయముగాఁ దీసికొని సైన్యముతోఁ గూడఁ బోయి పల్నాడు, గురిజాలసీమల పశువులను దొంగిలించెను. వినుకొండ సీమ, తంగెళ్ల సీమ, పొదిలెరాజ్యము, అమ్మనవోలు, ఉదయగిరి, చిరువెళ్ల, సిద్ధాపురము సీమ యను ప్రదేశములను దోఁచి నందికనుమలో మనుష్యులు నడవకుండఁ ద్రోవ నరికట్టెను. రాయలవారి కోట నాక్రమించెను. అతని సపరివారముగ సంహరించుటకై యచ్యుత దేవరాయలవా రీగని తిమ్మానాయునిఁ బంపిరి. ఇతఁడు పుట్టకోట యొద్ద గొప్పయుద్ధముఁ జేసి చాబోలు తిమ్మరాజును సపరివారముగ సంహరించి తొండమూరయగుళ్లకోటను సాధించి యచ్యుతదేవరాయల వారివలనఁ బెక్కు మన్ననలఁ గాంచెను.

వెలుగోటివారి వంశావళియందును, వెలుగోటివారి వంశచరిత్ర యందును నితని ప్రశంస కలదు.

సీసమాలిక.

శ్రీమించు వెలుగోటి చినతిమ్మభూపాలుఁ
డెలమి శ్రీగిరిదేశ మేలుచుండి
పూర్వసాగరకృష్ణఁ బూనగు కొల్లెరుగడి
గరివించు నల మన్నెకరువ లెల్ల

సాధించు మని పెక్కు శలవు వీడ్యము లంది
యాదరంబున నయ్యవరుసు నంపి
విధివళంబునఁ గొండవీడు ప్రొద్దున వెళ్లి
తదనంతరము వచ్చి దర్శఁ జేరి
చనుదెంచి కోటల సన్నాహముల నుండి
కనుఁగొని కర్రోళ్ల కాడఁ జేరి
తలఁప విరోధి భాద్రపదశుద్ధాష్టమి
వరుసతోడుత భానువారమునను
మల్లాపురముపైట మంది ముప్పదివేలు
వెల్లగుట్టము లేడువేలు మతియు
గొడుగులు పడిగెలు గుఱు తైనయరిగెలు
కొలఁది మీఱిన పెట్లక్రోవు లమర
మెఱుఁగుటీఁటెలతోడ మెఱయుపొందళములు
గడిమితోఁ బొజులుగా నొనర్చి
గర్వోక్తు లాడుచు గాటంబుతో వచ్చి
నిర్భాగ్యు లందఱు నిలిచి రప్పు
డెలగోలుముందఱ నేర్పడ నడిపించి
దండిపొజుల గజదళవిభాళుఁ
డదియు నాకర్ణించి యావెన్క శలవన్నె
తెగువతోఁ బోయెను దీర్ఘగతిని
దొడరిన యెలగోలు తోడిమూఁకలఁ గూడి
యడరి వారును దాను నంటఁ గదిసి
ఘోరయుద్ధంబులోఁ గొట్టి చెండాడుచుఁ
బోరివోక ముప్పిళ్ల పొడిచినపుడు

స్థిరత రావ్యాల తిమ్మయ మృతిఁ బొందఁ
బేరూరినాయని వీఁచ మడఁగఁ

గోనేటి తిమ్మయ కోఁబెరా వెలసింగు
కూలి రప్పయ్య (యుఁ) గొదవలేక

తడయక యురగొండు తనయుండు విచ్చేసి
సుడిసిఁ జింతలచెర్వు శూరు మడిసె

వీరాదిగాఁ బెక్కువిధము సైన్యముదొరల్
వడి వెఱఁగందిరి కడమవారు

కలఁగి మున్నే పోయి కల్లని తలపోసి
దద్దిర్ల పాఱుచుఁ దలఁకి బెగడి

హయములు డిగి గొడ్డు లందలాల్ కుంచెలు
పడగలు పెక్కేముల్ పాఱవైచి

వట్టెమంచంబును బరువు గుడారులు
గట్టిగాఁ గలవెండి పెట్టె లిచ్చి

నవరత్నములతోడ నలువొందుసొమ్ములు
కవ గూడునవనీతకామినులును

బట్టుమాంజిష్ఠలు పైఠాణిసేల్వాలు
నాదిగాఁ జీనిచీనాంబరములు

కస్తూరివీణెలు గందంబు నగరును
బ్రస్తుతితోఁ బెక్కు పరిమళములు

జల్లులు జగ్గులు పమళట్లు మొదలుగా
విలువైన వస్తువుల్ వెస నొసంగి

కొట్టినవడ్లును గోనెల బియ్యాలు
పట్టి తెచ్చిన యాసుబాజమాలు

సమరంగమున కోడి సప్తాంగముల నిచ్చి
యాప్తుల నొప్పించె నకట యనుచు
నాహవంబున ఛత్రిశాయుధంబులు వైచి
సాహసయోధులు సనిన తెఱఁగు

పెదవులఁ దడువుచు భీతిల్లి వణఁకుచు
జడిసి పాఱకయున్నఁ జత్తు మనుచు
మడమెత్తుపరువులు మాని యబ్బయసూరు
పడివాగె విడి పెద్దపరువు గదలె

బలమెల్లఁ జంపుక బరువరాఘువరెడ్డి
గొరగయ్యె దూపాటికోట సొచ్చె
మదవాక్యములచేత మనసేర వటు పోయి
పొదలకు రావ్యాల పోతినేఁడ

గుఱు తెఱుంగనికొండగుహలలోఁ బడిపోయె
బరిఁ బ్రాకి రావ్యాల బసివినేఁడు
క్రొవ్వి దేశముమీఁదఁ గొండెమా యిదియేమి
యెవ్వక నారయ్య యురకవయ్య

పట్టి విడ్చినమాటఁ బ్రజ లెఱుంగకముండె
చందలూరికిఁ దిమ్మ సరగఁ బొమ్మ
చూడలశక్యమా తుదిగంట మ్రోయను
పాఱు మూడనిఁబాడి పర్వతయ్య

కళవళంబునఁ గుంచెకంటసర్వనగారు
నెల వెఱుంగక యేటినీళ్లఁ బడిరి
కాకతితిర్మ లేకంతను బోయెనో
యెన్ముల బనువన నెఱుఁగరాదు

కొఱమాలి కీలారి కొండుకోనయగారు
పరిచేతఁ బొలివోయి పరఁగి రంత
మఱి చింతగుంపల్లి మాచుగంగనగారు
యెదవడి యిటు లేగి యేటఁ బడిరి

ముప్పాళ్లమాచన మునుపు రావెల మాచు
యుప్పిచెట్లను బడి యుఱికి రంత
మదిద ప్పగ స్త్రొడ్డి మల్లు రేఁగులు సొచ్చె
గతులభాగముమల్లు గానరాఁడు

పలువిత్తు చలపాది పాతకుం డగుకంచి
తొ ల్తనే పాలడ్డు తిమ్మ వెళ్లే?
పయ్యాలపాపయ్య పంచబంగాళమై
చయ్య నేనుఁగువారి సరువు గదిరె

జన్యాల చిటిరాము సటలతిప్పానేఁడు
అన్యాయమునఁ బోయి యడవిఁ బడిరి
భ్రమఁ జెంది యల పొట్లపల్లిలక్ష్మయలింగు
తుమికిచెట్లను బడి తూఱె నంత

నుప్పమ్ముకొనవచ్చు నుసురు కల్గినఁ జాలు
నెరవోజ అవుభళ యేగవయ్య
ప్రాణంబు గలిగిన బలుసుటాకులు చాలు
నసుచు జా స్తి ... నంచు జాఱె

దూబిలగంపైన దూళిపాళెపుమల్లు
బబ్బరింపుచుఁ బోయి బయలు వ్రాకె
రణభూతములు సోఁకి రాత్రి సంగామల్లు
జంకి పాఱెఁ గిలారి వెంకటయ్య

దోషివై చెడిపోకు తొలఁగు నున్న వగోపు
మల్లి చూడక వెళ్లు మద్దిమల్లు
మంది గూడక వేఱె మాఱుతోవలఁ బోయెఁ
జిందు బొల్లేపల్లి సింగరయ్య

కావేరిమేరగాఁ గల్లుమన్నీలలో
వెన్నిచ్చి యంబరు వీఁగి వెల్లె
మునుపటి విఱుగుళ్ల మొక్కపో మెన్నఁడు
నెనయఁ జింతలచెర్వు నెల్లినేఁడ

మానంబు లేనట్టి మాలబుక్కయతిమ్మ
నేన కడ్డము పోక శిలలు వ్రాకె
మలుదేవు పడచింత మచ్చర్లనాయుండు
కలిలోని నూనెయై కడలు వట్టె

అడుసుపల్లామయ యాకస్వినేఁడును
మదిఁ దల్కి వడి గుళ్లమడకుఁ జనిరి
గాయగోవాళుని గజదళంబులచేతఁ
బాయక మనసేన పడ్డపాటు

వినఁ జెప్పఁడా మాకు వెనుక వచ్చినయట్టి
పర్వతమాచన భ్రమలు మాని
కావున మీ రద్దుకథలు చెప్పట కాదు
పోవక వినరయ్య ప్రోడలార

పంటకమ్మలఁ గొల్వఁ బాప మింతటనుండి
యెంటిమై దున్నక తింఁటి మేలు
జగతి మిడుతభట్లశకున మింతకు వచ్చె .
యింకఁ బోట్లూడుట యేల మనకు

కొండతోఁ దల మోదుకొన్న చందంబున
బండ్రెతి మింకేటి బ్రదుకు లయ్య
కాఁపుపల్లెలలోని కలహంబువలెఁ గాదు
వీఁపుపోట్లను భూమి విడువవలసె
రేచర్లపతిసింహు ధృతి నెదిర్చినరిపుల్
భూతలంబున లేరు మీతరంబె
గట్టుపైఁ జింబోతుగతి నుండ నేరక
గుట్టు చెడితిరి నరకూళలార?
పడుచుకొడుకులు గార పట్టువీడ్యము లంది
మిడుతలు అగ్నిలో మెలఁగఁ గలవె
యూరూరి గుడిపంచ నొదిగి జోగులరీతి
మోరుండ లైతిరి మూఢులార
రెంటికిఁ జెడ్డట్టి రేవనికథ లాయె
నంటుఁ దప్పెడు నిలుపాస లేక
నిన్న మొన్నటి దుక్కి నీచు లంతే మీరు
యెన్నటి మన్నిల నెఱుఁగరాదు
వద్దంటి వెలుగోటివారితో జగడంబు
సుద్దెఱుంగవు నీవు సూరినేఁడ
వెరసి లెక్కకు రెండువేలాయెఁ జావులు
అరయ ముక్కలకోఁత లాఱువేలు
కాకిభాషల నోటఁ గసవులు కఱచుక
(ధర) మీఁద దొరలు భూవరులు హితులు
దెసచెడి తమసీమ దిక్కు లెల్లిక తిర్గి
విసిగి యూరకె జీవి విడుచువారు

ఘన మైనగిరిగుహాగహనభూములు సూచి
యెనరఁ గన్నులు మూసి యెఱలువారు
నెండమావుల నెలయేఱు లంచును బాఱి
యండె యుసురనుచు నడలువారు

మలలమ్మ నేఁ బోయి మాయిల్లు సేరిన
నెలమి జాతర లని యేఁగువారు

నిరుగల సానెమ్మ యీ బారిఁ గడపిన
సుతులు నీపేరని సురుఁగువారు

ఆదువారలసొమ్ము లమ్మి కొన్నివేలు
పుచ్చుకొంటే సూరెయీన మీకు ?

దీసి కట్టుక వస్తి దేవళ్లకోకలు
దోఁచుకుంటే రెడ్డితోడు మీకుఁ

జుక్క కెదురగ దిక్కుఁ జూడ మొన్నఁడు నింక
మ్రొక్కెదఁ బోనిండు మొత్త నేల

మోఁద శకునముగాదు మొఱపెట్టగా వస్తి ?
తఱుఁగక తల నీకెఁ బొరలువారు

నెనయ నాతనిమహిమ నెఱిఁగెద మంటిమా
శేషవాణీశులు నెప్పలేరు

పంజు గద్దినదిక్కు బాహువిక్రమమూఁక
నవరణ యేమని చప్పవచ్చు

నేజాలసొంపును నెలమి గుఱ్రముపెంపు
నుదయభానుని కేమి నుడుగవచ్చు

సేనాధిపతియేపు చెంఁద (చిఱుత ?) భానుని చూపు
పురహరు కేమని పొగడవచ్చు

పోర బాణము మ్రోత బయట నమ్ములవేత?
తగ దేవతల కేమి తలఁపవచ్చుఁ
దమ్మెటధ్వనులును దార తప్పెటలును
భేరీరవము లేమి బెణకవచ్చు

కరిఘటంబులు పెక్కు కదిసి వైరులఁ ద్రొక్కు
ముదమున నెవనందు మోహరించు
భటుఁడు మెచ్చనియీవి బవరంబు కొన్నగేవి
నిరవంద నెవ్వాఁడు యీడు వచ్చు
జముదాళములు మెండు సకలాయుధము లుండు
విక్రమం బెవనందు వెలసియుండు
శత్రవుల్ భయమంది శరణన్నఁ గాచెడి
కారుణ్య మెవనందుఁ గలిగియుండు

సింహనాదంబును జిత్రభేదంబును
వెసఁ గర్ణముల కేమి విసువు వచ్చు
జడి గొనఁగాఁ జేయు సంగ్రామభావంబు
కదిసిన తొలివానకాల మమరెఁ

బడుగులు పేళ్లై పడిన మొండెంబులు
కొండలపొడుగులై యుండుఁ దలలు
ధరమీఁద నురుర క్తధారాప్రవాహంబు
చెలఁగ వారిధు లెల్లఁ గలఁక వాఁప

భానుమండల మెల్లఁ బ్రభవించెఁ గెంజాయ
నూనినతారలు నుడ్డు కూడువ
బెదరి దిక్పతు లతిభీతిని బొందిరి
మేరుశైలముతోడ మేది నదరె

వేదాత్మఁ డాత్మలో విస్మయంబునఁ బొంది
సాధనంబున మంత్రసంధ్య మఱచె
భేతాళుసన్నిధి భీతి నార్భటముగా
నంబ త్తై యని తాండవంబు నాడె
ఖేచరంబులు మింటఁ గెరలి భూమిని వ్రాలి
భూచరంబులఁ గూడి పొసఁగి యుండె
దూపాడు కొలుకుల తుది మార్కపురి కోట
దాపునఁ బట్టించె ధర్మదార
శ్రీశైలపతినారసింహు లిద్దఱు సాక్షి
విశదమల్లాపురి వీరు సాక్షి
నడుమ నిర్గులసాని నాట్యత్రిపుర సాక్షి
కణఁగి రేనుక గుండ్లకమ్మ సాక్షి
కరవాలపతి తారకంబులగిరి సాక్షి
సిరి తెల్గురాయనిచెఱ్వు సాక్షి
వరుసతోడుత గొడ్డువానిసోబన సాక్షి
యిరువంక దార వట్టింపు సాక్షి
త్రిజగంబులను గీర్తి దీపింపఁగా గెల్చి
విజయుఁడై జగముల వెలసియుండు

గీ. నసుచు నీఠాటి కోడినయహితవరులు
బబ్బరింపంగ జగములు ప్రస్తుతించు
సమరనిశ్శంక రేచర్లశాసనాంక
విజయ మిడె కొమ్మ తిమ్మయ పిన్న తిమ్మ !

సీసమాలిక.

కొలఁది మీఱినపుట్టకురువ లంకాపురి
గొనకొన్న జలరాశి గుండ్లకమ్మ
మిరియాలకంట్లాలు మిథిలాతనూభవ
దివిజారి చాబోలితిమ్మరాజు
గుఱు తైనయాకుంభకర్ణుండ కొండ్రాజు
పొదలినరాక్షసుల్ బోయమూఁక
నయముగా మారీచు నాగరాజనుమయ్య
మొదలుగా నీ మన్యమూఁక లెల్ల
దగ్గతి యేరువల్ గగ్గోలు పడఁజేసి
పల్నేటిగురుజాల పసులఁ దెచ్చి
వినికొండ సీ మెల్ల వెడుదర (?) మోదించి
తంగెడరాజ్యంబు దొంగలించి
పొదిలె యమ్మనవ్రోలు వదవద వణఁకించి
కదిసి యుద్దగిరిండ్లు కన్న వెట్టి
పాడుగా నాగిలపా యెల్లఁ గొల్లాడి
చిరివెళ్ల నండేల చెఱులు వట్టి
సిద్ధాపురపుసీమ నిద్దుర పోనీక
బందులు వట్టించి ప్రజలఁ గొట్టి
తొండమారయగుళ్ల దుండగంబులు సేసి
నందికనుమను ... నడవనీక

చోరుతనమున నీరీతి జూటు సేయ
దండుఁ గూడుక బల్లరగండయళుఁడు
చదిపి చాబోలురావణు సంహరించె
రమణ వెలుగోటి చినతిమ్మరాఘవుండు.

వెలుగోటి కస్తూరి రంగప్పనాయఁడు.

ఇతఁడు క్రీ. శ. 1570 ప్రాంతమువాఁడు. సుప్రసిద్ధుఁ డగు వెలుగోటి యాచమనాయకుఁ డితని కుమారుఁడు. ఈతని భార్య వేంకటాంబిక దామెరవారి యాడుపడుచు. బహులాశ్వచరిత్రకర్త దామెర వెంగళభూపాలుఁ డితని మేనల్లుఁడు.

ఇతఁడు మహాపరాక్రమవంతుఁడు. మట్ల తిమ్మరాజు సారె యోబళరాజు రాజ్యము నాక్రమించుకొనఁగా నతఁ డీతని శరణు వేఁడెను. ఇతఁ డతని కభయ మొసఁగి గొప్పసైన్యముతోఁ దరలి పోయి కోడూరుఁ జేరెను. దామెర వెంకటప్పనాయఁడు కొంతసైన్య ముతో నితనికి సహాయముగా వచ్చెను. యుద్ధమునఁ దిమ్మరాజు నోడించి సారె యోబళరాజున కతనిరాజ్యము నొసఁగివైచెను. ఈ యుద్ధము శాలివాహనశకము 1501 ప్రమాది సంవత్సరాశ్వయుజ శుద్ధాష్టమి యాదిత్యవారమునాఁడు ముగిసినది.

సీసమాలిక.

శ్రీకర విజయతిమ్మీసమున్నతుఁ డైన
వెలుగోటి రంగభూవిభునికీర్తి
విలసిల్లఁగా వైరివీరుల దునుమాడి
యోఱువసీమ దా నేలుచుండెఁ
గొవ్వి దాసరిరాజు కొండ్రాజు తోఁబుట్టు
నన్న వెంకట్రాజు నతనితమ్ముఁ
డాతిమ్మరాజు మహాశౌర్యమునఁ బేర్చి
హుండియవారిని నాక్రమించి
సారివారిని నొకసారి యే పణఁగించి
వారిరాజ్యంబు దుర్వారలీల

బలపరాక్రమ...వంతుఁడై యుండ నా
సారిమోబన (?) యాత్మలోన
కలనిలో వాని దోర్గర్వంబు మాన్ప ను
పాయంబుఁ జింతించి యపుడు (?) సోమ
కులభార్గవుండు వెల్గోటి రంగప్పచేఁ
గాని యితరులచేఁ గా దటంచుఁ
గూరిమి రేచెర్ల గోత్రపవిత్రుని
వినయంబుతోఁ గాంచి విన్నవించి
శరణు వేఁడినవిభీషణు నాదరించిన
దశరథరాజనందనునిరీతిఁ
బరులచే భూమి గోల్పడినభూపాలుర
నిర్వహించుట రాజనీతి గాన
ఆ రంగభూవరుం డాహవనిశ్శంక
బిరుదాంకుఁ డగుట నాభీలవృత్తి
హితబంధుమిత్రుల నెవ్వరిఁ బిలువక
తనకయి జీతంబు తానె కదలి
వచ్చి యాకోడూరివద్ద నున్నంత నా
వార్తను వేగులవారివలన
నంతకు మున్నె తా నంతయు నెఱిఁగి యా
కొండ్రాజువారును గ్రోధచిత్తు
లై తమ కనుకూల మై వచ్చుమన్నీల
కేకాంతమునఁ గొన్ని లేక లంపి
కాటేనివారు వంకరవారు మఱి కూన
పులివారు నాపెదపోతువారు

అలనెనవారు వేములవారు కాలువ
పల్లివారును మాచుపల్లివారు
పొత్తరవారును పొంత రేగురిగింజ
కుంటవా రాగండకోనవారు
చల్లవారును దారు సవరమువారును
వెలయంగ వారైదువేలతోడ
నెల్లగుం టొద్దను నేపారఁగా దిగి
తగ మల్లె తిమ్మభూధవునిఁ గాంచి
వింటిరా మనమీఁద వెలుగోటిరంగప్ప
దండెత్తివచ్చె నుద్దండవృత్తి
తొడరి పేరనిపాడు విడిపించి యిచ్చెద
నని సారియోబన కభయ మిచ్చి
మన మెంత మెత్తనో మానిసి యెవ్వఁడు
నాజిలో దాసరిరాజువారి
వరుసతోడుత మల్లెవారిసీమలు సొచ్చి
వచ్చితి మనుమాట వాసికొఱకు
వచ్చినాఁ డటు సారివారి మాటలు విని
మొన చేసికొని కడుమొక్కళమున
వీడె కోడూరిలో వేల్ రెండువేలతో
నున్నాఁడు మిక్కిలివన్నె మెఱసి
యిదె వేళ మనలకు నిరుగడఁ జుట్టుక
బలిమిమ్మో బట్టుగాఁ బట్టుకొంద
మని సులభంబుగా నాడుదాసరిరాజు
వారిమాటలకు గర్వంబు మీఱి

యా మల్లె తిమ్మరా జల్లె కాని మ్మని
కదనచాతుర్యప్రగల్భఁ డగుచుఁ
గల్మిలి యుదయాద్రి కదిరి పో త్తపినాడఁ
సిద్ధవట్టము సక్లి (సీమఁ) గల్గు
దొరలను మన్నీల దుర్గాధిపతులను
రాజుల బంధువర్గముల హితులఁ
బెక్కుచందముల రప్పించి మానుష మొంచి
యతిగౌరవంబున నాదరించి
కరులు తొంబది తురంగంబులు వేయును
దొరలు మునూ్నఱు భూవరులు నూఱు
ఏబది భాణాలు నేనూటయేబది
యూఱు తుపాకు లేనూఱు విండ్లు
కడమ చందురగిరికడ మల్లె తిమ్మరా
జేలిన కైజీత మేడువేలు
మఱియుఁ దక్కినభూమిమన్నీలు పెక్కండ్రు
గొల్చి రా నాయెట్టిగుంట గదలి
వచ్చినాఁ డట సిద్ధవటములో దిగి హుటా
హుటిపైనమున నేలటూరు చేరి
రాయభారము దాసి రౌతును బెట్టంపి
కొంచాన నుండుట గుట్టు దెలిసి
దాడిగా నామఱునాఁడు ప్రొద్దున వచ్చి
వేలంబుఁ జుట్టుక వెనుక ముందు
గూడినయందాఁక గుత్తి వెంకట్రాజు
నంపి యొక్కట మాట్ల జంపు నడపి

యతనిచే సంధాన మమరక పోవుచో
రాజులమూఁక హేరాళ మనినఁ
గోపించి యాదూదికొండలు నిలుచునే
ప్రళయాగ్నిముందట బ్రల్లెములను
పృథ్వీధరం బైన భేదింతు ననఁ వెలు
గోటి రంగప్పని మాట కల్గి
తొడిబడి చిల్లరదొర లెల్ల నొకవంక
గ్రక్కున మ్లెచ్ఛా రొక్కవంక
వేఱె దాసరిరాజువారిఫౌ జొకవంక
తక్కినమూఁకలు పెక్కుగతుల
వీరులై పండ్రెండువేలకాల్బలముతో
నెక్కడెక్కడినేల యీనినట్లు
ధర సముద్రము వెల్లి విరిసినకైవడిఁ
గదిసి నల్ దిక్కులఁ గ్రమ్మికొనిన
సింహనాదంబులు శింజినీరవములు
ఘనతరం బైనఘీంకారములును
బాణబాలములు తునాకులవిండ్లును
భేరీరవంబులు భీతి కొలుప
నాఖండనారాయణాంకుఁ డవ్వేళఁ దా
నించుక శంకింప కెల్ల బిరుదు
కోమరవేశ్యాభుజంగుం డప్పు డటువంటి
కూటువల్ గని దొడ్డు కొంచె మనక
స్వప్నంబులోపల జయలక్ష్మి గైకొన్న
సంతోషమునను నశ్వంబు నెక్కి

మదగర్వమున వచ్చుమన్నీలఁ బొడగని
లేనగ వలర బల్లెంబు వూని
పరివారమునకుఁ గప్పురవీడ్యములు వెట్టి
యపుడు దా మెర వెంకటప్పఁ జూచి
దండిపో జది రాచదళము నే నిందుపైఁ
దొడరెదఁ దక్కినదొరలఁ గూర్చు
కొని నీవు నడువుము కొండ్రాజువారిపై
నన విని యాతఁ డిట్లనియె నగుచు
నీ కెదిరించుమన్నీఁ డిట నెవ్వండు
యీరాచమూకపై నేమి చొత్తు
మనుచుఁ దక్కినదొర లందఱు నారీతి
సరసభాషల రణోత్సవము మీఱి
మొత్తమై యీఁటెల ముంగలికై వంచి
కణఁక యొండొరులను గదిసి నడవ
నుభయసైన్యంబులు నొండొరుఁ దారొక్కన్న
భూరజంబున నిండి మునుఁగు పడియె
బాణాలపొగ మేఘపటలంబుగాఁ దుపా
కులగుండ్లు వడగండ్లకొమరు మిగిలెఁ
బృథుసింహనాదంబు భేరీరవం బయ్యె
నురుతరవాద్యంబు లుఱుము లయ్యె
మొఱుఁగుఁగైదువు లొప్పె మొఱపులగతి నంప
వర్షంబు తొలకరివానఁ బోలె
నప్పుడు ప్రళయకాలాదిత్యకై వడి
లాలితసింహతలాటరాయ

రాహుత్తులకు విటరాయఁ డా శ్రీరంగ
ధామునిహృదయపద్మమునఁ జేర్చి
పిడుగుచందంబున బెడిదంబుగా నార్చి
పొడు పొడుం డదిర్చె పొడుఁ డటుంచు
జలనిధి మందరాచలము సొచ్చినరీతి
నచలంబుతోడ వజ్రాయుధంబు
దీకొనుగతి మల్లె తిమ్మభూవిభు డాఁకి
ముంగల మూఁకలపొం గణంచి

ముసుమున్నె యామల్లె చినయెల్లు దునుమూడి
యుక్కడి దొరలఁ బెక్కండ్రఁ గూల్చి
రణముఖంబున లింగరాజుతిమ్మనఁ జంపి
విళ్లూరివీరయ్య త్రుళ్లడంచి
బలువిడి నక్కొనపల్లిరాఘవుఁ ద్రుంచి
యెఱుగుడికోనేటియేపు మాపి
యతనిమేనల్లుని నాటుణంబునఁ గూల్చి
యాతిమ్మభూవరు నదటణంచి

నగధీరు నారంగనాథరాజును రూపు
మాపి బ్రాలాజురామనను గెడపి
పాలెవుకోనేటిప్రాణంబు లగలించి
మచ్చాలవెంగయఁ గ్రుచ్చి వైచి
కొండ్రాజు సోమన గుఱుతు మాయఁగఁ జేసి
నూర్రాజు కొండ్రాజు చొప్పు మార్చి
రణములోనే తులసిరాజుతిమ్మనఁ గ్రుమ్మి
బైర్రాజు కోనేటి బడలు వలిపి

యాజిలో నల తిమ్మరాజు తిప్పనఁ జంపి
గొట్టికం టోబయపొట్టఁ జించి
యాజిలోనే సంగరాజుమూర్తిని గూల్చి
పసవుల దోబనఁ గసిమసంగి
ముల్ల గూరెల్లయుప్రల్లదం బణఁగించి
సిరిగిరి కోనేటిఁ జిడిముడివైచి
యట చింతగుంటకోనేటి నీటెలఁ గ్రుమ్మి
యాసుబ్బరాజుకాయమును బాపి
మతి యాలమున నాకమల్లు తిమ్మయ నట
పెక్కుగంట్లను బడఁ బృథివిఁ గూల్చి
యాయోబభూవరు నతనియొద్దనె త్రుంచి
గుత్తివెంకటాజుఁ గూలఁ గ్రుమ్మి
కోపించి మల్లాజు కొండ్రాజు నెత్తురఁ
బారలించి యాదండభూమరాజు
తిమ్మరాజును భూమిదేవికి బలివెట్టి
యల్లుఁడు వీరయ్యత్రుళ్లడంచి
యుతికించి మతి కత్తులూరి లక్ష్మమరాజు
నలుఁగులఁ గ్రుమ్మించి సలకరాజు
పెదరాజుఁ బొరిమార్చి కదిసినమట్టెవ
రదరాజు తిమ్మయ మద మణంచి
యచట నేఁబదిముగ్గు రందలా లెక్కొన
నరవరోత్తములను నామ మణఁచి
మథియింపు చున్నట్లు మల్లె తిర్మలరాజు
తేజ నెక్కొడు రాజతేజ మొసఁగ

ఘనతరపర్వతాకారుఁ డై పొడిచినఁ
గైదువుల్ పోఁ దట్టి పదసు మెఱసి?
చనుదెంచుచున్న నా జనపతి యశ్వంబు
మీఁదనె యాఁకుల మొనల (మేన?) ఁగ్రుచ్చి
పుడమిపైఁ బడఁ ద్రోచి భుజసత్త్వమున లేచి
ధీరతఁ గొండ్రాజు తిమ్మఁ జూచి
యామూఁక చొరఁబాటి యప్పుడె యందంద
గ్రక్కున రాయుచు నుక్కఁబొళ్లు
రాలెడి వెలుగోటి రంగని ముంగలి
యాఁకులఁ గని పోటుమాట లుడిగి
జల్లని విఱిగి దాసరిరాజు తిమ్మన్న
మొదలుగాఁ గలమన్నెమూక లెల్ల
యందలా లటు వేసి బొందలా లటు దీసి
లేవలు దిగఁ గోసి దీవిఁ బాసి
హాయములఁ బోనాడి నయము సిగ్గును వీడి
పగవారలకు నోడి పాగ లూడి
గోనెల దిగఁ గోసి కొట్టెడ్ల నెడవాసి
యరిగెలు విడిచి యెండొరులఁ గడచి
యధిపుల వంచించి యూడుపాపల డించి
కరులఁ బోఁదోలి భంగమునఁ గూలి
భూరజంబునఁ దోఁగి పొదల నందున నీఁగి
కడుభీతిఁ గుడిచి కంకటము లూడ్చి
సొంపెల్లఁ జెడి జొన్న గుంపులలోఁ బడి
కంప మందుచుఁ దొడఁకాడికొనుచుఁ

గొండల కెగఁబాతి దండఁగోనలఁ దూతి
తమవారిఁ జేరి దైవమును దూతి
యెగరోఁజులకుఁ బెట్టి దగలు కత్తుకఁ దొట్టి
దీనత వచ్చిన తెరువుఁ బట్టి
పటిచుచోఁ బగిలి పూబంతులు కత్తులు
బంగరుఱప్పెలు పట్టుదట్లు
ముంగామురంబులు మొలతాళ్లు భటువులు
వింజామరంబులు వెండితట్లు

చే బొక్కసంబులు చెంబులు బాగాల
పలకలు నద్దముల్ పసిఁడిగిండ్లు
సికతాయెతులు వన్నెచీరెలు మెడనూళ్లు
నీలాలపోగులు నేవళములు

సందులకడియాలు జల్లులు సపరాలు
ప్రాణభయంబునఁ బాఱువై చి
కొనకూఁతలకె పోయెఁ గోనతెల్లలు నేఁడు
వెడలెఁ గాలువపల్లి వెంకటయ్య
పొడచూపకే కూనపులి గంగినేఁ డేగె
యెదవడెఁ గాల్చని కదిరినేఁడు
యొంటరై గురిగింజ గుంట బుచ్చన వోయె
దవులనె చనె చల్లతాతినేఁడు

జరిగెఁ దా నెప్పుడో సవరము తాతన్న
పరువెత్తె వంకర బసివినేఁడు
యే సందుఁ బాఱెనో నేస తిమ్మన్న తా
దిగువాఱె మాచుపల్ తిమ్మినేఁడు

దనవడి పొత్తర తిమ్మనే డూడని
బాడె వేముల గంగినేడు గదలె
మఱియుఁ దక్కినవారు మానుషంబులు డించి
తరతరంబుల దొరతనము డించి

పోవంగఁ గని పోకు పోకుఁ డటంచును
వెలుగోటిపులి వాకి వెంట వెంట
నంటంటి పీనుఁగు పెంటలు సేయుచుఁ
బిలపిలఁ బఱి తెంచు బెట్టిదంపుఁ

గూఁతల రణభీతి కొని మెడ ల్వ్రాడి చిక్కి
యడుగిడ లేక తూఁగాడువారు
వద్దఁ బోటులు పడ్డవారినెత్తురుఁ జూచి
నివ్వెఱి గందుచు నీల్గువారు

దగ గొట్టి యూరకే దాహంబు పెంపునఁ
దొడివడఁ బెదవులు దడవువారు
పిడియంపుఁ బోటులఁ బ్రేవులు వెళ్లిన
నొకచేతఁ బట్టుక యుఱుకువారు

నీటిపోటులఁ బ్రేవు లివ్వలవ్వల వెళ్లఁ
గొఱప్రాణముల బుసల్ గొట్టువారు
భారంబుగా డాగి బ్రదికెడియాసలఁ
దొంగుచుఁ బొదలలోఁ దూఱువారు

ఎవ్వరైనను దిర్గ కేమియు నేయక
వితిగి పాఱఁగఁ గని బరవసమున
.....మప్ప కొండ్రాజు.....
వీరదాసరిరాజు వారిఁ జూచి

వివుతుల కీరీతి వెన్నిచ్చి పోరాదు
తిరుగు దానరిరాజు తిమ్మరాజ
నీయంత మన్నె వానికిఁ బాఱి జెల్లునా
తిరుగు దానరిరాజు తిమ్మరాజ

వడి గలతనము నీవంకనుండియె పోయె
తిరుగు దానరిరాజు తిమ్మరాజ
అక్కటా! కులమున కపకీర్తి దెస్తివి
తిరుగు దానరిరాజు తిమ్మరాజ

నినుఁ గొల్చువాఁడను ననుఁ జూచి పోవోయి
తిరుగు దానరిరాజు తిమ్మరాజ
అని యూవ లెత్తుచు నప్ప కొండ్రాజు తా
నొక్కఁడే తిరిగి మహోగ్రలీలఁ
గణఁగిన యతని భీకరమూర్తిఁ గనుఁగొని
పెకుక్కబల్లెంబుల ను క్కణించి
మతియుఁ బోనీక యామడవెంటఁ బట్టిన
హతశేషు లెల్ల దైన్యంబు నంది
మేటి విరోధుల మిండగీఁ డగువెలు
గోటిరంగప్పసు గుఱు తెఱింగి
వారణాశ్వములతో వానిచే నల రాయ
మన్నీలు పడుపాటు మున్న వినియు
గుణహీను లైనయీ కొండ్రాజువా రేల
శూరులవలెఁ దలఁ జూపి రిట్లు
చూపిరి గాక యీయిట్టుల్లకులకుఁ దోడు
యీమల్లె తిమ్మరా జెట్లు వచ్చె

వచ్చోఁగా వచ్చినవాఁ డొకబుద్ధిఁ గై
కోక రాజుల నెట్లు కోరువెట్టె
బెబ్బులి మీసముల్ పెఱుకఁ బోయినరీతి
కుడిచి క్రొవ్వున తాయి గ్రుద్దినట్లు
వెఱపింపఁ దా వచ్చి వెఱచి పోయినవాని
తెఱఁగయ్యె నింక నీ తెఱఁగు గలదె
యెక్కడో మనసీమ యేఁ డు వచ్చినత్రోవ
చిక్కితి మిఁక దరిఁ జేరఁ గలమె
చూడంగఁ గలమొకో చుట్టాలమోములు
వగచుచు నిష్టదై వములఁ దలఁచి
యీసారి బ్రతికితే యీసారి దొబన
తెరువు వో నొల్ల మో తిరుమలయ్య
యిల్లుఁ జేరితినేని యిలు తీర్థములు గాఁగ
వచ్చెద నో కంచివరదరాజ
బ్రదికితి నేని యేఁబది మూసి దాసుల్ల
కద్ద నేతులు పెట్టు దాఁబళేశ
గండంబు గడచితే కంభాని కొకకోడెఁ
గట్టెదసు మ్మిఁకఁ గదిరినాథ
ప్రాణానఁ జేరితే బంట్రోతుతన మింక
నెన్నఁడు నొల్ల నోపెన్న రాయ
యీసారి బ్రతికించవే నీకుఁ దన్నీరు
దాసుండ నగుదు నోతండ్రి యనుచు
మొక్కుచుఁ గడు నంట ముట్టిన భయమున
వెలుగోటి రంగభూవిభునిఁ జూచి

చల మేల నృపపిశాచములు నీ సరివారె
(పరికింపఁ) బ్రతిగండభైరవాంక
పాతిపోయెడి నరపశువుల వెన్నాడ
వలదయా గాయగోవాళ యిట్టు
లెఱుఁగక వచ్చిన యీ దురాత్మ్మల మమ్ముఁ
గావవె బల్లరగండబిరుద
యిందఱిఁ బొరిగొంటి విఁక నైనఁ గోపంబుఁ
దాళవె పాండియదళవిభాళ

యని పెక్కుభంగుల నఱచుచు వగచుచు
భంగంబు నొందుచుఁ బఱచుచున్న
వారల (దయఁ) జూచి (వాత్సల్యమున) ధర్మ
దార వట్టించి యంతటను మరలె

రణరంగమున ననంతరాజు వెంకటరాజు
మొదలైన యోఁబండ్రు మొనసి నిలిచి
పటుశౌర్యమునఁ బట్టువడినఁ జంపక కాచి
సవరించి నిజనివాసముల కనిచి

యిల శకాబ్దములు వెయ్యేనూట రొక్కటి
వరుసఁ బ్రమాది సంవత్సరమున
విదితంబుగాఁగ నాశ్వీజశుద్ధాష్టమి
యాదివారమున ని టూహవమున

గీ. జగతి కెల్లను నిజకీర్తి సాక్షిగాఁగ
విమతనిశ్శేషముగఁ జేసి విజయలక్ష్మి
వెలయ వెలుగోటి యాచభూవిభునిరంగఁ
డెలమిఁ జిరకాల మిల యెల్ల నేలుచుండె

వెలుగోటి యాచమనాయఁడు

ఇతఁడు వెలుగోటి కస్తూరి రంగప్పనాయుని రెండవ కుమారుఁడు. మహా పరాక్రమవంతుఁడు. వీరవెంకటపతిరాయ లొగఁగిన పెరిమిడి సీమను బాలించుచు మధురాంతకములో నుండెను. కొంతకాలమున కితఁడు ఉత్తరమల్లూరి కోటమీఁదికి గొప్ప సైన్యముతో దండెత్తిపోఁగాఁద దధిపతి యయిన యారడి నాగప్పనాయఁడు తనభావమఱఁది యగు దావాల పాపానాయు నితనిమీఁదికిఁ బంపెను. ఉత్తరమల్లూరియొద్ద వీరి కిరువురకు ఘోరసంగ్రామము జరిగెను. యాచమనాయఁడు మహోపరాక్రమముతో సరదారుల నెల్ల సంహరించి పాపానాయుని తలఁగొట్టి భంగపఱిచెను. ఈ యుద్ధము శాలివాహన శకము ౧౫౨౩ ప్లవసంవత్సర జ్యేష్ఠ శుద్ధ దశమి భానువాసరమునాఁడు జరిగినది. ఇతని పరాక్రమాదికము బహులాశ్వచరిత్రమున నిట్లు ప్రశంసింపఁబడినది.

సీ. ఉత్తరమల్లూరి యొద్ద దావలపాప
విభునిఁ గొట్టిననాఁటి విజయకలన
తిరుమల చేరి ధాత్రిని మన్నె రాజులఁ
బాఱఁ ద్రోలిననాఁటి బాహుబలము
చెంగలిపట్టు వీక్షించి లగ్గలు వట్టి
యాక్రమించిననాఁటి విక్రమంబు
సాలెంబుకోట వెల్పట నాజి యతిరాజు
జరగఁ జేసిననాఁటి శౌర్యపటిమ

గీ. మున్నె తోపూరు జగ్గరాణ్ముఖుల నొంచి
మధురదొర చెంజిమన్నీని మద మడంచి
తిరిచెనాపలి చోరఁదోలు తేజము గల
మేటి వెలిగోటి యాచనిసాటి గలరె?

సీసమాలిక.

శ్రీ మించు రేచెర్ల సింహాసనస్థుండు
సత్యసంధుఁడు హరిచరణపద్మ
సేవాధురీణుఁ డూర్జితకీర్తిమంతుండు
బిరుదుమన్నీఁడు సంగరకిరీటి

మన్నె సింహాము రాయమన్నీఁడు పరదుర్గ
వర్గాపహరణదుర్వారబలుఁడు
ఖడ్గనారాయణగాయగోవాళాంకుఁ
డారూఢిఁ బ్రతిగండభైరవుండు

రణభీముఁ డుద్దండరాయముఖాంభోజ
కుముదమిత్రుఁడు వెలుగోటి యేచ
ఘనునిపౌత్రుఁడు రంగజననాథపుత్రుండు
ధీరుండు యేచధాత్రీవరుండు

భళి వీరవేంకటపతిరాయ లిచ్చిన
పెరిమెటిసీమ నిబ్బరముతోడఁ
గయికొని మధురాంతకమునఁ బాళెము నిల్పి
దండయాత్రాసముద్దండవృత్తి

మఱునాఁటి నుత్తరమల్లూరిపయిఁ బోయి
కోటలగ్గల వెనుకొన్నవార్త
ఆరడినాగ (?) ధరాధినాథుఁడు విని
రోషభీషణకాలరుద్రుఁ డగుచు

గండరగండనిఁ గామినీప్రసవకో
దండునిఁ జండమార్తాండనిభుని

రసికశేఖరుని సాహసవిక్రమార్కుని
దావులపాపభూధవునిఁ బిల్చి
వింటివా యనుచుఁ దద్వృత్తాంత మంతయు
నెఱిఁగించి జగడాన కెచ్చరించి
సరగునఁ దనసీమదొర మన్నెరాజుల
బలవంతు లగురెడ్లఁ బాలెగాండ్రఁ
జెంజి తంజాపూరు కుంజరాశ్వంబుల
రప్పించి బహుపదార్థమ్ము లిచ్చి
వెంట నంపిన నాజి వెన్నీనిమన్నీఁడు
శౌర్యవంతుఁడు పటుధైర్యచిత్తుఁ
డసమానదానవిద్యానిధి దావుల
చిన్నపాపన్నపాలుఁ డన్న మెఱసి
తనకల్మి తనబల్మి తనపేరుఁ గీర్తియు
వసుధఁ బ్రసిద్ధి గానలె నటంచు
నచ్చి మూఁకలుఁ దాను వడిఁ గోటలగ్గల
కెక్కి గాయము దాఁకి చక్కఁబోక
వెలుగోటి యేచభూవిభునిపై బలిమితో
నెదిరించి మించి జయింతు ననుచు
శకవత్సరములు వైశ్వానరలోచన
శరసుధాకరసముజ్జ్వలత మించి
సన్నుత ప్లవనామసంవత్సరంబున
సురుచిరంబుగ జ్యేష్ఠశుద్ధదశమి
భానువాసరమునఁ బగలంత నుత్తర
మల్లూరితూర్పున బల్లిదముగఁ

గనుపట్టుపశ్చిమంబునఁ గోట సాక్షిగా
సరసఁ గందస్వామి సాక్షిగాను
నళినాతుఁ డగుచొక్కనాథుండు సాక్షిగా
సంగతి భూదేవి సాక్షిగాను

వెస నంబుధులు వెల్లి విరిసినచాడ్పున
వసుధాధరం బెత్తివచ్చినట్లు
నూఱుగజంబు లేనూఱుజోళ్గుఱ్ఱాలు
నరవాహనంబులదొరలు వేయు

పదివేలవిండ్లు డెబ్బదివేలబాణముల్
పండ్రెండువేలతుపాకిపోఁజు
నరుస ముప్పదివేలు వరభటవర్గముల్
గెంటక బారులై వెంట నడవ

దావుల చినపాపధరణీశుఁ డొకయింత
లక్ష్యపెట్టక మొక్కలమునఁ జేరి
నవుడు గెల్పులరాయఁ డరిభయంకరమూర్తి
వైరిమత్తేభకంఠీరవుండు

కదనంబులో నలుంగనినాఁటిఫల్గునుం
డహితాంధకారసహస్రకరుఁడు
వెలుగోటి రంగభూవిభునియేచన్నపాలుఁ
డదరక పరబలం బధిక మనక

పండ్రెండువేలకాల్బలముతో మారొక్కన్న
తెగునరి యలమట్ల తిమ్మఘనునిఁ
దొడరి కొట్టినతండ్రి వడిగలతన మొంచి
రామలక్ష్మణులమార్గమున మించి

తనతమ్ముఁ డగుసింగజననాథుఁడును దాను
ఘన మైనకరితురంగముల నెక్కి
ధణధణంధణ యనురణభేరిశత్రుభూ
మండలాధీశులగుండె లవియఁ
గాహళశంఖమంగళతూర్యధక్కాది
రవములు వైరులఁ జెవుడు పఱుప
వందిమాగధజనవర్గంబు గీర్తింప
భూసురాశీర్వాదములు సెలంగ
ఘన మైనసురథానిగజపతుల్ గొనియాడ
వీరవేంకటరాయవిభుఁడు మెచ్చ
గంధగజాశ్వసంఘములు మావంతులు
ధీరులు శూరులు వీరవరులు
బిరుదరాహుత్తులు దొర లన్నదమ్ములు
బావలు మఱఁదులు బంధుజనులు
రెండువేలమ సముద్దండత నేర్పడి
బాణాలరవళికి బ్రమసిపోక
గుటుతు మీఱఁ దుపాకిగుండ్లకు నళ్కక
గజఘ్నింకృతులకుఁ జీకాకుపడక
తురగఖురోద్ధూతధూళిఁ గన్ జెదరక
విలుమూఁకలకు ముందువెనుక గాక
గడలపోఁజులకు నల్లడలకు నేఁగక
అరిగెరాణువలకు నదటు లేక
ప్రళయవాయువు మేఘపటలిఁ దాఁకినరీతి
దావాగ్ని వనభూమిఁ దరియుకరణి

బలుమూరి వెంకటప్పను డ్రుంచి మఱి పూస
పాటికృష్ణమరాజుఁ గీటడంచి
ముప్పాళ్ల రాగనఁ జొప్పడఁ బరిమార్చి
గడెపూఁడి యయ్యన్న గదిమి చిదిమి
యెదిరినయురవోబళేంద్రునయ్యనఁ గూల్చి
పులగము కాళయ్య పొంక మణఁచి
మచ్చర్ల తిమ్మన మాట లే దనిపించి
యలకేతిరెడ్డి కమ్మనను దునిమి
దామర్ల లింగనదర్పంబు దూలించి
గోనతిమ్మనఁ గూలఁ గ్రుమ్మి వైచి
పంజుల వీరప్పఁ బైకొని విదళించి
దివ్వలేంద్రుని సూరధీరుఁ బొడిచి
యిటికేల రంగని నీ కులఁ గ్రుచ్చెత్తి
సందినాయని వెంగశౌరిఁ గెడపి
వీరపాణెమరామవిభునిపొట్టలు చీఱి
దుర్గముపెద్దుఁ దుత్తుమురు చేసి
నెఱయోధ లింగమనేని నాగనఁ గొట్టి
కలివె వెంగన నరికట్టి మట్టి
చినచిడంబరరాజుఁ జీకాకుపడఁ జెండి
వెల్తిరాజును బుచ్చె వీడ నటికి
గబ్బికిలారి వెంకటశౌరిఁ దునుమాడి
ముద్దువెంకటఘను సుద్దు లణఁచి
హెచ్చి వీరపనేని యెల్లప్పఁ బరిమార్చి
చెప్పల్లి వెంగనఁ జేరి చీఱి

బల్లిదుఁ డగుపొట్లపల్లి లచ్చన చింత
పట్ల వోబన కోటపాటి చెన్న
వరునికృష్ణప్పను బరిమార్చి దావుల
చిన్న పాపన్నపాలుశిరముఁ ద్రుంచి
గరుడగంధర్వకిన్నరవరుల్ నుతి సేయ
నమరేంద్రపురమున కతనిఁ బంపి
దొరల వెయ్యింటికి దురములోపలఁ జంపి
యూరేవ్వల కరయ గాయములు చేసి
భువిలోనఁ బేరుఁ బెంపును గలదామెర్ల
కరిచెన్న శౌరిని గామిరెడ్డి
సర్వప్పఘను నాగజనపాలచంద్రునిఁ
బాలెలరాజులఁ బటి రచట
మత్తిల్లువీరరాహుత్తులఁ దెగటార్చి
తక్కినయొంటర్ల నుక్కడంచి
• శిరములు నురములు చెక్కులు ముక్కులు
కరములు నురములు కాళ్లు వ్రేళ్లు
చట్టలు పొట్టలు చర్మముల్ వర్మముల్
దొబ్బలు జబ్బలు దొడలు మెడలు
నడుములు సిడెములు నాయముల్ కాయముల్
వెన్నలు కన్నలు వీడ నటికి
తటిమిన విటిగెను జెలికురాఘువనేఁడు
పరువెత్తె దగ యెత్తి బాలమూర్తి
మళ్లి చూడక పాఱవెళ్లె విస్సారెడ్డి
సారిగెను పాళెపు తిరుమలయ్య

జడిసి కంపలఁ బట్టె సాళ్వ నోనమరాజు
కఱచె నోరను బుల్లు కంచిమల్లు
ముందుగాఁ బోయెను మోహూరి తిమ్మన
కదిలె నంతకుముందె కణిపినేఁడు
పోయె గొబ్బున వీలపురపు వీరప్పయ్య
చిక్కెఁను జెప్పల్లి సిద్ధినేఁడు
జడిసి పుట్టలఁ బడె సత్రము నాగప్ప
పఱచిరి కంచినంబాకరెడ్లు

తూడనిఁబాడిరి ఒడియప్ప శేషాద్రి
యేడ నుండక పోయి రోడవారు
త్రోవ దప్పక చనె దావుల సర్వప్ప
దూటి రప్పుడె పడవీటివారు
కొండ లంటిరి చెంజి గుత్తాలరౌతులు
గట్లు పట్టిరి నెల్లిపట్లవారు
తూరెను పొదలు మల్లారెడ్డి మల్లప్ప
చక్కనిరా జంతఁ జక్కఁ బోయెఁ

దత్తఱంబునఁ బరువెత్తె దావులమూర్తి
పఱచెఁ బాణెంబాక పాపరాజు
తొలఁగెను మద్దికాయల చిన్నతిమ్మన్న
తేలిపోయెను నూడిగాల యెట్టి
చావు దప్పించుక చనె బోయరామన
యుటికిరి మొదల నామూరివారు
మలసి యచ్చటఁ గొంద అలసిపోఁ గానక
హా! విధి! యనుచు బిట్టఱచువారు

ఈఁచెపోటులఁ బోవు లివ్వలవ్వల వెళ్లి
ముక్కుఁచు నెత్తురుల్ క్రక్కువారు
నెత్తురు చూచి కన్దిరిగి దెబ్బునఁ బడి
యొల్లెఱుంగక మూర్ఛ నొందువారు
గుప్పుదెబ్బునఁ బట్టుదుప్పటంబులు వేసి
తూరనిడొంకలఁ దూఱువారు
ఱల్లరగండనిపోఁజు లల్లదె వచ్చేఁ
బద మంచు నిల్వక కదలువారు
వంచపాండ్యదళవిభాళుఁ డేనుఁగు నెక్కిఁ
జిక్కితి మని బిట్టు వెక్కువారు
వెలిగోటిపులితోటి చల మేటి కసుచును
లేటిగుంపులవలె దూటువారు
పగపాడి దిగనాడి దగ గూడి బిట్టండ
సుడివడి ప్రాణముల్ విడుచువారు
తెగడొంది వగఁ జెంది తగ మున్నె నిల్వక
కన్నది గాదిగాఁ జన్నవారు
వడిఁ బెట్లఁ బడి చెట్ల నడిగట్ల కెగఁబాఱి
పెకుఱుదికుక్కలఁ ద్రొక్కి నక్కువారు
అలపుంజి గలచెంజి బలుమంజి వెనుదీసిఁ
దిరుగుమంచును వేగ జరుగువారు
పద మించి మదిగొంచి పెదకంచుకోవుల
బారు నెగ్గి నటించుఁ బాఱువాఱు
కనిదుడ్డిరని గడ్డి దిని రెడ్డిబిడ్డలు
వాఁగుల ప్రంతల నేఁగువారు

బలుపట్టెములు నెట్టెములు నట్ట వడవేసి
రిచ్చలువడి బొబ్బరించువారు
తొలిబింకములు పొంకములు మాని దిగులూని
యొకవంక సికలూడ నుఱుకువారు

వెలిచి వాచఱిచి మై మఱిచి కోకలు వీడి
వెన దిగంబరు లయి మసలువారు
దప్పి దప్పని మది దప్పి తొమ్ములఁ బట్టి
మడుగులోపల దాహా మడుగువారు

నగుచు నందలములు నశ్వముల్ గజములు
చెక్కెముల్ గొడుగులు చిక్కటార్లు
పట్టెముల్ పికిలిపూబంతులయ్యాఁటెలు
భూషణంబులు పట్టుబొందళములు

బంగారుకట్లతుపాకులు బొణాలు
జల్లులు చిరుదువింజామరములు
తోత్తులు మందుతిత్తులు గుడారంబులు
కంచుగొమ్ములు వెండికట్లవిండ్లు

బహుధనధాన్యముల్ పరిమళద్రవ్యముల్
ఊళ్లు కోటలు సీమ లొప్పగించి

గీ. విఱిగిపోయినఁ గొట్టక విడిచి ధర్మ
దార వట్టించి సంగరస్థలమునందు
విజయలక్ష్మిని గైకొని వెలసె నంచు
సకలనృపు లెంచఁగా విని చాల మెచ్చి
వీరవేంకటపతిరాయవిభుఁడు నీకు
ఘనవిభూషణవస్తువాహనచయంబు

అమితరాజ్యంబు లొసఁగిన నతులశౌర్య
ధైర్యగాంభీర్యబంధురైశ్వర్యలీల
మీఁతితివి కీర్తి లాచంద్రతారకముగ
ఆయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధి
రస్తు దిగ్విజయోస్తు శ్రీరస్తు నీకు
కోవిదస్తోత్ర! వెలుగోటికులపవిత్ర!
బంధుమందార! వెంకటాంబాకుమార!
ఈశ్వరాటోప! వెలుగోటి యేచభూప!

ఉ. ముప్పదిరెండువేలభటముఖ్యుల దావులపాపశౌరితో
ముప్పది యంచు నెంచ కతిమూర్ఖతఁ జేరినరెండువేలతోఁ
జొప్పడ నిల్చి గెల్చితివి శూరత నీప్రతిమన్నె వాఁడు లేఁ
డప్ప బళీర! రంగవసుధాధిపు నేచనృపాలశేఖరా!

సీసమాలిక.

శ్రీ మించు రేచర్లసింహసనాథీశుఁ
డసమానభూరిబాహాబలుండు
శరణాగతత్రాణకరుణాధురీణుండు
ఖండితప్రత్యర్థిమండలుండు
భరతరంతిసుహోత్రభార్గవనాభాగ
రామాంబరీషాదిరామనిభుఁడు
ధాటీనిరాఘాటఘోటీఖురోద్ధూత
భూరేణుపంకిలాంభోధినిభుఁడు
ఘనకీర్తివిస్ఫూర్తికర్పూరవాసనా
వాసితాశేషభూవలయుఁ డఖిల

సర్వసర్వంసహాసంరక్షీదక్షిణ
బాహుదండుఁ డఖండపాండ్యగర్వ
దుర్వాపహారణుండు దుర్మన్నె భుజగాంకుఁ
డర్థిదారిద్ర్యముద్రాంధకార
చండమార్తాండుండు సర్వజ్ఞసింగభూ
రమణవంశాబ్ధికౌరవసఖుండు
తమతండ్రి రంగభూధవుఁడు గెల్పుల సుల
తాను పద్రొకయింతఁ దప్పకుండ
మెలఁగ నేర్చినమహామహుఁడు విక్రమశాలి ?
యాచభూవిభుని సాహసగుణంబు
సన్నుతి నేయంగ శక్యమా యొకమాట
నారూఢి బొప్పనగారినెల్లుఁ
గొల్లాడి తమతోడ మల్లాడి కినిసిన
రాచమూఁకల నెల్ల వీఁచ మణఁచి
చెండి యుద్ధండుఁడై చెలఁగి యక్కడ సీమఁ
గట్టించి భుజశౌర్యగరిమ మెఱయ
నొకనాఁడు వడి హుటాహుటిగ దాడిగఁ బోయి
ధీరుడై యుత్రమల్లూరికోటఁ
గైకొని యాసీమఁ గట్టించి యక్కడి
మన్నెమూఁకల నెల్ల మద మణంచి
మిగులఁ బ్రతాపంబు మెఱసి యుండెడువేళ
వేలూరి లింగభూవిభుఁ డొజీంగి
తనమదిలోన నెంతయు విచారము నంది
చలము రోషంబు మచ్చరము పేర్చి

బలవంతు లైనట్టిప్రభువు లనేకులఁ
గూడఁ బెట్టినఁ గాని కొంచమునను
వెలుగోటివారితో విగ్రహించంగ రా
దనుచు నారడినాగఘనుఁడు దాను

నొక్కఁడై హర్షించి మిక్కిలి మీఁ దెంచి
వింటివా మది నింత వెఱపు లేక
ధాకతో మొనఁజేసి డాసి యాచమ నేఁడు
మనబలం బొకతృణంబునకుఁ గొనక

హత్తి మెల్లగ సీమ యొత్తి కట్టఁ దొణంగె
నదిగాక కోటలు నాక్రమించె
ననిన నాగమనేఁడు నాగ్రహావ్యగ్రుఁడై
తనబల్మియును గల్మిఁ దలఁచి యుబ్బి

యీపని సాధించు టిది యెంత దొడ్డసి
తనభావ నధికప్రతాపశాలి
దావాలపాపయ్య నావేళఁ బిలిపించి
కడు ముదం బొదవించి గారవించి

మించి యాచమనేఁడు మేటియై మనకోట
లాక్రమించెను భుజావిక్రమమున
నతనిపై దండెత్త నర్హుఁ డెవ్వఁడు లేఁడు
నేటికాలంబు మన్నీ లలోనఁ

బ్రజఁ గూర్చ విచ్చంగ బలవంతుఁడవు నీవె
యటుమీఁద నధికసాహసివి గాన
నేవిధంబులనైన నీకార్య మీడేర్చి
కుల మెల్ల నేటితో నిలువు మనిన

వర్ణించి యవ్వ డాదావాలపావయ్య
కడిమితో రోషంబు గడలుకొనఁగఁ
గదు నుద్ధవిడి నేఁడు గదలి దాడిగఁ బోయి
కమనీయభుజపరాక్రమము మెఱసి
కోట లగ్గలఁ దీసికొనివత్తు ననుఁ జూడు
మని పంతముల్ వల్కి యాక్షణంబె
యూరణి చెంజి వేలూరిలోఁ గల్గుబల్
మూఁక లన్నియు నొక్కవీఁకతోడఁ
గూర్చి తిండివనంబు కోట తిర్వాదికోట
వలదాపురపుఁగోట వందవాసి
కోట పెన్గోటూరికోట తిర్వత్తూరి
కోటయు ననుమూరికోట కదివె
కోటయు నారాక్కాటికోటయు మొదలైన
కోటలలోఁ గలమేటిదొరల
మధుర తంజావూరి మన్నెమూఁకల నెల్లఁ
దేజి గుఱ్ఱముల మస్తేనుఁగులను
బడవీటఁ గలప్రాతపరిజనంబుల నెల్లి
పట్లవారును గుడిపాటివారు
నామూలివారును నాదిగాఁ గల్గునీ
పాలెగాండ్లను బట్టి బలము నెల్ల
రమణఁ గమ్మలు పంపి రప్పించి మఱియును
దోడు వచ్చినయట్టిదొరల కెల్ల
గౌరవం బొసఁగ వెయ్యాఱుజాలెలు చించి
వెచ్చించి యిచ్చుచు వేగిరించ

యుద్ధసన్నద్ధులై యువ్వెత్తుగాఁ జని
యుత్తరమల్లూరియొద్ద విడిసి
కదిసి కయ్యమునకుఁ గాలు ద్రవ్వుచు నుండఁ
గనుఁగొని పైవచ్చు కార్య మెంచి
కరిచెన్న విభుఁడు నాగారెడ్డియును జేరి
హితముఁ దెల్పెద మంచు మతిఁ దలంచి
యేచమనేనితో నెదిరించి నిలుచుట
శ్యారంబు దావాల పాపినేఁడ

యితనిపై దండెత్తి యింతట మఱలితే
పటుకీర్తి దావాల పాపినేఁడ
మనమూఁక లైన్నైన మొన సేయ వతనిపైఁ
బరికింప దావాల పాపినేఁడ
కాదని యతనితోఁ గణఁగి మార్కొంటిమా
బడబానలముఁ గేలఁ బట్టినట్లు
పులులమీసముల నుయ్యాలలూఁగఁ జినినట్లు
కొండతోఁ దగరు దీకొనినయట్లు

మేటిసింహము నిద్ర మేలుకొల్పినయట్లు
విను మింకఁ బలుమాట లనఁగ నేల
సంధాన మొనరించి చక్కఁ జేయుట మంచి
వనిసుమీ దావాల పాపినేఁడ

యని పెక్కుభంగుల నాడినఁ జీరికిఁ
గొనక వారలఁ గనుఁగొనక వినక
వెనుక ముందటిఁ జూచుకొనక యాచనతోడి
కినుక మోసము వచ్చు ననక భూరి

సరభసంబున సర్వసన్నాహములు మీఱి
చేరి యాయుత్రమల్లూరి తూర్పు
బైటను జిగి మించుపై ఠాణికట్టు వ
ర్ణంబులు పచ్చలకడియములును
రాణించు గొప్పకట్టాణిముత్యాల చౌ
కట్లు హొంబట్టులు దట్లు మేలి
ముంగామురంబులు నుంగరాల్ తలిమంపు
దుప్పటంబులు జిరాల్ ముప్పిడములు
బంగారు నీరోత్పతని చెక్కడాలును
జెలరేఁగి రెడ్డిబిడ్డలును దొరలు
కడు మదోన్మత్తులై గరిమతో నేతేర
నూఱాఱు మదపుటేనుఁగులు చాల
దండిగాఁ గనుపట్టురెండువేల్ నిండు సం
జోకగుఱ్ఱములు ననేకభటులు
నాశ్వాలవిండ్లు నాల్గైదువేల్ బాణపు
ఫోఁజు లాటేడువేల్ బలుతుపాకు
లును బదాశ్వా లీఁకెలును గడల్ నల్గడ
నిండెను దండోపతండ మగుచు
ధరణి యానినజాడఁ దగ సముద్రంబు పె
ల్లుబ్బ వచ్చినరూఢి నిబ్బరమున
ధమిధమింధిమిపెఱల్ ధబ్బధిబ్బస్సురిం
ఖం గన్నరవళితో .....
భూరిభేరీధమామీరుంజతమ్మ ధా
రవము దిగ్దంతులఁ జెవుడుపఱుపఁ

దీరుగా వేర్వేఱ బారుగా నొనరించి
వీఁక నేతెంచునమ్మూఁకఁ గాంచి
రేచెర్లసింహ మా యేచభూపాలుండు
నళ్కును బెళ్కు నింతైన లేక
పొడుపుగుబ్బలిమ్రోఁదఁ బొడుపైనభానుని
రంగు మ్రాఅంగ నేనుంగు నెక్కి
సింగంపుఁగొదమలభంగిఁ గ్రేళ్లుతీకెమ
బలములఁ గనుఁగొని సెలవు పెట్టి
రావణుపైఁ బోవురామచంద్రునిచెంతఁ
గణఁకతో నడచులక్ష్మణునిజాడఁ
దనత్మ్ముఁ డతిశౌర్యధనుఁడు సింగమనేఁడు
రాజసంబున మేలితేజి నెక్కి
గమకించి దుమికించి ప్రమదంబుతోఁ రాఁగ
నుప్పొంగి హరి నాత్మ నునిచి తలఁచి
వెనువెంట నిదె వత్తు ననుచు నట్లావేళ
గరుడుండు వామభాగమున నడవఁ
గనుఁగొని జయలక్ష్మి గల్గె నిశ్చయముగా
నని పేర్చి కోయని యార్చి కూర్చి
తనమూఁక మూఁడువేల్ ఘన మైనయవ్వలి
మూఁక ముప్పదివేలు మొనసె ననక
ఘనభీకరాకారఖడ్గుఁడై మదవార
ణంబులఁ గన్నసింహంబుపగిది
లేళ్లఁ గన్గొన్న బల్ బెబ్బులిచందాన
ఫణులఁ గాంచిన ఖగప్రభునిజాడ

సరవిఁ బఱులఁ గన్న సాళ్వంబువై ఖరి
ఘనజవప్రౌఢిచేఁ గదిసి కినిసి
మొనసి తీరినబొర్లు ఘనతరంగములుగాఁ
జుట్టువేడెము లెల్ల సుళ్లుగాఁగ
బాణాగ్ని ధూమముల్ బడబాగ్ని శిఖలుగా
గజములు శైలసంఘములు గాఁగఁ
బటువీరభటమహార్భటనిర్భరార్భటుల్
ఘనుకొన్న ఘుమఘుమధ్వనులు గాఁగఁ
జెలరేఁగి వచ్చునాసేనామహాంభోధిఁ
గుంభసంభవుఁడు దారొక్కినయట్లు
ప్రళయకాలాభీలభయదరుద్రునిలీల
బొరుల వడిఁ దూఱి బొఱఁగొట్టి
మునుమున్నగా గట్టి మొనల నిల్చినయట్టి
దొరలఁ బెక్కండ్రఁ దుత్తుమురుఁ జేసి
గడెపూడి యయ్యనఁ బుడమిపైఁ బడఁగ్రుమ్మి
.....

అలకోటిపాటి చన్నప్ప కృష్ణప్పను
బరిమార్చి .....
అలకేతిరెడ్డికమ్మన్న మస్తముఁ ద్రుంచి
..... హాత మణంచి
చింతపల్లోబన్న నంతకుపురి కంపి
ఘనుఁ జందినేని వెంగనను గూల్చి
వీరాదియైనట్టి పేరుఁ గల్గినవారి
నలువదిదొరపేర్ల నలియ మొత్తి

వెనుఁదీక మొనలకుఁ గినిసి సాహసముతోఁ
నెక్కి గాయము దాఁకి చిక్కినట్టి
మన్నీని దామర్ల చెన్నప్పఁ బట్టించి
యచట నూర్గురికి గాయములు చేసి

యావేళ నత్యగ్రుఁడై మోహరించిన
దావాలపాపభూధవునిఁ గట్టి
మస్తంబు విగ్రహవ్యస్తంబుగాఁ గొట్టి
కలివె వెంకట్రాజుఁ గసిమసంగి

యతనిమీనల్లు నయ్యపరాజుఁ బొరిమార్చి
వీరపాణెము రామవిభునిఁ గూల్చి
చినచిదంబరరాజు జీవంబుఁ దెగటార్చి
చుట్టి వెయ్యాళులఁ బట్టి త్రుంచి

యేనుంగులను మించి పోసీక పట్టించి
గుట్టంబులను గూలఁ గ్రుమ్మి చిమ్మి
తఱిమి రౌతుల నెల్ల దండించి మండించి
మేటివిలాకండ్రను వ్రేటు గొట్టి

వెస బాణగాండ్లను వ్రీలించి తూలించి
గడల బొరులఁ బాఱఁ గదిమి చిదిమి
పోలేక జడిసిన పోవెలవెంకట
రాజుతమ్ముఁడు దిమ్మరాజు సూర్య

నారాయణేంద్రకుమారకాలపరాజుఁ
బట్టించి యామూఁకఁ బాఱఁ దఱిమి
ఘనశౌర్యుఁడైన నాగారెడ్డి చప్పిడి
సిద్ధన్నసుం బట్టి చెలఁగి మఱియు

మెండొడ్డి నిలిచిన దండిమూఁకల నెల్లఁ
గరములు నరములుఁ గాళ్లు వ్రేళ్లు
చెక్కులు ముక్కులు శిరములు నురములు
కండలు గుండెలు గంసు రొండు
ముఖములు నఖములు మూఁపులు వీఁపులు
మేనులు వీనులు మెడలు తొడలు
చీకాకు పడఁ గొట్టి చెండి వెంపరలాడి
గుట్టలు పెట్టినఁ గూడి యచట
భీకరార్భటి మీఱి శాకినీడాకినీ
బేతాళముఖమహాభూతకోట్లు
కుత్తుకబంటిగా నెత్తురుల్ వడిఁ ద్రావి
మెదడు మాంసము క్రొవ్వు మెసవి మెసవి
నిక్కి యన్నెక్కి మై సొక్కి నాట్యము లాడ
యాచభూవిభుఁడు వెన్నాడి తఱుమ
డాలుడమూమీలు మేలిగుడారముల్
బాణము లరిగెలు పట్టెములును
దరకసంబులు వాఁడిగొరక లంబులపొదుల్
ముప్పిడంబులు దట్లు దుప్పటములు
నె జంబులును గరాచూరులు సింగిణుల్ ?
బొమిడికెములు జిరాల్ కోలుగడలు
చేకత్తులును విండ్లు బాఁకులు జంబువల్
కిరుసులు జముదాళ్లు సురెకటార్లు
సరిపెణల్ తాళీలు చౌకట్లు పదకముల్
ఘనచామరములు కాళాంజి గిండ్లు

జముకాళములు బొక్కిసలు బోనపుటికలు
చెంబులు కొప్పెరల్ తంబికలును
బలుతుపాకులు ఫిరంగులు తురంగంబులు
పలములల్ బలెములల్ పలకీలు
గొడుగు లందలములు కుంభిని దిగనాడి
విభ్రాంతు లై సిగల్ వీడి చెపరి
పాఱుచుఁ జెట్లలోఁ దూఱుచుఁ బుట్టలఁ
దారుచు దైవంబు దూరుకొనుచుఁ
గుడిచి కూర్చుండి యీగోడేల తలపెట్టె
దావాల పాపయ్య దావరీఁడు
తలపెట్టుకొనుఁ గాక తనమట్టుతో రాక
యీమూఁక లెన్నైన నేల కూర్చె
కూర్చిన నే మియ్యకొంటిమి యాచభూ
నరునితో నెదిరింప వశ మె మనకు
మొనకుఁ బోయిన మహామోసంబు వచ్చింక
తిరుగుము పాలెపుఁ దిరుమలయ్య
కయ్య మింతటఁ జాలుఁ గడకు జాఱుకె మేలు
పదపద బిగువేల బాలమూర్తి
పో పూరి లేదిట మోపూరితిమ్మన్న
వెనుకఁ జిక్కకి రమ్ము వీరపయ్య
బాపఁడ వంతె నీపరు వింత నీ కేల
వడి యప్పశేషాద్రిఁ దొడుక పొమ్ము
సత్రంబు నాగప్ప చిత్రంబుగా దూఁకె
వడిగలతన మేడ నఱదఁ బోయె

బోయరామన్న తాఁ బోయె నందఱికన్న
మున్నగా దావాలచిన్నమూర్తి
పడవీటిమూఁక లెక్కడ నేటఁ గలసెనో
నెల్లిపట్టులవారిత్రుళ్లణంగె
కూడి రాలేవడె యూడిగా లెఱుప్ప
కట్టఁ బాఱఁగ వైచి కడకుఁ బొమ్మ
చెఱుకుఁ దప్పితివి మేల్ చెఱుకు రాఘవనేఁడ
పొమ్మల్ల పమ్మెర్ల బుక్కరాజ
మాకన్న మునుమున్నె.....
మనిపినాఁ డప్పుడె గసివినేఁడు ?
తప్పి వచ్చెద నన్న తప్పి రా వనుచు ని
న్నప్పుడె సాల్వకోనప్పరాజ
జాణ యౌనట్లుండు సర్వప్ప పర్వప్ప
వెల్లైనఁ గూడంగ .....
బొమ్మయ్య శీఘ్రంబె పొమ్మయ్య ప్రజఁ గూడి
పుంజి తమ్మయ్య దా పుంజ దప్పె
వాడవారును నాము జోడుగూ డూడనిఁ
బాడిరి కంచితంబాడిరెడ్లు
వీఁపయ్య పురిపట్టు బాపయ్య గాయంబు
రామన్న మున్నగా రాఁగ నొచ్చె
నొచ్చర్ల నొచ్చెఁగా మచ్చర్లతిమ్మన్న
కలివెరాజును దాముఁ గలసి మెలసి
పాలేలరాజులఁ బడి పాతి పోలేక
వెట్టివాఁడై కూలె వెట్టిరాజు

మేటి యూనలకోట ... చెన్నప్ప కృ
ష్ణప్ప నేవంకగ నడపికొనిరో
కంచె మించై వెళ్లేఁ గంచి మల్లప్ప య
ల్లప్పుడే బాఁతె నయ్యప్పనేఁడు

డామర్ల చన్నప్ప తా మర్ల కే చిక్కె
చిక్కె నాచప్పల్లి సిద్ధఘనుఁడు
తండ్రి నాగారెడ్డిఁ దగిలించి తా దూఁకె
విస్సప్పయును దొరల్ విఱిగి పాఱిఁ

బెదవులఁ దడిలేక బెదరి పాఱిఁగ లేక
దగ దొట్టి చిట్టూడి సిగలు వీడి
వగరింతలకుఁ బెట్టి దిగఁ జెమ్మటలు వెట్టి
తోడు వచ్చినయట్టిదొరలఁ దిట్టి

దిగులునఁ గనుమూసి దిక్కులఁ జేసాచి
దెసచెడి తలదాఁచి తిరిగి చూచి
యిదె మూఁక వెన్నాడె నని బబ్బరింపుచుఁ
దుంగగుంపులలోనఁ దూఱువారు

నక్కబొక్కలలోన డొక్కి యుండెడువారు
కొఱ్ఱప్రాణముల నేలఁ గూలువారు
నెత్తురు తలదాఁకి త తరిలెడువారు
మాటమాటకుఁ బ్రొలుమాలువారు

పడినపీనుఁగులలో నడఁగి దాఁగెడువారు
చెఱువు కాలునలలో నొరలువారు
కడుగాయముల నొచ్చి మడుఁగులఁ బడఁ జొచ్చి
జడిసి దప్పులకు నీళ్లడుగువారు

తమమూకలనె చూచి తల్లడిల్లెడువారు
ప్రమొక్కి గుంటలలోన మునుఁగువారు
మిగుల నూపిరిఁ బట్టి మెదలకుండెడివారు
పడి పటాపంచలె పాఱువారు

పాఱఁగా లేక వేసారి యోశ్రీహరి
వీరరాఘవసామి వెంకటాద్రి
యీతూరి దయను మమ్మిందఱి నిలు సేర్చి
ప్రాణముల్ నిలుపుఁ డాపదలఁ దలఁచి

పడవీటి యల్లమ్మ పలెఁడి వీర్లార
పోతురాజయ్య యో పుట్టలమ్మ
మమ్మకోటమ్మ మహమ్మాయి గురునాథ
మీ రెల్లఁ గూడి యీ బారిఁ గడపి

ప్రోవుఁడీ యేటఁ బొంగళ్లు వెట్టించి
పొట్టేళ్ళఁ గొట్టించి పట్టి కొలుతు
బంప్రౌతుకొలు వంత పాప మెన్నఁడు వద్దు
చాలుఁబో యేడేడుజన్మములకు

గుడినిఁ దుమ్మారి కసుక్కున నిల్లు వెళ్లఁగాఁ
జూఁ గిడుకల గంటి సన్న రేయి
పైనమై పోఁగానె పడియె నామపుఁబెట్టె
నవశకునంబు లైనైన నాయె

నీతూరి ప్రతికితే నిఁక గలలోనైన
నేచమనేనిత్తో నెదిరి నిల్వ
మని ప్రజల్ పాఱంగ హాగయ్య బందాని
లోబాలరాహుత్త .....

దావాల పాపయ్య తా బిద్ద నేనయ్య
హోహిందె బందెరా హుత్తనం జ
సుమ్మనె బారయ్య దమ్మయ్య రాహుత్త
యిత్త బారయ్య బాయిత్తనంగ
నాహోదె నిల్లుకో నాని నీ నింతుకో
సాగు మల్లస్న నీ సాగు సాగు
హేగయ్య నీమున్నె హేగయ్య నిన్నాణె
హోగయ్య నీహోగు ఒల్లె యనుచుఁ

జెంజిరాతులు భీతిఁ జెదరి సందులఁ దూఱి
తిరులతోవందు డల్గరము మూర్తి
వెణ్ణం డొద్దామురా చెంజి రప్పిళ్ల పో
..... రాయడల్ చల్లనోడు

కొత్తళం బెట్టుటల్ కుళ్లాయి పోచిరా
తానప్ప కుడికతాళ తణ్ణి యిల్లె
నీయోడి వార్నయ్య ఆయం బెరుమాళ్లె
[పెరుమాళు] నమకుంకు పెరియసామి

మోణ్కప్ప శివనప్ప వెణ్కాముడా దంద
లాది మానాల పొల్లాదె నమకు
ఓడివా యప్ప నీ యోడివాడా యంచు
ద్రావిడుల్ భయమంది తల్లడిల్ల

రణభీతు లైనట్టి ప్రజలభంగము లెల్లఁ
గరుణావిధేయుఁడై కాచి యఘుడు
భుజబలభీముఁ డద్భుతవిక్రమార్కుఁవ
తారుంకు ప్రతిగండభైరవుండు

ధీరుండు ఘనదానశూరుండు మన్నెహం
వీరుండు ....
తగ నంత మన్నించి తా ధర్మదార వ
ట్టించి రక్షించి యుదంచితముగ
మునుకొన్న ప్లవ వర్షమునఁ దగు జ్యేష్ఠ మా
సంబున శుక్లపక్షమున దశమి
యాదిత్యవారమధ్యాహ్నలగ్నంబునఁ
జంద్రదివాకరుల్ సాక్షిగాఁగ

మహి మించు నల యుత్రమల్లూరు సాక్షిగా
గరిమతో జయకన్యకను వరించి
యఖిలదిగ్దేశరాజాధిరాజులు దొరల్
మన్నీలుఁ దనగెల్పు సన్నుతింపఁ
గర్ణాటకమునకుఁ గ్రమ్మఱిఁ జనుదెంచి
వెంకటపతిరాయవిభుఁ డొసంగు
రంగత్తురంగవారణభూషణావళుల్
గైకొని లోకవిఖ్యాతుఁ డయ్యె

గీ. నతఁడు మన్నినిమాత్రుండె మతిఁ దలంపఁ
గలితజయహారి వెలుగోటికులవిహారి
కుపితజయహారి వెలుగోటికులవిహారి
యిద్ధబలసీరి రంగయయేచశౌరి.

వెలుగోటి యాచమనాయుని కుమారుఁడు కుమార యాచమ నాయుని నిదేశముచొప్పున పసుమర్తి కోదండపతి యను కవీశ్వరుఁడు చెప్పిన పద్యము లివి.

శా. ఆభూపత్రితయంబులో మహితవంశాధీశుఁడై యాచధా
త్రీభృత్కేసరి మీఁతి శైశవమునందే సాహసస్ఫూర్తి ను
ర్వీభారంబు వహించి ప్రోచెఁ బ్రజలఁ శ్రీరామరాజ్యంబుగా
నాభీమారి మదాపహారి సరిసేయం జెల్ల దేరాజులఁ.

సీ. ఉత్తరమల్లూర నుద్దండవృత్తిగా
నాక్రమించిన విని యాగ్రహించి
దావాల పాపభూధవుఁడు నల్వదివేల
కాల్బలంబులు నశ్వగజబలంబు
దామెర కటకెచెన్న ధాత్రీశుఁ డాదిగాఁ
గలబలముతోఁ వచ్చి కదిసినపుడు
మున్నాటికై జీతమును గూడ నాల్గువేల్
భటులతోఁ నచ్చట బారు నడచి

గీ. పరబలముఁ ద్రుంచి చెన్నభూపాలుఁ బట్టి
తతిమి పాపక్షితీంద్రుమస్తకము దునిమి
వీర వెంకటపతిరాయఁ డౌర యనఁగ
హితుల రక్షించె వెలుగోటి యేచఘనుఁడు.

గీ. ఇల రామదేవరాయలను బట్టముఁ గట్టి
బంధుమిత్రసహాయపటిమ మెఱసి
మాటమాత్రఁ గొమారమాకరాజును దున్మి
చెంగాడుజగ్గవజీరుఁ దతిమి
గొబ్బూబ్బరివా రేలుకోటలు భూములు
సాధించి చెంజికృష్ణక్షితీంద్రు
బారు గెల్చాతనిఁ బట్టి పాలెముకోట
చేరువ యతిరాజుఁ బాఱఁ ద్రోలి

గీ. మఱియుఁ గలశత్రువీరుల మట్టుపెట్టి
వేలురికిఁ దూర్పు కృష్ణకావేరినడుమ
వెలమనాడుగ నాఁడు గావించినాఁడు
యేచభూవిభుప్రాభవ మెంచఁ దరమె.

సీ. రామరాయనరేంద్ర రఘునాథనాయక
ప్రాముఖ్యకార్యకర్తలబలంబు
నిజసహోదరసింగనృపతిరాయపభూవ
రాయ్యపనాయకోద్యతబలంబు
దామెర కతెచెన్నధాత్రీశ చెరుకువెం
గళభూప బంధువర్గములబలము
పరమాప్తు కేతిరెడ్డి రఘునాథేంద్రు పా
వడకృష్ణ నృపసుహృద్వరబలంబు

గీ. మెఱసి తనుఁ గొల్వఁ గొక్కర్సు మెట్టయొద్ద
సమర మొనరించి గొబ్బూరిజగ్గవిభునిఁ
దునిమి మధురేంద్రుఁ జెంజీశు దొరలఁ దత్తిమె
నెంత ప్రబలుండు రంగయయేచఘనుఁడు.

సీ. సింహాసనమునకుఁ జిత్తంబులోఁ రెండు
దలఁచుద్రోహుల ఱొమ్ముఁ దన్ని నాఁడు
మదిలోనఁ గ్రొవ్వి ఛద్మనకార్య మూహించు
చెనటులజిహ్వాలు చీల్చినాఁడు
మొనలు తారసమైనఁ గని భయంబున వీఁగు
చండిమన్నెలఱొమ్ముఁ జఱచినాఁడు
ఎదిరించుమన్నీల నేపునఁ బడి పుట్ట
చెండ్లు గొట్టినరీతిఁ జెండినాఁడు

గీ. మన్నె మాత్రుండె యితఁ డరిమర్మ భేది
మన్నె బెబ్బులి గడెమన్నె మగలమగఁడు
సమరగాండీవి వెలుగోటిశాసనుండు
రంగభూపాలు నేచధరాధిపుండు.

సీ. నేఁడుగా తలపూవు వాడ కెంతయుఁ జాల
నలరె నీపద్మనాయకకులంబు
నేఁడుగా భువనవర్ణితమహోద్యుతితోడఁ
గొమరొందె రేచెర్లగోత్ర మెల్ల
నేఁడుగా ఫలియించె నెగడి సర్వజ్ఞసిం
గమనేనిసంతానగౌరవంబు
నేఁడుగా మదిఁ గల్గునెవ్వ లన్నయుఁ దీఱి
విలసిల్లె ఘన మైనవెలమ పేరు

గీ. నీవు కర్ణాటకంబున నిలిచినపుడు
రాయవిద్వేషిగర్వదుర్వారవైరి
కోటిఁ బరిమార్చి గెలుపుఁ జేకొనినకతన
హితమితాలాప వెలుగోటివేచభూప!

సీ. దళవాయికిని వెట్టి గొలిపి వచ్చినవాని
పట్నంబుఁ గట్టుకొన్నట్టినాఁడె
గుమిగూడి వేలూరికోటలోఁ గలయూఁచు
యూబళేశునిఁ ద్రుంచినట్టినాఁడె
నిండార మారాయభండార మెల్లను
నాక్రమణము సేసినట్టినాఁడె
పుత్రమిత్రకళత్రపుంజంబు రాయల
నరయక వధియించినట్టినాఁడె

గీ. చచ్చె నీచేత గొబ్బూరిజగ్గరాజు
పాతి పోఁబట్టి రెండేండ్లు బ్రతికెఁ గాక
లలితచారిత్ర వెలుగోటికులపవిత్ర
హితమితాలాప వెలుగోటి యేచభూప !

సీ. నీహేతిచే జగ్గనృపతి సద్గతిఁ బొంది
పాపాత్మఁ డనునింద బాపుకొనియె
విజిగి వీరవిభుండు చిరుతనాపలిఁ జేరి
దిడ్డితూరుపుదిక్కుఁ దెఱిచి వెఱచే
దనప్రాణములు దాచుకొని చెంజికృష్ణప్ప
వీఁగి యెన్నఁడుఁ గోట వెళ్లి వెఱచె
నమ్మినదొర లటు నట్టేటఁ బడిపోవ
నోటకాఁ డొక్కఁడు గూటఁ బడియె

గీ. శాకమూరులు రావెలల్ మాకరాజు
వారు దిక్కొమ్మొగంబు లైనారు జడిసి
యూర తోపూరుపాళ్యంబు లదర నీవు
త్రోచి నడచిన వెలుగోటి యేచధీర !

సీ. రాజులలో జగ్గరా జనిమొనఁ బడెఁ
దప్పెఁ గార్యంబు వీరప్పనేఁడ
పదపద తిరుచునాపలిఁ జేరఁగా వలె
మాకరాజు గుఱాని నూకె మొదల
నేనుఁగు నెక్కఁట మానుక దళవాయి
తాఱెను దనదుబిడారిబైటి
రావెలవెంకన తా వెళ్లసాగెను
పోయె మున్నగఁ దెరువీయ నొక్కఁ

గీ. డనుచుఁ గృష్ణమనేఁడు మున్నాడి తెలుప
జాలు వీరపనేఁమ నీబారుఁ జూచి
వైభవబిడౌజ రంగభూవరతనూజ
హిమకరాకార వెలుగోటి యేచధీర!

సీ. వారజీతమె కాని బారు నా కేలని
చినరాతు సొనలను జేర వెఱచె
నూడిగమే కాని కూడ పీపను లని
యెప్పుడో జరిగె నా తిప్పరాతు
మణియ మంతే కాని మా కిగి కాదని
గుట్టుగాఁ దీతపసెట్టి కదలెఁ
బాళెగాఁడై తాను బ్రబికేది లెస్సని
చిటూడ కదలె నాగటిమొదలి

గీ. మఱియుఁ దక్కినదొర లిటు మూర్ఛమునఁ
వట్టిమూఁకలు నీమీఁద నెట్టుకొనునె
వైభవబిడౌజ రంగభూవరతనూజ
హిమకరాకార వెలుగోటియేచధీర!

సీ. పాఠకసుకవీంద్రబంధువిద్వజ్జనా
శ్రయ మైనయట్టిరేచర్లపేరు
పరిపంథిరాజన్యపట్టణహరవీర
రణజయోర్జిత మైనరావుపేరు
సకలదిగ్భూములజనము సన్నుతి సేయఁ
గర మొప్పుగనియాల గనినపేరు
విక్రమక్రమకథావిఖ్యాతమహిమలఁ
గోరి తెచ్చినవెలుగోటిపేరు

గీ. నీకు ముత్యాలపేరు లై నిలిచె నౌర
మత్తరిపుమస్తవిన్యస్తమణికిరీట
చారుకీర్తిపతంగ కస్తూరి రంగ
విభునిసత్పుత్ర యేచపృథ్వీకళత్ర!

ఉ. గొబ్బరిజగ్గరాజు లొకకోటి మజేఁబదికోట్లు మాకరా
జబ్బలు నూఱుకోట్లపయి నార్వ్వరు రావెలవెంకులైన హా
న్నిబ్బరగండఁ డేచధరణీశ్వరు ముందర నిల్వ శక్యమే
గబ్బలు గాక బెబ్బులి ముఖాముఖి మేకలు నిల్వనేర్చునే?

ఉ. గబ్బని నుండు నీతరము గాదు రణస్థలి మాకరాజ; నీ
గబ్బితనంబు మాను మవకార్యము రావెలవెంకటాద్రి; యో
గొబ్బరిజగ్గరాజ! మనకుం దగ దీపగ యాచశౌరితో
బెబ్బులి డాసి మచ్చరము పేర్చుక పిన్నల కోర్వవచ్చునే?

ఉ. ముప్పదివేల వీరభటముఖ్యులు దావులపాపశౌరితో
ముప్పది యంచు నెంచ కతిమూర్ఖతఁ జేరిన రెండువేలతోఁ
జొప్పడ నిల్చి తీవు రణశూరత నీప్రతిమన్నెవాఁడు లేఁ
డప్ప బళీరె! రంగవసుధాధిపు నేచనృపాలశేఖరా!

సీ. త్రొక్కించు గడివన్నెదుర్గముల్ హాయముచే
ధిగధిగ మని పెళ్లె లెగయుచుండ
దరికొనఁ జేయు నుద్దండవిరోధిరా
ణ్ణికరపట్టణవహ్ని నింగి కెగయఁ
దలలు చెక్కాడు ప్రత్యర్థిరాజకుమార
వర్గముల్ దోగ్గర్వ్వవైఖరులను
బట్టించుఁ జెఱపట్టి ధట్టించి రిపురాజ
కోటిని మిక్కిలి నీటు చూపు

గీ. కాచు శరణన్న వారినిఁ బ్రోచుఁ దనదు
దండఁ జేరినయరిరాజమండలమును
మండలంబున రంగభూమండలేంద్రు
నేచభూపాలశౌరి దయావిహారి.

సీ. పాఱువేటలు రాచబారు లెల్లను నీకుఁ
బట్టుగొమ్మలు గదా పగఱికరులు
వీటిఁతోఁటలు గదా మేలైనకోటలు
కాకు లాతాణాలమూఁక లెల్లఁ
బన్నన్న లామన్నె పాళేలసొమ్ములు
నమ్మినకాఁపు లాకమ్మదొరలు
పెండ్లింట్లుగా నీకు భీకరకదనముల్
ప్రతిన గదా రామరాయపట్ట

గీ. మూర! ముగురుదునేదారు లయిన నిన్ను
నెదురఁ జాలరు యతిరాజు యెదురఁ గలఁడె
బాంధవుల నన్నదమ్ములఁ బాసి చనియె
పరహితాచార! వెలుగోటిపురవిహార!
రంగధాత్రీశునేచభరాతలేంద్ర!

ము. బెగడెఁ గల్మిలి సత్యవీను వఁడఁ గంపించెం బటాపంచలై
పగలం బాతెను జెంజి మించి మధురాపర్యంతరాష్ట్రంబుల
దిగులెత్తెఁ గడిదుర్గముల్ పణఁకె భీతిఁ జగ్గరాజాదిరా
చగముల్ రంగయయేచభూరి కెదిరించఁ లేక పాఱెఁ గడున్.

దామెరవారి వంశావళి

స్వస్తి సమస్త మహామండలేశ్వర మహాసామంత పదవీసమేత
ఉత్తరదిగ్భాగ పూర్వసింహాసనాధీశ్వర అయోధ్యాపుర సామ్రాజ్య
లక్ష్మీనిర్వాహక హరిశ్చంద్ర మహారాజ్య కార్యధురంధర లోహితాస్య
దక్షిణ భుజాదండ భాగీరథీసముద్రా...విస్తారక అనవేమ మహీపాలుని
సకల సేనాధీశ్వర దితిపురమహారాజ రాజ్యభారక ఇక్ష్వాకుసేనాముఖ
దరీకులాంభోనిధి హరిక్రీడావినోద చంద్రచూడ పాదపంకజ భ్రమ
రాయమాణ దశరథమనోరథ సన్మీలచతుర్దశ మహీమండల మండి
తాయమాన రామ భాగీరథీలక్ష్మణశత్రుఘ్న కార్యనిర్వాహక మాహిష్మ
తీపురవరాధీశ్వర శ్రీలక్ష్మణదేవ మహాపట్టాభిషేక మహోత్సవ
మహాసంతుష్ట కరికాలచోళరాజ్య సముద్ధారక కావేరి శ్రీరంగనాథ దేవ
దివ్యశ్రీపాదపద్మారాధక చతుర్థకుల సుధార్ణవసంపూర్ణచంద్ర చోళ
రాజ్యప్రతిష్ఠాపక సమరముఖ హనుమంత యినగాలగోత్ర కదనత్రినేత్ర
వెన్నిచ్చి కుమువబెట్టునాయంకరగండ కార్యబృహస్పతిస్వరూప గండి
కోట మల్లాయలదాయరాక్షస వైరినకుఠార శత్రుకులనిర్జిత అరిబల
తల్లడ సాహసాభరణ గిరిదుర్గవజ్రాయుధ స్థలదుర్గహలాయుధ వనదుర్గ
వైశ్వానర జడదుర్గబడబానల సత్యహరిశ్చంద్ర యేరువగోకర్ణుని సము
ఖంబున పంజూరిపడమట బండ్లవాగున సభలోన పులిని పొడిచి యెత్తిన
సబళీసహస్రబాహ పులియమార్గోలుగండ బాహుబలభీమ వైరిగజదళ
విదళపంచానన సమరముఖ (హనుమంత) ఓరుగంటి ప్రతాపరుద్రుండు
యిచ్చినబిరుదంబు లెట్టివనిన సువర్ణతలాటంబును ఉభయ వింజామరం
బులును దక్షిణపారిజాత పరివారసంగడి సన్నాహ అఖిలజనపురుహూత
ఆశ్రితపారిజాత వాలూరిపురవరాధీశ్వర శ్రీనరసింహదేవదివ్యశ్రీయిత్యాది
నామాదిప్రశస్తి సహితులైన యినగాలగోత్ర నాయంకులాన్వయాది
బిరుదు ఆదివిజయబిరుదుప్రశస్తి జయవిజయాభవ దిగ్విజయాభవ—

మాదయనాయనింవారు ప్రతాపరుద్రుని తావున విస్తారంగా ప్రభుత్వం చేస్తూవుండి తదనంతరం గజపతి రాయులవారి తావున ప్రవేశించి వారు విస్తారంగ రాజ్యం సంపాదించుకుని ప్రభుత్వం చేస్తూవున్నప్పుడు వారియొక్క కీర్తిప్రతాపము లైనపద్యం.

క. మాదయఘనవల్లభవిభుఁ
డాదటను ప్రతాపరుద్రునంతరమున నొ
డ్డాదిగ గజపతిఁ గొల్చి శు
భోదిత బహురాజ్యభరిత భుజబలయుతుఁడై.

అటుపిమ్మట వల్లభనాయనింవారు ప్రభుత్వం చేస్తూవుండి గజపతి వారి పంపున ఖాదిరిఖానుఁడనే వజీరుమీదికి దండెత్తి పోయి వాణ్ణి కొట్టి వాడియొక్క సదాలతును తీసుకుని వచ్చి గజపతివారికి యిచ్చినంతలో వారు సంతోషించి సకలబహుమతులు యిచ్చినది యేమంటే వారి యొక్క పద్యం:

సీ. గజరాజుపంపున ఘన మైనఖాదిరి
ఖానాదివజీలకడిమి మాపి
వారల హయగజవ్రాతభండారస
ద్బిరుదు ఛత్రధ్వజస్ఫురితదుర్గ
వర్గముల్ కానుకఁ బట్టంపఁ గడు మెచ్చి
యొడ్డెరాజ్యధ్వక్షు డొప్పు గులుకు
పడివాగె తేజీలు భద్రగజంబులు
సరవి ముత్తెపుజగజంపుగొడుగు

గీ. కళుకు సెలకత్తి యొసఁగినఁ గడిమి నొంది
చండగతిఁ బుల్యమారోఁకలుగండబిరుదు
పాత్రచరితుండు యినిగాలగోత్రతిలకుఁ
డమితయశుఁ డైనవల్లభాహ్వయుఁడు భువిని.

వీరి తదనంతరం తిమ్మానాయనింవారున్న అన్నమనాయనిం వారున్న ప్రభుత్వం చేస్తూ వచ్చిరి.

క. ఆనరపతికిని దిమ్మ
స్తానేతయు మతీయు నన్నమాహ్వయుఁ డనఁగ
మానితప్రతాపకీర్తుల
చే నిరువురు వెలసి రెలమి స్థిరకాలంబున్.

అటుపిమ్మట మహీపతిరాయనివారు ప్రభుత్వం చేసినపద్యం.

క. దామోరమహిపతిరావుకు
భూమీపతు లీడు గారు పూర్ణయశోభ్ర
తోన్నముఁడు పటుశౌర్యశ్రీ
రాముఁడు శౌత్రవుల కనఁగ రహి నుతి కెక్కెన్.

తదనంతరం తిమ్మానాయనివారు మహీపతిరాయనివారి కొమారుడు గనుక వీరు మహాప్రబలులై గజపతిరాయనివారి తావున నిండా మెహనతు చేసినందున వారు నిండా దయచేసి దేవరకొండరాజ్యం జహగీరుగా దయచేసిరి. గనుక పంపుబందితో కూడా పోయి దేవర కొండ ప్రభుత్వం చేస్తూవున్న బైచడు అనేవానిమీద లడాయి చేసి వాణ్ణికొట్టి వాడిదగ్గర వున్న వస్తువాహనములు తీసుకున్నప్పుడు వారి యొక్క కీర్తిప్రతాప మైనపద్యం:

సీ. బలపరాక్రమయశఃప్రబలుఁడై తిమ్మభూ
పతి యున్నచో గజపతియుఁ బిలిచి
వస్తువర్గములు దేవరకొండదుర్గంబు
రాజ్యంబుతోఁ గూడ రహి నొసంగెఁ

గైకొమ్ము కొమ్మన గడిసీమ లటు సొచ్చి
దుర్గంబు చుట్టుక దోర్బలమున
లగ్గ వట్టించుచో బెగ్గిల కం దున్న
బలముతో సేనాధిపతులఁ గినిసి
ఘట్టించి శస్త్రాస్త్రహతులచే నొంచిన
తనవీరభటులతోఁ దానుఁ గినిసిఁ
బొడు పొడు మనుచు బెబ్బులిమాడ్కి లంఘించి
యాఁకులఁ గుమ్మించి యేపు మాపి
దుర్గాసి కధిప తౌతులువ బ్రాచనిఁ బట్టి
శిలఁ గొట్టి పోఁజుల నెలమిఁ గూల్చి
నెత్తురు టేరులు నెఱపి భూతలముకు
విందుఁ గావించి దోర్విజయుఁ డగుచుఁ

గీ. బరఁగు దేవరకొండవిభాళబిరుదు
నెమ్మెఁ గనుపట్టుఁ దనకెందు నెదురు లేక
యతులితం బైనసబళీసహస్రబాహుఁ
డిమ్మహిఁ జెలంగె దా మెరతిమ్మఘనుఁడు.

ఈ ప్రకారం కొన్నిదినములు తిమ్మానాయనివారు ప్రభుత్వం చేసిరి. వీరి తదనంతరం రాఘవనాయనింవారు ప్రభుత్వం చేసిరి గనుక వారియొక్క పద్యం:

సీ. తారకాచలసముద్యాహంబు దేహంబు
చటులహాలాహలసఖము ముఖము
దంభోళినిజఖడ్గధారలు కోరలు
కాలకంఠోదగ్రగరము శిరము

పటుమృత్యుహస్తసంపాదముల్ పాదముల్
దీపితప్రళయాగ్నిచూపు రూపు,
శిక్షితయదుదండశీలంబు వాలంబు
ధీరనృసింహుని ప్రేల్గు గోల్గు

గీ. నాఁగ రిపురాజ్యముల వీరగజచయంబుఁ
జెండు నీదైనకోర్కంటిసింహబిరుదు
ధరణి దామెర తిమ్మభూధవసుపుత్ర
రాజదేవేంద్ర యిమ్మడిరాఘువేంద్ర !

తదనంతరం తిమ్మానాయనివారు ఆ రాజ్యమే ప్రభుత్వం చేస్తూ వుండిరి. కనుక వారియొక్క ప్రతాప మైనపద్యం :

ఉ. పెట్టినదండఁ దీయని యభేద్యపరాక్రమశాలి యైననీ
కట్టెదుటన్ నిలం గలరె కట్టడిమన్నెకుమారు లాజిలో
ముట్టినసింగపుంగొదమముందర నేన్గులు నిల్చునేని రా
దిట్టవు నీవె దామెరలతిమ్మనృపాల విశాలవైభవా !

వీరి తదనంతరం వెంకటప్పనాయనివారు ప్రభుత్వఁ చేస్తిరి పద్యం :

ఉ. దామరవెంకటేంద్ర ! కలదా మరలన్ సమితిం గృపీటజో
ద్దామరసాధ్య భూస్థలిని దారకనైలశతారచంద్రబృం
దామరభూజరాజశరదభ్రజిదభ్రమరాళమల్లికా
,దామరతీశవైరుల నదల్చి వెలుంగెడుఁ గీర్తి లెంతయున్.

వీరి తదనంతరం తిమ్మానాయనివారున్ను కొన్నిదినములు ప్రభుత్వం చేసినపద్యం :

చ. దురమున కోహటింపక యెదురొక్కని తూటి ఖడాఖడిఁ నెఱా
బిరుదువజీరులం దటిమి బింక మెలర్పఁగఁ జక్కచక్కగా
నటికి జయంబుఁ గైకొనురణాంగణశూరుఁడ వీవెరా భళీ!
స్థిరభుజసార దామెరలతిమ్మనృపాల! విశాలవైభవా!

వీరి తదనంతరం *శ్రీపాదనాయనివారు ప్రభుత్వం చేసినారు గనుక వారి పద్యం:

క. ఆపటుశౌర్యున కొదవెఁ
భూపాలకతిలక మనుచు భువి వొగడ హరి
శ్రీపాదధ్యానాయతి
శ్రీపాదక్ష్మాపతి విచిత్రస్థితియై.

సీ. గజరాజరక్షణఘనతరదోర్దండ
గురుతరపులియమారోక్కలుగండ
స్ఫటమతి వాలూరిపుటభేదనాధ్యక్ష
రణనిటలాక్ష నిర్గతవిపక్ష
యుభయసైనికమహావ్యూహపితామహ
హనుమంత సబళీసహస్రబాహ
యతులితస్వర్ణపట్టతలాటలాలాట
నాభికాఘంటానినాదఘోట

గీ. కదనరిపురంహ విజయకోర్కంటిసింహ
కాంచనవసంతరాయ విఖ్యాతవిజయ
యనుచు మాటికి మాగధు లభినుతింపఁ
బొదలె బిరుదాళి శ్రీపాదభూపమౌళి.

---

*బహులాశ్వ విజయమునందును, నుషాపరిణయమునందును దామెరవారి వంశావతారవర్ణన మితనితో నారంభ మగును.

ారి కొమారుడు అబ్బానాయనింవారు
చేస్తూ వున్నంతలో లోగడ బై చడు అనే
చేస్తూ వుండే వీరిమీద విరోధాలకు యత్నం
డిమీద లడాయిచేసి వాణ్ణి కొట్టి వాలూరిపట్నం
జ్యమున్ను దేవరకొండ రాజ్యమున్ను ప్రభుత్వం చేస్తూ
వీరియొక్క పద్యములు :

క. దురమున బోయదళంబులఁ
బరువడితో నణఁకి వారిపట్టణ మపుడున్
గరకరి అబ్బనృపాలుఁడు
స్థిరముగఁ దా నేలె నపుడు దివ్యులు మెచ్చన్.

ఈయన కొన్నాళ్లు ప్రభుత్వం చేస్తూ వుండి వీరి తదనంతరం ధర్మానాయనివారు ప్రభుత్వం చేశినపద్యం :

ఉ. దుర్మదవైరిహారిబలధుర్యవిహారికి నబ్బశౌరికిన్
నిర్మలకీర్తిశాలి రమణీయతనూరుచిహేళి సత్క్రియా
కర్మఠసాధుయూథవరకామితదానలసద్గుణాళి ధ
ర్మనృపాలమౌళి పటుధర్మవినిర్జితశూలి కల్గినన్.

వీరియొక్క కొమారుడు వెంగళప్పనాయనింవారు ప్రభుత్వం చేశినదినములలో వీరియొక్క పద్యం :

నీ. *తనపదాతిశయంబు తనపదాతిశయంబు
కరణి నాళీకసంగతి నటింపఁ
దనసుదృగ్గరిమంబు తనసుదృగ్గరిమంబు
గతిఁ గౌముదీప్రసంగంబు నిలుపఁ

---

* ఈ పద్యము బహులాశ్వవిజయములోఁ గలదు.

దనవిగ్రహోన్నతి తనవిగ్రహో
న్నతి కైవడి నసమాస్త్రకలనఁ
దనకరస్ఫురణంబు తనకరస్ఫురణంబు
ప్రఖ్యాతి సగరవైభవముఁ బూన

గీ. బరిఢవిల్లు శరద్విషత్ పరివృఢప్ర
గాఢభుజపీఠకుఠారకాభిధావి
ధాకఠోరకుఠారకాధారధర్మ
నృపతి దామెర్ల వెంగళోర్వీధవుండు

వీరితదనంతరం చెన్నప్పనాయనింవారి ప్రభుత్వంలో పద్యం:

క. చక్కనిదామెరచెన్నుఁడు
చొక్కపురణరంగభూమిఁ జొచ్చినఁ గినుకన్
ముక్కులు చెక్కులు డొక్కలు
జిక్కులుగాఁ జేయు వానిసాటివ్వరిలన్

వీరి తదనంతరం యీనకొమారుడు వెంకటప్పనాయడు ప్రభుత్వం చేసినప్పుడు వారియొక్క ప్రతాప మైనపద్యం.

ఉ. దామిరచెన్నభూవిభునుతప్రజరత్న మనన్ వినూత్నధై
ర్యామితశౌర్యలీలఁ జతురబ్ధిపరీతధరిత్రి వెంకట
క్ష్మామహిళామనోహరుఁ డఖండయశోవిభవంబు పర్వ సు
గ్రామసమానవైభవధురంధరబంధురచర్య రంజిలన్.

వీరి తదనంతరం చెన్నప్పనాయఁడు ప్రభుత్వం చేశినప్పుడు వీరి యొక్క పద్యం:

క. తమతమకె బెదరి చెదరుచు
భ్రమఁ జెందుదు రెంత మన్నెభార్గవు లైనన్
ఘుమఘుమ మని చెలఁగెడు నీ
తమటధ్వనిఁ జెవుల విన్న దామెర చెన్నా!

ణకోమారుడు వెంకటప్పనాయనింవారి

గంధేభములఁ గాని
రడదు కోరఁగంటిసింహబిరుదు
నృపాలకరాజవరపురంబులఁ గాని
నెగడదు కదనప్రతినేతబిరుదు
మత్తారిసముద్గమన్నెలేళ్లను గాని
యత్తదు సబళీసహస్రబిరుదు

.....

.....

గీ. నీదు బిరుదప్రశస్తంబు నిఖలమునను
రిపుల కెల్లను గర్భనిర్భేదనంబు
జస్వతాళాంక దామెర్లశాసనాంక
చెన్నభూపాల వెంకటక్షితితలేంద్ర !

వీరి తదనంతరం యీనణకోమారుడు అబ్బానాయుడు ప్రభుత్వం చేసినపుడు యీనపద్యం :

శ. దామెర్లకులాంభోజన
భోమణి యై తనరుతత్ప్రభుశ్రేష్ఠునకుఁ
ధీమంతుఁ డబ్బనృపతిల
లామము జనియించె సత్కళానిధి తగఁగఁ.

వీరి తదనంతరం యీనణకోమారుడు తిమ్మానాయుడు ప్రభుత్వం చేసినపుడు యీనపద్యం :

సీ. కర్ణాటకస్వామి కై సేయురణవీ
మలహరియందున మనసు
హర్షించి కుదవళహా యిచ్చునుభయ
జామరల్ వైవఁ బ్రసక్తి మాలి
కడువేడ్క నేదులాఖానుఁ డొసంగుదో
ఖండా లసడ్డగాఁ గడను బెట్టి
గురుముఖం బాదిగాఁ దజీమి వైరులచేతఁ
గైకొన్న కేతులగములు వైచి

గీ. యింద్రకార్యముఁ దగ నిర్వహించి యింక
బిరుదులను బొందఁ దలఁచె నావరతదీయ
సభకు వేంచేసె సన్మానవిభవుఁ డగుచు
దిగ్విజయవిహారి దామెరతిమ్మశౌరి.

ఈవల యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తూవుండి తదనంతరం యీనఁగొమారు డైనవెంకటప్పనాయనివారు యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తూ వున్నంతలో సుంకెలశలరాజ్యం ప్రభుత్వం చేస్తూవున్న తురకలు లాతుఖానుడు వీరివిూద చిదగొద చేస్తూవుండె గన్కఁ వాడివిూద పంజు మందిచేసి లడాయిచేసి వాణ్ణికొట్టి ప్రభుత్వం చేస్తూవచ్చె గన్కఁ వీరియొక్క కీర్తిప్రతాప మైనపద్యం:

సీ. సుంకేశపురిలోన శూరుఁడై మ్లేచ్ఛుండు
కలుషుఁ డెంతయు మురాక్షానుఁ డనఁగ
బలియుఁడై యెదిరింప బవరంబులో వాని
శిరము ప్రయ్యలు చేసి శీఘ్రమునను
భ్రాతృపుత్రామాత్యబంధువర్గంబులఁ
బొడిచియు నటకియు భూరిమహిమ
హయగజవ్రాతంబు లన్నియుఁ గొనియును
శూరుఁడై యెంతయు సుస్థిరముగఁ

శ్రీకంటిసింహ మనఁగ
ంధవునితనయుఁ
బ్రౌఢిమ నమితయశుఁడు
ంకటధరణీవిభుఁడు.

మారుఁడు తిమ్మానాయఁడు ప్రభుత్వం చేసినదినములల్లో
కీర్తిప్రతాప మైనపద్యం :

శా. ఇచ్చేపట్లఁ దృణంబుగాఁగ మణులుం హేమంబులుం గ్రామముల్
నిచ్చల్ వేడుక నిచ్చుచుండుటఁ గదా నీకీర్తి నల్దిక్కుల
రచ్చ కెచ్చిక మెచ్చు హెచ్చు గనియెఁ రాజన్యమూర్ధన్య! భా
స్వచ్చారిత్ర! కుమారతిమ్మనృపతీ! సౌందర్యరమ్యాకృతీ!

యానకోమారుఁడు చన్నప్పనాయనింవారు ప్రభుత్వంచేస్తూవు న
దినములల్లో వీరిపద్యం :

సీ. తేజిపై లంఘించి నేజ చేఁ బూనితే
బెదరు నెంతటిమన్న బెబ్బులైనఁ
గినిసి మీసము దిద్ది కిలకిల నవ్వితే
స్రుక్కు నెంతటి మన్నిశూరుఁడైన
ధర ఘురీలున దూసి కరవాలు చిమ్మితే
తిరుగు నెంతటి మన్నెధీరుఁడైన
నట్టహాసముఁ జేసి యాజికి నడచితే
విఱుగు నెంతటిమన్నె వీరుఁడైనఁ

గీ. గాక నీరాక కెదిరించి కత్తిమొనకు
నానునా యెంతవారైన నలుకు లేక
భాగ్యచారిత్ర! తిమ్మభూపాలపుత్ర!
మానవాలోకేంద్ర! చెన్నభూమండలేంద్ర!

ఈనకొమారు డైనకొమార అ
చేస్తూ వున్నదినములలో పద్యం:

సీ. మొనసి ప్రత్యర్థివై మోహరించిననిన్ను
గంటింపఁగలఁడె ముక్కంటి యైన
దండిబా శేర్పడి మెండొడ్డితే నిన్నఁ
దెమలించునా బ్రహ్మదేవుఁ డైనఁ
గదలెత్తి నడచినఁ గదనాన నీతోడ
నెదిరించఁ గలఁడె యాయింద్రుఁ డైనఁ
దారసిల్లిన నీకుఁ దలఁగి వెన్నీయక
బవరాన నిల్చునా పార్థుఁ డైన;

గీ. నీదెరా శౌర్యవిస్ఫూర్తి నిక్కముగను
నిన్ను మారొక్కని యెవ్వఁడు నిలువఁగలఁడు
వర్ణితోదార! చెన్నభూవరకుమార!
వీరబలసాంద్ర! దామెరవెంక టేంద్ర!

ఈనకొమారుఁ డైనతిమ్మానాయనింవారు ప్రభుత్వం చేస్తూవున్న దినములలో పద్యం:

మ. ఇల దామెర్లకుమారతిమ్మవిభు దాతృత్వంబు వర్ణింపఁగాఁ
గలయం వీనుల నాలకించి సభలం గర్ణాటసంస్థానవ
ర్యులుఁ దా మట్ల ఘటింపఁ బూనుటయెకా నొక్కింత యీ నేర్తు రే
పులిచాఱిల్ గనినక్క వన్నె లిడుటం బొల్వానె తత్సామ్యముల్.

ఈనకొమారుఁ డైనవెంకటప్పనాయుడు ప్రభుత్వం చేస్తూవున్న దినములలో యీనపద్యం:

[illegible]దరుజల్లి
[illegible]ట్టియూద్ధత్యమునకు
[illegible]ర్గళవృత్తి నలము ?
[illegible]నుతీకించు కార్యమునకు
[illegible]లు ఘనముగా నిను మెచ్చి
[illegible]గండపెండారంబు ఘనగజంబు
[illegible]ళిచౌకట్లును దగ వీరమలహరిం
బంగారుడా ల్లానుమంతుడా లు

గీ. వైభవము మీఱి సకలభూపతులలోన
నమితగుణహార విక్రమోదారావతార
వర్ణితోదార చెన్న భూవరకుమార
వీరబలసాంద్ర దామెరవెంకటేంద్ర!

ఈనకొమారుడు అయ్యప్పనాయడు ప్రభుత్వం చేసిన దినము
లలో యీనపద్యం:

సీ. ఫణితల్ప ఫణికేతు ఫణిరాజభూషణ
ఫణికులాధిపులు నీపాటివారు
వసునగ వాసవా వసురాజనందన
వాసవాత్మజులు నీవంటివారు
కమలేశ కమలారి కమలాతనూజాత
కమలసంభవులు నీకమమువారు
యాదోధి యజ్ఞేశ యదునందనాత్మజ
యమతనూభవులు నీయంతవారు

గీ. శౌర్యమానుషధైర్యప్రజ్ఞానుభూతి
భాగ్యవైభవవీరప్రభావరూప
.....
శాశ్వతైశ్వర్యధనబలసత్యములను
నాశ్రితోపేంద్ర దామెరయయ్యపేంద్ర

ఈనకొమారుఁడైన వెంగళప్ప

క. అంగజనిభు వెంగళవిభు
నంగను భువి నర్థకోటి యహిమాంశున్
అంగ త్రిలింగక వంగ క
ళింగంబుల నీడు జోడు లేరు వదాన్యుల్.

ఈనకొమారుడు చినవెంకటప్పనాయనింవారు ప్రభుత్వం చేసిన దినములలో యీనపద్యం:

సీ. ప్రథనభార్గవ! నీదుభటధాటి గన్నంతఁ
దురకలగుండియల్ విరియఁబాఱె
జన్యత్రినేత్ర! నీజయభేరి విన్నంత
యవనాధిపపురంబు లవియఁ జొచ్చె
రణధనంజయ! నీదుమణికేతు వీక్షింప
దగిడీలచక్షువుల్ పెగలి చెదరె
యుద్ధగాంగేయ! నీయుద్ధతి కదిసిన
మొగలురాహుత్తులు పగిలి పాఱె

గీ. నౌర! సబళీసహస్రసౌహృభీమ
బిరుదసన్నుత జయశాలి భీమకేళి
దాపెరల వెంగళేంద్రుని తనయమౌళి
చిన్న వెంకటనృపశాలి మన్నెహేళి.

ఈనకొమారుడు అయ్యప్పనాయడు ప్రభుత్వం చేశినప్పుడు యీనపద్యం:

సీ. అభియాతి సర్వాంసహాధీశమండలీ
కంఠరక్తము లుగ్గుగాఁగఁ బొదలి
దుర్మదారాతిమేదోమాంసమస్తిష్క-
మృదులాన్నకవళముల్ మెసఁగి మెసఁగి
పరిపంథిరాజదుర్భరగర్భపటలముల్
భక్షించి క్రొన్నెల్ల పట్టి పట్టి
ప్రత్యర్థిగజశిరోభాగకపాలని
ర్యన్మౌక్తికశ్రేణి రాల్చి రాల్చి

గీ. చండతారక భుజదండ మండలాగ్ర
కాళరాత్రి చరించు నుత్కటము గాఁగ
ధీజనాధార వెంకటాధిపకుమార
ఆశ్రితోపేంద్ర దామెర అయ్యపేంద్ర!

ఈనకొమారు డైనవెంకటప్ప నాయనివారు ప్రభుత్వం చేస్తూ వున్నప్పుడు యీనపద్యం -

సీ. ఒడలు వెల్వాడి చిచ్చు లుమియుకత్తుల ధగ
ద్ధగలు గన్గొని గుండెదిగులు గొనక
కొమ్ముకత్తులు చిమ్ముకొని వచ్చుభద్రదం
తావళంబులఁ జూచి తల్లడిలక
ఘోటీకావరపుటీకోటీహతరజోవి
జృంభణంబులఁ గన్ను చెదరి చనక
ధాక మించుధమామి టోకు కఠోరముల్
చెవులు సొచ్చిన బిట్టు చెదరి చనక

గీ. నిల్చి పోరునఁ దెగటార్చి నీదుభటులు
పొడువ శాత్రవభటపాళి పోటుగంటి
దూరుదువు నీవు దురుసవు దొరవు గనుక
వినుతగుణసాంద్ర! దామెరవెంకటేంద్ర!

యీ ప్రకారం కొన్నిదినములు రాజ్యం చేస్తూవుండి చన్నప్ప నాయనివారిని ఆ ప్రభుత్వంలో వుంచి వెంకటప్పనాయనివారు శ్రీరంగ రాయనివారి దగ్గరికి దక్షణరాజ్యాలు ప్రభుత్వం చేశ్నివయినం ఉత్త రాదిన సుంకెశల, దేవరకొండ, వాలూరు వగైరా రాజ్యాలు ప్రభుత్వం చేస్తూవుండిరి గన్క గోలకొండ రాజ్యం ప్రభుత్వం చేస్తూవున్న తురకలు యీ దక్షణ రాజ్యాలు ప్రభుత్వం చేశేది చూడజాలక ఆ శ్రీజయించ వలెనని ప్రయత్నంచేశి అందుకు తగినసరదార్లను పంజును ప్రయాణం చేసినంతలో ఆ పంజు వచ్చి కందుకూరి బయల్లు దిగినంతల్లో ఆ సమా చారం శ్రీరంగరాయలవారికి తెలిశి వారున్ను తగినసలతనచేసి అప్పుడు వెంకటప్పనాయనింవారు బహుశ్రోత్రవంతులని తెలిసి వారికి ప్రాయించి పంపించిరికదా మీరు కర్నాటకస్తులు బహుశ్రోత్రవంతులు మా రాజ్యాలమీదికి ప్రయత్నంచేశి తర్లివస్తున్నారు. మేమున్ను దళ సమేతంగా వారిమీదికి తర్లివస్తున్నాము. మీరున్ను దళసమేతంగా తర్లివచ్చినట్టు అయితే యీ కార్యం ఫత్తా అయినవెనుక మీకు మాకు జాగీరులు సకలబహుమానాదులున్ను మా స్థానాన్క వజీరుగానున్ను సకలమర్యాదలున్ను నడిపిస్తు వున్నామని ప్రాయించి పంపించినందున పెదవెంకటప్పనాయనింవారు వారి తమ్ముడైన చెన్నప్పనాయనింవారిని అక్కడవుంచి వారు దళసమేతుగా వచ్చి శ్రీరంగరాయలవారితో కలసి కందుకూరి బారుమీదికి పోయి లడాయిచేశి రాయలవారికి జయపదం చేశి యిచ్చినందువల్ల వారు బహుసంతోష చిత్తులై వీరికి సకలమైన బిరుదులు సింహతలాటాలు మొదలైన బహుమానములు యిచ్చి జహగీరు కాళహస్తి, వందవాశి, చంజి వగైరా రాజ్యాలు యిప్పించి తమసైన్యముతోకూడా వెంటబెట్టుకుని వచ్చిన తరవాత యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తు వచ్చినారు. యీ లడాయిలో జయప్రదమైనది. వారి యొక్క కీర్తిప్రతాపమైన పద్యాలు ప్రాయించినాము యేమంటే :

సీ. గోలకొండవజీరుఁ గొట్టి దుముదారుగాఁ?
గందుకూరి బయల్లఁ గదిసినపుడు
శరపరంపర వృష్టి గురియించి బాణంబు
లొండుగా నొనరించి యొగిఁ దుబాకు
లై దాఁటువేలకు నారగాఁ బదివేలు
రౌతు రాణువ మిన్న బ్రొకినటుల
యొకటి రెంటను గుంపు లుత్పాతహేతులై
గట్టినదేవేంద్రుగతిఁ జెలంగి

గీ. ఘనత భద్రాయు వనియెడి గజము నెక్కి
గుంపు లన్నియు నొకగుంపు గూర్చి నటికి
దంటతనమున జయము చేకొంటి వౌర!
విక్రమమ్మగేంద్ర! దామెర వెంకటేంద్ర!

సీ. వెంట నంటినబారు లంటి కూడక మున్నె
యెంత లేదని తన కెదురు లేక
రాచూరి బాణాలు రవళిఫిరంగీల
యెడ్లపై కుటికిన యుద్ధ్రతంబు
కరికి గాయము దాఁకి చురుకు లట్టిట్టైన
నరికి దారికిఁ దెచ్చి నడువనేర్పు
ప్రథనముఖంబున బలుగాయములు దాఁకి
దాటి శత్రుల గెల్చుధైర్య పటిమ

గీ. కందుకూరందు వై భవక్రమము లెల్ల
నెంచి వినుతించ నాబ్రహ్మ కేనిఁ దరమె
యమితగుణహార! కృష్ణమాంబాకుమార!
వెలయు దామెర వెంకటేంద్ర!

సీ. పదిహేనువేలకు బళువై నగుర్రముల్
ఘనవజీరులను సింగాణివిండ్లు
నమ్మలఁ గురియించి కమ్మ బొణంబులు
బలసి ముటించి తుపాకివేటు
నూరారువేలకు ధీరంబుతో నేసి
కదిసినఁ దా నెక్కు గజమునకును
ముప్పదిగాయముల్ మొనసి డాలుకుఁ దుపా
కీవేట్లు పదునైదు కెరలి తాఁకి

గీ. తనకు గాయంబు దాఁకినఁ దలఁక కపుడు
నెంచి గోలించి తురకలఁ ద్రుంచినాఁడు
కందుకూరందు చెన్నభూకాంతసుతుఁడు
మహిని దామెర వెంకటక్ష్మావరుండు.

సీ. మన్నెమార్తాండుతో మత్సరం బేటికి
మానుమీ అలముఖాఖ్య ఖానరాయ
రాయమన్నీలతో రణము సేయఁగ వచ్చి
కలువరించే వదే కాటి కాజి
మన్నెసింహముఁ జేరి మతి నిల్వఁగా లేవు
దూసుకో బాగు పారాసుఖాన
మన్నె బెబ్బులితోను మసలక గునుకెత్తు
వినుము హల్లాకొల్లి విశదముగను

గీ. బాల నను నెడి నప్ప డాగోల రోఁత
ఘోర వజ్రీలు నినుఁ గందుకూరి బయల
వర్ణితోదార! చెన్నభూవర కుమార!
వీరబలసాంద్ర! దామెర వెంక టేంద్ర!

సీ. కర్ణాటకక్ష్మోణీ గలమన్నె వారితో
విఖ్యాతకీర్తుల వెలసినావు
దమరీతి సింహాసనమున నాఁడును నేఁడు
పైద్దవై కార్యముల్ దిద్దినావు
రణదళాఖానుని రాకుండఁ బోఁ ద్రోలి
గదిమి సంస్థానంబుఁ గాచినావు
....

.....

గీ. ప్రభుమణి వటంచు శ్రీరంగరాయ లపుడు
పంపు నిన్నప్పఖాదిని జంపి మతీయు
గెలిచి తురకలఁ దతీమితో కృష్ణ దాఁట
వీరబలసాంద్ర! దామెర వెంకటేంద్ర!

యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తూ వున్నంతలో మరికొన్ని దినములకు వీరు క్రమించిన వెనుక యీనగొమారు డైన చన్నప్ప నాయనింవారు వారికొమారుడు ముద్దు వెంకటప్ప నాయనింవారు ప్రభుత్వం చేస్తూ వున్నప్పుడు యింగిరీజు బహాదరువారు మరి కొన్ని దినములకు యీ రాజ్యాలకు వచ్చి మధిరాసు రేవు బందరు చాయ వలె నని ప్రయత్నం చేసి యీ రాజ్యాల్కు ప్రభువులయ్ను మా పెద్దల్కు తమ అభిమానం తెలియచేసినంతల్లో యింగిరీజు బహాదరు వారు గొప్ప సరదార్లు. వీరికి మనము యేమి విహితంగా నడిపించినా అది ఉత్తరోత్తరా మన్ననేయస్కరానకు హేతువ వంటిది. చంద్ర సూర్యులు వున్నమట్టుకూ మన్న వంశంమీద అభిమానం వుండు నని యోచన చేసి చన్నప్పనాయని వారి కొమారుడు ముద్దు వెంకటప్ప నాయనింవారు యీ రేవుదగ్గర తన తండ్రి అయిన చన్నప్పనాయనిం

వారి పేరిటను పట్నం కట్టించి వృద్ధి చేశేటట్లు మాకు యిష్టదైవంగా వున్న చెన్న కేశవస్వామి ఉభయనాంచార్లతో కరుకు వరహా వెట్టు వేశి నడిపించేటట్లు నిష్కరష చేసుకుని రాయసంస్థల్లో అహం వహించి జవాజాస్వాలు చేశి ఆ స్థళం మా రేవుకు తీర్చి యిచ్చినారు. మరికొన్ని దినములకు పట్నాన్ని గురించి ప్రతిసంవత్సరం ఫేషుకసు ఒక దిట్టంగా యేర్పరచుకోవలెనని కౌలు పుట్టించుకోవలెనని ప్రయత్నం చేసినంతల్లో ముద్దు వెంకటప్పనాయనింవారు శ్రీరంగనాయకులవారి దగ్గర జవాజాస్వాలు చేశి చన్నపట్నానకు ప్రతిసంవత్సరం వెయిన్ని నూరు వరహాలు ఫేషుకసు నిష్కరష చేయించి శ్రీరంగనాయనివారి తరఫున వకశాసన మున్న ముద్దు వెంకటప్పనాయనివారి తరఫున వక దిమ్మత్తున్న పుట్టించి యిచ్చినారు. శ్రీరంగరాయలవారు వ్రాశి యిచ్చిన బంగారు శాసనంమీద వ్రాశి యిచ్చినది యేమంటే యింగిరీజు కుంపినీవారు చన్నపట్నానకు ప్రతిసంవత్సరం ఫేషుకసు వెయిన్ని నూరు వరహాలు యిచ్చేది. శాశ్వతంగా అనుభవించుకొనేది. చన్నపట్నంలో టంకసాల చన్న కేశ్వరస్వామి ఉభయనాంచార్లతో కూడా వరహాలు వెట్టు వేసుకునేది. దేవాదాయం బ్రహ్మాదాయం నడిపించి కర్నాటకస్తుల పట్నంవలె అన్నివిధాలా చన్నపట్నాన్ని యించి నడిపించ గలది అని యిత్యాది సంగతులు వ్రాశి వున్నది. రెండోపద్దు దామెర్ల ముద్దు వెంకటప్పనాయనివారి పేరట వ్రాశి యిచ్చిన దిమ్మత్తులో చన్నపట్నం రాయలవారు వ్రాశి యిచ్చిన శాసనప్రకారం వూర్జితంగా అనుభవిస్తు రాగలవారు అని వ్రాశి వున్నది. యింగిరీజు బహద్దరువారు సూర్య చంద్రులు వుండేమటుకు మనమీద అభిమానం తప్పరు. మన వంశస్థులు వుండేవారంతా వారితో స్నేహాభివృద్ధిగా వుండేది అని వ్రాశి యిచ్చినారు. తదారభ్య యింగిరీజు బహదరువారు ఆవిశ్వాసం మనసులో వుంచి అప్పటప్పటికి మా పెద్దలకు బహుమానం

అంపిస్తూ రావడం, మావారు యప్పుడైనా చన్నపట్నానికి పోయినా యింగిరీజు బహాదరువారికి బహుమానము అంపినా అవి ఘనమర్యాదగా రప్పించుకుని యిరవైయొక్క ఫిరంగీవేట్లు వేయించి యితర లాంఛన బహుమానములు అంతఃకరణంగా నడిపిస్తూ వచ్చిరి. మరి కొన్నిదినములకు యింగిరీజు బహాదరువారు ఫ్రాంసువారికి మైలాపురి దగ్గర లడాయి అయినంతల్లో మాపెద్దలు యింగిరీజు బహాదరువారితో కూడా సహాయమై ఫ్రాంసువారిమీద లడాయి చేసి ఆశ్చర్యములో మాపెద్దలు చన్నప్పనాయనివారు ముద్దులనాయనివారు కొందరు బంధువులు విశేషంగా సైన్యమున్న స్వర్గస్థులైరి. ఆశ్చర్యం పుట్టి అయినందున యింగిరీజు బహాదరువారికి మా పెద్దలమీద నిండా అంతఃకరణ వుంచి స్కూల మర్యాదలు వారు చేసినారు. ఆలడాయిలో మావారియొక్క కీర్తి ప్రతాపము లైనపద్యములు.

సీ. 1 మునుమున్న యేరాజు మున్నలిబయళుల
వేలూరి లింగభూవిభునిఁ గొట్టి
పంచవన్నియడాలు పట్టించె నేరాజు
పరవీరభద్రేభపటలిఁ దెచ్చి
ధీరత గూడ లాతూరిలో నేరాజు
శాత్రవబలముల సంహరించె
శుక్రవారమునాఁడె చొఱబాటి యేరాజు
పాండ్యుని బలముల భంగపటిచె

గీ. నతఁడు సామాన్యుఁడే దామెరాన్వయాబ్ధి
కలశవారాశి పూర్ణరాకాశశాంకుఁ
డనఁగ గడికోట మల్లశుభాంగయుతుఁడు
2 వేంకటేంద్రుని చెన్నభూవిభువరుండు

---

1. ఈ పద్యము బహులాశ్వచరిత్రములోనిది.
2. చన్నభూపాలుఁ డరిరాజసన్నుతుండు.

చన్నపట్నంలో ఘ్రాంసులవార్తిమాద చేసిన లడాయి పద్యాలు:

సీ. సూర్యుండు తా ద్రోవఁ జూపి కూర్మాని బంప
నిది లగ్న మని గురుఁ డెచ్చరింపఁ
దూర్పు చేనుఁగు బలాదూరు దిష్టులు దీయ
మునుపుటిం ద్రుఁడు బీగెముద్ర లీయ
రంభాది సతులు హారతు లెత్తి జయ లాడ
నారదమౌని గానంబుఁ బాడ
గరుడోరగామరవరులు చెంగట నిల్వఁ
జిత్రసేనాదులు చేరి కొల్వ

గీ. ఘ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండుకొలువునఁ దమతండ్రి దండ నుండె
ముద్దు ముద్దుగ దామెర ముద్దులయ్య.

సీ. కజ్జ మయ్యెను వీఁపు కదనంబుచే నని
భక్తి నూర్వశి మూపుఁ బట్టుచుండ
నొచ్చెఁ బొదము లంచు వచ్చి వేగ ఘృతాచి
యొయ్యనఁ గుచపాళి నొత్తుచుండ
నెండకాఁకల మేను పండఁబాతె నటించుఁ
బొసఁగ రంభ పయంట విసరుచుండ
నగ్గిఁ దీర్పవలయు ననివచ్చి శశిరేఖ
కూర్మితోఁ బన్నీరు గులుకుచుండ

గీ. ఘ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండు కొలువునఁ దమతండ్రిదండ నుండె
ముద్దు ముద్దుగ దామెర ముద్దులయ్య.

సీ. చెల్ల వింద్రుం డనుకిల్లాకు లీక నని
పలుమాఱు తెలుఁగుబిజ్జలుఁడు పలుక
నలకూబరునిత్రుళ్లు పొలిబాయుతే దని
మెండుగా విక్రమార్కుండు వలుకఁ
బ్రొవు కర్లైను నేఁడు ప్రతి యెవ్వ రీక నని
పేర్మితోఁ దిక్కనప్రెగడ వలుకఁ
బారిజాతము వీనిపా లయ్యె నీక నని
యళిరామరాజేంద్రుఁ డెలమిఁ బలుక

గీ. ఘ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండుకొలువునఁ దమతండ్రిదండ నుండె
ముద్దుముద్దుగ' దామెర ముద్దులయ్య.

సీ. విసుమాలి బుద్ధులు వీనులు సారనీక
యరులచే ధనముల కాసపడక
మొనను స్వామిద్రోహమునకుఁ దా లోఁ గాక
పెనుబలము లేదని వెనుక దీక?
యనుదినంబును నిద్ర నాహారమును లేక
వాలు బిరుదును డాల్ గోలుపోక
వైరు లేతెంచిన వడి ముచ్చమునుఁగక
కీర్తిఁ బోనీక దుష్కీర్తి తేక

గీ. ఘ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండుకొలువునఁ దమతండ్రిదండ నుండె
ముద్దుముద్దుగ దామెర ముద్దులయ్య.

సీ. విజయునితోఁ బోరు విమతుల తలయేరు
చేరి పోవుట భయము చిచ్చుమయము?
వాని పందలకత్తి వైరుల బలుమిత్తి
తఱిమి వెంబడి హత్తి తలలు మొత్తి
బలుఫిరంగులనాదు పటముగా నిల నీదు
ధరణీధ్రము లగలు తలలు పగలు
చూఱు దప్పఁగ లేదు చొచ్చి పోవఁగ రాదు
చికిలిగుం డ్లేసినఁ జిత్తవాన

గీ. ఘ్రాంసువీరులఁ జెండాడి ప్రాభవమున
నల సుధర్మను రత్నసింహాసనమున
నిండుకొలువునఁ దమతండ్రిదండ నుండె
ముద్దుముద్దుగ దామెర ముద్దులయ్య.

యీ ప్రకారం యింగ్లీజువారి యంతఃకరణ నిండా కలగవలె నని సకలవిధాలా మెహనతు చేసినారు. పూర్వోత్తరం తెలియగలందులకు యేమంటె మునిశల బడదీసు అనేఘ్రాంసు సరహారుడు చన్నపట్టంమీద యుద్ధం చేసి స్థళం తీస్కుని తిర్గి స్థళం యింగిలీజు బహదరువారు తీస్కున్నతర్వాత-పట్నంనిమిత్తం లోగడ పుట్టివున్న దస్తైవజులు తెలియవలసినందులకు కుంభిణీలేఖపత్రాలు శోధించినప్పుడు సదరహి ద్రాసిన రాయళాసనమున్న ముద్దు వెంకటప్పనాయనివారి దిమ్మత్తును అగుపడినందున తీసి వుంచినారు. ఇదిగాక చన్నకేశ్వరస్వామి దేవాలయం కట్టించి నైవేద్యదీపారాధనలుక్ష సంవత్సరం ౧-కి నూరువరహాలకే యిదివరుక్ష నడిపిస్తూనే వున్నాము. వారితదనంతరం కరిచన్నప్పనాయనింవారు పెద అక్కప్పనాయనింవారు యీ రాజ్యాలు ప్రభుత్వం చేస్తూవుండి రావూరిబారుల్లో జయించినందున అక్కప్పనాయనింవారికి

రాయలవారు నిండా దయచేసి మునుపటి జహగీర్లు కాక చిరుతనాపల్లి తంజావూరు తాలూక్లల్లో కొంత నింద్రపొన్న నాన్నవరం వగైరా తాలూకాలు జహగీర్లు దయచేసి నడిపించిరి. గనుక ప్రభుత్వం విస్తారమైనప్పుడు యాభై పల్లకీలవారున్న పద్దెనిమిదివేల పంజు కొలువు కొలుస్తూ వుండిరి. యీ ప్రకారం ప్రభుత్వం చేస్తూ వున్నంతలో కొన్ని దినంబులకు సమయవరందగ్గర లడాయిలో అక్కప్పనాయనింవారు స్వర్గస్థులైరి. వీరియొక్క ప్రతాప మైనపద్యము :

సీ. అల పాదుశాహుచే నాకు లందితి వని
విజయాదిపురిసామి విన్ననయ్యెఁ
గడిమితో దక్షిణకార్య ముందితి వని
మధురాధిపతి కనుమాన మొదవె
బెడిద మౌప్రస్థానభేరి వేయించుట
మయిసూరు దొరయుఁ గన్మలు బిగించెఁ
గదిసి సోమశిల దగ్గఱ వచ్చుటను విని
తంజాపుభీశుఁడు తత్తళించె

గీ. దండె రాపూరిబైట నుద్దండముగను
దారసం బైనమస్నీలఁ దటిమొ నపుడె
కడమదొర లెల్ల దిక్కా మొగంబు లైరి
యెన్న దామెర్ల అక్కయ చన్నధీర!

సీ. ఘనపతిద్రోహరగండాంకుఁ డగుటకుఁ
బాండ్యభూమండలభర్త సాక్షి
తివిరి పెట్టినదండు దీవియ వవుటకు
రంజిల్లుసమయవరంబె సాక్షి

మోసినయరులపొం దాసించువాఁ డొట
కుభయసైన్యముల భూవిభులు సాక్షి
బిరుదు మించినమహోద్ధురతకు ముంజేతఁ
గట్టినకపికేతుపట్టి సాక్షి

గీ. రహి మహాభాగవతతకు రంగధామ
చరణపాథోరుహప్రదేశంబు సాక్షి
గాఁగ నద్దేవునందు నైక్యంబు నొంద
నరులఁ బరిమార్చె దామోర అక్కశౌరి.

శా. ధిక్కారక్రమ! విక్రమోగ్ర! పరిపంథివ్రాతముల్ నీవలెఁ
జక్కాడం గలమన్నవాని నిఁక నే చక్కిఁ వినఁ లేదులే
చక్కం జూడఁగ శక్తుఁడా యొకఁడు నీ సంరంభ మజ్ఞారె స
మ్యక్కోలాహలధక్క! దామోరల అక్కా! మన్నెకంఠీరవా!

సీ. ధృతి సాగి కొండభూపతి యతిరాజులు
కడు నొప్ప శంఖచక్రములు గాఁగఁ
జండవిక్రముఁ డైన సాగి లచ్చన కడు
డంబై నయట్టిశార్ఙంబు గాఁగ
సమరభీకరుఁ డయి చనువేంకటేంద్రుఁడు
కౌమోదకస్ఫూర్తిగా నెసంగ

.....

.....

గీ. మోక్షలక్ష్మీసమేతుఁ డై ముఖ్యభటులు
పార్శ్వవర్తులుగా సూర్యవథము దాఁటి
దామోరాక్కవసుంధరాధవుఁడు విష్ణు
మూర్తి చెన్నొందు వైకుంఠపురమునందు.

సీ. అరివర్గములఁ దాఁకి యని నుగ్గుగా నూకి
వెన్నాడి శరములు వేసి డాసి
మదగజంబులఁ జేరి మూపుత్తులను జీరి
కరములు శిరములు నటికి పెటికి
కాల్బలంబులఁ ద్రోలి గాండివి యనఁ జాలి
నెర వైనమన్నీల నెత్తి మొత్తి
పోరక వెఱఁ బాటి పుట్ట లెక్కొనువారిఁ
గరుణార్ద్రదృష్టి వెన్నాచి కాచి

గీ. తహహా! నీసాటి యెవ్వ రీ యధిపకోటి
గురుతరోద్దండ! పులియమారోకలుగండ!
చెన్నభూపాలపుత్ర! సుస్థిరచరిత్ర!
హరినిభాటోప! దామెర అక్క భూప!

యీాన కుమారుడు ముద్దు వెంకటప్పనాయని వారియొక్కపద్యం:

సీ. మత్తవిరోధిచర్మంబు పల్లము గాఁగఁ
బరఁగఁ బ్రేవులు నుగ్గపట్టు గాఁగ
విమతవర్గముల శల్యములు కళ్యము గాఁగ
వసుధీశునరములు వాగె గాఁగ
నభియాతి దాళువ లంకవన్నియ గాఁగఁ
బుడమిశుక్రొవ్వు పావడలు గాఁగ
భూపాలుకండలు పూలదండలు గాఁగ
నరులపున్కలు బిరుదండె గాఁగ
రణశూరుకన్నుగ్రుడ్లు మణితురాయులు గాఁగ
గమకంబు పరభయంకరము గాఁగఁ
బోరి ఘూోటధ్వనుల్ భువనకంపము గాఁగ
జోడుగా జయలక్ష్మి తోడు గాఁగ

గీ. వాగె సవరించి యక్కనివాజి రిపులఁ
ద్రుంచి విదళించి దిశల రాణించి తౌర!
సలలితోదార! దామెర్ల కులవిహార!
కలితగుణజాల! ముద్దు వెంకటన్నపాల!

సీ. బహుళశాత్రవరాజపంక్తి దామెనగొర్లు
పొలుచుప్రత్యర్థులు పునుకపేర్లు
చండించుమన్నీల గుండెలే కుడుములు
మెండుమాంసంబులు పిండికూర
విరసించు మన్నీల వీపు డాగురకిల్లు
వైరివీరులజడల్ వీరదాళ్లు
మదవద్విరోధుల మెదడు గంధపుఁబూఁత
బహుర క్తపూరముల్ పానకములు

గీ. గాఁగ జాతర లాడించి ఘనత గాంచి
ప్రకటరణకేళి నీఖడ్గభద్రకాళి
సలలితోదార! దామెర్లకులవిహార!
కదనహంవీర! ముద్దు వెంకటనజీర!

యీప్రకారం ప్రభుత్వం చేస్తూ వచ్చిరి. వారి తదనంతరం అయ్యపనాయనింవారు రాఫూరివారును జయప్రదమైనందున నీజూఫూరు పోయి అక్కడి కార్యాలు ఫత్తి చేసుక్కని తిరుగ చిరుతనావల్లెకు వచ్చి ప్రభుత్వం చేస్తూ వచ్చిరి. మరి కొన్ని దినంబులకు మయిసూరివారి మీద యీ రేటిబ్బారులో అయ్యపనాయనింవారు కంచి లడాయి యయిన వెనుక స్వర్గస్థు లైరి. వీరియొక్క ప్రతాప మైనపద్యము.

సీ. పగఱవజీరుల పలుగుడారులు కదా
భద్రేభములమీఁది పరువులకును
దగుదునేదారుల తగటుకోకలు గదా
స్వామి నీబిరుదధ్వజంబునకును
మత్తారిసరదార్ల మైకబాయులు కదా
పడివాగె తేజుల పల్లములకు
శత్రురాహుత్తుల చర్మంబులే కదా
మొనసి నీదు ఖమూమిమూఁతలకును

గీ. నమరేఁ గద కంచిబైళ్ల ఘోరాహవమునఁ
గెరలినసహవజీరుని గెలిచి నీవు
విజయలక్ష్మిని గైకొనువేళ దామె
రయ్యపేంద్ర! మహోగ్రసాహసమృగేంద్ర!

వీరి తదనంతరం వీరి కొమారు డైనచన్నప్పనాయనింవారు కొన్ని దినంబులు ప్రభుత్వం చేసి వారున్న లడాయిలో స్వర్గస్థు లైరి. గనుక వారియొక్క ప్రతాప మైనపద్యము—

శా. ఘోరాజిం దనతేరుఁ దోలి విమతక్ష్మోణీతలాధీశులఁ
నారాజిం దెగటార్చి వీరభటసన్నాహంబుతోఁ జేరి యా
నారోజాగజహస్తముల్ నటికి నానావస్తువుల్ గొన్నయో
నారీజాలమనోజ! దామెరలచెన్నా! మన్నెకంఠీరవా!

సీ. ధీవోలు మొదలుగా ధీరు లావజీలు
గరిమతోఁ దనదిక్కు కనుగొనంగ
నీచిన్నవానికే యింత సాహస మని
కడుఁ దుపాకుల కృష్ణఘనుఁడు మెచ్చ

నెంత శూరుం డని సంతోష మంది రా
విళ ముద్దుకృష్ణేంద్రుఁ డలరుచుండఁ
బెదతండ్రికంటెను బిరుదుమన్నీఁ డని
తండ్రి ఆయపనేఁడు తగు ననంగ-

గీ. దురమున నెదుర్చు శాహజీ తుక్కున కర
వీరరాహుత్తులను జెండి వేసి తౌర!
యవుర! నీసాటి మన్నియ లవనిఁ గలరె
నవ్యగుణసాంద్ర! చెన్నప్ప నాయకేంద్ర!

వ॥ వీరియొక్క రాజ్యాలు ప్రభుత్వం చేశేటటువంటి దినముల్లో వారు యిచ్చినటువంటి దానపత్రాలు శాసనాలున్న అగ్రహారశాసనాలు కంచి, వందవాశి వగైరా స్థలాల్లో చెరువులమీద వుండేటటువంటి శాసనాలున్న తమరు దరియాప్తు చేసినట్టు అయితే తమకే విశద మవుతున్నది. వీరి తదనంతరం వీరి కుమారుడైన కొమార అక్కప్పనాయనింవారు బొలురు గన్కు కార్యస్థులు పెద్దలు అందరు క్రమించి పోయినందున చెంజి, చిరుతనాపల్లె, వందవాసి వగైరా తాలూకాల కున్నలలు వచ్చె గన్కు వందవాసినుంచి శ్రీకాళహస్తి రాజ్యం వారితరపుననే వుండె గన్కు శ్రీకాళహస్తి ప్రవేశించి తమ బంధువు లైన సరదార్లను యిక్కడ వుంచి కుమార అక్కప్పనాయని వారు యథాప్రకారం తాలూకాలు జాగీరు తీస్కు రావలె నని యోచన చేసి - గోలుకొండకు అలంగీరు పాదుషావు వారి తావుకు ప్లవంగ సంవత్సరంలో తర్లి పోయి పాదుషావు వారిబేటి అయి కొన్ని దినంబులు అక్కడ వుండి యథాప్రకారం తాలూకాలు దయచేయ వలయు నని సకలవిధాల మనవి చేసుకుని అందుకు పాదుషావువారు మీరు బొలులు యింకా కొన్ని దినములు మాదయకు పాత్రులు అయి

నట్లు అయితే అదే ప్రకారం దయచేస్తూ వున్నాము. యిప్పుడు కాళ హస్తి సీమకు పేషుకస్సు అక్కర లేకుండా వ్రాయించి యిప్పిస్తు న్నాము అని సెలవు యిచ్చి కాళహస్తి సీమపాళేలు వగైరా దరోబస్తు పరమానా వ్రాయించి యిప్పించి సకల బహుమానాలు దయచేసిరి గనుక ఆబహుమానాలు తీసుకుని కాళహస్తి ప్రవేశించి ప్రభుత్వం చేస్తూ వుండిరి.

సీ. కొదమసింగము నైన మద మణంపఁగ వచ్చు
బేతాలుతోనైనఁ బెనఁగవచ్చు
దండిమృత్యువు నైనఁ దటిమి కొట్టఁగవచ్చు
బడబానలము కేలఁ బట్టవచ్చుఁ
గార్చిచ్చుతో నైనఁ గదిసి మారొకనవచ్చు
బెబ్బులిమీసాలఁ బెఱుకవచ్చు
భీకరమార్తాండబింబ మంటఁగ వచ్చుఁ
గాలభైరవు నైనఁ గదియవచ్చుఁ

గీ. గాక నీధాక కెదిరించి కదనమునను
నిలుచునా యెంతవాఁడైన నలుకు లేక
భాగ్యచారిత్ర ! చెన్నభూపాలపుత్ర !
హరినిభాటోప ! దామెర అక్కభూప !

వ॥ వీరితదనంతరం వీరికుమారు డైన పెదవెంకట నాయనివారు తిమ్మానాయనివారు వీరు యిద్దరు ప్రభుత్వం చేస్తూ వచ్చిరి. యీ ప్రకారం ప్రభుత్వం చేస్తూవున్నంతలో అసఫ్జాగారు దక్కనుసుబా విచారించగలందుకు అరికారి సుబాకు వచ్చిరి. గనుక పెదవెంకట నాయనింవారున్న వారి (తమ్ముడు) తిమ్మానాయనింవారు వీరికొమారు

డైన కొమారవెంకటప్పనాయనింవారున్ను అసజ్జావారితావుకు పోయి వారిభేటి అయి పారియంతఃకరణ కలిగేటట్టుగా సకలవిధాలా కొలువు గొలిచి పూర్వోత్తరం సంగతి రాజ్యాలు జహగీరుల వయనం యావత్తూ మనవి చేసుక్కని మాజాగీర్లు యథాప్రకారం మాకు దయ చాయ వలె నని మనవి చేసుకున్నందున వారు గోలకొండకు తర్లిపోయేటప్పుడు యీసుబొకు.నియమించి వున్న అనవర్ధిఖానుని వారిపేరట వీరికి కొంత జహగీరులు యిప్పించమని ఫరమానా వ్రాయించి యిచ్చిరి గనుక్క వారిచేత బహుమానములు తీసుక్కని అనవర్ధిఖానుని వారి తావుకు వచ్చి వారిభేటి అయి ఫరమానా చూపించి మనవి చేసుక్కన్నంతలో ఉత్తరాదిన పామూరు సీతారాంపురం తాలూకు జహగీరు దయచేసిరి గనుక్క వారి చేత సెలవు తీసుక్కని శ్రీకాళహస్తి చేరి పంజుమందిని గూర్చుకుని తాలుక్కమీదిక్క పోయి ఆ తాలూక్కలో నున్న వాడవాగు, బషిక్క మొదలయ్న సరదార్లను తీని మీద లడాయి చేసి వాండ్లను సంహరించి ఆ రాజ్యం కట్టుకుని కొన్నిదినంబులు ప్రభుత్వం చేసిరి. అప్పుడు లడాయి చేసినప్పుడు యీ యొక్క పద్యములు :

సీ. ధూర్త! నీజయధాటి వార్త విన్నంతనే
యూర్పులు నిగుడించే దూర్పుదిక్కు
పెక్కు నీదుధమాకు పెట్టు విన్నంతనె
తల్లడం బందెను దక్షిణంబు
ఘన మైననీసైన్యకహకహధ్వనులచే
బటపట మని వ్రీలే బశ్చిమంబు
సొబగైననీడాలు చూచినయంతనె
యుట్టూత లూగెను నుత్తరంబు

గీ. అహహ! మజ్జారె! వీరసంహారశూర!
తారకర్వారకీర్తికాంతావిహార!
విక్రమోదార! అక్కభూవిభుకుమార!
విభవదేవేంద్ర! దామెర వెంకభేంద్ర!

సీ. శ్రీకరంబుగ భేరి జోకొట్టి నడిమిలా
ఖానుని వ్రేయవా మానువకడ
హత్తిని దుమికించి దుత్తలూరిబయళ్ల
మొత్తవా బషీకాని నెత్తి వగుల
బెడబెడల్ గొనివచ్చు వడి ఫిరంగీగుండ్ల
కెదురుగా నడవవా కదనమునను
జడిసి పోయెడివాని బొడుచుట ధర్మంబు
గాదని నిలుపవా నీదుభటుల

గీ. నవ్వుర! నీకీర్తివిస్ఫూర్తి యజునకైన
వర్ణనలు సేయ శక్యమా వసుధలోనఁ
దిమ్మభూపాలసత్పుత్ర! ధీవిచిత్ర!
వీరబలసాంద్ర! దామెర వెంకభేంద్ర!

వ॥ పెదవెంకటప్పనాయనివారు తిమ్మానాయనివారు క్రమించిన వెంక వారి తదనంతరం కొమార వెంకటప్పనాయనివారు ప్రభుత్వం చేస్తూ వుండిరి. గన్ను బహుదినంబులు రాజ్యం చేసినారు. వారు నవాబు వాలాజావారితోకూడా కష్టపడి దయ సంపాదించుకున్నది, ముసేలాలి అనే పురిచేరిసరదారుడు చన్నపట్టణంమీద వచ్చి కనిపించు కున్నప్పుడు నవాబు వాలాజావారు యింగిలీజు బహదరువారి యను 'మతిప్రకారం చన్నపట్నాన్ను యింగ్లీజుబహదరువారికి రసదుపొచా యిస్తూ వచ్చినారు. మరికొన్నిదినములకు వాలాజావారి తాలూకు మోదరు

ఖానుడు అనేసరదారుడున్న పలనాడికి పోయినప్పుడు వీరున్న కూడా పోయి రెండు సంవత్సరములు అక్కడ వుండి వారియనుమతిచొప్పున పుల్లారెడ్డిగూడెంవగైరా కొట్టి తాణావేసి యుభయత్తర్ల ప్రీతి సంపాదించుకున్నారు. మరికొన్నిదినములకు వాలాజావారున్న జంగ్రడల్ యిసుమతువారున్న కర్నల్ పూటువారున్ను వెంకటప్పనాయనివారున్ను కూడా కోళాళస్వారి పోయినప్పుడు వారితోకూడా కడాకువుండి మొహనతుచేసి జెడికోటమార్గాన పూటువారు యిసుమతువారితో కలియవస్తుండంగా హుయిజరువారిపంజు కర్నల్ పూటువారిమీద మొకాబిలా ఆయ గన్కు పూటువార్కి కుమ్మక్కు నిమిత్తం జంగ్రడల్ యిసమత్ వారు పోతూ వెంకటనాయనివారిని పిలుచుకొని పోయినందున వారితో కూడావుండి హైదరువారి పంజుమీద లడాయి చేసి నిండా మొహనతు చేసి కార్యం ఫత్తి చేసినారు. ఆ వేళ మాపంజులో శేనామందికి చావులు గాయాలు ఆయ గన్కు బారావారున్ను యిసమతువారున్ను కూడా సంతోషపడి బహదరు కితాపు బహుమానములు నిండా దయచేసినారు. అప్పుడు వారియొక్క పద్యములు :

శా. కోళాల్ చెంతఁ దురుష్కసైన్యములపైఁ గోపంబు రెట్టించి శుం
డాలంబుల్ వెస నెక్కి హైదరుసుబా డాబాసయ్యు దెచ్చిన
దాళంజాలక వెళ్లసాగి గట కాంతారప్రదేశంబుల
జాలా శ్రీకర దామెరాన్వయసతంసా వెంకటాధీశ్వరా !

చ. తొలి యిసుమంతలై గదియఁ దొట్రిల వేయుఫిరంగిపెట్లకుల్
దొలఁగి కడాఖడిల్ బవుజు దీఱఁగ మీసముఁ దీడి హ తిపై
నిలిచి కరాసి దూసి పటు నిర్భర మైనతుపాకిగుండ్లకుల్
నలఁగక కామనూరికడ హైదరుబాదరు మీఁద గప్పినల్
గలబడ నోర్చి మొత్తితివిగా మఱి దామెరవెంకటాధిపా !

ఉ. సంగరమందు నీభటులసాహస మద్దిర కామనూర నల్
క్రొంగుల నొత్తి యీ చెలను గత్తులఁ జూర్లఁ గటార్ల బొక్కుల
కంగు ఖణింగు ఘల్లురన గబ్బిగురాన బిరాన జోళ్లపైఁ
జంగునఁ జంగునఁ దుమికి జబ్బలు పిక్కలు డొక్కలక్కుల
ముంగల పుట్టియల్ దొరుగ మెత్తిరి దామెర వెంకటాధిపా !

వ॥ తిరుపతిదగ్గర మమ్మత్కమాలును కొట్టినప్పుడు వీరియొక్క ప్రతాప మైనపద్యము :

సీ. మమ్మత్కమాలును మర్దించినందుకు
బైద మాపొంగళ్లబైలు సాటి
చుట్టుపాళే లన్ని చూఱ గొన్నందుకు
గుఱి యెనకందాటికొండ సాటి
హైదరు మిమఁ జూచి మైదుచేఁ గ్రమ్మిన
పోరి గెల్చుట కామనూరు సాటి
వడి ఫిరంగిగుం డ్లవయఁ జేసి బఱిచ్చని
గొట్టినందుకు దుత్తుకూరు సాటి

గీ. గాఁగ బలనాటిరాజుల గర్వ మడఁచి
సేతుహిమగిరిమధ్యభూమీతలమున
శౌర్యకీర్తులు ప్రఖ్యాతి సలిపినట్టి
విజయుఁడవు నీవె దామెర వెంకటేంద్ర !

-మ. పటుశౌర్యోక్తి మమ్మత్కమాలుదళములో పై వచ్చినం జూచి ప్ర
స్ఫుటదంతావళవీరపక్రమముచేఁ బొంగళ్లబైలఁ రట
త్పటహోద్యద్ధ్వని వించి త్రుంచితివి నీ పట్టాసిచే శత్రురా
ట్పటలిఁ దామెర వెంకటప్రభుమణీ ! భాస్వత్ప్రతాపాగ్రణీ !

వ॥ అవల జండ్రల్ యిసుమతువారున్న అర్మీలు వుమావారున్ను తంజావూరుమీదికి పోయినప్పుడు వీరున్న కూడా పోయివుండి నిండా మెహనతు చేసినారు. పులిచేరి యింగ్లీజు బహదరు కట్టుకునేందుక్ జండ్రల్ మండ్రోలువారిని అర్పిస్తూ వారితోకూడా మాపంజును అర్పించ మని హుకుం అయినందున ఆ ప్రకారం అందించినంతల్లో మాసరదారుడు మండ్రోలువారి యనుమతిచొప్పున మోర్జాలు వగైరా తావుల్లో నిండా మెహనతు చేసినారు. పులిచేరి కట్టుకుని తర్వాత మా సరదారుడిక్ బహుమానం యిప్పించి వెంకటప్పనాయనింవారిక్ యేనుగ గుట్టుంకత్తి వీరకంకణం వగైరా బహుమానములు అర్పించినారు, ఆ పద్యము:

శూరుఁ డటంచు మెచ్చి రణశూరుఁడు మేల్ మమదల్లి మీకు ని
ద్ధారుణి వీరకంకణము తాళి తురాయి జిరానిసరాలు బల్
భారహుజాతి యేనుఁగును బాళిచిపంతులచేతఁ బంపె నీ
పేరుగ నాల్గుదిక్కులకు బెట్టుగ దామెర వెంకటాధిపా!

వ॥ అవతల మరికొన్ని దినములకు కొండపాళెంగారలు సరకారు మీద తిరగబడి పోళూరికోటలో తానా ఉన్న ఆరికాటి కోట కొత్త వాల్ అబ్బ్యామహమ్మదును తలకాయ కోసుకొని పోయినందుక్ వాలా జావారి యనుమతిమీద చంద్రల్ వెల్లి వారితోకూడా వుండి పాళేల లడాయిలో నిండా కష్టపడి ఫత్తి చేసినందున నవాబు వాలాజావారితో పాళేలు పూర్వం మాది అని మనవి చేసుకున్నందున వాలాజావారు నిండా బహుమానం దయచేసి ఆ పాళేలు మాకు కొన్ని జహగీరు యిచ్చినారు. ఆ లడాయి చేసినప్పుడు వీరియొక్క పద్యములు:

సీ. నీభేరి ధణధ్ధణానినదంబు విన్నంత
వేలారి పాళెంబు గోలుపోయె
నీభటావళి కిల్కిలార్భటుల్ విన్నంత
ఘరి వీడి బాల్నీడు పరుగు సూపె
నీదు ఝుండాహోయల్ నెఱిఁ జూచినంతనే
పీర్లకొండన కొండదార్లు సేరె
నీప్రతాపస్ఫూర్తి నిబిడ మైనంతనే
మోదెప్పనాయనివాది యణఁగె

గీ. నాఁడె కదలెను సాయబునాయఁ డహహ!
తత్తరించెను లోకచారితంబు చారి?
మనకు రణమేల యీగెరామన్న యనుచు
వెళ్లి రారార! దామెరవెంకటేంద్ర!

వ॥ యిటీవల హాయదరు కలాపనలో హైదరువారి తాలూకు శామారాయుడు నాలుగువేల గుర్రంతోకూడా తిరుపతిలో వచ్చి యుండగా పంజును అర్పించి తాణా లేవగొట్టించి సరకారు తాణాకు అక్కడ వసూలు అయిన రూకలు సరకారుకు చేరేలాగ్ను చేయడ మయినది. అప్పుడు లాటుమకారీటీనువారు వాలాజావారున్ను సంతోషపడి ఉభయత్ర బహుమానములు అర్పించినారు. ఆ దినము లలో వారియందు యింగ్లీజు బహాదరువారికి అభిమానం వున్నందున నవాబు వాలాజావారి కొమారుడు అమీరుల్ వుమారావువారు వారి యందు జిందుజేసి దురాక్షేపణలు చేసి అవిహితములు నడిపించినంద్లు యింగిలీజు బహాదరువారు పూర్వోత్తరం అభిమానం తెలిసినవారు

గన్నుఁ మాయందు దయచేసి కుంభిణి తరపున మెస్తరుక్లోసువారిని వారి తావుక అర్పించి విచారించి మహలు యావత్తు త్మ సముఖాన్నుఁ ద్రాయించి పంపించి సీమలో తీరి వచ్చినప్రకారం గౌనరు చార్లీసువోకిలీ బహాదరువారి దినాలలో రాజమొహోరుతోకూడా సదాముదు యిచ్చి పేష్కసు తీస్నుఁనేటట్టున్న ఆధనం అడగకుండా గవనరు ఛార్లీవోకిలీ బహాదరువారి జాబున్న బహుమానములున్న యిప్పించినారు గన్నఁ యింగ్లీజు బహాదరువారి కోటి కల్పవృక్షంవంటిది అనిన్నీ చంద్రుడివలెనె చల్లదనం కలిగినటువంటిదిన్ని గన్నుఁ వాటికారణం వాలీసువారితో మనవి చేసుఁని నవాబువారితావున యిలాకా లేకుండా చేసుఁని కుంభిణీ వారి యిలాకాలో చేరినాము. మమ్మును చూచి చుట్టుపట్టువారున్న తమయిలాకాలో ప్రవేసించినారు. యీ ప్రకారం బహుదినములు రాజ్యం చేసి వారు క్రమించిరి.

తదనంతరం వారికొమారు డైనతిమ్మానాయుడు బహాదరువారు ప్రభుత్వం చేస్తూ వచ్చిరి. వారు వారితండ్రిగా రున్నప్పుడె వారి అనుమతి ప్రకారం పట్టాసుఁ పోయినప్పుడు అక్కడ హైదరు కలా పనలలో చాకలపేట, చింతాద్రిపేట, తట్టుకాపున్న, లుంగబాక బె త్తిరి అమీరుబాగు మైలాపురి చరపు వగైరా తావుల హైదరువారి పంజుమీద లడాయి చేశి పత్తి చాయడమున్న వేలూరికి రసదు పోచా యించడమున్న ఆ దినములలో శానామంది మాపంజులో జాయా శావడమున్న యిషునంటి మొహనతులు చాయడం అయినందున లాటు మకారీటున్న వాలాజావారు జంట్రల్ మెడోసు వారితోకూడా శ్రీరంగ పట్నం స్వారికి మా పంజును సరదారుణ్ణి అంపించినంతల్లో అక్కడ నిండా మొహనతు చేసినారు, వారియొక్క ప్రతాపము లైనపద్యాలు:

సీ. పటుశౌర్యమునఁ జెన్నవట్నముమీఁదను
బహుమందిపౌజుతో బహుద రపుడు
చుట్ల బతేరాలు గట్లద్రువఁగఁ బెట్టి
పేర్మి ఫిరంగీల పేట్ల కపుడు
మైన చెదరక వెడ ముసిముసినగవుతో
ఘనత నేజా వడిగాఁగ దూసి
అరబితేజీ నెక్కి యరిరాజగణముల
యవనులడొక్కుల నధికముగను

గీ. దివిరి రణరంగమున నీవు తేటపడఁగ
నఱుకునపుడు మహామదల్లి యవుర యనుచు
సకలదౌలత్తు లొసఁగినసద్గుణాఢ్య!
ప్రబల చామెర వెంకటప్రభుకుమార!
వరగుణవిరాజ! తిమ్మభూవరబిడౌజ!

శా. రాజాబొదరు తిమ్మభూప! తగురా రమ్మంచు మందల్లి మే
తేజీపాలికి నాల్నగల్ పతకముల్ దేళంబు నీ కిచ్చె మేల్
రాజత్వంబు కుమారపద్దు భళిరా! రారాజదేవేంద్ర! నీ
రాజత్వంబును గీర్తు లెంతు రవురా! రాజాధిరాజావళుల్.

చ. తిరువళికేణినుంచి బహుశీఘ్రగతిన్ బడి గుర్ర మెక్కినన్
గరమున హేతిఁ బూనియు లగాలగి హైదరుబారు పంజులన్
నటికి జయంబు గాంచినఘనాఘనుఁ డంచు నబాబు మెచ్చఁగా
దురమును జేసి తౌ భళిర! దోర్బలశాలివి తిమ్మభూవరా!

ఉ. గండునరాతితండములఁ గాసె బిగించియు హేతిఁ బూని బల్
చండతగోగ్రకోపమున జన్యముఁ జొచ్చి విరోధిసేనలన్
బెండు వడంగఁగాఁ గదిమి పేరెమువాఱుచుఁ జక్కుచక్కుగాఁ
జెండినదా మెరాన్వయవశీకర! తిమ్మనృపాలకాగ్రణీ!

శా. వీరత్వంబునఁ దేజి నెక్కి చటులోద్వేలారియూథంబుల్ల
బేరెంబాఁతెడు హైద రన్వాదళముల్ పేరైనమైలాపురిన్
బోరం జొచ్చి తురుష్కబృందములనుం బోనీక భేదించి తౌ
ధీరప్రాభవ! దామెరాన్వయమణీ! తిమ్మేంద్రరాజన్మణీ!

మ. నెఱవేగంబున టీపుసైన్యములపై నీఢాక మైలాపురిన్
బరిపంథిన్ దురగంబు నెక్కి వడిగా బాహాసిచే నంటినన్
బెఱుకన్ వెళ్లిరి కంచిమిట్టలకు బల్విద్వేషిభూపావళుల్
తరమే శౌర్యము నెన్నఁగా జగతిలో దామెర్లతిమ్మాధిపా!

సీ. చెలఁగి మైలాపురిచెఱువు లోతట్టున
హైదరుపౌజుపై నాహవమున
ఘనశిలేదార్లను గంథముల్ విదళించి
మొగలిగరీబుల మొనసి నటికి
దండిబారునఁ జొచ్చి మెండైనసరదార్ల
కండరములు రాలఁ గదిమి పొడిచి
వడి గలవజ్రీల వక్షములను గ్రుమ్మి
మేలౌజమేదార్ల మెడలు ద్రుంచి

గీ. గర్వ మణఁచియు నాకరీంఖాను నపుడు
కంచి కేగంగఁ దటిమించి ఘనత మించె
దామెరాన్వయ వెంకటధవుని ముద్దు
తనయశేఖర తిమ్మభూధవవిభుండు.

వీరు కొన్నిదినములు ప్రభుత్వం చేసి క్రమించిరి. తదనంతరం వీరి కుమారు డైనపెదవెంకటప్పనాయనివారు ప్రభుత్వం చేస్తూ వున్నారు. వీరియొక్క పద్యములు :

సీ. అద లెఱుంగవు గదా మదవంతు లగురాచ
కదుపులఁ గొట్టుసింగం బనంగ
భయము నొందవు గదా హయమత్తవారణ
ముష్కరాకుల కోట్లు మొనయుపట్ల
చలన మొందవు గదా బలవద్విరోధులఁ
జలపట్టి నుగ్గాడుసమయమునను
బరవ సేయవుగదా పటువిక్రమప్రౌఢి
ప్రళయమై యే తెంచుబలమునైన

గీ. నవుర! నీసైన్య మెన్నంగ నలవి యగునె
కులలితోదార! దామెర్లకులవిహార!
వార్ధిగంభీర! తిమ్మభూవరకుమార!
యూహవాటోప! పెదవెంకటావనీప!

సీ. కప్ప గప్పదు గదా కఠినంపువైరుల
మేనిచర్మంబుల మిసిమి గాని
జలముఁ గ్రోలదు గదా శత్రుమూర్ధన్యుల
బటు వైనమెడరక్తపాళి గాని
మేఁత మేయదు గదా మేటితరాహితు
గుదిగొన్నమాంసంబుగుములు గాని
శబ్ద మియ్యదు గదా శత్రుమూర్ధన్యుల
తలమీఁది బొమిడికతతులు గాని

గీ. యెంత కరకరి యదిగాక యెంత హంత
యెంత వేగంబు గడుసరి యెంత బలము
కలితభవదీయ బాహాగ్ర ఖడ్గశక్తి
యూహవాటోప! పెదవెంకటావనీప!

సీ. కవిగాయకుల బంధుగణములఁ బోషించి
ఘనత కెక్కినయినుగాలపేరు
అరిరాట్పురంబులు దురమున విదళించి
సిరులఁ బ్రబలినదామెరలపేరు
అఖిలదిగ్భూముల యవనీశ్వరులు మెచ్చ
గణనచే మించుకోర్కంటిపేరు
శౌర్యవిస్ఫూర్తిచే జగములు మెచ్చంగ
నుతిని కెక్కొన్నవాలూరిపేరు

గీ. మీకు వజ్రాలపేరులై మెఱసె నార!
మదవదరిమస్తకన్యస్తమకుటరత్న
భాసితపదాబ్జ! తిమ్మభూపాలపుత్ర!
యూహవాటోప! పెదవెంకటావనీప!

వ॥ యీప్రకారం హిందూరాజ్యాదులకు ప్రవేశించిన లగాయితీ మాపెద్ద లైనటువంటివారు తమ శ్రేయస్సే కోరి నడుచుకుంటూ నచ్చినారు.

* * *

దామెర వెంకటరాయభూపాలుఁడు

ఉ. శ్రీమహితాబ్ధిజాప్రియుఁడు సేవితరత్నుఁడు సర్వదేవతా
గ్రామణి భక్తవత్సలుఁడు రమ్యఘనోదయకాంతిదేహుఁడు
ద్దామసరోజలోచనుఁడు దుదాత్తశుభంబుల నిచ్చి ప్రోవుతన్
దామెరవంశవారిధిసుధాకరు వెంకటరాయభూవరున్.

దామెర ముద్దు వెంకటభూపాలుఁడు

క. శ్రీకర దామరవంశ సు
ధాకరసంజాత సత్సుధాకర దీన
శ్రీకర రిపుజనబహుతర
భీకరనిజరూప ముద్దు వెంకటభూపా!

క. సారాసారవిచారవి
శారదులును మీరె దామరాన్వయతిలక
కారులును మీరె బళిరే
వీరసభాచంద్ర ముద్దు వెంకటభూపా!

క. అజుఁడు మది వెదకి మిమ్మును
గుజనుల శిక్షింప సుజనకోటులఁ బెంపం
గృజనం బొనర్చె నహహా
విజితారిసమూహ! ముద్దు వెంకటభూపా!

క. అమితప్రతాపనమిత
కుమతిశిరస్ఫోట! దుష్టకుంజరసింహ!
సుమశరసన్నిభరూపా!
విమతాచలకులిశ! ముద్దు వెంకటభూపా!

క. ధరలో భూపతు లెల్లను
బరబోధలు వినుచుఁ గార్యవరు లౌదురుగా
పరికించి చూడ బహుసు
స్థిరచిత్తులు మీరె ముద్దు వెంకటభూపా!

క. శ్రీదామరకులదీపక!
వేదాంతవిచారనిపుణ! విద్వద్విద్యా
వాదరసజ్ఞులు మీరే
లేదు గదా సాటి ముద్దువెంకటభూపా!

క. నే నెవరికి వినిపించెద
దానధురంధరులు సుజనదాక్షిణ్యపరుల్
జ్ఞానాజ్ఞానవిచారులు
నీనాఁటికి మీరె ముద్దువెంకటభూపా!

క. ఇభముఖునితండ్రికరుణను
సభికగుణంబులను గార్యచరులగుణాంబుల్
సభ మెచ్చ వెదకుప్రభువుల
విభుఁడవు దామెరల ముద్దువెంకటభూపా!

క. నలుమొగములు గలవేలుపు
వెలఁదియు మీపలుకులందు వెలసినది భళీ
గలరే మీకు సమానులు
నిలలో దామెరల ముద్దువెంకటభూపా!

క. అపరిమితదయాసాగర!
రిపుజనమత్తేభకేసరీంద్ర! నరేంద్రా!
యుపకృతిదానవినోదా!
నృపవర! దామెరల ముద్దువెంకటభూపా!

క. మనుజేంద్రులసభలోపల
ఘనతరదా తెవ్వ్వఁడనెడుగణనకు మొదలఁ
వినుతించవలెను మిమ్మును
వినుమీ దామెరల ముద్దువెంకటభూపా!

క. పరమే లోర్చి నటించే
దొరలకు దొర వీవు సాటి దొరకదు భువిలో
మరునయ్య నీకు సముఁడని
యెఱుఁగుదు దామెరల ముద్దువెంకటభూపా!

క. అనుమాన మేమి లేకను
వినుపించెద నృపవరేణ్య! వినుతప్రజ్ఞా
ఘనుఁడవు కవికమలంబుల
కినుఁడవు దామెరల ముద్దువెంకటభూపా!

క. అష్టామరాంశసంభవ
శిష్టజనత్రిదశభూసురేశ్వర పూజో
త్కృష్టమతి బహుళభక్తివి
శిష్టా దామెరల ముద్దువెంకటభూపా!

క. పురహరుఁడు దయను మీపయి
స్థిరముగ నిడి సకలకార్యసిద్ధి నొసంగఁ
స్థిరమతి గలవాఁడై సు
స్థిరుఁ డౌదామెరల ముద్దువెంకటభూపా!

క. పక్షీంద్రవాహనుఁడు మీ
పక్షమునం దుండి కార్యభాగంబులు దా
నీక్షించి నేయవలయును
నీక్షితి దామెరల ముద్దువెంకటభూపా!

క. రతిపతిసన్నుతకాయా
మతిజితనిర్జరసమూహ మానితధిషణా
సతతసురమహీసురవర
హితకర దామెరల ముద్దువెంకటభూపా!

క. బీదలపేదతికముఁ గని
లే దనుచు నొసంగుదాత వీ వనుచు భువిం
వాడింతు రఖిలజనములు
లేదుగ మీసాటి ముద్దువెంకటభూపా!

క. నీసరిసమాన మగునరు
వేసరకయు మదిని నేను వెదకితి రసపై
వీసముపాలికి సమనరుఁ
డీసరికిని గాన ముద్దువెంకటభూపా!

క. కమలాసనాంగనాకచ
సుమశరవరకంఠదేశసుమనస్తంభీ
రమగండస్థలమలహర
విమలయశోరూప! ముద్దువెంకటభూపా!

PRINTED AT THE CAXTON PRESS, MADRAS- 1952.

Blank Page

Copies can be had from :

V. SANKARA SASTRI

PUBLISHER : MANIMANJARI

MUKTYALA KISTNA DT.

Blank Page

364

Check List

Book Number	CP03V130	Date	21-7-20
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CI, iV, Vi, 361, 363		
Missing Pages	NO		
Prepared	Nandini	Scanned	Jasmin.
BOOK SIZE	H 8.3 W 5.5	Pages	385